www.apteachers.in

నవ వసంతం - 2

తెలుగు వాచకం (ప్రథమ భాష)

ఏడో తరగతి

పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు
కమీషనర్
పాఠశాలవిద్య
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

శ్రీ బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

శ్రీ డి. మధుసూధనరావు
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

సంపాదకులు

డా॥ పోరంకి దక్షిణామూర్తి విశ్రాంత ఉపసంచాలకులు
తెలుగు అకాడమి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

డా॥ డి. చంద్రశేఖర రెడ్డి విశ్రాంత ప్రధానాచార్యులు
ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్

డా॥ దహగాం సాంబమూర్తి విశ్రాంత ప్రధానాచార్యులు
ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్

ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు తెలుగు శాఖాధిపతి
ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం, చిత్తూరు

డా॥ నోరి రాజేశ్వర రావు ఉపన్యాసకులు
ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వాంధ్ర ప్రాచ్యకళాశాల హైదరాబాద్

సమన్వయకర్తలు

డా॥ ఆశావాది ప్రకాశ రావు,
విశ్రాంత ప్రధానాచార్యులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెనుగొండ, అనంతపురం.

టి.వి.యస్. రమేష్
కో-ఆర్డినేటర్
యస్.సి.ఇ.ఆర్.టి ఆంధ్రప్రదేశ్

కె. లీలా కుమార్,
తెలుగు ఉపాధ్యాయులు,
లక్కవరం, ప॥గో॥జిల్లా

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

VZPJ8V

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి

'దేశభాషలందు తెలుగు లెస్స'

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

© Government of Andhra Pradesh, Amaravati

First Published 2012

*New Impressions - 2013, 2014, 2015,
2016, 2017, 2018, 2019,
2020.*

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Amaravati, Andhra Pradesh.

SCERT ANDHRA PRADESH

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

Printed in India
at the Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

ముందుమాట

సమస్త ప్రాణికోటిలో మానవుణ్ణి మహోన్నతుడిగా నిలబెట్టింది భాష. భాష అనంత ప్రయోజనాల్లో భావవినిమయం ప్రాథమికమైనదైతే వ్యక్తిత్వవికాసం కీలకమైనది. ఈ రెండూ సాధించడానికి అనువైన సమయం ప్రాథమికోన్నత విద్యాభ్యాసదశ. ఈ దశ భావిపౌరులకు వారధిలాంటిది. మనిషి జీవితానికి మేలిమలుపు లాంటి ఈ దశలో భాష నిర్వహించే పాత్ర ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నది.

జాతీయ విద్యాప్రణాళిక చట్రం 2005 (NCF-2005), నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం – 2009ని అనుసరించి పాఠ్యపుస్తకం విద్యార్థిలో ఆలోచనలు రేకెత్తించేదిగా, అన్వేషణకు అవకాశమిచ్చేదిగా, విశ్లేషణధోరణిని పెంచేదిగా ఉండాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులు ప్రశ్నించడానికి, భావవ్యక్తీకరణకు అవకాశం ఉండాలి. నిరంతర మూల్యాంకనానికి, విద్యార్థి స్వీయ మూల్యాంకనానికి, నేర్చుకున్న అంశాలను ఏ మేరకు ఉపయోగించగలుగుతున్నారో తెలుసుకోడానికి వీలు కల్పించాలి.

ఆం.ప్ర. విద్యాప్రణాళికా పరిధి పత్రం – 2011ని అనుసరించి పిల్లల మాతృభాషకు, స్థానిక కళలకు, సంస్కృతికి ప్రాధాన్యమివ్వాలి. పిల్లలు తమ ఇంటిభాషలో మాట్లాడేలా, వ్యక్తపరిచేలా అవకాశం ఉండాలి. భాషను కేవలం భావ వినిమయ సాధనంగా కాకుండా సంస్కృతి సంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను కాపాడే సాధనంగా చూడాలి. పిల్లల పరిసరాల్లోని భాషలు, కళలు, ఉత్పత్తి అంశాలు మొదలయినవి భాషాబోధనకు ఆధారం కావాలి. భాషాబోధన ప్రతిచర్యలు, అన్వేషణలు, విశ్లేషణలు, కాల్పనికత, సృజనాత్మకత అంశాలతో కూడి ఉండాలి.

పై నిర్దిష్ట సూత్రాలననుసరించి ఆలోచనల్ని రేకెత్తించడం, విచక్షణతో వ్యవహరించడం, భాషాభివృద్ధికి తోడ్పడడం, మానవత్వపు విలువలు పెంపొందించడం, పిల్లల భాషకు ప్రాధాన్యమివ్వడం, స్థానిక సంస్కృతిసంప్రదాయాలకు సముచిత స్థానమీయడం, కళలను ప్రోత్సహించడం వంటివి మౌలికాంశాలుగా చేసుకొని ఈ నూతన పాఠ్యపుస్తకం తయారుచేశారు. ఆ లక్ష్యాలు చేరుకోడానికి అనువైన అభ్యాసాలను నిర్దేశించారు. నిరంతర మూల్యాంకనానికి అవకాశమిస్తూ యూనిట్ల విభజన చేశారు.

SCERT ANDHRA PRADESH

విద్యార్థులు ఐదో తరగతి పూర్తి చేసుకొనేనాటికే శ్రవణభాషణాలతోపాటు పఠనలేఖన సామర్థ్యాలను సాధిస్తారు కాబట్టి, భాష ద్వారా లభించే ఇతర సామర్థ్యాలను తగిన మేరకు వాళ్ళకు అందజేసే ప్రయత్నం ఈ పాఠ్యపుస్తకం నిర్వహిస్తున్నది. తెలుగు మాతృభాషగా, ప్రథమ భాషగా ఈ బాధ్యత వహించడం అనివార్యం, అత్యంతావశ్యకం.

వేగవంతంగా మారుతున్న భాషాస్వరూప స్వభావాలను అర్థంచేసుకొంటూ సమర్థంగా ఉపయోగించుకోగలిగేందుకుగాను ఈ పుస్తకం నిర్మాణంలో రెండు రకాలైన అంశాలమీద దృష్టినుంచారు. ఒకటి పుస్తకం బాహ్యరూపం; రెండోది భాషాసాహిత్యసాధన – ఇది అంతఃస్వరూపం. పుస్తకం అట్టలతో సహా లోపలి పేజీలను కూడా నాణ్యమైనవిగా, వర్ణభరితమైన చిత్రాలతో అత్యంతాకర్షణీయంగా రూపొందించడం మొదటిదైతే, ఇందులో ప్రాచీన, ఆధునిక పద్యవచన ప్రక్రియలకు తగిన ప్రాధాన్యమీయడం; భాషాసామర్థ్యాలను సాధించేందుకు అవకాశాలు కల్పించడం రెండోది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఇందుకోసం ఈ తరగతిలో దేశభక్తి సంస్కృతిసంప్రదాయాలను గౌరవించడం, నైతిక విలువలను పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, శాస్త్రదృష్టి, వృద్ధులపట్ల వైఖరి, కళారాధన, సామాజికస్పృహ, కాల్పనికత, భాషాభిరుచి, శ్రమసౌందర్యం తదితర అంశాలు చేర్చారు. విస్తార పఠనంకోసం ఆసక్తికరమైన అంశాలు ఆధారంగా పాఠాలను చేర్చారు.

ఉపవాచకాన్ని కలిపి ముద్రించడమే గాక పద్య, గద్య భాగాలను ఉపవాచకంతో కలిపి యూనిట్లుగా విభజించడం మరో స్పష్టమైన మార్పు. దీనివల్ల యూనిట్‌వారీగా విద్యార్థులు ఏమేమి నేర్చుకోవాలనే విషయంపట్ల ఉపాధ్యాయులకూ, విద్యార్థులకూ స్పష్టమైన అవగాహన కలుగుతుంది. అంతేకాదు, విద్యార్థులు స్వయంగా తమ సామర్థ్యాలను (స్వీయరచన, సృజన, అవగాహన, అభిరుచి, భాషాంతరీకరణ, వ్యవహార రూపం మార్పు...) మెరుగుపెట్టుకొనే అవకాశం ఈ పాఠ్యపుస్తకం కల్పిస్తున్నది. దీంతో పాటు ప్రతిపాఠమూ ముగిసిన వెంటనే విద్యార్థి తాను ఏం నేర్చుకొన్నాడో పరిశీలించుకునే అవకాశం 'నేనివి చేయగలనా?' అనే శీర్షిక కల్పిస్తున్నది. ఇది విద్యార్థులకే గాక, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పిల్లల సామర్థ్య సాధనను తెలుసుకొనే అవకాశం కల్పిస్తున్నది. పాఠ్యపుస్తకం ఎంత గొప్పదైనా అది ఉపాధ్యాయునికి బోధనలో సహాయకరం మాత్రమే. ఉపాధ్యాయుడు సమర్థంగా ఉపయోగించడం ద్వారానే పాఠ్యపుస్తకం గొప్పతనం ప్రకటితమౌతుంది.

పుస్తక రూపకల్పనలో ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, భాషావేత్తలు, అనుభవజ్ఞులైన పెద్దలెందరో పాల్గొన్నారు. చిత్రకారులు, డిటిపి నిర్వాహకులు శ్రమకోర్చి అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. సమన్వయకర్తలు, సంపాదకులు, కార్యనిర్వహణాధికారులు తమ బాధ్యతలు సమర్థంగా పూర్తిచేశారు. జాతీయస్థాయిలో ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ గౌ॥ రమాకాంత్ అగ్నిహోత్రిగారు అందించిన సహకారం అమూల్యం. అందరికీ అభినందనపూర్వక కృతజ్ఞతలు.

ఒక ఆవృతం పూర్తయింది. నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. తెలుగునేల నలుచెరగులా వెలుగులీనుతున్న జాతి ఔన్నత్యాన్ని అక్షరబద్ధం చేసి తరువాతి తరానికి అందించేందుకుగాను పాఠ్యపుస్తకంలో కొద్దిపాటి మార్పులు చోటుచేసుకున్నాయి. స్థానిక సంస్కృతి, కళలు, కళాకారుల గురించి, అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించి తమ జీవితాన్ని ఇతరులకు ఆదర్శప్రాయంగా మలుచుకున్న స్ఫూర్తిప్రదాతల గురించిన పాఠ్యాంశాలు పొందుపరచడం జరిగింది. కొత్త పాతల మేలు కలయికతో రూపుదిద్దుకున్న ఈ పాఠ్యపుస్తకం ప్రాథమిక, ఉన్నత స్థాయిల్లోని భాషావిద్యకు మధ్య వారధిగా తోడ్పడుతుంది. పిల్లలు తమ దైనందిన వ్యవహారాలను తెలుగు భాషలో సమర్థంగా నిర్వహించుకోడానికి ఉపయోగపడుతుందని, పిల్లల్లో స్వీయరచన, సృజనాత్మక రచనపట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని ఆశిస్తున్నాం. విద్యాప్రమాణాలను సాధించడానికి, భాషాభిరుచిని కలిగించడానికి పిల్లలకు ఉపాధ్యాయులకు ఇద్దరికీ మార్గదర్శకంగా ఉంటుందని నమ్ముతున్నాం.

సంచాలకులు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ, ఆంధ్రప్రదేశ్.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

రూపకల్పనలో పాల్గొన్నవారు

శ్రీమతి ఎన్. సరోజనీదేవి
ఉపన్యాసకురాలు, ఎస్.సి.ఇ.ఆర్.టి.
ఆంధ్రప్రదేశ్,

డా॥ పి.ఎస్. ప్రకాశరావు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
SBNR, GHS పిఠాపురం, తూర్పు గోదావరి జిల్లా.

శ్రీమతి వంగీపురం స్వర్ణలత, ఉపాధ్యాయిని
ZPHS పాతపట్టిసం, పశ్చిమ గోదావరి జిల్లా.

శ్రీ శ్రీనివాసుల రఘురామ్, ఉపాధ్యాయుడు
MPPS గ్రంథసిరి, గుంటూరు జిల్లా.

టి. రామాంజనేయులు, తెలుగు పండితులు
ZPHS బి.కె.సముద్రం, అనంతపురము జిల్లా.

డా॥ ఎస్.కె. బాపూజీ, తెలుగు పండితులు
ZPHS మేదినరావుపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా.

డా॥ దోనెపూడి నరేశు బాబు, తెలుగు పండితులు
ZPHS గోస్పాడు, కర్నూలు జిల్లా.

డా॥ యం. పురుషోత్తమాచారి, తెలుగు పండితులు
ZPHS కొత్తఆరూరు, చిత్తూరు జిల్లా

శ్రీ యస్. సుబ్రమణ్యం నాయుడు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
ZPHS కె.యం.పురం, చిత్తూరు జిల్లా.

డా॥ సూరి శ్రీలక్ష్మి,
ప్రిన్సిపాల్, డి.ఎన్.ఆర్, బి.ఇడి కళాశాల,
భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

కె. మాధవి, తెలుగు పండితులు
ZPHS కృష్ణాయపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా.

కె. లీలా కుమార్, తెలుగు ఉపాధ్యాయులు
లక్కవరం, జంగారెడ్డిగూడెం (మం) పశ్చిమ గోదావరి జిల్లా.

చిత్రకారులు

శ్రీ కూరెళ్ళ శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
శ్రీ టి.వి. రాంకిషన్, డ్రాయింగ్ మాస్టర్
శ్రీ బి. కిషోర్ కుమార్, ఉపాధ్యాయుడు,
శ్రీ కె.బాబు, ప్రధానోపాధ్యాయులు
శ్రీ బీర శ్రీనివాస్, ఉపాధ్యాయులు
శ్రీమతి కె. పార్వతి, డ్రాయింగ్ మాస్టర్

SCERT ANDHRA PRADESH

క్యూ ఆర్ కోడ్స్ బృందం

పోకూరి శ్రీనివాస్, *APeKX* –కోఆర్డినేటర్,
హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ – డిజిటల్ ఎడ్యుకేషన్,
ఎస్.సి.ఈ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్, అమరావతి.

నాగెళ్ళ ఆల్విన్ జోసఫ్
అసిస్టెంట్ కోఆర్డినేటర్ – డిజిటల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్,
ఎస్.సి.ఈ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్, అమరావతి.

డి.టి.పి., లే ఔట్, డిజైనింగ్

శ్రీ పి. చంద్రమునయ్య
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
ZPHS పామిడి,
అనంతపురం జిల్లా.

శ్రీ కిషన్ తాటోజు, కంప్యూటర్ ఆపరేటర్
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
ఆంధ్రప్రదేశ్

శ్రీ ఆర్. మధుసూదనరావు, కంప్యూటర్ ఆపరేటర్
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

వందే మాతరం

- బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్ర జ్యోత్స్నాపులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

మా తెలుగు తల్లి

- శంకరంబాడి సుందరాచారి

SCERT ANDHRA PRADESH

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

జాతీయ గీతం

-రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధు గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా!
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే!
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే

SCERT ANDHRA PRADESH

ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

ఉపాధ్యాయుల విభాగం

VZYFAI

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

ఉపాధ్యాయులకు సూచనలు ...

- విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రారంభపరీక్ష నిర్వహించి పిల్లల స్థాయిని అంచనా వెయ్యాలి. తరగతిలోని పిల్లలందరికీ తప్పనిసరిగా చదవడం, రాయడం సామర్థ్యాలు ఉండేట్లు జూన్, జూలై మాసాల్లో తగిన శిక్షణనివ్వాలి.
- పాఠాలు బోధించడానికి ముందు పుస్తకం ఉద్దేశాన్ని, సాధించవలసిన సామర్థ్యాలను అవగాహన చేసుకోవాలి. పుస్తకం ఆరంభంలోనే సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పొందుపరిచారు. అలాగే పిల్లలకు సూచనలు ఉన్నాయి. వీటిని మీరు చదవాలి. పిల్లలచేత కూడా చదివించాలి. చర్చ నిర్వహించాలి.
- ఈ పుస్తకం 180 పనిదినాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. సగటున ఒక్కొక్క పాఠానికి 11 పీరియడ్లు చొప్పున 121 కాలాంశాలు, ఉపవాచక బోధనకు 18 కాలాంశాలు, పునరభ్యసనానికి 41 కాలాంశాలు కేటాయించుకోవాలి.
- పునరభ్యసనమనే ప్రక్రియ పాఠ్యాంశాన్ని నేర్చుకోవడంలో వెనుకబడిన విద్యార్థులకోసం కేటాయించ బడింది. దీనిని ఉపాధ్యాయులు తప్పనిసరిగా నిర్దేశించిన పీరియడ్లలో కృత్యాలను నిర్వహించాలి.
- పాఠాలను పూర్తిచేయడమంటే ఆశించిన సామర్థ్యాలను సాధించడమని అర్థం. ప్రతి పాఠానికీ సంబంధించిన సామర్థ్యాలను 80% పిల్లలు సాధించిన తరవాతే మరొక పాఠాన్ని ప్రారంభించాలి.
- ఈ పుస్తకంలోని చాలా పాఠాలు ప్రాచీన, ఆధునిక సాహిత్యంనుండి సేకరించినవి. కొన్ని పాఠాలు మాత్రం పాఠ్యపుస్తక రచయితలు రూపొందించారు. కాబట్టి పాఠ్యబోధనకు ముందే సంబంధిత మూల గ్రంథాలు చదివి, పూర్వగాథలను, నేపథ్యాలను, పాఠ్య ఉద్దేశ్యాలను ఆకళింపు చేసుకొని విద్యార్థులకు వివరించాలి.
- ప్రతి పాఠానికీ ముందు పిల్లలను ఆలోచింపజేయడానికి, పాఠం వైపు ఉన్ముఖీకరించడానికి చిత్రాలను పొందుపరిచారు. వాటికింద ప్రశ్నలు ఇచ్చారు. వాటి ఆధారంగా పిల్లల ఆలోచనకు, వివేచనకు, మాట్లాడే సామర్థ్యానికి పదును పెట్టాలి. ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.
- ప్రతి పాఠానికీ ముందు పిల్లలకు సూచనలున్నాయి. వీటి ఉద్దేశం పిల్లలు పాఠం చదివి అర్థం చేసుకోడం; తెలియని పదజాలం, ఇతర విషయాలకు సంబంధించిన వివరాలను ఇతరులనుంచి తెలుసుకోవడం. తప్పనిసరిగా పిల్లలు వ్యక్తిగతంగా చదివేలా చూడాలి. ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.
- పాఠాల స్వభావాన్నిబట్టి బోధన వ్యూహాలను ఎంపిక చేసుకోవాలి. ఏ వ్యూహమైనా పిల్లలకు ప్రశ్నించే అవకాశం కల్పించడం, అందరినీ భాగస్వాములను చేయడం ప్రధానం. పాఠంలోని విషయాన్ని అర్థం చేయించడానికి పాఠాల నిడివినిబట్టి 3 నుండి 4 పీరియడ్లు కేటాయించుకోవాలి.
- పద్యాలూ, గేయాలూ, రాగ, భావయుక్తంగానూ, కవితలను అనుభూతి ప్రధానంగానూ, వివిధ ప్రక్రియలను శైలీభేదాన్ని అనుసరించి చదవడం; విద్యార్థులు అది ఆకళింపు చేసుకొని, స్వీయశైలితో భావస్ఫోరకంగా చదవగలిగే సామర్థ్యాన్ని పెంపొందించేవిధంగానూ – పఠనచర్య సాగాలి. తరవాతే పాఠ్యాంశ వివరణ, ఇతర సామర్థ్యాల సాధనకు ప్రయత్నించాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికీ కింది విధంగా పాఠ్య ప్రణాళిక రాయాలి.
- 1) పాఠం పేరు 2) అవసరమైన పీరియడ్ల సంఖ్య 3) సాధించాల్సిన సామర్థ్యాలు 4) పీరియడ్లవారీ విభజన

పీరియడ్ సంఖ్య	బోధనాంశం	బోధనా వ్యూహం	సామగ్రి / వివరాలు

5) ఉపాధ్యాయుల తయారీ, అదనపు సమాచార సేకరణ 6) ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

- బోధనాభ్యసన ప్రక్రియల తర్వాత 'ఇవి చేయండి' శీర్షిక కింద ఉన్న కృత్యాలను కింది విధంగా నిర్వహించాలి. వీటిని ఒక్కొక్క పీరియడ్‌లో నిర్వహించాలి. సుమారు 6 పీరియడ్లు అవసరమవుతాయి.

  I. 'వినడం – మాట్లాడడం' అభ్యాసం పూర్తి తరగతిగది కృత్యంగా నిర్వహించాలి.

  II. 'చదవడం – రాయడం' అభ్యాసాలు జట్లలో చర్చించి, తర్వాత వ్యక్తిగతంగా చేసేటట్లు చూడాలి.

  III. 'స్వీయరచన'లో ఒక్కొక్క ప్రశ్నకు తరగతి గదిలో సమాధానాలు రాబట్టి, దోషసవరణ చేసి, వ్యక్తిగతంగా రాసేట్లు ప్రోత్సహించాలి.

  IV. 'పదజాలం' అభివృద్ధి కృత్యాల్లో జట్టుపని తరవాత వైయక్తిక ప్రయత్నానికి అవకాశం కల్పించాలి.

  V. 'సృజనాత్మకత,' **VI** ప్రశంస, **VII** ప్రాజెక్టుపని – అభ్యాసాల గురించి పిల్లలకు అవగాహన కల్పించి, జట్లవారీగా చేయించి, తప్పనిసరిగా ప్రదర్శింపజేయాలి. పాఠశాల గ్రంథాలయంలో ఆ సంపుటాలను భద్రపరచాలి.

  VIII. 'భాషను గురించి తెలుసుకుందాం' అభ్యాసాలకు అనుమానోపపత్తి పద్ధతిననుసరించి, సాధ్యమైనన్ని ఎక్కువ ఉదాహరణలనిచ్చి, సూత్రాన్ని గ్రహింపజేయాలి. తరవాత అవగాహనతో వ్యక్తిగతంగా వాళ్ళు అభ్యాసాలు చేయగలిగేటట్లు ప్రోత్సహించాలి. ఇతర మాతృభాషల పిల్లలు తమ సొంత భాషలో ప్రకటించిన భావాలను తెలుగుతో అన్వయించి చర్చించాలి. అవగాహన కల్పించి, తెలుగులో రాసేట్లు చూడాలి.

- ప్రతి పాఠం చివర 'నేనివి చేయగలనా?' అన్న శీర్షికతో స్వీయ మూల్యాంకనానికి సంబంధించిన ప్రశ్నలున్నాయి. అవి పిల్లలు తమను తాము అంచనా వేసుకోడానికి నిర్దేశించినవి. పిల్లలే వాటిని గుర్తించేలా చూడాలి. తరవాత ఎక్కువమంది పిల్లలు ఏ అంశాల సాధనలో వెనకబడితే ఆయా సంబంధిత అంశాల పునర్బలనానికి కృషిచేయాలి.

- ప్రతిపాఠానికీ సంబంధించిన అనుబంధ అంశాలను విరివిగా అధ్యయనం చేసేందుకోసం, ప్రాజెక్టుపనులు, ప్రశంసాకృత్యాలకోసం పాఠశాల గ్రంథాలయాన్ని వినియోగించుకొనేట్లు ప్రోత్సహించాలి.

- ఏ పాఠాన్ని (అంశాన్ని) బోధిస్తున్నా సందర్భానుసారంగా నైతిక, మానవ విలువలు, కళలు, సంస్కృతి, జాతీయత, సమానత్వం, మానవత, శాస్త్రీయ దృష్టి, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకావసరాలు గల పిల్లలపట్ల సహానుభూతి తదితరాంశాలపై చర్చింపజేయాలి. పిల్లలకు చెప్పాలి. పరివర్తనకోసం ప్రయత్నించాలి.

- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా సామర్థ్యాలవారీగా పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక రిజిస్టరు నిర్వహించాలి. జూలై, ఆగస్టు, నవంబరు, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. సెప్టెంబర్/అక్టోబర్, డిసెంబర్/జనవరి, ఏప్రిల్ మాసాల్లో సంగ్రహణాత్మక మూల్యాకనం పరీక్షలు నిర్వహించాలి. ఈ పరీక్షలకోసం సామర్థ్యాలు ఆధారంగా ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాలు తయారుచేసుకోవాలి.

- **నిర్మాణాత్మక మూల్యాకనంలో పిల్లల ప్రగతిని అంచనావేయడానికి పిల్లలభాగస్వామ్యం, ప్రతిస్పందనలను పరిశీలించడం, రాసిన అంశాలు (నోటుపుస్తకాలు), ప్రాజెక్టుపనులు, లఘుపరీక్షలను నిర్వహిస్తారు. పిల్లలు పాఠాలలోని అభ్యాసాలను నోటుబుక్కులలో సొంతంగా రాయాలి. ఏ పరిస్థితుల్లోనూ గైడ్లు, స్టడీ మెటీరియల్స్ చూసి రాయగూడదు. సొంతంగా రాయాలి. ఒకవేళ చూసిరాస్తే మార్కులు కేటాయించ గూడదు.**

SCERT ANDHRAPRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

విద్యార్థులకు సూచనలు

పిల్లలూ!...

- మీరందరూ ధారాళంగా చదవగలగాలి. తెలిసినదాన్ని గురించి సొంతంగా రాయగలగాలి. ఒకవేళ మీరు చదవడం, రాయడం చేయలేకుంటే మీ ఉపాధ్యాయుని సాయంతో చదవడం, రాయడం నేర్చుకోండి.
- మీకోసం మీరు నేర్చుకోవలసిన అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలుగు పుస్తకాన్ని రూపొందించారు. మీ పుస్తకంలో మీరు సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఒక పేజీలో ఇచ్చారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి మీరు వీటిని చేయగలగాలి. వాటిని చదవండి.
- ప్రతి పాఠం ప్రారంభంలో చిత్రం ఉంటుంది. వాటి గురించి మాట్లాడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.
- 'విద్యార్థులకు సూచనలు' అనే గడిలోని సూచనలు చదివి అర్థం చేసుకొని పదాల అర్థాలు తెలుసుకోండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠంలోని విషయం గురించి బోధించేటప్పుడు తప్పనిసరిగా మీకు తెలియని పదాలు, వాక్యాలు, విషయాల గురించి ప్రశ్నించండి, చర్చించి తెలుసుకోండి.
- తరగతిగదిలో చర్చలు జరుగుతున్నప్పుడు, జట్టుపనులు నిర్వహిస్తున్నప్పుడు మీరు కూడా పాల్గొనాలి, మాట్లాడాలి, అవసరం అయితే ప్రశ్నించాలి.
- పాఠం తర్వాత 'ఇవి చేయండి' అనే పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిని మీరు సొంతంగా చేయాలి. ప్రశ్నలకు మీరే ఆలోచించి సొంతంగా జవాబులు రాయాలి. ఏ పరిస్థితుల్లోనూ గైడ్లు, స్టడీ మెటీరియల్, ప్రశ్నల జవాబులు చూసి రాయకూడదు. ఒకవేళ అలా రాస్తే ఫార్మేటివ్ మూల్యాంకనంలో మీకు మార్కులు ఇవ్వరు.
- పాఠంలోని ప్రాజెక్టుపనులు, ప్రశంసకు సంబంధించిన అభ్యాసాలను మీరు మీ మిత్రుల సహాయంతో చేయవచ్చు. వీటిని ఎలా చేయాలో మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి. వీటిని చేసిన తర్వాత మీరు ఎలా చేశారు? ఏం చేసారు? ఏం నేర్చుకున్నారు? మీరే సొంతంగా చెప్పాల్సి ఉంటుంది.
- సృజనాత్మకతలోని అంశాలను ఎలా చేయాలో తరగతిగదిలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి. మీరు తరగతిలో రాసి చూపాలి. దీనిపైన చర్చ జరిగిన తర్వాతే మీ నోటుపుస్తకాలలో రాయాలి.
- చదవడం, పదజాలంలోని అభ్యాసాలను మీరే సొంతంగా చేయండి. చేయలేనివాటి గురించి మాత్రమే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.
- అభ్యాసాలలో ఇచ్చిన 'భాషను గురించి తెలుసుకుందాం'లోని వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి ఆధారంగా మీకు అర్థమయేలా సూత్రాన్ని ఇచ్చారు. కాబట్టి ఉదాహరణలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని విశ్లేషించి సూత్రాన్ని తెలుసుకోండి.
- ప్రతిపాఠంలో చివరకు నేనివి చేయగలనా? అనే పేరుతో పట్టికలో కొన్ని వాక్యాలు ఉన్నాయి. ఒక్కొక్క వాక్యాన్ని చదవండి. చేయగలిగితే 'ఔను' వద్ద చేయలేకుంటె 'కాదు' వద్ద '✓' పెట్టండి. వీటిలో మీరు చేయలేనివాటి గురించి మీ ఉపాధ్యాయుడి సహాయంతో పునరభ్యాసం చేయండి.
- ఉపవాచకం పాఠాలను మీరే సొంతంగా చదవండి. వాటి గురించి మాట్లాడండి.
- పాఠాలకు సంబంధించిన ఇతర పుస్తకాలను, గ్రంథాలను పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళి అడిగి తీసుకొని చదవండి.
- మీరు తప్పనిసరిగా నిఘంటువును ఉపయోగించడం అలవాటుచేసుకోండి. వార్తాపత్రికలు, మేగజైన్లు, కథల పుస్తకాలు వంటివి చదవడం అలవాటుగా చేసుకోండి.
- కొన్ని పాఠాలలో నాటకీకరణ చేయడం, ఏకపాత్రాభినయం చేయడం, గేయాలను రాగంతో పాడడం - అభినయంచేయడం, పద్యాలను కంఠస్థం చేసి రాగభావయుక్తంగా పాడడం వంటివి ఉన్నాయి. వీటిని మీరు తప్పనిసరిగా సాధనచేయండి.
- మీరు తప్పనిసరిగా వ్యాసాలు, లేఖలు, నినాదాలు, కరపత్రాలు, సంభాషణలు, పోస్టర్లు వంటివి రాయగలగాలి.
- సృజనాత్మకతలోని అంశాలను మీరు రాసిన తరవాత ఒక పుస్తక రూపంలో సంకలనంచేసి తరగతిలో ప్రదర్శించండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

విషయసూచిక

క్ర.సం.	పాఠంపేరు	ప్రక్రియ	ఇతివృత్తం	కవి / రచయిత	మాసం	పుట
1.	శ్రీలు పొంగిన జీవగడ్డ	గేయం	దేశభక్తి	రాయప్రోలు సుబ్బారావు	జూన్	1
2.	అతిథి మర్యాద	పురాణకథ	సంస్కృతి సంప్రదాయాలు	ఉషశ్రీ	జూలై	9
3.	ఆనందం (ఉపవాచకం)	కథ	వృద్ధులపట్ల వైఖరి మానవ విలువలు	సేకరణ : ఎన్.పి.టి.	జూలై	18
4.	మేలిమి ముత్యాలు	పద్యం	నైతిక విలువలు	శతక కవులు	ఆగస్టు	24
5.	తెలుగు వెలుగు	సంభాషణ	భాషాభిరుచి	రచయితల బృందం	ఆగస్టు	34
6.	ఎందుకు పారేస్తాను నాన్నా! (ఉపవాచకం)	కథ	మానవ సంబంధాలు	చాగంటి సోమయాజులు	ఆగస్టు	44
7.	శిల్పి	ఆధునిక పద్యం	కళలు-శిల్పం	గుర్రం జాషువ	సెప్టెంబరు	49
*8.	నిజం-నిజం	కథ	పిల్లల ప్రవర్తన - మానవ సంబంధాలు	మునిమాణిక్యం నరసింహారావు	సెప్టెంబరు	57
9.	కూచిపూడి నాట్యం (ఉపవాచకం)	వ్యాసం	సంస్కృతి-సంప్రదాయాలు	డా॥ వేదాంతం రామలింగశాస్త్రి	అక్టోబరు	67
*10.	ప్రకటన	వచన కవిత	శాంతి	తిలక్	నవంబరు	71
11.	సీత ఇష్టాలు	బుర్రకథ	బాలికలవిద్య	రచయితల బృందం	డిసెంబరు	80
12.	అసామాన్యులు (ఉపవాచకం)	వ్యాసం	శ్రమసౌందర్యం	రచయితల బృందం	డిసెంబరు	92
13.	ఆలోచనం (?)	గేయం	సామాజిక చైతన్యం	దాశరథి	డిసెంబరు	100
14.	కరపత్రం	కరపత్రం/వ్యాసం	బాలల హక్కులు	మూలం: గల్లా చలపతి	జనవరి	108
15.	జానపద కళలు (ఉపవాచకం)	వ్యాసం	కళల విశిష్టత	రచయితల బృందం	జనవరి	116
16.	బాల్యక్రీడలు	ప్రాచీన పద్యం	గ్రామీణ క్రీడలు-వర్ణన	బమ్మెర పోతన	ఫిబ్రవరి	121
17.	వేసవి సెలవుల్లో (ఉపవాచకం)	వ్యాసం	నైతికవిలువలు	రచయితల బృందం	ఫిబ్రవరి	134
	పునశ్చరణ, సామర్థ్యాల సాధన				మార్చి, ఏప్రిల్	

గమనిక : 1. ఉపవాచకం పాఠాలు కేవలం పిల్లలచేత చదివించడానికి ఉద్దేశించినవి. వీటిని మిగతా పాఠాలలాగ బోధించకుండా పిల్లలచేత చదివించాలి. మాట్లాడించాలి. వాళ్ల సొంతమాటల్లో రాయించాలి.

2. '*' ఈ గుర్తుగల పద్యాలను కంఠస్థం చేయించాలి. ప్రతినెలా కంఠస్థపద్య పఠన పోటీలు నిర్వహించాలి.

'*' ఉన్న పాఠాలు సంస్కృతభాషను కాంపోజిట్ కోర్సు చదివే విద్యార్థులు నేర్చుకోవలసిన అవసరంలేదు.

SCERT ANDHRA PRADESH

ఈ పాఠ్యపుస్తకం ద్వారా విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు

వినడం, ఆలోచించడం, ప్రతిస్పందించడం:

- ఉపన్యాసాలు, వక్తృత్వాలు, వార్తలు విని అర్థం చేసుకోడం, ప్రతిస్పందించడం.
- చర్చల్లో పాల్గొనడం, అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తీకరించడం.
- (స్థానిక) కళారూపాలను చూసి, విని అర్థం చేసుకోడం, ఆసక్తిని, అభిరుచిని పెంచుకోడం.
- పాత్రల స్వభావాలను తారతమ్యాలను గ్రహించడం, విచక్షణతో ఆలోచించడం.
- సాహిత్య ప్రక్రియలలోని భేదాలను గుర్తించి అవగాహనతో అభిప్రాయాలు వ్యక్తీకరించడం.
- చిన్నచిన్న సంఘటనలను వర్ణించడం (వర్ణనాత్మకంగా వివరించడం).

చదవడం - రాయడం

- పద్యం, వచనం, గేయం, వచన కవిత, ప్రాచీన గద్యం తదితర అంశాలను శైలీభేదంతో అవగాహనతో చదవడం.
- వ్యాసరూప అంశాలను, లేఖలను చదివి అర్థంచేసుకోడం.
- చదువుతున్న అంశాల్లోకి కీలకాంశాలు గుర్తించడం, రాయడం, శీర్షికలు సూచించడం.
- పత్రికల్లోని అంశాలు చదివి, అర్థంచేసుకొని ప్రతిస్పందించడం.
- చదివిన అంశాలను విశ్లేషించడం, అభిప్రాయాలను చెప్పడం.

స్వీయరచన

- పాఠాల నుండి సూచిత అంశాలకు సారాంశాలు, భావాలు రాయడం.
- తాము అర్థం చేసుకొన్న విషయాలను, తెలిసిన విషయాలను స్పష్టంగా లిఖిత రూపంలో చూపించగలగడం.
- విరామచిహ్నాలను, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలను సందర్భోచితంగా ఉపయోగించడం, రాయగలగడం.
- భావాలను క్రమపద్ధతిలో సరైన పదజాలాన్ని ఉపయోగించి దోషరహితంగా రాయగలగడం.

పదజాలం వినియోగం

- ప్రకృతివికృతులు,జాతీయాలు, సామెతలు గుర్తించడం, అవగాహన చేసుకొని, కొత్తపదాలతోపాటు సొంత వాక్యాల్లో ఉపయోగించగలగడం.
- నిఘంటువును ఉపయోగిస్తూ, స్వీయ అధ్యయనం చేయడం.
- మాండలిక భాషారూపాలను గుర్తించడం, వినియోగించడం.

ప్రశంస, సృజనాత్మకత, తదితరాంశాలు ...

- తాను చదివిన, అనుభవంలో ఉన్న, విన్న, చూసిన అంశాలను వర్ణించి చెప్పడం.
- కథలు, కవితలు అల్లడం, నాటకంలో పాత్రలు పోషించడం.
- గేయాలను పాడటం, కథలను, గేయాలను పొడిగించడం, పాత్ర లక్షణాలను (స్వభావం, దోషం, కారణం, సమర్థన...) వివరించడం.
- ప్రకటనలు, నోటీసులు, ఆహ్వాన పత్రికలు, శుభాకాంక్షలు తెలిపే కార్డులు తయారుచేయడం.
- లేఖలు, దరఖాస్తులు రాయడం.
- ఆత్మకథ, డైరీ, స్వీయ అనుభవాలు స్పష్టంగా, వర్ణనాత్మకంగా రాయడం.
- బొమ్మలు గీయడం, నినాదాలు రాయడం, నాటకీకరణ చేయడం.
- ఇతర భాషలు, మతాలు, సంస్కృతులను సవ్యంగా అర్థంచేసుకోవడం, మంచిని గ్రహించడం, గౌరవించడం.
- బాలికలు, ప్రత్యేకావసరాలు గల పిల్లలు మనతో సమానమని గుర్తించి, వాళ్ళలోని గొప్పతనాన్ని ప్రశంసించడం.
- వ్యాకరణాంశాలపట్ల అవగాహన పెంచుకోడం. (అక్షరమాల – విభాగాలు, భాషాభాగాలు, విభక్తులు, సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు, క్రియల్లో భేదాలు, వాక్యభేదాలు స్పష్టంగా గుర్తించగలగడం)
- వ్యతిరేకార్థక రూపాల పట్ల అవగాహన పెంచుకోడం.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

1. శ్రీలు పొంగిన జీవగడ్డ

- రాయప్రోలు సుబ్బారావు

ఆలోచించండి - మాట్లాడండి :

ఏ దేశమేగినా ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లిభూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము

ప్రశ్నలు :

1. పై మాటలు దేన్నిగురించి చెప్తున్నాయి?
2. దేశంపట్ల ఎటువంటి భావనతో ఉండాలి?
3. జాతిగౌరవం నిలపడం అంటే మీరు ఏమనుకుంటున్నారు?
4. మీకు తెలిసిన దేశభక్తి గేయాలను పాడండి.



SCERT ANDHRA PRADESH

ఉద్దేశం :

ప్రాచీన కాలంనుంచి భారతదేశం అనేక సంస్కృతిసంప్రదాయాలకు నిలయం. సిరిసంపదలకు, పాడిపంటలకు ప్రసిద్ధి పొందింది. ఎందరో మహనీయులకు ఇది పుట్టినిల్లు. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించిన సమైక్య దేశం మన భారతదేశం. మన దేశగౌరవాన్ని దశదిశలా చాటడం మన కర్తవ్యం. మన దేశ పౌరుషాన్ని నిలబెట్టడం మన బాధ్యత. ఈ భావాల స్ఫూర్తిని ఈగేయం చదివి పొందుదాం.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాలను చూడండి. వాటిని గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాలకింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in



శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమయి
వరలినది యీ భరతఖండము
భక్తి పాడర తమ్ముడా!

వేదశాఖలు వెలిసె నిచ్చట
ఆదికావ్యం బలరె నిచ్చట
బాదరాయణ పరమ ఋషులకు
పాదు సుమ్మిది చెల్లెలా!

విపిన బంధుర వృక్షవాటిక
ఉపనిషన్మధు వొలికె నిచ్చట
విపుల తత్త్వము విస్తరించిన
విమల తల మిదె తమ్ముడా!

VTY46H

SCERT ANDHRA PRADESH

సూత్రయుగముల శుద్ధవాసన
క్షాత్రయుగముల శౌర్యచండిమ
చిత్రదాస్యముచే చరిత్రల
చెఱిగిపోయెను చెల్లెలా!

మేలికిన్నెర మేళవించీ
రాలు కరగగ రాగమెత్తీ
పాలతీయని భావిభారత
పదము పాడర తమ్ముడా!

www.apteachers.in

నవరసమ్ములు నాట్యమాడగ
చివురు పలుకులు చెవుల విందుగ
కవితలల్లిన క్రాంతహృదయుల
గారవింపవె చెల్లెలా!

దేశగర్వము దీప్తిచెందగ
దేశచరితము తేజరిల్లగ
దేశమరసిన ధీరపురుషుల
తెలిసి పాడర తమ్ముడా!

పాండవేయుల పదును కత్తులు
మండి మెఱసిన మహిత రణకథ
కండగల చిక్కని తెలుంగుల
కలసి పాడవె చెల్లెలా!

లోకమంతకు కాకపెట్టిన
కాకతీయుల కదన పాండితి
చీకిపోవని చేవపదముల
చేర్చి పాడర తమ్ముడా!

SCERT ANDHRA PR

తుంగభద్రాభంగములతో
పొంగి నింగిని పొడిచి త్రుళ్ళీ
భంగపడనీ తెలుగునాథుల
పాట పాడవె చెల్లెలా!

www.apteachers.in

భావం :

కవి మనదేశపు గౌరవాన్ని, గొప్పతనాన్ని చాటిచెప్పేవిధంగా ఈ కింది విషయాలను చెప్పారు.

1. మన భారతదేశం సిరులు పొంగిన, జీవమున్న భూమి. ఇది పాడిపంటలుగల భాగ్యదేశం. అలాంటి ఈ భారతదేశాన్ని గూర్చి భక్తితో పాడాలి.
2. వేదాలు, వాటి శాఖలు ఈ దేశంలో వెలిశాయి. ఆదికావ్యమైన రామాయణం ఇక్కడే పుట్టింది. మహాభారత, భాగవతాలను రచించిన వేదవ్యాసుడు మొదలైన ఎందరో మునులనుగన్న పుణ్యభూమి ఇది.
3. ఈ దేశంలో దట్టమైన చెట్లతో కూడిన విస్తారమైన అరణ్యాలున్నాయి. మధురమైన భావసారంగల ఉపనిషత్తులు ఇక్కడే పుట్టాయి. వివరాలతో కూడిన తత్త్వబోధన విస్తరించిన పవిత్రమైన భూమి ఇది.
4. ఆపస్తంబ, ఆశ్వలాయనాది సూత్రాలను చెప్పిన కాలంనాటి గొప్పతనం, ప్రచండ పరాక్రమమున్న రాజుల కాలంనాటి, పరాక్రమ చరిత్రలన్నీ పరదేశీయుల కింద బానిసతనం వల్ల అంతరించిపోయాయి.
5. కిన్నెర వాద్యాన్ని మీటుతూ, రాళ్ళను కూడా కరగించగల రాగంతో, మధురంగా, భావి భారతదేశ భాగ్యాన్ని గురించి పాడుకోవాలి.
6. నవరసాలతో నిండిన, తేటతెలుగు మాటలతో చెవులకింపుగా కవిత్వాన్ని చెప్పిన ప్రగతిశీల కవులను గౌరవించాలి.
7. దేశాభిమానం ప్రకాశించేటట్లుగా, దేశచరిత్ర విస్తరించేటట్లుగా, దేశాన్ని కాపాడిన వీరపురుషులను గురించి తెలుసుకొని కీర్తించాలి.
8. పాండవుల కత్తుల పదునుతో తళతళలాడిన కురుక్షేత్ర యుద్ధాన్ని గురించి చక్కని తెలుగుపదాలతో అందరూ కలసి పాడుకోవాలి.
9. ప్రపంచాన్నే వేడెక్కించిన కాకతీయరాజుల యుద్ధనైపుణ్యాన్ని కలకాలం నిలిచే మాటలతో మెచ్చుకోవాలి.
10. తుంగభద్రానది అలలతో పాటుగా పొంగి ఆకాశాన్నంటినా చెక్కుచెదరని ధైర్యంగల తెలుగు రాజుల చరిత్రలను గానంచేయాలి.

SCERT ANDHRA PRADESH

కవి పరిచయం

కవి	:	**రాయప్రోలు సుబ్బారావు**
జననం, మరణం	:	మార్చి 13, 1892 - జూన్ 30, 1984
జన్మస్థలం	:	గార్లపాడు, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.
రచనలు	:	తృణకంకణం, కష్టకమల, స్నేహలత, స్వప్నకుమార మొదలయినవి భావకవిత్వంలో ప్రసిద్ధి పొందిన కావ్యాలు. ఆంధ్రావని, జడకుచ్చులు, వనమాల, ప్రసిద్ధమైన ఖండకావ్యాలు. రమ్యాలోకం, మాధురీదర్శనం పద్యరూపంలోని లక్షణగ్రంథాలు.

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. ఈ గేయం దేన్ని గురించి చెప్తోంది? దీనిలో దేశభక్తికి సంబంధించిన విషయాలు ఏమేమి ఉన్నాయి?
2. ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడండి. సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.
3. భారతదేశాన్ని పుణ్యభూమి అని ఎందుకన్నారు?
4. దేశగౌరవాన్ని పెంచిన భారతీయ వీరుల గురించి చెప్పండి.

II. చదవడం - రాయడం

1. ఈ గేయంలో మన భారతదేశం అని తెలిపే పదాలను గుర్తించండి.

2. ఈ కింది మాటలక్రమాన్ని సరిచేస్తే గేయంలోని పాదాలుగా అవుతాయి. సరిచేసి రాయండి. భావం చెప్పండి.

దీప్తి దేశ చెందగ గర్వము ....

చరితము దేశ తేజరిల్లగ ....

ధీర దేశ పురుషుల మరసిన ....

తమ్ముడా! పాడర తెలిసి. ....

3. ఈ కింది భావం వచ్చే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో చూసి రాయండి.

అ. మన దేశం వేదాలకు పుట్టినిల్లు.

____

ఆ. కాకతీయుల యుద్ధ నైపుణ్యం

____

ఇ. లేత మాటలు చెవుల కింపుగ

____

ఈ. ఉపనిషత్తులు ఇక్కడే పుట్టాయి.

____

4. ఈ కింది ప్రశ్నలకు గేయం ఆధారంగా జవాబులు రాయండి.

అ. పాఠానికి ఇంకొక శీర్షికను నిర్ణయించండి.

ఆ. మన దేశం పవిత్ర భూమి ఎందుకయింది?

ఇ. భావి భారతపదాన్ని ఏ విధంగా పాడాలి?

ఈ. కవి గేయంలో వేటిని గురించి పాడాలని అన్నారు?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి పంక్తులలో సమాధానాలు రాయండి.

అ. భారతదేశాన్ని కాపాడిన కొందరు వీరపురుషులను గురించి తెలపండి.

ఆ. యుద్ధాలు ఎందుకు చేస్తారు? యుద్ధాలవల్ల లాభమా? నష్టమా?ఎందువల్ల?

ఇ. "బానిసతనం" అంటే ఏమిటి?

ఈ. "భరత ఖండం" భాగ్యసీమ అనటానికి గల కారణాలు తెలపండి.

ఉ. రాయప్రోలు సుబ్బారావుగారిని మీ మాటల్లో పరిచయం చేయండి?

2. కింది ప్రశ్నలకు పదేసి పంక్తులలో సమాధానం రాయండి.

అ. భారతదేశం గొప్పతనాన్ని గురించి మీ సొంతమాటలలో రాయండి.

IV. పదజాలం



1. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు సమానార్థాన్నిచ్చే పదాలను గేయం ఆధారంగా రాయండి.

అ. అధిక సంపదలు కలిగినవారి కంటే గుణవంతులే గొప్ప.

ఆ. మనదేశం చాలా సంవత్సరాలు బ్రిటిష్‌వారి కింద బానిసతనంలో మగ్గిపోయింది.

ఇ. మంచివారిని, గొప్పవారిని గౌరవించాలి.

ఈ. వేసవికాలం ఎండ వేడిగా ఉంటుంది.

ఉ. వ్యాసుడు సంస్కృతంలో భారత, భాగవతాలు రాశాడు.

SCERT ANDHRA PRADESH

2. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు వికృతి పదాలు రాయండి.

అ. మంచి కవితలు వింటే హృదయం ఉప్పొంగిపోతుంది. ఎందరో గొప్పకవులు ఉండటం మన దేశ భాగ్యం.

ఆ. మన దేశం గురించి <u>భక్తితో</u> పాడాలి. అలాగే దేశాన్ని గౌరవించాలి.

3. కింది వాక్యాలలో ఒకే అర్థాన్నిచ్చే పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించండి, రాయండి.

అ. విపినాలలో క్రూర జంతువులుంటాయి. అరణ్యాలలో మునులు నివసిస్తారు.

ఆ. ఈ ధరణిలో ఎందరో వీరులు జన్మించారు. ఈ గడ్డమీద పుట్టిన ప్రతివారూ పౌరుషవంతులే.

ఇ. గొప్పవారి సేవలు కలకాలం చిరస్థాయిగా ఉంటాయి. అందుకోసం వారిని ఎల్లప్పుడూ గుర్తించాలి.

ఈ. విశాలమైన మన దేశంలో విస్తారమైన అడవులున్నాయి.

www.apteachers.in

4. కింది వాక్యాలను వ్యతిరేకార్థమిచ్చే వాక్యాలుగా మార్చి రాయండి.

అ. కమల పుస్తకం చదువుతూంది.

ఆ. వర్షం జోరుగా కురుస్తూంది.

ఇ. ఈ నది చాలా వేగంగా ప్రవహిస్తూంది.

ఈ. ఆ చెట్టు కొమ్మలు చాలా పెద్దవి.

ఉ. లీల సంగీతం వింటూంది.

5. కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాల అర్థాలు రాయండి. వాటితో సొంత వాక్యాలు రాయండి.

అ. సైనికులకు చేవ ఉండాలి. ( )

ఆ. ఋషులు, మునులు విపినాలలో తపస్సు చేస్తూంటారు. ( )

ఇ. మనందరం భూతలంమీద నివసిస్తున్నాము. ( )

ఈ. ఉగాది పచ్చడి ఆరు రుచుల మేళవింపు. ( )

ఉ. తేనెటీగలు మధువును ఇస్తాయి. ( )

ఊ. నేటి బాలలే భావి భారతపౌరులు. ( )

V. సృజనాత్మకత

అ. ఈ గేయాన్ని భారతమాత ఆత్మకథగా రాయండి. (లేదా)

ఆ. మన దేశంలాగే మనం పుట్టిన ఊరు కన్నతల్లి వంటిది. మీ ఊరిని గురించి పొగుడుతూ ఒక గేయం రాయండి.

VI. ప్రశంస

అ. ఇతర భాషలలోని దేశభక్తి గేయాలను నేర్చుకొని పాడండి. (లేదా)

ఆ. దేశగౌరవం నిలబెట్టటానికి ఏమేమి చెయ్యాలో చెప్పండి.

SCERT ANDHRA PRADESH

VII. ప్రాజెక్టు పని

- భారతమాతను స్తుతించే గేయాలను సేకరించండి. వాటిని రాసి ప్రదర్శించండి.

VIII. భాషగురించి తెలుసుకుందాం

అ. కింది పదాలు కలిపి రాయండి.

ఉదా॥	విశ్వద	+	అభిరామ	=	(అ + అ = ఆ)	=	విశ్వదాభిరామ
1.	సోమన	+	అద్రి	=	....	=	....
2.	రవి	+	ఇంద్రుడు	=	....	=	....
3.	భాను	+	ఉదయం	=	....	=	....
4.	మాతృ	+	ఋణం	=	....	=	....

పైవాటిలో మొదటిపదానికి చివర, రెండో పదానికి మొదట ఒకే రకమైన అచ్చు వస్తున్నది కదా! వీటినే సవర్ణాలు అంటారు. వీటితో ఏర్పడే సంధినే **సవర్ణదీర్ఘసంధి** అంటారు.

☐ అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైనప్పుడు వాటి దీర్ఘాలు ఏకాదేశమవుతాయి.

(ఆ) కింది పదాలనూ కలిపి రాయండి.

ఉదా॥	సు	+	ఆగతం	=	(ఉ + ఆ = వా)	=	స్వాగతం
1.	అతి	+	ఆశ	=	(+)	=	....
2.	అణు	+	అస్త్రం	=	(+)	=	....
3.	పితృ	+	ఆర్జితం	=	(+)	=	....

VU7Z8A

పై పదాల్లో మొదటి వరసలో ఉన్నవాటికి చివర (పూర్వస్వరాలుగా) ఇ, ఉ, ఋలు ఉన్నాయి. పరస్వరం స్థానంలో వేరే అచ్చులు అంటే అసవర్ణాచ్చులు కలిశాయి. అలా కలిసినప్పుడు ఇ – 'య' గా; ఉ – 'వ' గా; ఋ – 'ర' గా మారడం జరిగింది. దీన్నే **యణాదేశసంధి** అంటారు.

(ఇ) కింది పదాలను విడదీసి, సంధుల పేర్లు రాయండి. సంధులు ఏర్పడే తీరును చర్చించండి.

ఉదా॥	గుర్వాజ్ఞ	=	గురు	+	ఆజ్ఞ	(ఉ + ఆ = వా)	=	యణాదేశసంధి
1.	మహీంద్రుడు	=	....	+	....	....	=	....
2.	అత్యంత	=	....	+	....	....	=	....
3.	మాత్రంశ	=	....	+	....	....	=	....
4.	అణ్వాయుధం	=	....	+	....	....	=	....

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా ?

1.	ఈ గేయాన్ని రాగయుక్తంగా పాడగలను.	ఔను / కాదు
2.	గేయంలో చెప్పిన విషయాలను నేను సొంతమాటల్లో చెప్పగలను.	ఔను / కాదు
3.	గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను.	ఔను / కాదు
4.	గేయంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించగలను.	ఔను / కాదు
5.	గేయాన్ని భారతమాత ఆత్మకథగా రాయగలను.	ఔను / కాదు
6.	గేయాన్ని అభినయిస్తూ పాడగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

ప్రపంచానికి మార్గదర్శనం చేయగలిగిన సామర్థ్యం భారతదేశానికి మాత్రమే ఉన్నది – ఆర్నాల్డ్ టాయిన్‌బీ

2. అతిథి మర్యాద

మూలం: ఆంధ్ర మహాభారతం

కథనం : ఉషశ్రీ

ఆలోచించండి - మాట్లాడండి :

ప్రశ్నలు :

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?
2. చిత్రంలో ఆసనంపైన కూర్చున్న వ్యక్తికి ఎందుకలా చేస్తున్నారు?
3. పై సందర్భం ఏమై ఉంటుంది? వాళ్ళు ఏం మాట్లాడుతూండవచ్చు? ఊహించి చెప్పండి.

ఉద్దేశం:

అతిథులను ఎలా ఆదరించాలి? మనం వారిని ఎలా గౌరవించాలి అనేది ఈ పాఠం చదివి తెలుసుకుందాం.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాన్ని చూడండి. దీని ఆధారంగా కథను ఊహించండి.
2. పాఠాన్ని చదవండి. అర్థం కాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థం కాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాల పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

www.apteachers.in

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో అతిరథులూ, మహారథులూ ఎందరో కన్ను మూశారు. పద్దెనిమిది అక్షౌహిణుల సేనఉన్న కురుపక్షంలో అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులు మిగిలారు. ఇటు పాండవులు ఐదుగురూ కృష్ణుడూ, సాత్యకీ మిగిలారు.

ధర్మరాజుకు పట్టాభిషేకం జరిపించారు. అంపశయ్యమీద ఉన్న భీష్మపితామహుడు పాండవులకు సర్వధర్మవిషయాలూ బోధించి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించగానే యోగమార్గాన దివ్యలోకాలు చేరాడు.

జరిగిన సంగ్రామంలో ఆప్తులూ, ఆత్మీయులూ అందరూ మరణించారనే బాధ ధర్మరాజు మనస్సును వికలంచేస్తూనే ఉంది. ఈ మహాపాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని భావించాడు. అశ్వమేధం చేయమని విద్వాంసులు సలహా ఇచ్చారు.

వారి ఆదేశానుసారం అశ్వమేధయాగం ఆరంభించాడు.

దేశదేశాలనుంచి చక్రవర్తులూ, విద్వాంసులూ ఎందరో వచ్చారు. వివిధ నగరాలనుంచి.

జనపదాలనుంచి లక్షలాది ప్రజలు ఆ యాగం తిలకించడానికి వస్తున్నారు.

చూడవచ్చినవారందరికీ వస్త్రదానంతోపాటు నిర్విరామంగా అన్నదానంగూడా జరిపించాడు.

యోగ్యులైనవారికి సువర్ణ, మణి, రత్నదానాలు చేశాడు. అక్కడికి వచ్చినవారిలో సంతృప్తి పడకుండా ఉన్నవాడు ఒక్కడూ లేడు.

అలా సర్వజనసంతృప్తి కలిగించిన అశ్వమేధయాగాన్ని చూసిన దేవతలు పూలవాన కురిపించి, ధర్మరాజును అభినందించారు.

అలా ఆనందించే సమయంలో ఆ యాగశాల సమీపానికి ఒక ముంగిస వచ్చింది.

వారందరూ, ఈ శాలలోకి ముంగిస ఎలా వచ్చిందా–అని ఆశ్చర్యంతో చూస్తున్నారు.

అప్పుడా ముంగిస నవ్వుతూ :

"దేవతలు కూడా అభినందించే యాగమా ఇది?" అని అడిగింది.

తెల్లబోయారు అందరూ.

దాని శరీరంలో ఒక భాగం బంగారు కాంతులీనుతూంది. రెండో భాగం మామూలు చర్మంతో ఉంది.



ANDHRA PRADESH

"సక్తుప్రస్థుడి ధర్మబుద్ధితో పోలిస్తే ఈ యాగశాలలో జరిగిన దానం ఏ మాత్రం?" అంది.

అందరూ తెల్లబోయారు, దాన్ని చూస్తూ.

"ఎవరా మహనీయుడు! ఏమిటాయన కథ?" అన్నారు.

అలా వారు ఆతురతతో అడగ్గా

"సావధానంగా వినండి", అని ఇలా చెప్పింది ముంగిస.

"ఈ ధర్మభూమి అయిన కురుక్షేత్రంలో చాలా కాలం క్రితం సక్తుప్రస్థుడనే పేరుగల గృహయజమానుడు ఉండేవాడు.

ఆయనకు ఒకే కుమారుడుండేవాడు. ఆ అబ్బాయికి కూడా వివాహం అయింది. వాళ్ళు నలుగురూ సర్వభూతకోటిని దయతో చూస్తూ, కామక్రోధాలను విడిచి తపస్సు చేసుకుంటున్నారు.

కొడుకూ కోడలూ ఆ వృద్ధులను సేవిస్తూ ఉండేవారు. ఎవ్వరికీ హానిచేయకుండా ఏ పూటకు ఆ పూట దొరికినదాన్ని తిని తృప్తిగా జీవితం గడుపుతున్నారు.

పరబ్రహ్మమీదనే మనస్సు నిలిపి జీవితం సాగించడానికే ఆహారం తీసుకొనేవారు. ఆ జీవితం కూడా పరమేశ్వరధ్యానానికే అర్పించేవారు.

అలా ఉండగా ఒకనాడు :

వారు తమ పరిసర ప్రాంతాలలోని చేలలో తిరిగి, అక్కడ రాలిన ధాన్యపు గింజలు ఏరి తెచ్చుకొని, దంచి, పిండిచేసి, వండుకొని నలుగురూ సమంగా పంచుకొన్నారు. తినడానికి సిద్ధమవుతున్నారు. అటువంటి సమయంలో, ఒక వృద్ధుడు వచ్చాడు. ఆయన కళ్ళు లోతుకు పోయాయి. ఎముకలు బయటపడు తున్నాయి. డొక్కలు మాడి ఉన్నాయి.

"ఆకలి, ఆకలి", అని నీరసంగా అడిగాడు.

ఆయనను ఆదరంగా తీసుకుని వచ్చి, తన పక్క కూర్చోపెట్టుకొని

"అయ్యా! తమరు కుశలమే కదా! మా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించండి. ఏ ప్రాణికీ హాని కలగకుండా, ఏ పాపానికీ ఒడిగట్టకుండా మేం తెచ్చుకున్న ధాన్యపు గింజల పిండితో వండిన ఆహారం ఇది. దీనితో మీ ఆకలిబాధ నివారించుకోండి!" అని గృహయజమానుడు తన భాగం ఆయనకు వడ్డించాడు.

అది ఆరగించి తనకింకా ఆకలిగా ఉంది అన్నాడు, అతిథి.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఆ మాట వింటూనే ఆయన భార్యకూడా తన భాగం ఇచ్చింది.

ఇంకా ఆ వృద్ధుడి ఆకలిబాధ తీరలేదని తెలిసి కొడుకూ కోడలూ కూడా వాళ్ళ ఆహారం ఆయనకు పెట్టారు.

అంతా ఆరగించి, ఆయన ఆనందంతో –

"నాయనా! మీ అతిథి సత్కారం, అన్నదానం నాకు తృప్తి కలిగించాయి. నీతోపాటు నీ కుటుంబంలోని మీవాళ్ళంతా ఎంతో ఆకలితో బాధపడుతూ కూడా మీరు తినబోయే ఆహారాన్ని దానంచేసి, పుణ్యం సాధించారు. మీ దానబుద్ధిని సర్వలోకాలూ మెచ్చుకుంటాయి.

ప్రపంచంలో ఆకలితో ఉన్న మనిషి ఎటువంటి పాపానికైనా ఒడిగడతాడు. అన్నంకోసం ఎన్నో దారుణాలు చేస్తాడు మానవుడు.

అటువంటి దశలో మీ దానబుద్ధి ఎంత గొప్పదో దేవతలు కూడా గ్రహించారు. దయగల గుండె గలవారే ఆశకు దూరమవుతారు. ఈ రెండూ ఉన్న మీకు దివ్యలోకాలు లభిస్తాయి.

ఆకలితో అలమటించే ప్రాణికి ఇంత అన్నం పెట్టడంకంటే ఏ దానమూ గొప్పది కాదు. అటువంటి అన్నదానం చేసిన పుణ్యాత్ములు మీరు, అంటూండగా దేవవిమానం వచ్చింది. వారందరూ ఆ విమానం ఎక్కి వెళ్లారు.

ఇదంతా వింటూ చూసిన నేను వాళ్ళు వెళ్ళిన అనంతరం ఆ ప్రాంతంలో ఆ అతిథి పాదాలు కడిగిన చోట తిరిగాను. అప్పుడు ఆ పాదాలు కడిగిన నీటి తడి తగిలిన నా దేహంలో, ఈ భాగం బంగారుమయ మయింది. దానం అంటే అదే.

అనంతరం ఎన్నెన్నో దాన ధర్మాలు సాగే ప్రదేశాలు తిరిగినా ఈ రెండోవైపు దేహం ఇలానే ఉండిపోయింది. ఇక్కడ కూడా అంతే," అంటూ నవ్వుతూ వెళ్ళిపోయింది ముంగిస.

SCERT ANDHRA PRADESH

రచయిత పరిచయం

రచయిత	:	ఉషశ్రీ (పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు)
జననం – మరణం	:	మార్చి 16–1928 – సెప్టెంబర్ 07–1990
జన్మస్థలం	:	కాకరపర్రు, పశ్చిమగోదావరి జిల్లా.
రచనలు	:	రామాయణ, భారత, భాగవతాలను వచనంలో రాశారు. ప్రవచనాలు చేశారు.

మీకు తెలుసా !!

అక్షౌహిణి అంటే ?

21,870 రథాలు, 21,870 ఏనుగులు, 65,160 గుర్రాలు, 1,09,350 సైనికులు ఉన్న సైన్య విభాగం.

అశ్వమేధ యాగం అంటే ?

ఒక విధమైన యజ్ఞం. పాపం పోవడం కోసం రాజులు దీన్ని చేస్తారు. గుర్రం నుదుటన పట్టం కట్టి దాన్ని వదిలేస్తారు. దీన్ని ఎవరయినా అడ్డుకుంటే రాజు వచ్చి యుద్ధం చేస్తాడు. లేదా ఆ గుర్రం తిరిగినభూమి అంతా రాజుదే అవుతుంది అని అర్థం.

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. మీ ఇంటికి వచ్చిన అతిథులకు మీరు ఎలా మర్యాద చేస్తారు?
2. ఈ కథలో ఆశ్చర్యం కలిగించిన సంఘటన ఏది? దాన్ని గురించి చెప్పండి.
3. కథను సొంతమాటల్లో చెప్పండి.

II. చదవడం - రాయడం

1. పాఠం చదవండి. కింది సూచనలకు అనుగుణంగా వాక్యాలను పాఠంలో వెతకండి. వాటి కింద గీత గీయండి.

అ. మహాభారత యుద్ధానికి సంబంధించిన వాక్యాలు.

ఆ. అశ్వమేధయాగానికి సంబంధించిన వాక్యాలు.

ఇ. అతిథి సత్కారాన్ని గురించి తెలిపే వాక్యాలు.

ఈ. దానం గొప్పదనాన్ని గురించి తెలిపే వాక్యాలు.

ఉ. ముంగిస మాట్లాడిన మాటలు

2. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

"మహారాజా! నీ రాజ్యంలో ఎక్కడా ఆకలిదప్పికలు లేకుండా చూడు. సత్రాలు, చావడులు కట్టించు. చెరువులు తవ్వించు. అడిగినవాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టు. ఏ దానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్టుగా వాళ్ళు అన్నదానం చేసేలా నీ ప్రజల్ని ప్రోత్సహించు. ఆకలిగొన్నవారికి కడుపారా అన్నం పెట్టి, వాళ్ళు తృప్తిగా తింటూంటే అది చూసి మురిసిపోవడం గొప్ప అదృష్టం, గొప్ప అనుభవం. రాజుల సొమ్ము బీదసాదలకు, బడుగుజీవులకు, అన్నార్తులకు, అనాథలకు, అవిటివారికి ఆధరువు కావాలి, అక్కరకు రావాలి. అదే ముక్తికి మార్గం," అని వశిష్ఠుడు, శ్వేతరాజుకు చెప్పాడు.

అ. పేరాలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

ఆ. రాజులు చేయాల్సిన పని ఏమిటి?

ఇ. పై పేరాలో 'ఆధరువు' అనే పదానికి అర్థం ఏమిటి?

ఈ. వశిష్ఠుడు ముక్తికి మార్గం ఏదని చెప్పాడు?

ఉ. రాజు తన ప్రజలను ఏ విషయంలో ప్రోత్సహించాలి?

ఊ. పై పేరాకు తగిన శీర్షికను సూచించండి.

3. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ. ధర్మరాజు మనసు ఎందుకు వికలమైంది?

ఆ. ధర్మరాజు చేసిన పాపం ఏమిటి? ప్రాయశ్చిత్తంగా ఏమి చేశాడు?

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఇ. ధర్మరాజు చేసిన దానధర్మాలను చూసి ముంగిస ఏమన్నది?

ఈ. సక్తుప్రస్థుడు ఏ విధంగా జీవితం గడిపేవాడు?

ఉ. ఆకలితో ఉన్న ముసలివాణ్ణి సక్తుప్రస్థుడు ఎలా తృప్తిపరిచాడు?

ఊ. కడుపు నిండిన ముసలివాడు సక్తుప్రస్థుడితో ఏమన్నాడు?

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఒక్కో పేరాలో లేదా ఐదేసి వాక్యాలలో ఆలోచించి సమాధానాలు రాయండి.

అ. అతిథులు అంటే ఎవరు? అతిథి మర్యాద అంటే ఏమిటి?

ఆ. 'దయగల గుండె గలవారే ఆశకు దూరమౌతారు' దీనిమీద అభిప్రాయం ఏమిటి? వివరించండి.

ఇ. ముంగిస దేహం పూర్తిగా బంగారంగా మారాలంటే ఏం జరగాలి?

ఈ. సక్తుప్రస్థుడు సర్వభూతకోటిని దయతో చూసేవాడు కదా ! అంటే ఏమిటో వివరించండి.

ఉ. ఈ కథకు ఇంకే పేరు పెట్టవచ్చు? ఎందుకు? కారణాలు రాయండి.

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. ధర్మరాజు, సక్తుప్రస్థుడు ఇద్దరూ దానాలు చేశారు కదా! వీరిద్దరిలో ఎవరిది గొప్ప దానం? ఎందుకు?

ఆ. ఈ కథ ఆధారంగా మానవులందరూ అలవరచుకోవలసిన మంచి గుణాలు ఏమిటి?

SCERT ANDHRA PRADESH

IV. పదజాలం



1. కింది ఆధారాలకు తగిన పదాలు రాయండి.

ఉదా: ఇతరులకు ఉచితంగా అన్నంపెడితే అది అన్నదానం.

అ. ఉచితంగా చదువుచెబితే..

ఆ. అవసరమున్నవాళ్ళకు దుస్తులుఇస్తే.............................

ఇ. అవసరానికి రక్తాన్ని ఇస్తే..

ఈ. శరీర అవయవాలను ఇతరులకు ఇస్తే..........................

ఉ. లేనివాళ్ళకు భూమినిస్తే..

ఊ. చూపులేనివాళ్ళకు కళ్ళను ఇస్తే.................................

ఎ. ఇతరుల మేలుకోసం స్వచ్ఛందంగా శ్రమిస్తే.............................

2. కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

అ. పుణ్యకాలం = ... ఈ. నిర్విరామం = ...

ఆ. మనసు వికలం = ... ఉ. ధర్మబుద్ధి = ...

ఇ. ప్రాయశ్చిత్తం = ... ఊ. ఒడికట్టడం = ...

4. కింది పదాలకు వ్యతిరేకపదాలను పాఠంలో గుర్తించండి. ఆ పదాలతో వాక్యాలు రాయండి

అ. అసంతృప్తి × ....

ఆ. విరామం × ....

ఇ. అధర్మం × ....

ఈ. అనాదరణ × ....

V. సృజనాత్మకత

1. "అతిథిదేవోభవ" అనే శీర్షికతో చిన్న కథ రాయండి. (లేదా)
2. అతిథిమర్యాద కథను సంభాషణల రూపంలో రాసి ప్రదర్శించండి.

VI. ప్రశంస

- ఆకలిగా ఉన్నవాళ్ళకు అన్నంపెట్టడం, అవసరానికి సహాయంచేయడం వంటివి మంచి లక్షణాలు. మీ తరగతిలో ఇలా మంచి లక్షణాలు గలవాళ్ళు ఎవరు ఉన్నారు? వాళ్ళను అభినందించండి.

VII. ప్రాజెక్టు పని

- మర్యాద చేయడం / ఆతిథ్యం ఇవ్వడం ఒక్కో ప్రాంతంలో, ఒక్కో కుటుంబంలో, ఒక్కో రకంగా ఉంటుంది. వీటిని గురించి మీ మిత్రులతో మాట్లాడండి. వివరాలు సేకరించండి. ప్రదర్శించండి.

SCERT ANDHRA PRADESH

VIII. భాషగురించి తెలుసుకుందాం

అ) ఈ కింది పదాలు కలిపి రాయండి.

ఉదా॥ వెయ్యి	+	అమ్మా	=	(ఇ + అ = అ)	=	వెయ్యమ్మా
1. చిత్రు	+	ఎత్తు	=	....	=	....
2. అప్పటికి	+	ఏ	=	....	=	....
3. రాక	+	ఉంటే	=	....	=	....

పై పదాల్లో పూర్వస్వరం స్థానంలో వరసగా ఉ, ఇ, అ లు ఉన్నాయి. వాటికి ఎ, ఏ, ఉ అనే అచ్చులు కలిశాయి (పరం అయినాయి). ఏ అచ్చులు కలిశాయో అదే రూపం పూర్వస్వరాలకు వచ్చింది. అంటే పూర్వ స్వరాలు పోయి పరస్వరాలు మిగులుతాయి. తెలుగు సంధుల్లో ఈ మార్పు మనం గమనిస్తాం.

ఇక్కడ పూర్వస్వరాన్ని ఆధారంగా చేసుకొని సంధినిర్ణయం జరుగుతుంది. ఆ ప్రకారంగా (1) ఉత్వ, (2) ఇత్వ, (3) అత్వ సంధులు ఏర్పడే విధానాన్ని మీరు 6వ తరగతిలోనే తెలుసుకున్నారు.

ఆ) ఈ కింది పదాలను విడదీసి, సంధులను గుర్తించి, సంధి జరిగిన విధాన్ని చర్చించండి.

ఉదా॥ ఏమిటాకథ	=	ఏమిటి	+	ఆ కథ	=	ఇ + ఆ = ఆ	=	ఇత్వసంధి
1. జీవగడ్డయి	=	....	+	....	=	....	=	....
2. భాగ్యసీమయి	=	....	+	....	=	....	=	....
3. చేసుకోవాలని	=	....	+	....	=	....	=	....
4. సెలవిచ్చి	=	....	+	....	=	....	=	....
5. రానిదని	=	....	+	....	=	....	=	....
6. ఎవరికెంత	=	....	+	....	=	....	=	....
7. వచ్చింది+ఇప్పుడు	=	....	+	....	=	....	=	....
8. కవితలల్లిన	=	....	+	....	=	....	=	....

ఇ) ఇటువంటి పదాలను మొదటి రెండు పాఠాలనుండి తీసుకొని, వాటిని విడదీసి, లక్షణాలను చర్చించండి.

☐ విభక్తులు – ఉపవిభక్తులు

1. కింది వాక్యాలలోని విభక్తి ప్రత్యయాలను గుర్తించి, అవి ఏ విభక్తులో రాయండి.

ఉదా॥ సమావేశంలో చదివిన విషయం బాగుంది	–	'లో'	– షష్ఠీవిభక్తి
అ. గాలికి రెపరెపలాడుతున్నది.	=	....	....
ఆ. రహస్యాలను అన్వేషించండి.	=	....	....
ఇ. జంతువులు మనకంటె ముందున్నాయి.	=	....	....
ఈ. జ్ఞానేంద్రియాలచేత గ్రహిస్తాం.	=	....	....
ఉ. బాధవల్ల దుఃఖం వస్తుంది.	=	....	....
ఊ. ధ్వనులను బట్టి జంతువులను గుర్తించవచ్చు.	=	....	....
ఎ. రాముడు, ఆవు పాలు పిండుతున్నాడు.	=	....	....

	విభక్తి ప్రత్యయాలు		విభక్తులు
అ)	డు, ము, వు, లు	–	ప్రథమా విభక్తి
ఆ)	ని(న్), ను(న్), ల(న్), కూర్చి, గురించి	–	ద్వితీయా విభక్తి
ఇ)	చేత(న్), చే(న్), తోడ(న్), తో(న్)	–	తృతీయా విభక్తి
ఈ)	కొఱకు(న్), కై	–	చతుర్థీ విభక్తి
ఉ)	వలన(న్), కంటె(న్), పట్టి	–	పంచమీ విభక్తి
ఊ)	కి(న్), కు(న్), యొక్క, లో(న్), లోపల(న్)	–	షష్ఠీ విభక్తి
ఎ)	అందు(న్), న(న్)	–	సప్తమీ విభక్తి
ఏ)	ఓ! ఓరి! ఓయీ! ఓసీ!	–	సంబోధన ప్రథమా విభక్తి

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

2. కింది ఖాళీలను సరైన ప్రత్యయాలతో పూరించండి, విభక్తులను బ్రాకెట్లలో రాయండి.

ఉదా॥ ప్రహ్లాదుడు విష్ణువును గురించి తపస్సు చేశాడు. (ద్వితీయ)

అ. తేట తెలుగు మాటల .... పాటలు రాశాడు. (   )

ఆ. దేశము .... కాపాడిన వీరులు (   )

ఇ. దేశాన్ని .... కీర్తించారు కవులు. (   )

3. కింద గీత గీసిన పదాలను గమనించండి. వాటి నామవాచకం అసలురూపాన్ని గుర్తించి రాయండి.

ఉదా॥ కంటిలోని నలుసు చూడు. కన్ను

1. ఇంటికి వెలుగు ఇల్లాలు. ....
2. ఏటిలోని చేపపిల్ల. ....
3. ఊరి కట్టుబాట్లు. ....
4. కాలికి బుద్ధి చెప్పారు. ....

VUP5LR

పై వాక్యాల్లోని నామవాచకాల్లో వచ్చిన మార్పులు గమనించారుకదా. నామవాచకాలు వాక్యాలలో ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని సందర్భాల్లో వాటి స్వరూపం మారుతున్నది. (కన్ను – కంటిగా; ఇల్లు – ఇంటి గా; ఏరు – ఏటి గా; ఊరు – ఊరిగా; కాలు – కాలి గా; రాయి – రాతిగా మారాయి.) అలా మారేటప్పుడు నామవాచకం చివరి అక్షరం మీద 'ఇ' గాని, 'టి' గాని, 'తి' గాని చేరుతున్నాయి. వీటిని **'ఉపవిభక్తులు'** అంటారు. ఇవి చేరిన నామవాచకాలను **'ఔపవిభక్తికాలు'** అంటారు.

4. కింది నామవాచకాలకు ఇచ్చిన ఉపవిభక్తులు చేర్చి, ఔపవిభక్తికాలుగా మార్చి వాక్యాలు రాయండి.

ఉదా॥ చేయి + తి = చేతి : అతనికి చేతినిండా పని ఉంది.

1. గోరు + టి = ...

2. రోలు + టి = ...

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా?

1. అతిథి మర్యాద కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠ్యాంశాన్ని ధారాళంగా చదవగలను. ఔను / కాదు
   అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
4. పాఠ్యాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
5. ఇందులోని పదాలను సొంతవాక్యాలలో ప్రయోగించగలను. ఔను / కాదు
6. అతిథి మర్యాద పాఠానికి సంభాషణలు రాసి, నాటకీకరణ చేయగలను. ఔను / కాదు

VUQRBK

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

అందం కంటిని మాత్రమే ఆకట్టుకుంటుంది. కాని సౌశీల్యం హృదయాన్నే దోచుకుంటుంది – రామకృష్ణ పరమహంస

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

3. ఆనందం

(ఉపవాచకం)

అవి శీతాకాలపు సెలవురోజులు. సుశీల్, సునీత, సాగర్‌లకు చాలా విసుగ్గా ఉంది. ఇంట్లోనే ఉంటూ కలసి ఆడుకోటం తప్ప వేరే పనేదీ లేదు. ఏ మాత్రం సాహసోపేతంగా గానీ, ఉత్సాహంగా గానీ లేని పని అది. వాళ్ళ స్నేహితులు చాలామంది వాళ్ళ అమ్మానాన్నలతో బంధువుల ఊళ్ళకు వెళ్ళారు. ఈసారి వీళ్ళ నాన్నకు చాలా పని ఉండటంవల్ల ఇదివరకటిలా కొత్త ప్రదేశాలు చూసేందుకు వెళ్ళలేకపోయారు.

తలగడలతో కొట్టుకుంటూ, ఇంట్లో పరుగులు పెడుతూ ఉంటే, వాళ్ళ పిన్ని సావిత్రి, “ఏమిటిది? వెళ్ళండి. పనికి అడ్డురాకండి,” అంది.

“అబ్బా ఇంకేం చేయాలి మేము?”

వాళ్ళ విసుగును లెక్కపెట్టకుండా ,“ ఈ దిండు తొడుగులూ, కుషన్లూ పాడుచేయకండి, మీలాంటి పిల్లలు ఆడాల్సిన ఆట కాదిది,” అని గట్టిగా చెప్పింది సావిత్రి పిన్ని.

విసుగ్గా, గట్టిగా “మరి మేమేం చెయ్యాలి?” అన్నాడు సుశీల్.

“బయటికెళ్ళి ఆడుకోగూడదూ?” అంటూ ఆమె సలహా ఇచ్చింది.

“మూడు రోజులుగా అదే కదా చేస్తున్నాం. నాకు చాలా విసుగ్గా ఉంది. కొత్తగాను, ఉత్సాహంగాను లేనే లేదు,” అన్నాడు సాగర్.

SEERT ANDHRA PRADESH

www.apteachers.in

“ఏం చేయటానికీ తోచకపోతే వంటింట్లో నాకు సాయంచేయండి. కొత్త వంటకాలు తయారుచేద్దాం,” అంది సావిత్రి పిన్ని.

“ఈ ఆలోచన మాకేం నచ్చలేదు,” సుశీల్, సాగర్ కలిసి అన్నారొకేసారి. “ పద, బయటికెళ్ళి ఆడుకుందాం,” అనుకుంటూ ఇద్దరూ బయల్దేరారు.

వాళ్ళ వెనకే సునీత వెళ్తూంటే, “నా చిన్ని సునీతా! నువ్విక్కడే ఉండి నాకు సాయం చెయ్యవచ్చుకదా!” అంది సావిత్రి పిన్ని.

“సారీ, పిన్నీ,” అంటూ, సునీత బయటికి పరుగులు పెట్టింది. లేకపోతే ఆవిడ బలవంతంమీద ఈ పూట వంటింటి పనులన్నీ తనొక్కతే చేయాల్సి వస్తుందేమోనని భయం వేసింది ఆమెకు.

పిల్లలందరూ ఇంట్లోంచి బయటికి వచ్చి పచ్చికబయలులో గడ్డి కోస్తున్న తోటమాలి దగ్గరికి వెళ్ళారు. అతను “ఏమిటి సుశీల్ బాబూ! తోటపనిలో మెలకువలు నేర్చుకుంటావా?” అని అడిగాడు సుశీల్‌ని.

“అది కాదు తాతా,” బాధగా అన్నాడు సుశీల్. “మాకందరికీ సెలవులిప్పుడు. ఏం చేయాలో ఎవరికీ తోచడంలేదు.”

“చక్కటి పూలు కోసి మంచి పూలగుత్తి మీ అమ్మగారికి ఇవ్వండి. ఆమె తప్పకుండా సంతోషిస్తారు.”

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

"ప్చ్... ఇంకేం చేద్దాం? కొన్ని పూలు కోసి చక్కటి పూలగుత్తి తయారుచేద్దాం పదండి," అన్నాడు సుశీల్.

రోజాపూలు చాలా బాగున్నాయి. చేమంతి పువ్వులూ తాజాగా అందంగా ఉన్నాయి. తోట వందలకొద్దీ పూలతో కళకళలాడుతూ ఉంది. వాటిలో వేటిని కొయ్యాలో, మొగ్గలుగా ఉన్న కారణంగా వేటిని కొయ్యగూడదో తోటమాలి తాతయ్య చెప్పాడు. చక్కటి పూలగుత్తి తయారైంది. "దీన్ని చూసి సంతోషించేవాళ్ళుండే చోటికి తీసుకు వెళ్ళి ఇద్దాం! సరేనా?" అన్నాడు సాగర్.

"ఎక్కడికి?" సుశీల్ అడిగాడు.

"ముసలివాళ్ళంతా ఉండే వృద్ధాశ్రమం గుర్తుందా నీకు? ఒంటరిగా, చేసేందుకేమీ లేకుండా ఉంటారు పాపం. వాళ్ళు దీన్ని తప్పకుండా ఇష్టపడతారు. నాకు తెలుసు"

సుశీల్‌కు, సునీతకు కూడా ఈ ఆలోచన నచ్చింది. "మనకు ఉత్సాహంగా లేకపోయినా, కనీసం అది లేనివాళ్ళకు, ఉత్సాహాన్ని ఇచ్చేందుకు ఇలాంటి పనులు చెయ్యాలి," అన్నారిద్దరూ.

"ఐతే, ఒకటి సరిపోదేమో, మరికొన్ని పూలు కోసి ఇంకొన్ని పూలగుత్తులు చేస్తే బాగుంటుంది కదా!" అనుకొని ముగ్గురూ కలిసి మరికొన్ని పూలగుత్తులు తయారుచేసుకొని, పది నిమిషాల నడక దూరంలో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్ళారు.

SCERT ANDHRA PRADESH

ఆశ్రమంలో ఉన్న వృద్ధులను గురించి చిన్నపిల్లలు తీసుకుంటున్న శ్రద్ధకు వాళ్ళ ముఖాల్లో సంతోషం కనిపించింది. పిల్లలకు వాళ్ళందరూ కృతజ్ఞతలు చెప్పారు. వీళ్ళు ముగ్గురూ అక్కడే వాళ్ళతో పాటు కూర్చుని కబుర్లు చెప్పారు. వాళ్ళలో కొంతమంది మాట్లాడకుండా కూర్చుని ఉన్నారు. మరి కొంతమంది తమ బాధను దాచుకునేందుకు వాళ్ళతో మాట్లాడుతూ, పిల్లలెక్కడుంటున్నారో, ఎక్కడ చదువుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. చివరికి ఆశ్రమంలో భోజనానికి ఉండిపొమ్మని వాళ్ళు పిల్లలను బలవంతపెట్టారు. కానీ, సుశీల్ వినయంగా, "ఇంట్లో మా అమ్మ మాకోసం ఎదురు చూస్తూంటుం"దని చెప్పాడు.

రెండు రోజుల తరవాత పిల్లలు మరికొన్ని పూలు పట్టుకొని అక్కడికి వెళ్ళారు. మళ్ళీ వాళ్ళతో కబుర్లు. 'రోజంతా ఏం చేస్తూ ఉంటా' రని వాళ్ళను సుశీల్ అడిగాడు, మాటలమధ్య. "ఏముంది? కాస్సేపు కూర్చుంటాం. కొద్దిసేపు దైవప్రార్థన చేసుకుంటాం. కాస్సేపు మాట్లాడుకుంటాం. భోంచేస్తాం. పడుకుంటాం. ఈ వయసులో ఇంతకన్నా ఏం చేయగలం?" అన్నారు వాళ్ళలో ఒకతను.

"అంటే కాలక్షేపానికి ఇక్కడేం లేదన్నమాట. కనీసం టీ.వీ. కూడా?" సాగర్ ఆశ్చర్యపోతూ అడిగాడు.

ఒక పెద్దాయన దగ్గుతూ అన్నాడు "ఇదివరకొక బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ఉండేది. అది చెడిపోయి మరమ్మతుకు వెళ్ళింది. మళ్ళీ వెనక్కి రాలేదు. వార్తాపత్రికలు, వారపత్రికలు వస్తుంటాయి. అప్పుడప్పుడు అవి చదువుకుంటాం."

పిల్లలకు చాలా బాధ కలిగింది. సిగ్గువేసింది కూడా. తమకైతే అన్నీ ఉన్నాయి. అయినా ఎప్పుడూ ఏదో ఒకదానికి గొడవే. ఇంటికి వెళ్ళిన తరువాత వృద్ధాశ్రమాన్ని గురించీ, అక్కడుండేవాళ్ళను గురించీ, కాలక్షేపం కోసం వాళ్ళకేమీ లేకపోవటం గురించే చర్చ జరిగింది.

"వాళ్ళకోసం ఒక టీ.వీ. కానీ, రేడియో కానీ కొని ఇస్తే బాగుంటుంది," అన్నాడు సాగర్. "మనం దాచుకున్న డబ్బులన్నీ పెట్టినా, అలాంటిది ఏదీ కొనలేం" అంది సునీత.

"మనం చేయగలిగిందల్లా మన డబ్బులతో ఓ సినిమాకో, మరోదానికో కొన్ని టికెట్లు కొనివ్వగలం అంతే!"

"సినిమా... టికెట్స్..." సుశీల్ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఒక్కసారి గట్టిగా "అంతే!" అంటూ అరిచాడు.

సునీత, సాగర్ ఒక్కసారే అడిగారు "ఏమనుకుంటున్నావ్ మనసులో నువ్వు?" అని. సుశీల్ మెరిసే కళ్ళతో అన్నాడు "మీకూ తెలుసుగా! మన స్కూలు నాటకాల్లో నటించిన అనుభవం మన ముగ్గురికీ బాగావుంది. మనం వాళ్ళకోసం ఉచితంగా ఓ ప్రదర్శన ఇస్తే కనీసం వాళ్ళను ఆనందపరచి నట్టవుతుందిగా?"

సాగర్ సరేనన్నాడు. కానీ సునీతకు ఈ ఆలోచన నచ్చలేదు. "కేవలం ముగ్గురితోనే ప్రదర్శన ఏమంత బాగుండదు. తప్పనిసరిగా యింకా కొంతమంది కావాలిగా మరి ఇదంతా మనవల్లవుతుందా అని?"

"తోటమాలి తాతయ్య, సావిత్రి పిన్ని స్టేజీకి వెనక మనకు తప్పకుండా సాయంచేస్తారు. నాకు తెలుసు!" అన్నాడు సాగర్. "స్కూల్లో నితిన్ అని నాకో స్నేహితుడున్నాడు. మీకు గుర్తుంది కదా. నితిన్ ఈ నాటకంలో పాల్గొంటాడు. ఇంకా కొంతమందిని తీసుకొని వస్తాడు కదా."

సునీత ఒప్పుకొంటూ ఇలా అంది. "మనం దీన్నొక ఛారిటీ షో లాగ చేస్తే బాగుంటుంది. కొన్ని టికెట్లు ఇరుగుపొరుగువాళ్ళకు అమ్ముదాం. ఇలా మనం జమచేసే డబ్బుతో కనీసం రేడియోసెట్టయినా కొని ఇవ్వవచ్చుగా!"

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

అంతే, వెంటనే సాగర్ నితిన్ ఇంటికి వెళ్ళాడు. మరో రెండు గంటలకల్లా సాగర్ నవ్వుతూ, తుళ్ళుతూ గర్వంగా ఇంటికొచ్చి నితిన్ సాయంత్రమే తన చిన్ని ఇద్దరు కూతుళ్ళతో పాటూ వాళ్ళింటికొస్తున్నాడని ప్రకటించాడు.

ఇంకా చేయవలసింది చాలాఉంది. "మరి టికెట్లెక్కడ ప్రింట్ చేద్దాం? " సునీత అడిగింది.

"ప్రింట్ చేయవలసిన పని లేదు. మనకు తెలిసినవాళ్ళనీ, ఇరుగుపొరుగువాళ్ళనీ, ప్రదర్శనకు రమ్మందాం. తమకు తోచిన విరాళం ఇమ్మని అడుగుదాం. అంతే!" సుశీల్ విడమరిచి చెప్పాడు.

"మరి ప్రదర్శనకు చోటు ఎక్కడుంది? "

"వృద్ధాశ్రమం ఉన్నది పెద్ద ఆవరణలో కదా! దాని పక్కనే ఆటస్థలముంది, అక్కడ."

ఈ ఆలోచన అందరికీ నచ్చింది. సాయంత్రం నితిన్, తన చెల్లెళ్ళు తమన్నా, వీణలతో కలిసి రాగానే, ఏ నాటకం వేయాలని చర్చించుకోడం మొదలుపెట్టారు. నితిన్ తెచ్చిన పుస్తకాల్లో వెతికి వెతికి 'గుశ్వం' అన్న హాస్యనాటకాన్ని ఎంపిక చేసుకున్నారు.

సుశీల్ ఆరోజు రాత్రీ, మరుసటి రోజు పగలంతాను కదలకుండా కూర్చుని నాటక సంభాషణలు రాశాడు. మిగతావాళ్లు ఇంటింటికీ వెళ్ళి వాళ్ళను ఆహ్వానించి విరాళాలు సేకరించారు. అలా వాళ్ళంతా కొంత మొత్తం పోగు చేయగలిగారు.

మూడో రోజున నాటక ప్రదర్శనకు రిహార్సల్సుమొదలయ్యాయి. స్కూల్లో నాటకాలు వేయటంలో మంచి అనుభవమున్న నితిన్ ఈ నాటకానికి దర్శకత్వం వహించాడు. ప్రదర్శనకు ముందు వారం రోజులు ఎలా గడిచి పోయాయో వాళ్లకే తెలియలేదు. ప్రతి రోజూ కనీసం మూడు గంటలు రిహార్సల్సు చేసేవాళ్ళు. తక్కిన రోజంతా స్టేజి ఎలా ఉండాలి, దుస్తులెలా ఉండాలి, ఇరుగుపొరుగువాళ్ళనెలా ఆహ్వానించాలి. ఇలాంటి విషయాలను గురించిన చర్చే.

SCERT ANDHRA PRADESH



www.apteachers.in

చివరికి ప్రదర్శన రోజు రానే వచ్చింది. అంతకు ముందురోజే వృద్ధాశ్రమం నిర్వహించే మేనేజరు దగ్గరి నుంచి అనుమతి తీసుకొనేందుకు వెళ్ళారు. ఆయన ఎంతో ఆనందంగా అంగీకరించారు. అక్కడి వృద్ధులకు ఆశ్చర్యం కలిగేలా ఒక్కరోజు ముందు మాత్రమే వాళ్ళకోసం తాము వేస్తున్న నాటకాన్ని గురించి చెప్పారు. ప్రదర్శన రోజున పొద్దుటినుంచే పిల్లలు తమకోసం వేస్తున్న నాటకంకోసం ఆ ఆశ్రమంలోనివాళ్ళంతా ఎంతో ఉత్కంఠతో ఎదురు చూడసాగారు.

కర్రలు, కర్టెన్‌లతో వరండాలో స్టేజీ తయారు చేసుకున్న తరవాత ఎదురుగా వున్న ఆటస్థలంలో ప్రేక్షకుల కోసం బల్లలు, కుర్చీలు వంటివి వేయటం జరిగింది. వందమంది కూర్చునేందుకు వీలుగా ఆశ్రమంలోంచి కొన్ని, ఇరుగుపొరుగు ఇళ్ళలోంచి కొన్ని, తమ ఇళ్ళనుంచి కొన్ని కుర్చీలు సేకరించి తెచ్చారు.

ప్రదర్శన బ్రహ్మాండంగా జరిగింది. పిల్లలు అద్భుతంగా నటించారని అందరూ అభినందించారు. నాటకంలోని హాస్య సన్నివేశాల్లో అందరూ విరగబడి నవ్వుతూ ఆనందించారు.

నాటక ప్రదర్శన తరవాత తాము 800 రూపాయలు విరాళాల ద్వారా సేకరించామని, దానికి తాము పొదుపుచేసి దాచుకున్న డబ్బులు కలిపి రేడియోతో పాటు ఒక టేప్‌రికార్డర్ కూడా వృద్ధాశ్రమానికి కొని ఇవ్వగలుగుతున్నామని సుశీల్ ప్రకటించాడు. ఈ సెలవులను ఇలా పెద్దవాళ్ళ ఆనందంకోసం వినియోగించిన పిల్లలను చూసి వృద్ధులంతా చాలా ఆనందించారు. అందరినీ దీవించారు.

–మూలం: నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

1. ఆనందం కథ ఎలా ఉంది? దీన్ని గురించి మీ అభిప్రాయం చెప్పండి.
2. సెలవులలో సుశీల్, సునీత, సాగర్‌లు నాటకం వేశారు కదా! మరి మీరు సెలవులలో ఏమేం చేస్తారు?
3. సుశీల్, సాగర్, సునీత నాటకం వేసి, దాని ద్వారా డబ్బు పోగుచేసి వృద్ధులకు సహాయ పడ్డారుకదా! అట్లాగే ఏ ఏ మంచి పనులు ఎవరెవరికోసం చేయవచ్చు?
4. ఈ కథలో మీకు బాగా నచ్చిన సంఘటన ఏది ? ఎందుకు?
5. ఈ కథను మీ సొంతమాటల్లో రాయండి.
6. సుశీల్, సాగర్, సునీతల స్థానంలో మీరే ఉంటే, మీ మిత్రులతో కలసి వృద్ధాశ్రమానికి ఎలా సాయపడతారు? ఆలోచించి రాయండి?

ఏ ఋణమైనా తీర్చుకోవచ్చు కాని తల్లి ఋణం తీర్చుకోలేం – జ్యోతిరావ్ పూలే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

4. మేలిమి ముత్యాలు

- శతక కవులు

ఆలోచించండి - మాట్లాడండి.

ప్రశ్నలు :

1. చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?

2. చిత్రంలో మాట్లాడుతున్నది ఎవరు? ఆయన ఏం చెప్తున్నారు? దాని భావం ఏమిటి?

3. ఇలాంటి పద్యాలు మీకు తెలిసినవి చెప్పండి.

నేపథ్యం :

పిల్లల్లో మంచి ప్రవర్తన కలిగించడం, నైతికవిలువలను పెంపొందించడం ఈ పాఠం ముఖ్య ఉద్దేశం. ఇందులోని పద్యాలు వివిధ శతకాలనుంచి తీసుకొన్నవి.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాలు చూడండి. వీటి ఆధారంగా పద్యాలు వేటికి సంబంధించినవో ఊహించండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.



★ క. కలిమిగల లోభికన్నను
విలసితముగఁ బేద మేలు వితరణి యైనన్
చలిచెలమ మేలు కాదా
కులనిధి యంభోధికన్న గువ్వలచెన్నా! 1
– గువ్వల చెన్న శతకం

★ క. అవయవహీనుని, సౌంద
ర్యవిహీను, దరిద్రు, విద్యరానియతని, సం
స్తవనీయు, దేవు, శ్రుతులన్
భువి నిందింపఁ దగదంద్రు బుధులు కుమారా। 2
– కుమార శతకం

★ ఆ. పుస్తకముల నీవు పూవువలెను జూడు
చింపఁబోకు మురికిచేయఁబోకు
పరుల పుస్తకముల నెరవు తెచ్చితివేని
తిరిగి యిమ్ము వేగ, తెలుఁగు బిడ్డ। 3
– తెలుగుపూలు శతకం

★ తే. సానఁబెట్టిన వజ్రంబు లీను కాంతి
పొలము జక్కగ దున్నిన ఫలమునిచ్చు
నటులె యజ్ఞానియైనను నవనిపైని
విద్య నేర్చినయేని వివేకియగును. 4
– అజ్ఞాత కవి

★ ఆ. పుత్తడిగలవాని పుండుబాధైనను
వసుధలోన చాల వార్తకెక్కు
పేదవాని యింట పెండ్లైన యెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ. 5
–వేమన శతకం

★ ఉ. ఆపదలందు ధైర్యగుణ, మంచిత సంపదలందుఁ దాల్మియున్,
భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ, మాజి బా
హాపటుశక్తియున్, యశమునం దనురక్తియు, విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్
6
– సుభాషిత రత్నావళి

VUY1NE

★ ఆ. పత్రికొకటియున్న పదివేలసైన్యము
పత్రికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రికలేకున్న
వాస్తవమ్ము నార్లవారి మాట.
7
– నార్లవారి మాట

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

★ తే. మొదలఁ జూచినఁ గడు గొప్ప పిదపఁ గుఱుచ
యాది గొంచెము తర్వాత నధికమగుచుఁ
దనరు, దినపూర్వ, పరభాగజనితమైన
ఛాయపోలికఁ గుజనసజ్జనుల మైత్రి. 8

– సుభాషిత రత్నావళి

★ తే. సత్యసూక్తి ఘటించు ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు జనులకు గలుషమడఁచు
గీర్తిఁ బ్రకటించు చిత్తవిస్ఫూర్తిఁ జేయు
సాధుసంగంబు సకలార్థ సాధకంబు. 9

– సుభాషిత రత్నావళి

★ సీ. తల్లిగర్భమునుండి ధనము తేడెవ్వఁడు,
వెళ్ళిపోయెడినాడు వెంట రాదు
లక్షాధికారైన లవణమన్నమె కాని
మెఱుగు బంగారంబు మ్రింగఁ బోడు
విత్తమార్జన చేసి విఱ్ఱవీగుటె కాని,
కూడఁబెట్టిన సొమ్ముఁ గుడువఁ బోడు
పొందుగా మఱుగైన భూమిలోపల పెట్టి
దానధర్మము లేక దాచి దాచి

తే. తుదకు దొంగలకిత్తురో? దొరలకవునొ?
తేనె జుంటీగ లియ్యవా తెరువరులకు?
భూషణ వికాస! శ్రీ ధర్మపుర నివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర! 10

– నరసింహ శతకం

SCERT ANDHRA PRADESH

కవి పరిచయాలు		
కవి	కాలం	రచన
1. గువ్వల చెన్నడు	16వ శతాబ్ది	గువ్వల చెన్న శతకం
2. పక్కి అప్పలనర్సయ్య	16వ శతాబ్ది	కుమార శతకం
3. నార్ల చిరంజీవి	20వ శతాబ్ది	తెలుగుపూలు శతకం
4. అజ్ఞాత కవి	--	--
5. వేమన	17వ శతాబ్ది	వేమన శతకం
6. నార్ల వెంకటేశ్వరరావు	20వ శతాబ్ది	నార్లవారి మాట
7. ఏనుగు లక్ష్మణకవి	17వ శతాబ్ది	సుభాషిత రత్నావళి
8. శేషప్పకవి	18వ శతాబ్ది	నరసింహ శతకం

పద్యాలకు భావాలు

1. ఓ గువ్వల చెన్నా! ధనికుడైన పిసినారి కంటే దానగుణమున్న పేదవాడే మేలు. అనంత జలరాశి గల సముద్రుడికంటే మంచినీరున్న గొయ్యి మేలు కదా!

2. కుమారా! భూమిపైన అవయవలోపం ఉన్నవాళ్ళనూ అందంగా లేనివాళ్ళనూ పేదవాళ్ళనూ నిరక్షరాస్యుణ్ణీ గొప్పవాళ్ళనూ దైవాన్నీ వేదాలనూ నిందించగూడదని పెద్దలు చెబుతారు.

3. ఓ తెలుగు బిడ్డా! పుస్తకాలను పువ్వుల్లా చూడు. చింపవద్దు. మురికి చేయవద్దు. ఇతరుల పుస్తకాలు అడిగి తెచ్చుకొంటే వాటిని త్వరగా తిరిగి ఇచ్చివేయాలి.

4. సానబెడితేనే వజ్రం కాంతిని వెదజల్లుతుంది. చక్కగా దున్నితేనే పొలం పంటనిస్తుంది. అలాగే భూమిమీద ఎంత అజ్ఞాని అయినా సరే చదువుకుంటేనే వివేకి అవుతాడు.

5. ఓ వేమా! భూమిమీద ధనవంతుడు చిన్న కురుపుతో బాధ పడినాకూడా పెద్దగా ప్రచారమవుతుంది. కాని పేదవాడి ఇంట్లో పెళ్ళి జరిగినా కూడా ఎవరికీ తెలియదు.

6. ఆపదలు వచ్చినప్పుడు ధైర్యం, ఐశ్వర్యం వచ్చినప్పుడు ఓర్పు, సభల్లో వాక్పాటవం, యుద్ధంలో శౌర్యం చూపడం, కీర్తిమీద ఆసక్తి, విద్య నేర్చుకోవాలనే కోరిక – ఇవి ఉత్తములకు సహజ గుణాలు.

7. ఒక పత్రిక వేలాది సైన్యంతో సమానం; ఎంతోమంది మిత్రులతో సమానం. పత్రిక లేకపోతే ప్రజలకు రక్షణ ఉండదు. సమాజంలోని మంచి చెడులను భయంలేకుండా పత్రికలు తెలియజేస్తాయి. అందువల్ల సమాజంలో పత్రికలు ఉండాలి.

8. చెడ్డవాళ్ళ స్నేహం, ఉదయంపూట నీడలాగ మొదట ఎక్కువగా ఉండి క్రమక్రమంగా తగ్గిపోతుంది. మంచివాళ్ళతో స్నేహం, సాయంకాలపు నీడ లాగ మొదట చిన్నదిగా ఉండి క్రమక్రమంగా పెరుగుతూ వస్తుంది. బుద్ధిమంతుడు ఏది మంచిదో తెలుసుకోవాలి.

9. మంచివాళ్ళతో సహవాసం మందకొడితనాన్ని పోగొడుతుంది. సత్యాన్ని మాట్లాడేలా చేస్తుంది. మంచి గౌరవాన్ని ఇస్తుంది. పాపాలను పోగొడుతుంది. మనస్సును బాగుచేస్తుంది. కీర్తిని వ్యాపింపజేస్తుంది. ఇన్ని మాటలెందుకు? లోకంలో అది చేయలేని మంచిపని అంటూ లేదు.

10. శ్రీ ధర్మపుర నివాసుడా! ఆభరణాలచేత ప్రకాశించేవాడా! పాపాలను దూరంచేసేవాడా! దుర్మార్గులను పారదోలే వాడా! ఓ నరసింహా! తల్లికడుపులోనుంచి పుట్టినప్పుడు ఎవ్వడూ ధనాన్ని వెంట తీసుకొనిరాడు. పోయేటప్పుడు తన వెంట తీసుకొని వెళ్ళలేడు. లక్షాధికారైనా ఉప్పుతో కూడిన ఆహారాన్నే కాని బంగారాన్ని తినలేడు. డబ్బు సంపాదించి గర్వం పెంచుకోడమే కానీ తాను కూడబెట్టిన సొమ్మును తినడు. అలాంటిదాన్ని దానం, ధర్మం చేయకుండా భూమిలో పాతిపెడుతూ ఉంటాడు. తేనెటీగలు తేనెను బాటసారులకు సమర్పించుకొన్నట్లు ఆ సొమ్మును అనుభవించకుండానే చివరకు దొంగలపాలో రాజులపాలో చేస్తాడు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. పాఠంలోని పద్యాలను రాగంతో పాడండి. అలాగే భావం అర్థమయేలా చదవండి.
2. మీ తరగతిలో ఇద్దరు జతగా కూర్చోండి. ఒకరు పద్యం చదివితే ఇంకొకరు భావం చెప్పండి.
3. ఈ పాఠానికి మేలిమి ముత్యాలు అనే పేరు తగిన విధంగా ఉందా? ఎందువల్ల?

II. చదవడం - రాయడం

1. పాఠంలోని ఏ ఏ పద్యాలలో ప్రాసపదాలు ఎక్కువగా ఉన్నాయి? వాటిని గుర్తించండి.

2. పాఠం ఆధారంగా కింది విషయాలకు తగిన పద్యాలను చదవండి. పద్యభావాన్ని సొంతమాటల్లో చెప్పండి.

అ. "కష్టపడితే ఫలితం ఉంటుంది"

ఆ. ఎవర్నీ చిన్నచూపు చూడగూడదు.

ఇ. మంచివాళ్ళతో సావాసం మేలు చేస్తుంది.

ఈ. పుస్తకాలను పువ్వుల్లా చూడాలి.

3. పాఠంలోని పద్యాలు ఆధారంగా కింద తెలిపినవాటిని దేనితో పోల్చారో చెప్పండి.

అ. ధనికుడైన పిసినారి

ఆ. పేదవాడు

ఇ. చెడ్డవాళ్ళ స్నేహం

ఈ. మంచివాళ్ళ స్నేహం

ఉ. డబ్బు సంపాదించి కూడబెట్టడం

ఊ. కోటిమంది మిత్రులు

4. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ. ఎవరెవరిని చులకనగా చూడగూడదు?

ఆ. పుస్తకాలను మనం ఎలా జాగ్రత్తగా ఉంచుకోవాలి?

ఇ. చదువుకొంటే ఎవరైనా ఎలా మారతారు?

ఈ. మంచివారి సహజ గుణాలేవి?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

5. పాఠంలోని పద్యాలు ఆధారంగా చేసుకొని తప్పొప్పులు గుర్తించండి.

అ. ఎవరిదగ్గర నుంచి అయినా పుస్తకాలు తెచ్చుకుంటే వాళ్ళు అడిగిన వెంటనే ఇవ్వాలి. ( )

ఆ. కష్టపడ్డ తరవాత పొందే సుఖం ఎంతో గొప్పగా ఉంటుంది. ( )

ఇ. పత్రికలు లేకుంటే ప్రజలకు రక్షణ లేదు. ( )

ఈ. ధనవంతుడి విషయాలు తొందరగా ప్రచారం కావు. ( )

ఉ. మంచివాళ్ళతో స్నేహం చేస్తే, వాళ్ళ కీర్తి కూడా వ్యాప్తి చెందుతుంది. ( )

ఊ. ఎవరైనా అన్నం తింటారేకాని బంగారం తినరు. ( )

ఎ. సంపాదించిన సొమ్మును అనుభవించకుండా దాచిపెట్టాలి. ( )

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

అ. ధనికుడైన పిసినారిని సముద్రంతో, దానగుణమున్న పేదవాడిని మంచినీటి మడుగుతోనూ పోల్చడాన్ని గురించి మీ అభిప్రాయం తెలపండి.

ఆ. అవయవలోపం ఉన్నవాళ్ళనూ, అందంగా లేనివాళ్ళనూ చులకనగా చూడగూడదని తెలుసుకొన్నారు కదా! కాబట్టి వాళ్ళను అందరితో సమానంగా చూడటానికి ఏం చేయాలి?

ఇ. ఎంతటి అజ్ఞాని అయినా చదువుకొంటే వివేకి అవుతాడనే విషయాన్ని సమర్థిస్తూ రాయండి.

ఈ. "సుభాషిత రత్నావళి" పద్యంలో కవి, స్నేహాన్ని నీడతో పోల్చాడు కదా! ఇది సరైనదేనా? దీనిమీద మీ అభిప్రాయం తెలపండి.

ఉ. "ధనవంతులు చేసే చిన్న పనికి కూడా గొప్ప ప్రచారం లభిస్తుంది. అదే పేదవాళ్ళ గొప్పపనికి కూడా ఎలాంటి ప్రచారం ఉండదు." అని వేమన ఎన్నో వందల సంవత్సరాల కిందట అన్నాడు కదా! ఈ పరిస్థితే నేడుకూడా ఉందా? ఇలా ఎందుకు ఉంటుంది?

ఊ. కిందివాటిలో ఏది సరైనదని భావిస్తున్నారు? ఎందుకో వివరించండి.

1. డబ్బు సంపాదిస్తే పొదుపు చేసి, అనుభవించాలి.
2. డబ్బు సంపాదిస్తే పొదుపు చేసి దానం చేయాలి.
3. డబ్బు సంపాదిస్తే దానంచేయాలి, అనుభవించాలి.
4. దానం చేయడంకోసం, అనుభవించడంకోసం డబ్బు సంపాదించక పోవడం మేలు.

SCERT ANDHRA PRADESH

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. పుస్తకాలను పువ్వుల్లాగ జాగ్రత్తగా చూడాలని తెలుసుకున్నారు కదా! పుస్తకాల గొప్పతనం ఏమిటి? వాటిని గురించి ఎందుకు జాగ్రత్తతీసుకోవాలి?

ఆ. మంచివాళ్ళతో స్నేహంచేస్తే కలిగే ప్రయోజనాలు ఏమిటి?

ఇ. "పత్రికలు పదివేలసైన్యంతో, కోటిమంది మిత్రులతో సమానం". అని తెలుసుకున్నారు కదా! పత్రికలవల్ల ఉపయోగాలు వివరించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

IV. పదజాలం



1. కింది పేరాలోని గీత గీసిన పదాలకు అర్థాలు తెలుసుకోండి. అవే అర్థాలనిచ్చే పదాలతో పేరాను తిరిగి రాయండి.

ఒక ఊళ్ళో ఒక లోభి ఉండేవాడు. అతను ఎంతో ధనం కూడబెట్టాడు. ఆ సొమ్ము తాననుభవించడు, ఎవరికీ ధర్మం చేయడు. పుత్తడితో నగలు చేయించుకొని వాటిని చూసుకొని విర్రవీగేవాడు. చదువు నేరిస్తే వివేకం కలుగుతుందని ఎంతమంది చెప్పినా అజ్ఞానంవల్ల వినలేదు. తుదకు ఆ సంపాదన దొంగలపాలైంది. సత్యాన్ని గ్రహించాడు. చదువు మొదలుపెట్టాడు. అందరూ హర్షించారు.

2. కింది పదాలను మీరు మాట్లాడే భాషలోకి మార్చి రాయండి.

ఉదా : వృక్షంబు – వృక్షము – వృక్షం

అ. వజ్రంబు ఆ. ప్రాణంబు ఇ. సంగంబు ఈ. సాధనంబు ఉ. బంగారంబు

3. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు సమానార్థకాలు రాయండి.

ఉదా : సంపదతో గర్వపడగూడదు. (కలిమి)

అ. సముద్రంమీద ఓడలు ప్రయాణిస్తాయి. ( )

ఆ. పున్నమిరాత్రి చంద్రుడు ప్రకాశిస్తాడు. ( )

ఇ. భూమిమీద ఎవరూ శాశ్వతంగా ఉండరు. ( )

ఈ. వికలాంగులను నిందించగూడదు. ( )

4. కింది వాక్యాలలోని గీత గీసిన పదాలను చదివి ఖాళీలలో వాటికి వ్యతిరేక పదాలు రాయండి.

అ. కలిమిలో గర్వపడకూడదు. .... లో కుంగిపోగూడదు.

ఆ. సజ్జనులతో స్నేహం చేయాలి. ....దూరంగా ఉండాలి.

ఇ. సత్యాన్ని పలకడం అలవరుచుకోవాలి. .... అనర్థాలకు దారి తీస్తుంది.

ఈ. కీర్తి రావాలంటే కష్టపడాలి. .... మాత్రం అరక్షణంలో వస్తుంది.

ఉ. ఆకలీ దప్పికా నిద్రా దరిద్రుడికీ .... కీ ఒకేలా ఉంటాయి.

5. కింది ప్రకృతి పదాలు చదవండి. వాటికి సంబంధించిన వికృతి పదాలు రాయండి.

అ. పుస్తకం ---------------- ఆ. సుఖం ----------------

ఇ. భూమి ---------------- ఈ. ధర్మం ----------------

ఉ. శ్రీ --------------- ఊ. గౌరవం ----------------

ఎ. భృంగారం - ------------- ఏ. ప్రాణం ----------------

V. సృజనాత్మకత

☐ పాఠంలోని పద్యాలను ఆధారంగా చేసుకొని మంచి సూక్తులను, నినాదాలను తయారుచేయండి. వాటిని ప్రదర్శించండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

VI. ప్రశంస

1. ఇతర భాషలలోని మంచి సూక్తులను తెలుసుకోండి. వాటిని గురించి చర్చించండి.

2. కింది పట్టికలోని అంశాలను చదవండి. మీరు చేసేవి, చేయనివి గుర్తించండి.

అ. నేను ఎవరి దగ్గరయినా పుస్తకం తీసుకొంటే వెంటనే చదివి తిరిగి ఇస్తాను.

ఆ. నేను నా తరగతిలో కొద్దిమందితోనే మర్యాదగా ఉంటాను.

ఇ. నేను డబ్బు ఖర్చుపెట్టకుండా దాచుకుంటాను.

ఈ. నేను కేవలం మంచివాళ్ళతో మాత్రమే స్నేహం చేస్తాను.

ఉ. నా పుస్తకాలను నేను జాగ్రత్తగా ఉంచుకొంటాను.

ఊ. అవయవలోపం ఉన్నవాళ్ళకు నేను సహాయంచేస్తాను.

ఎ. నేను బాగా చదువుకొని గొప్ప కవిలా ఎదుగుతాననే నమ్మకం ఉంది.

VII. ప్రాజెక్టు పని

1. శతక కవులకు సంబంధించిన విషయాలను సేకరించి కింది పట్టికలో రాయండి.

కవి పేరు	కాలం	శతకం పేరు	ఇతర రచనలు

(లేదా)

2. పద్యభావాలకు అనుగుణమైన కథలను, సూక్తులను, దినపత్రికలనుంచి సేకరించండి. వాటిని చార్టుమీద రాసి ప్రదర్శించండి.

SCERT ANDHRA PRADESH

VIII. భాషగురించి తెలుసుకుందాం

1. కింది మాటలను చదవండి. మార్పును గమనించండి.

1. ఎండవానలు - ఎండా, వానా
2. తల్లిదండ్రులు - తల్లీ, తండ్రీ
3. రేయింబగళ్ళు - రేయీ, పగలూ
4. గంగాయమునలు - గంగా, యమునా

వీటిని **'ద్వంద్వసమాసాలు'** అంటారు. ద్వంద్వసమాసాల్లో రెండూ నామవాచకాలే ఉంటాయని, ఇవి కలిసినప్పుడు బహువచనరూపం ఏర్పడుతుందని మీరు 6వ తరగతిలో తెలుసుకున్నారు.

2. కింది విగ్రహవాక్యాలను సమాస పదాలుగా మార్చండి.

ఉదా।। రాముడూ లక్ష్మణుడూ — రామలక్ష్మణులు

అ. కుజనుడూ సజ్జనుడూ ....

ఆ. కూరా కాయా ....

ఇ. అన్నా తమ్ముడూ ....

ఈ. కష్టమూ సుఖమూ ....

ఉ. మంచీ చెడూ ....

SCERT ANDHRA PRADESH

3. కింది సమాస పదాలను ఉదాహరణలో చూపిన విధంగా వివరించండి.

ఉదా।। నవరసాలు - నవ (9) సంఖ్యగల రసాలు.

ఊ. రెండు జడలు - ....

ఎ. నాలుగు వేదాలు - ....

ఏ. దశావతారాలు - ....

ఐ. చతుష్షష్టి కళలు - ....

ఔ. ఏడు రోజులు - ....

పైన పేర్కొన్న సమాసాల్లో మొదటి (పూర్వ) పదంలో 'సంఖ్య' ఉండటాన్ని గమనించారుకదా. ఇలా సమాసంలో మొదటి పదం సంఖ్యావాచకంగాను, రెండవపదం నామవాచకం ఉంటే దానిని **'ద్విగుసమాసం'** అంటారు.

4. కింద పేర్కొన్న సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి, అవి ఏ సమాసాలో గుర్తించండి. కారణాలు చర్చించండి.

అ. అక్కాచెల్లెళ్ళు ------------------------------

ఆ. పంచపాండవులు ------------------------------

ఇ. రాబర్ట్‌రహీమ్‌లు ------------------------------

ఈ. త్రిమూర్తులు ------------------------------

ఉ. వందపరుగులు ------------------------------

ఊ. సూర్యచంద్రులు ------------------------------

VV7HQ2

మీకు తెలుసా !!

సాన :

కొడవళ్ళు, గొడ్డళ్ళు మొదలైనవి పదునుపెట్టుకోడానికి వాడే రాయి. గంధంకోసం గంధంచెక్కను ఒక రాతి మీద అరగదీస్తారు. దాన్ని కూడా "సాన" అనే అంటారు.

నేనివి చేయగలనా ?

1.	పద్యాలను రాగంతో, భావంతో చదవగలను. భావాలను సొంత మాటల్లో చెప్పగలను.	(ఔను / కాదు)
2.	పద్యాలను చదివి వాటి భావాలను అర్థంచేసుకోగలను.	(ఔను / కాదు)
3.	పద్యంలోని పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించగలను.	(ఔను / కాదు)
4.	పద్యాలకు భావాలను రాయగలను.	(ఔను / కాదు)
5.	పద్యభావాలు ఆధారంగా సూక్తులు, నినాదాలు రాయగలను.	(ఔను / కాదు)

SCERT ANDHRA PRADESH

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

ఉన్నతమైన ఆదర్శం ఉండటం - దాన్ని చేరుకొనడానికి ఓపికగా పరిశ్రమించడం మన జీవిత సూత్రంగా ఉండాలి.
డా॥బి. ఆర్. అంబేద్కర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

5. తెలుగు వెలుగు

(సంభాషణ)

ఆలోచించండి – మాట్లాడండి :



SCERT ANDHRA PRADESH

ప్రశ్నలు :

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారని మీరనుకుంటున్నారు?
2. చిత్రంలో ఏ భాషగురించి చెబుతున్నారు?
3. తాతయ్య చెప్పిన మాటలకు అర్థం ఏమిటి?
4. తెలుగుభాష ఎటువంటి భాష?

ఉద్దేశం : తెలుగు భాష చాలా అందమైంది. అన్ని భావాలనూ తెలిపే సామర్థ్యం కలది. తెలుగు భాషలో ఉన్న గొప్పదనం సామెతలు, శబ్దపల్లవాలు, జాతీయాలు మొదలైనవాటిలోనూ, హరికథలు, సంకీర్తనలు మొదలైన ప్రక్రియలలోనూ ఉంది. ఈ పాఠంలో తెలుగుభాష అందచందాలను గురించి తెలుసుకుందాం.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠాన్ని చదవండి. అర్థం కాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
2. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

www.apteachers.in

తాతయ్య : చిట్టీ!సురభీ! ఏం చేస్తున్నావమ్మా!

సురభి : ఏం లేదు తాతయ్యా! ఇవాల్టి ఆదివారంసంచికలోని ఓ తెలుగు పద్యాన్ని చదువుతున్నాను.

తాతయ్య : ఏదీ ఆ పత్రిక తే !

సురభి : పద్యం బలేగా ఉంది తాతయ్యా! ఇదుగో చూడండి.

(తాతయ్య పద్యం చూసి)

తాత : చమత్కారమున్న పద్యం!

సురభి : తాతయ్యా, ఈ పద్యాన్ని మీరొకసారి చదువుతారా!

తాత : అడిగెదనని కడు వడిఁ జను
నడిగినఁ దన మగుడ నుడుగడని నడ యుడుగున్
వెడ వెడ సిడిముడి తడఁబడ
నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్.

సురభి : చాలా బాగా చదివారు తాతయ్యా! నేనూ మీలాగే చదవాలికదా!

నాయనమ్మ: ఔను భాగవతంలోని గజేంద్రమోక్షం కథలో ఉన్న ఈ ఒక్కపద్యమే కాదు, ఇలాంటివి చాలా నేర్చుకోవాలి. మీ తాతయ్య ఎన్ని పద్యాలు నెమరువేస్తుంటారో!

సురభి : "నెమరువేయటం" అంటే ఏమిటి నాయనమ్మా!



SCERT ANDHRA PRADESH

తాతయ్య : 'నెమరు వేయటం' అంటే నిజానికి కొన్ని జంతువులు తిన్న ఆహారాన్ని మళ్ళీ నోట్లోకి తెచ్చుకొని ఒక పక్కనుంచి మళ్ళీ దాన్ని నములుతూంటాయి. ఇదే నెమరు వేసుకోటం. కాని దీన్ని భాషా విషయంగా "జ్ఞప్తికి తెచ్చుకోటం" అనే అర్థంలో వాడుతూ ఉంటారు.

(అప్పుడే శ్రీనిధి లోపలికి వచ్చింది)

శ్రీనిధి : ఇలాంటి వాటిని జాతీయాలంటారు కదా తాతయ్యా!

తాతయ్య : ఔనమ్మా! ఒక భాషలో కొన్ని పదాలు కలసి ఒక విశేష అర్థాన్ని ఇచ్చే పదబంధమైతే దాన్ని జాతీయం అంటాం. అది ఆ భాషకే సొంతం. పలుకుబడి అనే పేరుతో జాతీయాన్ని పిలుస్తాం. వీటితో మన భాషలో మాటల సంపద పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

సురభి : ఆర్.టి.సి. బస్సుల లోపల "దేశభాషలందు తెలుగు లెస్స" అని రాసి ఉంటుంది. అలా అంటే ఏమిటి తాతయ్యా?

తాతయ్య : శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన వాక్యమిది. దేశభాషల్లో తెలుగు చాలా గొప్పదని అర్థం.

శ్రీనిధి : నాక్కూడా తెలుగుభాష ఎంతో ఇష్టం! కాని మా పాఠశాలలో తెలుగు మాట్లాడనీయరు తాతయ్యా!

తాతయ్య : అదేమిటి? చాలా తప్పు. అట్లాంటి పాఠశాల గురించి ప్రభుత్వానికి ఫిర్యాదుచెయ్యాలి. దానిమీద ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

శ్రీనిధి : సరేగాని! మా ఉపాధ్యాయులు పద్యంలోనే ఒక పొడుపు కథ చెప్పారు. భలేగా ఉంది.

సురభి : ఏమిటది?

శ్రీనిధి : పండిన దెండిన దొక్కటి
ఖండించిన పచ్చిదొకటి కాలిన దొకటై
తిండికి రుచియై యుండును
ఖండితముగ దీని దెల్పు కవియుంగలడే?
అంటే వక్క, ఆకు, సున్నం అని చెప్పారు.

సురభి : "తోక లేని పిట్ట తొంభై ఆమడలు పోయింది" – ఇలా కూడా పొడుపుకథలుంటాయి కదా తాతయ్యా!

తాతయ్య : ఔనమ్మా! పద్యంలో కావచ్చు, వచనంలో కావచ్చు. పొడుపు కథల్లోనే కాదు, ఇంకా అనేక రకాలుగా ఆనందాన్ని కలిగించే విధంగా తెలుగు పద్యాలున్నాయి. రచనలున్నాయి.

సురభి : 'తెలుగుభాష' అంటే పద్యాలేనా తాతయ్యా?

తాతయ్య : పద్యాలే తెలుగు భాష కాదు. వచన రచనలు కూడా ఉన్నాయి. తెలుగుకు కావల్సినంత భాషా సాహిత్య సంపద ఉంది. "మొక్కై వంగనిది మానై వంగుతుందా?" వంటి సామెతలు, జాతీయాలు, శబ్దపల్లవాలు మొదలైనవాటితో భాష నిండుగా ఉంది. అదే గొప్పతనం.

శ్రీనిధి : శబ్దపల్లవమంటే ఏమిటి తాతయ్యా?

నాయనమ్మ : ఏమిచదువులో ఏమో! తెలుగుభాష విషయంలో ఇప్పుడైనా మేలుకొనాలి!



తాతయ్య : చూశారా! మీ నాయనమ్మ అన్నదాంట్లో చివరిది శబ్దపల్లవమే. "మేలుకొను" అన్న మాటలో చిన్న మాటలు ఎన్ని ఉన్నాయి? నువ్వు చెప్పు శ్రీనిధీ!

శ్రీనిధి : మేలు,కొను అనే రెండు చిన్న మాటలు ఉన్నాయి.

తాతయ్య : ఔను, నిజమే. 'మేలు' అంటే మంచి; ఇది నామవాచకం. 'కను' అంటే చూడటం; ఇది క్రియ. 'కను' 'కొను'గా మారింది. మేలుకొను అంటే నిద్రలేవడం, జాగృతమవడం అని అర్థం.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

శ్రీనిధి : ఓహో! రెండు వేరు వేరు అర్థాలున్న పదాలు కలిసి ఇంకో అర్థం వచ్చే కొత్తపదం అన్నమాట!

తాతయ్య : ఇలా నామవాచకానికి క్రియ చేరిన పదాలనే శబ్దపల్లవాలు అంటారు.

సురభి : మేలుకొలపడానికి పాటలు కూడా పాడతారుకదా తాతయ్యా!

తాతయ్య : ఔను సురభి తల్లీ! నువ్వు చెప్పింది నిజం. పాడతారు.

శ్రీనిధి : తాతయ్యా! పడుకోబెట్టడానికి కూడా పాటలు పాడతారుకదా!

తాతయ్య : ఔను పాడతారు. పిల్లలను జోకొడుతూ పాడే పాటలు. నీకేమైనా వచ్చా?

శ్రీనిధి : జోలపాటలా? తాతయ్యా! వచ్చు! జో అచ్యుతానంద జో జో ముకుంద......పిల్లల్ని జోకొడుతూ పాడే పాటలు జోలపాటలన్నమాట.

సురభి : నాకేమో 'పలుకే బంగారమాయెనా...." చాలా ఇష్టం.

తాతయ్య : ఇలాంటి పాటలను ఏమంటారో తెలుసా?

సురభి : సంకీర్తనలు కదా తాతయ్యా!

తాతయ్య : ఔను. మన తెలుగు భాషలో త్యాగయ్య, అన్నమయ్య వంటివారు రాసిన సంకీర్తనలు చాలా ప్రసిద్ధి పొందాయి.

శ్రీనిధి : మరి మన పల్లెల్లో ఉన్నవాళ్ళు పొలం పనులు చేసుకొంటూ పాటలు పాడుకొంటూ ఉంటారు కదా! అవి ఏమిటి?

తాతయ్య : అవి తెలుగుపాటల సంపదలోవే. పల్లెటూళ్ళలో ఉన్నవాళ్ళు ఆనందంగా పాడుకొంటూ ఉంటారు. చాలా బాగుంటాయి. వాటిని జానపద గేయాలంటారు.

సురభి : మరి అవన్నీ ఎవరు రాశారు?

తాతయ్య : అవన్నీ ఎవరో పనిగట్టుకొని రాసినవి కావు. అవి మౌఖికంగా, ఆశువుగా చెప్పినవి. అంటే అప్పటికప్పుడు ఊహించుకొని పాడినవి. ఫలానా జానపదగేయం ఫలానా వాడు రాసినది అని చెప్పలేము.

సురభి : అలానా! మరి మా అమ్మ ఇంట్లో నోమునోచుకొంటూ పాటలు పాడుతుంది. నోముల పాటలు కూడా ఉంటాయా?

తాతయ్య : ఉంటాయ్, ఉంటాయ్! తెలుగు భాష ఆడవాళ్ళకిచ్చిన ప్రత్యేక వరం. స్త్రీల నోముల పాటలు, పెండ్లి పాటలు, బతుకమ్మ పాటలు, జోలపాటలు, పండుగపాటలు, వేడుకలపాటలు మొదలయినవి ఎన్నో ఉన్నాయి. ఇది సరేగాని నిన్న రాత్రి మీరు ఎక్కడికెళ్ళారు?

సురభి : హరికథ వినటానికి వెళ్ళాం.

తాతయ్య : హరికథ, బుఱ్ఱకథ, ఒగ్గుకథ, డప్పుకథ మొ॥వి అన్నీ తెలుగులో ఆబాలగోపాలాన్ని అలరిస్తాయి.

సురభి : ఇవన్నీ ఒకే తీరుగా చెబుతారా?

తాతయ్య : లేదమ్మా! ఒక్కొక్క కథావిధానం ఒక్కొక్కరకంగా ఉంటుంది.

శ్రీనిధి : తాతయ్యా! మా స్నేహితురాలికి తెలుగుభాషలో ఆటలను గురించి వాళ్ళ అమ్మ చెప్పిందట. భాషలో ఆటలు అంటే ఏమిటి?

తాతయ్య : తెలుగు భాషలోని పదాలు, వాక్యాలు తీసుకొని ఆడుకోవడమన్నమాట. మీరిప్పుడు ఇంగ్లీషులో పజిల్స్, క్రాస్‌వర్డ్స్ లాంటివి నింపుతూఉంటారుకదా! అలాంటివన్నీ తెలుగులో కూడా ఉన్నాయి. నేనో ఆట చెప్పనా? "జనపనార" అనే మాటను తీసుకోండి ఇందులో ఉన్న పదాల్ని వెతకండి.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

శ్రీనిధి : జప,నాప,నర,జర,

సురభి : నాన,జన,పర,నార

తాతయ్య : చూశారా! మీరు ఎన్ని పదాలు తీయగలిగారో! ఈ ఆటపాటలవల్ల మీ భాషాసంపద, పదసంపద కొంత పెరుగుతుంది.

సురభి : 'కప్పను గని ఫణివరుండు గడగడ వణికెన్." అనే పంక్తితో మా పుస్తకంలో ఒక గమ్మత్తు పద్యం ఉంది.

తాతయ్య : వాటిని సమస్యాపూరణలు అంటారు. ఇవి సాధారణంగా అవధాన ప్రక్రియలో ఉంటాయి.

సురభి : అష్టావధానం అంటే అదేనా?

తాతయ్య : ఔను! అష్టావధానంలో సమస్యా పూరణం అనేది ఒక విషయం. శతావధానం, సహస్రావధానం అనేవి కూడా ఉన్నాయి. ఇవికూడా తెలుగులో ఒక అద్భుత విధానం. కవి ఏకాగ్రతను, ధారణను, ప్రతిభను తెలుసుకోదగిన ప్రక్రియ ఇది.

శ్రీనిధి : అబ్బా ! తెలుగు భాష ఎంత గొప్పదో ఇప్పుడు అర్థమవుతూంది. ఇన్ని రకాలుగా భాషను ఉపయోగించి , ఆనందించవచ్చు. ప్రయోజనాన్ని పొందవచ్చు.

సురభి : వేమన, బద్దెన లాంటివారి పద్యాలద్వారా నీతిని, ధర్మాన్ని గురించి ఎంతో తెలుసుకోవచ్చుకదా!

తాతయ్య : మంచిచెడులను గురించి కూడా చెప్పవచ్చు.

శ్రీనిధి : అదెలా?

తాతయ్య : మా నిజాంరాజు జన్మజన్మాల బూజు! ... అన్నాడు మహాకవి దాశరథి.

వట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేలు తలపెట్టవోయ్! ... అన్నాడు మహాకవి గురజాడ.

సురభి : ఎంత సులభంగా అర్థమైందో!

శ్రీనిధి : ఐతే ఇన్ని రకాల గొప్పతనం ఉన్న మన తెలుగు భాషను వదిలిపెట్టేదే లేదు. తెలుగుతోపాటు ఇతర భాషల్నీ నేర్చుకుంటాం.

సురభి : నేను ఇతర భాషల్ని నేర్చుకున్నప్పటికీ నాకు తెలుగు భాషంటేనే ఇష్టం. తేనెల భాష తెలుగు అన్నది నిజం. తీయని భాష-తరగని భాష తెలుగు.

తాతయ్య : చాలా బాగా చెప్పారు. మన తెలుగును పాశ్చాత్యులు "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ " అని కీర్తించారు తెలుసా!

శ్రీనిధి : అంటే ఏమిటి?

తాతయ్య : మన తెలుగులో కాలు, చెయ్యి, నోరు, నడుము, బరువు లాంటి మాటలు ఉన్నాయి కదా! వీటిలో ప్రతి మాటకూ చివర అచ్చు ఉంది కాలు అన్న మాటకు చివర లు ఉంది. 'లు' లో 'ల్ 'అనేది హల్లు, 'ఉ' అనేది అచ్చు. ఈ విధంగా ఉండడంవల్ల తెలుగుకు అచ్చులతో అంతమయ్యే భాష అనీ, అజంత భాష అని పేరు వచ్చింది.

సురభి : ఓహో, అదా సంగతి!

తాతయ్య : ఇటలీభాషలో కూడా మాటల చివర అచ్చు ఉంటుందట. అందువల్ల పడమటి దేశాలవాళ్ళు తెలుగును 'తూర్పు దేశాల ఇటాలియన్' అని అన్నారు.

సురభి : ఆహా! అయితే ఇటాలియన్ భాష పడమటి దేశాల తెలుగు అన్నమాట.

www.apteachers.in

తాతయ్య : అదీ సంగతి!

శ్రీనిధి : ఎవరి మాతృభాష వారికి కన్నతల్లి లాంటిది. మన తెలుగు భాష మనకు అమృతం కదూ! మనం తెలుగులోనే ఆలోచిస్తాం. తెలుగులోనే మాట్లాడతాం. తెలుగులోనే జీవిస్తాం! మా స్నేహితులను ఇలానే ప్రోత్సహిస్తాం.

తాతయ్య : మీ స్నేహితులనే కాదు. అందరినీ, అన్ని అవసరాలకూ తెలుగు భాషనే వాడమని ప్రోత్సహించాలి. తెలుగు గొప్పతనాన్ని పద్యాల్లో, గేయాల్లో, పాటల్లోనూ నలుదిక్కులా పాడి వినిపించాలి. తెలుగు ఆరాధ్య భాష అయేలా చూడాలి.

సురభి మా స్నేహితులందరికీ చెబుతాం తాతయ్యా!

తాతయ్య : తప్పకుండా చెప్పండి. ఎంతోమంది మహానుభావులు పెంచి పోషించినది మన తెలుగు భాష. ఇది ఎంత ప్రాచీనమయినదో అంత ఆధునికమయింది. ఎప్పుడో పుట్టిన గోదావరి ఇప్పటికీ ప్రవహిస్తూనే ఉంది కదా! అందువల్ల మనం ఏం చెప్పాలంటే–

"భువి అంతా తిరిగినా
జన్మభూమి చేరరా!
భాషలెన్ని నేర్చినా
నీ భాషనె వాడరా!"

ఇవి చేయండి

SCERT ANDHRA PRADESH

I. వినడం-మాట్లాడడం

1. పాఠ్యభాగంలో మీకు బాగా నచ్చిన అంశం ఏమిటి?
2. మనకు ఏ భాషా లేకపోతే ఏమౌతుంది? మన భాష గొప్పతనాన్ని గురించి మీరు ఏం తెలుసుకొన్నారు?
3. 'ఎన్ని భాషలు నేర్చుకొన్నా మనం మన మాతృభాషను మరవగూడదు.' అనడానికి కారణం ఏమిటి?

II. చదవడం - రాయడం

1. ఈ కింది వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారు.

అ. తెలుగు భాష అంటే పద్యాలేనా తాతయ్యా?

ఆ. లేదమ్మా! ఒక్కొక్క కథావిధానం ఒక్కొక్క రకంగా ఉంటుంది.

ఇ. ఎప్పుడో పుట్టిన గోదావరి ఇప్పటికీ ప్రవహిస్తూనే ఉంది కదా!

ఈ. అజంత భాష అనీ పేరు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

2. కింది పేరాలోని సామెతలను గుర్తించి రాయండి.

అప్పుచేసి పప్పుకూడు తినకుండా కోటి విద్యలు కూటి కొరకే కాబట్టి, ఏదో ఒక విద్యను నేర్చుకొని, తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టడం మాని మూడు పువ్వులు ఆరు కాయలుగా జీవితంలో వృద్ధి చెందాలి.

....

....

....

....

3. కింది ప్రశ్నలకు పాఠాన్ని చదివి జవాబులు రాయండి.

అ. జాతీయాలు, శబ్దపల్లవాలు అంటే ఏమిటి? వాటికి ఉదాహరణలు ఇవ్వండి.

ఆ. నెమరువేయడం అంటే భాషాపరంగా అర్థమేమిటి?

ఇ. జానపద గేయాలు అంటే ఏమిటి?

ఈ. ఇటలీ భాషను తెలుగు భాషతో పోల్చవచ్చా? ఎందువల్ల?

ఉ. తెలుగు సాహిత్యంలోని కొన్ని రకాల ప్రక్రియల పేర్లను తెలపండి.

SCERT ANDHRA PRADESH

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో ఆలోచించి జవాబులు రాయండి.

అ. మీ ప్రాంతంలోని ప్రజలు మాట్లాడే తెలుగు తీరుకూ, మీ పాఠ్యపుస్తకంలోని తెలుగు తీరుకూ తేడాలు కనిపిస్తున్నాయా? వాటిని గుర్తించి రాయండి.

ఆ. మన భాషలో మీకు తెలిసిన కవుల పేర్లను రాయండి.

ఇ. టీ.వీ., రేడియో, మీ ఇల్లు, తరగతిగది – వీటిలో ఏ ప్రదేశంలో మీకు భాష బాగా అర్థమవుతున్నదో రాయండి. ఏ ప్రదేశంలో ఎందుకు అర్థం కావడంలేదో రాయండి.

2. కింది ప్రశ్నలకు పదేసి పంక్తుల్లో జవాబులు రాయండి.

అ. భాషవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తెలుగు భాష గొప్పతనాన్ని గురించి రాయండి.

ఆ. తెలుగు భాషను కాపాడడానికి మీరు ఏం చేస్తారో రాయండి.

IV. పదజాలం

1. కింది పట్టికలోని పదబంధాల్లో గల జాతీయాలను గుర్తించండి.వాటితో వాక్యాలు రాయండి.

భగీరథ ప్రయత్నం	గుండె కరిగింది	తలపండిన
కొట్టిన పిండి	కంటికి కాపలా	కాలికి బుద్ధి చెప్పటం
అన్నం అరగటం	వీనులవిందు	కాయలు కాయటం
తలలో నాలుక	నా ప్రయత్నం	తుమ్మితే ఊడే ముక్కు
పెళ్ళి విందు	పుక్కిటి పురాణం	చెప్పులరగడం
కలగాపులగం	కళ్ళు కాయలు కాయటం	చెవిలో పోరు

ఉదా : తలపండిన :- రామయ్య వ్యవసాయం చేయడంలో తలపండినవాడు కాబట్టి ప్రతి ఏటా మంచి పంట పండిస్తున్నాడు.

SCERT ANDHRA PRADESH

2. కింది వృత్తంలోని పదాలు ఆధారంగా శబ్దపల్లవాల్ని రాయండి. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

ఉదా : బయటపడు : కిషన్ కష్టపడి సమస్యలనుంచి బయటపడ్డాడు.



1. ....
2. ....
3. ....
4. ....
5. ....

VVGSRP

www.apteachers.in

3. **కింది వాక్యాలను చదవండి. వీటిని పట్టికలోనున్న తెలుగు భాషాప్రక్రియలలో సరైనవాటితో జతపరచి వాటిని వాక్యాలుగా రాయండి.**

అ. ఉప్పు కప్పురంబు ఒక్క పోలికనుండు ....

ఆ. అదిగో అల్లదిగో శ్రీహరి వాసము ....

ఇ. నేను అన్నం తిని బడికి వెళతాను ....

ఈ. బొబ్బిలిపులిని నేనురా – సై
దేశరక్షణ చేసెదరా – సై ....

ఉ. శ్రీమద్రమారమణ గోవిందో హరి ....

హరికథ
సంకీర్తన
బుర్రకథ
వచనం
పద్యం

ఉదా : 'ఉప్పు కప్పురంబు నొక్కపోలికనుండు' అనేది పద్యప్రక్రియ

4. **కిందివాటిని ఉదాహరణలో చూపిన విధంగా ఒకే పదంగా కూర్చండి**

ఉదా : తెలుగు అనే పేరు గల భాష = తెలుగుభాష

అ. కోపము వలన అగ్ని = ...

ఆ. హరి యొక్క కథ = ...

ఇ. దేశమునందలి భాషలు = ...

V. సృజనాత్మకత

- కింది జాతీయాలను ఉపయోగించి ఒక కథ రాయండి.
  చెవిలో ఇల్లు కట్టుకొని, కంటికి కాపలా, తలపండిన, వీనుల విందు, తలలో నాలుక, కాలికి బుద్ధి చెప్పు, చేతులు ముడుచుకోడం, కొట్టిన పిండి. (లేదా)
- "తెలుగుభాష" గొప్పదనాన్ని గురించి, దాన్ని కాపాడడాన్ని గురించి నినాదాలు రాయండి.

SCERT ANDHRA PRADESH

VI. ప్రశంస

- **కింది సామెతల్ని మీకు తెలిసిన ఇతర భాషల్లో ఏమంటారో తెలుసుకోండి.**

అ. మనసుంటే మార్గముంటుంది.

ఆ. సాధనమున పనులు సమకూరు ధరలోన

ఇ. మెరిసేదంతా బంగారం కాదు

ఈ. నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుంది.

VII. ప్రాజెక్టు పని :

- తెలుగుభాష /మాతృభాష గొప్పదనాన్ని గురించి తెలిపే పద్యాలు, పాటలు, గేయాలు సేకరించండి. వాటిని పాడి వినిపించండి.

www.apteachers.in

VIII. భాషగురించి తెలుసుకుందాం

1. కింది పదాలను విడదీయండి. సంధిపేరు తెల్పండి.

అ) అయ్యయ్యో	=	....	+	....	....
ఆ) కుట్టుసురు	=	....	+	....	....
ఇ) కొట్టకొన	=	....	+	....	....
ఈ) పట్టపగలు	=	....	+	....	....
ఉ) అన్నన్న	=	....	+	....	....
ఊ) చిట్టెలుక	=	....	+	....	....
ఋ) ఎట్లెట్లు	=	....	+	....	....
ౠ) ఆహాహా	=	....	+	....	....

2. కింది పదాలు ఏ సంధి సూత్రానికి వర్తిస్తాయో గుర్తించి ఆ సంధి పేరు రాసి సూత్రం రాయండి.

అ) అచ్చు .... ఆమ్రేడితం .... తరచు.

సంధిపేరు ....

సూత్రం ....

ఆ) అ, డలు .... అచ్చు .... ద్విరుక్తటకారం .... ఆదేశం ....

కుఱు, చిఱు, కడు, నిడు, నడు.

సంధిపేరు ....

సూత్రం ....

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా?

VVIEGI

1	తెలుగు భాష గొప్పదనాన్ని గురించి మాట్లాడగలను.	ఔను / కాదు
2.	పాఠం ధారాళంగా చదవగలను. పాఠం ఆధారంగా ప్రశ్నలు జవాబులు రాయగలను.	ఔను / కాదు
3.	తెలుగుభాష గొప్పదనాన్ని గురించి సొంతమాటల్లో రాయగలను.	ఔను / కాదు
4.	తెలుగుభాషలోని సామెతలను, జాతీయాలను ఉపయోగించగలను.	ఔను / కాదు
5.	జాతీయాలతో, సామెతలతో కథ రాయగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

మీ బద్ధ శత్రువుతోనైనా సరే మంచిగా, మృదువుగా నొప్పికలిగించకుండా ఉండే భాషనుపయోగించి మాట్లాడండి.

– వివేకానందుడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

6. "ఎందుకు పారేస్తాను నాన్నా?"

(ఉపవాచకం)

చెల్లిని ఒళ్ళో కూచోపెట్టుకుని కృష్ణుడు వంటింట్లో కబుర్లు చెప్తున్నాడు. వాళ్ల నాన్న పిలిచి చుట్టలు తెమ్మని డబ్బులిచ్చాడు.

కృష్ణుడు వీధి ముఖం చూడకుండా ఇంట్లో దూరి కూచుంటున్నాడు. నాన్న చుట్టలు తెమ్మని పురమాయించేడు. హైస్కూలు దాటి చుట్టల దుకాణానికెళ్లాడు. మాష్టర్లు, తోటి విద్యార్థులు అక్కడుంటారు. కృష్ణుడికి రోడ్డెక్కడమే నామోషిగా ఉంది. బావి పక్కనుంచి ఎలాగ వెళ్లడమని గింజుకుంటూ బయలుదేరాడు.

ఉదయం ఎనిమిదిగంటలు కావస్తున్నది. బడిపెట్టేవేళ. వీధి చివరనుంచే బడిగోల, సముద్రపుఘోషలా వినబడుతున్నది. బడి పక్కనుంచి వెళ్ళక తప్పదు, రాకతప్పదు.

బడి కనబడగానే కృష్ణుడికి బెంగపట్టుకుంది. హైస్కూలు పిల్లల గందరగోళంతో కలకల్లాడుతున్నది. వరండాలు, గదులు, మట్టిరోడ్లు, విద్యార్థులతో, విద్యార్థినులతో చూడసొంపుగా ఉంది. రోడ్డువారగా కృష్ణుడు తలొంచుకుని పరిగెట్టాడు.

"కృష్ణా!" అని స్కూలు వరండాలోంచి కేకవచ్చింది. కృష్ణుడు తిరిగి చూడక తప్పిందికాదు. నరసింహం పరిగెట్టుకొచ్చి వాడి భుజంమీద చెయ్యేసి, "ఏం రా, నువ్వు బళ్ళోకి రావడంలేదు?" అనడిగాడు.

"సోమవారం చేరతాను" అని కృష్ణుడు చెప్పాడు.

"పుస్తకాలు కొన్నావా?"

"ఇంకా లేదు"

"వేగిరం కొనుక్కో; మళ్లా అయిపోతాయి. ఎక్సరుసైజు పుస్తకాలు షాపుల్లో కొనకేం. స్టోర్సులో చవగ్గా ఉన్నాయి. కృష్ణుడికి ఉన్న బట్టలన్నీ రెండు నిక్కర్లు, రెండు చొక్కాలు. ఉన్నాయంటే ఉన్నాయి. ఒక నిక్కరుకి 'పోస్టాఫీ'సుంది. ఒక భుజం చిరిగి జారిపోతే, వాళ్ళమ్మ ఎత్తికుట్టింది. చెయ్యి బుట్టలాగా లేచిపోయింది. రేపుకో జత. కృష్ణుడు పేంట్లు కుట్టించమని ఎప్పుడూ ఏడవలేదు. పేంటుకైతే బట్ట ఎక్కువ పడుతుంది. బట్ట ఎక్కువైతే డబ్బు ఎక్కువవుతుందని వాడికి తెలుసు. మరి రెండుజతలు కుట్టించమని బతిమాలుకున్నాడు. కాళ్ళావేళ్ళా పడ్డాడు. ఏడ్చుకున్నాడు. ప్రయోజనం లేకపోయింది.

నరసింహం చంకలో కృష్ణుడికి కొత్తపుస్తకం కనబడ్డది.

"ఏం పుస్తకంరా అదీ?" అనడిగాడు.

"ఇంగ్లీషు పుస్తకం. నేనన్నీ పుస్తకాలూ కొనేశాను. జాగ్రఫీ పుస్తకమే కొనలేదు. జాగ్రఫీ పుస్తకాలింకా స్టోర్సు వాళ్ళకి రాలేదు. చూడు పుస్తకం", అని ఇచ్చాడు.

కృష్ణుడు పేజీలు తిరగేశాడు. కొత్తపుస్తకంలోంచి ఒకవిధమైన పరిమళం పైకివచ్చింది. కృష్ణుడు పుస్తకంలోకి మొహంపెట్టి వాసన చూశాడు.

"కొత్తపుస్తకం వాసన బాగుంటుందికదరా?" అన్నాడు నరసింహం.

"కమ్మగా ఉంటుంది, నాకెంతో ఇష్టం", అని అన్నాడు కృష్ణుడు.

"నీకు ఇంగ్లీషులో ఫస్టుమార్కు రాలేదు, కదరా!"

SCERT ANDHRA PRADESH

"నాలుగుమార్కుల్లో పోయింది."

"ఎవరికొచ్చిందిరా?"

"శకుంతల కొట్టేసింది."

"నిజమే! నేన్నమ్మలేదు. దానికెన్నొచ్చాయి?"

"నాకరవైనాలుగు, దానికరవైఎనిమిది."

"ఆడపిల్లని మాష్టరు వేసేసుంటాడు"

"నీ మొహం! అది తెలివైంది"

"తస్సాచెక్కా! ఆడపిల్లలు చదివేస్తున్నారురా!"

కృష్ణుడు, మార్కుల గొడవ తేగానే గొప్పవాడయిపోయాడు. తెలివైనవాడు కాబట్టే నలుగురూ గౌరవిస్తున్నారు. లేకపోతే వాడి కుళ్ళుగుడ్డలని చూసి అంతా దూరంగా ఉండేవాళ్లే. వాడికి బడిపక్కని నిలబడడం, బడికెళుతున్న నరసింహాన్ని చూడడం చాలా కష్టంగా ఉంది. ఎంచేతంటే కృష్ణుడు బడికెళ్ళి చదువుకునే అవకాశాలు తప్పిపోయాయి. వాళ్లనాన్న ఈ యేడాది కృష్ణుడికి చదువు చెప్పించనని నిశ్చయంగా చెప్పేశాడు.

"ఎక్కడైనా చదువు మాన్పించుతారండి? ఋణమో పణమో చేసి ముక్క చెప్పంచకపోతే కుర్రాడెందుకైనా పనికొస్తాడా? చదువుకునే ఈడులో బడి మానిపించి, ఇంట్లో కూచోబెడితే తరవాత గాడిదలని కాయడానికైనా పనికిరాకుండా పోతాడు. ఏదో చూసి బడిలో వేయండి" అని వాళ్ళమ్మ శతపోరి చెప్పుకొస్తున్నది.

"బళ్ళో వెయ్యగానే సంబరమా? వాడు చదివేది ఫోర్తుఫారమ్. జీతమెక్కువ. నెలనెలా ఎంత కట్టాలో తెలుసా? తూగ్గలనా? ప్రవేశపెట్టడానికి, పుస్తకాలకి ఔతుంది ఏభైరూపాయలు. దస్తా కాగితాలు రూపాయి అర్ధణా, పెనసలు ఆరణాలు! ఎక్కణ్ణుంచి తేవడం? మొహాన్ని వాడికి లేందే? వాడి ప్రారబ్ధం, మన ప్రారబ్ధం! వారం వారం ఎక్కడలేని డబ్బూ బియ్యానికి ముడుపు చెల్లించడానికే తలప్రాణం తోక్కొస్తున్నది. మాటలా?" అని వాళ్ళనాన్న చెప్పుకొస్తున్నాడు.

తల్లిమాటే నెగ్గుతుందో, తండ్రిమాటే నెగ్గుతుందో ఇంకా తేలలేదు. కృష్ణుడికి మాత్రం సందిగ్ధంలేదు. వాడు తల్లిదండ్రులను బాగా ఎరుగును. తల్లి ప్రతి విషయంలోనూ బడబడలాడడమే కాని ఆఖరికి తండ్రి చెప్పినట్టే జరుగుతూ ఉంటుంది. అంచేత – చదువుకి స్వస్తిచెప్పడమే ఖాయమని నిర్ధారణచేసుకుని నామర్దాతో కృష్ణుడు కుళ్ళిపోతున్నాడు.

కృష్ణుడికి కొత్త ఇంగ్లీషు పుస్తకం పేజీలు తిరగవేసినకొద్దీ గుండెల్లో గాబరా పుట్టింది. చదువుతున్న కుర్రాళ్లమీద ఈర్ష్యా, తనకి చదువులేకుండా పోయిందన్న దుఃఖమూ – రెండూ మనసును కుదిపివేస్తున్నాయి.

"కృష్ణా, వేగం చేరరా! డివిజన్లు పెట్టేశారు. నేను 'జే' డివిజన్‌లో పడ్డాను. మన బేచివాళ్లంతా 'జే' డివిజన్‌లోనే పడ్డారు", అన్నాడు నరసింహం.

"అమ్మబాబో! 'జే' డివిజనుదాకా పిల్లలున్నారా!" అని ఆశ్చర్యపడ్డాడు కృష్ణుడు.

'జే' తో అయిపోలేదు. 'కే' డివిజను కూడా ఉన్నది.

ఏ, బి, సి, డి అని లెక్కపెట్టి "పదకొండు డివిజన్లు" అన్నాడు కృష్ణుడు. ఒక్క ఫోర్తుఫారములో సుమారు ఐదువందలమంది విద్యార్థులున్నారు. కృష్ణుడు అక్కడ నిలబడలేక పుస్తకాన్నిచ్చేసి 'నేను చుట్టలకెళ్ళాలి, పోతా', నన్నాడు.

www.apteachers.in

“ఈ బొమ్మ చూశావట్రా?” అని నరసింహం పాఠాలకి ముందున్న త్రివర్ణచిత్రం! చూపించాడు.

హైస్కూలు మొదటి బెల్లు ఠంగుఠంగుమంటూ దూరంగా ఉన్న పిల్లలందరినీ పిలుస్తున్నది. రోడ్లు, వరండాలు, గదులూ, విద్యార్థులతో, విద్యార్థినులతో, ఉపాధ్యాయులతో కలకల్లాడుతున్నాయి.

పుస్తకాలు పట్టుకొని సరస్వతీదేవిలాగ శకుంతల వచ్చింది. ఆమె చిన్నపిల్ల. పదకొండేళ్ళది. సూదిముక్కు సూదిగెడ్డం. ఆ రెండింటికి పొందికయిన నోరు కలిగి ముద్దొస్తూ ఉంటుంది. తెలివితేటల తళుకుతో దాని కళ్ళు చాంచల్యాన్ని పొందుతున్నాయి.

“కృష్ణా! ఇంగ్లీషులో ఫస్టుమార్కు నాది!” అని వస్తూనే ఉడికించింది.

“ఒక్క ఇంగ్లీషులోనే కదా! నాకు మూడింట్లో ఫస్టుమార్కులొచ్చాయి. లెక్కల్లో నూటికి నూరు!” అన్నాడు కృష్ణుడు.

“ఇంగ్లీషు ముఖ్యమైందండీ!” అన్నది శకుంతల.

తెనుగేనండి. బి.ఏ. వాళ్ళుకూడా ఇంగ్లీషులో మానేసి లెక్కలూ అవీ తెలుగులోనే చెప్పాలని పేపర్లో పడ్డాదండి.

“బెల్లయింది. బళ్ళోకి రా!” అన్నది శకుంతల.

“నేను సోమవారంనుంచి వస్తాను” అన్నాడు.

“నేను బళ్ళోకి పోవాలిబాబు!” అని పరిగెట్టింది.

“శకుంతలా!” అని పిలిచాడు.

“ఏం?” అని ఆగింది.

ఎందుకు పిలిచాడు? ఆమెతో నిజం చెప్పేసి దుఃఖోపశమనం చేసుకుందుకా? ఎందుకు పిలిచాడో వాడికే తెలియలేదు.

“ఏమీ లేదు,” అన్నాడు.

శకుంతల వెళ్ళిపోయింది. ఇద్దరూ ఒక్క ఈడువాళ్ళు. క్లాసులో వాళ్ళిద్దరే అందరికన్నా తెలివైనవాళ్ళు. ఒకరి నోట్సు ఒకరు పుచ్చుకుంటూ స్నేహంగా ఉండే వాళ్ళు. పంతంతో చదివేవాళ్ళు. శకుంతలతో పోటీ కృష్ణుడికి వికాసవంతంగా ఉండేది.

శకుంతల బడిలోకి పరిగెడుతుంటే కృష్ణుడు స్తంభించిపోయి చూస్తూ నిలబడిపోయాడు. పిల్లల గోలంతా క్రమేణా అణిగిపోయింది. మాష్టర్ల మాటలు

SCERT ANDHRA PRADESH

www.apteachers.in
ఉండుండి వినబడుతున్నాయి. విద్యార్థులు పాఠాలు వింటున్నారు. బడి దగ్గరనుంచి కృష్ణుడు కదలలేకపోయాడు. తన చదువు పోయింది కదా అని కుమిలిపోతున్నాడు. స్కూలు వరండాలో కెళ్ళాడు.

"నేనిక్కణ్ణుంచి కదలను" అనుకొని స్తంభానికి చేరబడ్డాడు.

"నేనింటికి వెళ్లను" అని నిశ్చయించుకున్నాడు.

నాలుగో క్లాసు దగ్గరనుంచి బడిలో తను చదివిన ఐదేళ్ళ సంగతులూ ఒక్కొక్కటే జ్ఞప్తికి వచ్చాయి.

ఐదవక్లాసు చదువుతుండగా ఒక పిల్లాడు కృష్ణుడుమీద మాష్టరుతో చాడీలు చెప్పాడు. మాష్టరు నమ్మక అబద్ధాలు చెప్పాడని వాణ్ణి చితకతన్నాడు. మూడవఫారంలో తెలుగుమాష్టరు "గాంధారపతి" అంటే అర్థం చెప్పమన్నాడు. అంతా నేలచూసి, ఇంటికప్పు చూసి, ధృతరాష్ట్రుడని చెప్పారు. తనొక్కడే "గాంధారదేశపు రాజు" అని చెప్పాడు. అన్ని విషయాలూ గుర్తుకువచ్చి దుఃఖం పొర్లుకుంటూ వొచ్చింది.

"నేనింటికే వెళ్లను", అని పునఃనిశ్చయించుకున్నాడు.

"నేను భోజనానికే వెళ్లను" అనుకొన్నాడు.

అతని ముఖం గాలికొట్టిన కొత్త ఫుట్‌బాల్‌లాగా దుఃఖంతో పొంగి కందగడ్డ అయిపోయింది. ముక్కు నీటితో బరువెక్కి దిబ్బడేసిపోయింది. ముక్కు ఎగబీల్చుకుంటూ పొంగుకొస్తున్న దుఃఖానికి ఆనకట్టలు కట్టి దిగమింగుతూ స్తంభానికి చేరబడిపోయాడు.

మొదటి పీరిడైపోయింది. కృష్ణుడు కదలలేదు. వాళ్ళ నాన్న బజారుకు బయలుదేరేడు. వరండాలో కొడుకుని చూశాడు.

SCERT ANDHRA PRADESH

"ఓరి వెధవా! చుట్టలు తెమ్మంటే ఇక్కడ దిగమారేవేం?" అన్నాడు

"చూడు!" అన్నాడు కృష్ణుడు.

"ఏమిట్రా చూడ్డం?" అన్నాడు తండ్రి.

"వాళ్లంతా బడికెళ్లారు!"

అప్పుడు తండ్రికి కొడుకు మొహంలో విచారరేఖలన్నీ కనబడ్డాయి.

"వెర్రినాగమ్మా, అదిరా!" అన్నాడు. కృష్ణుడికి ఆనకట్టలు తెగ్గొట్టుకొని దుఃఖం కొట్టుకొచ్చింది. వెక్కివెక్కి చుట్టుకుపోతూ ఏడుపు మొదలెట్టాడు. కొడుకు బాధంతా తండ్రికి బోధపడ్డాది. చదువు మానిపించానని అంత బాధపడుతున్నావా? బడి వరండాలు పట్టుకుని దేవులాడుతున్నావా, నాయనా! పద ఇంటికి," అన్నాడు.

"బడి నాది!" అని గట్టిగా కేకేశాడు.

"నీదేనురా, బాబు!"

"బడిలోకి తీసుకెళ్ళుమరి."

"తల తాకట్టుపెట్టుకునైనా బళ్ళో వేస్తాను. ఇంటికి పద."

"ఇప్పుడే వెయ్యి!"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

"డబ్బుచూసి వేస్తాను."

"ఇంటికి వెళ్ళి లేదంటావు."

"అననురా!"

"ఐతే పుస్తకాలు ముందు కొను."

"వెర్రినాయనా! వాటికి మాత్రం డబ్బొద్దా?"

"ఒక్క పుస్తకం కొను."

"ఏ పుస్తకం కొనమన్నావు?"

"ఇంగ్లీషుపుస్తకం కొను!"

"కొందాం, పద, ఏడవకు నాయనా ఏడవకు!" అన్నాడు తండ్రి. తండ్రి చేతిని చంకలో పెట్టుకుని గిలగిల కొట్టుకొని ఏడుస్తూ బడిలో స్టోర్సుకి తోవతీశాడు.

తండ్రి దీర్ఘంగా ఆలోచించాడు. చుట్టలు మానేద్దామనుకొన్నాడు. ఎంత మానుదామనుకొన్నా మానలేక పోతున్నాడు. చుట్టలు మానేస్తే కృష్ణుడి జీతానికి సరిపోతుంది. ఇంకోవిధంగా పాలుపోలేదు.

"ఇందాకా చుట్టలకిచ్చాను, డబ్బులున్నాయా? పారేశావా?" అనడిగాడు కొడుకుని. "ప...ప్ప....ప్పారేలేదు. జేబులో ఉన్నాయి. ఎందుకు పారేస్తాను నాన్నా?" అన్నాడు కృష్ణుడు.

మూలం : 'కథాస్రవంతి' చాగంటి సోమయాజులు కథ

SCERT ANDHRA PRADESH

ఈకింది ప్రశ్నలమీద చర్చించండి - జవాబులు రాయండి.

1. "ఎందుకు పారేస్తాను నాన్నా?" కథను సంక్షిప్తంగా సొంత మాటలలో రాయండి.
2. కృష్ణుడికి చదువంటే ఎంత ఇష్టమో మీ మాటల్లో చెప్పండి.
3. కృష్ణుడు తండ్రిలాంటి వ్యసనపరులు సమాజంలో ఉంటారుకదా! వాళ్ళ ప్రభావం పిల్లలపై ఎలా ఉంటుందో చర్చించండి.
4. మన సమాజంలో కృష్ణుడు లాంటి విద్యార్థులు ఎందరో ఉండవచ్చు. వాళ్ళకు మీరు ఎలా సాయపడతారు?
5. ఈ కథలో నరసింహం, శకుంతల, కృష్ణుడికి మధ్య జరిగిన సంభాషణను రాయండి.

7. శిల్పి

– గుఱ్ఱం జాషువ

ఆలోచించండి – మాట్లాడండి

ప్రశ్నలు

1. పై చిత్రాన్ని చూడండి. చిత్రంలోవి వేటితో తయారయాయి?
2. ఈ చిత్రాలు ఏ కళకు సంబంధించినవి? దాన్ని గురించి మీకు తెలిసినది చెప్పండి.
3. శిల్పాలను తయారుచేసేవారిని ఏమంటారు? వారిని గురించి మీకు తెలిసింది చెప్పండి.

నేపథ్యం :

మనిషికి మానసిక ఆనందాన్ని ఇచ్చేవి కళలు. అందులో లలితకళలు అయిన సంగీతం, సాహిత్యం, నాట్యం, చిత్రలేఖనం, శిల్పం ముఖ్యమైనవి. 'శిల్పకళ' ఔన్నత్యాన్ని, శిల్పి గొప్పతనాన్ని తెలియజేయడమే ఈ పాఠం ముఖ్య ఉద్దేశం.

ప్రస్తుత పాఠ్యభాగం 'ఖండకావ్యం' మొదటి భాగంలోనిది.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాలను చూడండి. వాటి ద్వారా ఏం గ్రహించారో చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in



తే॥గీ॥ చేత మిగురొత్త నొక నల్లఱాతియందు
మలచినాడవు, భయద సింహముల తలలు
వసుధ గన్పట్టు సర్వపర్వతములందు
జిత్రముల నెన్ని గతులఁ జూచెదవొ నీవు!

తే॥గీ॥ సున్నితంబైన నీచేతి సుత్తెనుండి
బయలుపడె నెన్ని యెన్ని దేవస్థలములు
సార్థకముగాని యెన్ని పాషాణములకు
గలిగె నీనాడు పసుపుగుంకాల పూజ!

తే॥గీ॥ కవికలంబున గల యలంకార రచన
కలదు కలదోయి శిల్పి, నీ యులిముఖమున;
గాకపోయినఁ బెను ఱాతికంబములకు
గుసుమవల్లరు లేరీతి గ్రుచ్చినావు?

తే॥గీ॥ ప్రతిమలు రచించి యొక మహారాజు చరిత
వల్లెవేయింపగలవు చూపరులచేత;
గవనమునఁ జిత్రములు గూర్చు కవికి నీకుఁ
దారతమ్యంబు లే దబద్ధంబు గాదు.

తే॥గీ॥ ఱాల నిద్రించు ప్రతిమల మేలుకొలిపి
యులిని సోకించి బయటికిఁ బిలిచినావు;
వెలికి రానేర్చు నీ పేరు నిలపకున్నె
శాశ్వతుడ వోయి నీవు నిశ్చయముగాను.

మ. తలయెత్తెన్ గద, నీదు చాతురి యజంతాగహ్వరశ్రేణి గే
వల పాషాణములందు; జీవకళ నిల్పంజాలు నీ సుత్తెలో
మొలుచు న్నానవ విగ్రహంబులు; మహాపుణ్యుండవయ్యా!హరి
త్తులు, నీ బొమ్మలచెంత ముగ్ధగతినందున్; శిల్పికంఠీరవా!

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

మ. నునుపుల్ దీర్చి మదంబు చిందిపడ నేస్గున్ గున్నలన్ జెక్కి వై
చిన చాతుర్యము నీ శిరోగ్రమున నిల్చెన్నత్కిరీటాకృతిన్;
తెనుగుందేశము నిన్నువంటి పనివానిం జూచి యుప్పొంగుచుం
దును; నీ లేమి దలంచి కంటc దడిబెట్టున్: శిల్పవిద్యానిధీ!

మ. తెలిఱాతిన్ జెలువార నచ్చరపడంతిం దిద్ది యా సోగ క
న్నుల పజ్జన్ నిను నీవు దిద్దుకొని,సంతోషించుచున్నాడవా!
భళిరే! శిల్పిజగంబులోన జిరజీవత్వంబు సృష్టించుకో
గల నీకెవ్వడు సాటివచ్చును? నమస్కారంబు నీ ప్రజ్ఞకున్

కవి పరిచయం

కవిపేరు : గుఱ్ఱం జాషువ.
కాలము : 1895 – 1971.
జన్మస్థలం: వినుకొండ,
గుంటూరు జిల్లా.
రచనలు : గబ్బిలము, పిరదౌసి,
ముంతాజ్ మహల్,
నేతాజీ, బాపూజీ, క్రీస్తుకథ,
నా కథ, స్వప్నకథ, కొత్త లోకము,
ఖండకావ్యములు. (7 భాగములు)
బిరుదులు: కవికోకిల, పద్మభూషణ్,
కళాప్రపూర్ణ,
నవయుగ కవిచక్రవర్తి.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

భావం

1. ఓ శిల్పీ, మనసు చిగురించేట్లు ఒక నల్లరాతిలో భయంకరమైన సింహాల తలలు చెక్కావు. భూమిమీద కనిపించే కొండల్లోని రూపాలను ఎన్ని విధాలుగా చూస్తావో కదా?
2. మెత్తనైన నీ చేతి సుత్తిదెబ్బలతో ఎన్ని దేవాలయాలు బయటపడ్డాయో! ఒకనాడు వ్యర్థంగా పడిఉన్న ఎన్నో బండలకు నీవల్లనే పసుపుకుంకుమలతో పూజలు పొందే భాగ్యం లభించింది. (అంటే ఆ బండలను శిల్పి దేవతామూర్తులుగా మలిచాడన్నమాట)
3. కవి కలానికి ఉండే అలంకార రచనాశక్తి, నీ ఉలికి కూడా ఉంది. లేకపోతే కఠినమైన రాతి స్తంభంలో (పూసిన లేత కొమ్మలను) పూలగుత్తులను ఎలా చెక్కగలిగావు?
4. చూసేవాళ్ళచేత నీ శిల్పాలు ఒక మహారాజు కథను చెప్పించగలవు.కావ్యంలో బొమ్మలను చూపే కవికి, నీకు ఏ మాత్రం భేదం లేదు.ఇది అబద్ధం కాదు.
5. రాళ్ళలో నిదురపోతున్న బొమ్మలకు నీ ఉలిని తాకించి, మేల్కొలిపి బయటకి పిలిచావు. అవి బయటికి వచ్చి నీ పేరు నిలపవా? నీవు నిశ్చయంగా చిరంజీవివి.
6. అజంతాగుహలలో నీ నైపుణ్యం తలెత్తుకొంది కదా! నీ సుత్తి వట్టి బండరాళ్ళలో కూడా జీవకళను నిలపగలదు. నీ సుత్తిలోనుంచి మానవ విగ్రహాలు పుడతాయి. ఓ శిల్పిశ్రేష్ఠుడా! నువ్వు పుణ్యమూర్తివి. సింహాలు నీ బొమ్మల దగ్గర చక్కదనాన్ని పొందుతాయి.
7. శిల్పవిద్యను ఎరిగినవాడా! మదజలం కారుతున్న ఏనుగును, వాటి పిల్లలను నున్నగా చెక్కిన నేర్పు నీ తలమీద కిరీటమై వెలుగుతున్నది. తెలుగునేల నీవంటి పనివాళ్ళను చూసి ఉప్పొంగుతున్నది. నీ దారిద్ర్యాన్ని చూసి కన్నీరు కారుస్తున్నది.
8. తెల్లరాతిలో అప్సరసను సృష్టించి, ఆమె విశాల నేత్రాలకు పక్కగా నిన్నునువ్వు మలచుకొని సంతోషపడుతున్నావా? భళా! శిల్పి ప్రపంచంలో శాశ్వతత్వాన్ని కల్పించుకోగలిగిన నీ కెవ్వరు సాటి వస్తారు? నీ బుద్ధికి నమస్కారాలు.

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. పాఠంలో ఉండే పద్యాలను రాగయుక్తంగాను, భావయుక్తంగాను పాడండి.
2. కవి శిల్పిని శాశ్వతుడనీ, ఆయన ప్రజ్ఞకు నమస్కారం చేయమని చెప్పాడు. దీనిమీద మీ అభిప్రాయాన్ని చెప్పండి.
3. శిల్పి రాతిని శిల్పంగా మార్చడంలో పడే శ్రమను గురించి మీరేమనుకుంటున్నారు?

www.apteachers.in

II. చదవడం – రాయడం

1. **కింది పద్యపాదాలు పాఠంలోని ఏఏ పద్యాల్లో ఉన్నాయి. వాటి సందర్భమేమిటి?**

   అ. బయలుపడె నెన్ని యెన్ని దేవస్థలములు.

   ఆ. తారతమ్యంబు లే దబద్ధంబు గాదు.

   ఇ. ఊాల నిద్రించు ప్రతిమల మేలుకొలిపి

   ఈ. జగంబులోన జిరజీవత్వంబు సృష్టించుకో గల

2. **కవికి– శిల్పికి మధ్య పోలికలున్న పద్యాలు ఈ పాఠంలో ఉన్నాయి. అవి ఏ ఏ పద్యాలలో ఉన్నాయో గుర్తించి వాటిని రాయండి.**

3. **కింది గద్యాన్ని చదవండి. ప్రశ్నలు రాయండి.**

   జనపదం అంటే గ్రామం. జనపదంలో నివసించే వాళ్ళు జానపదులు. వీళ్ళు ప్రదర్శించే కళలను జానపదకళలు అంటారు. యక్షగానం, వీధి నాటకం, వీరభద్రవిన్యాసాలు, హరికథ, ఒగ్గుకథ, బుర్రకథ వంటివి కొన్ని జానపద కళా రూపాలు. వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మనపైన ఉంది.

   చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలితకళలు. భావం మనస్సుకు హత్తుకొనే రకంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనుల విందుగా ఉండే గానకళ సంగీతం.మనలను కదలకుండా అనేక భావాలను మనసుకు అందించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ. ఒక భావాన్ని సూటిగా చెప్పకుండా మాటల వెనుక మరుగుపరచి మనసుకు ఉల్లాసం కలిగించే విధంగా పదాలను కూర్చి చెప్పేదే కవిత్వం.

4. **కింది ప్రశ్నలకు పాఠం చదివి జవాబులు రాయండి.**

   అ. కవికి, శిల్పికి గల పోలికలు ఏమిటి?

   ఆ. శిల్పిని గురించి "నిశ్చయముగా చిరంజీవి" అని కవి ఎందుకన్నాడు?

   ఇ. "సుత్తెనుండి మొలచునవి" అని కవి వేటిని ఉద్దేశించి చెప్పాడు?

SCERT ANDHRA PRADESH

III. స్వీయరచన

1. **కింది ప్రశ్నలకు మీ సొంతమాటల్లో జవాబులు రాయండి.**

   అ. శిల్పి రాళ్లలో ఏ ఏ రూపాలను చూసి ఉంటాడు?

   ఆ. నల్లని రాళ్ళకు శిల్పిమీద కృతజ్ఞత ఎందుకుండాలి?

   ఇ. శిలకు, శిల్పానికీ ఉండే భేదం ఏమిటి?

   ఈ. కవికీ, చిత్రకారుడికీ ఉండే పోలికలు, భేదాలు ఏమిటి?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఉ. చూసే వాళ్ళకు శిల్పాలు మహారాజుల కథలు చెప్పగలవని కవి అంటున్నారు. కవి ఎందుకు అలా అన్నారు?

ఊ. "కవి" ఈ గేయంలో ఒకచోట శిల్పి దారిద్ర్యాన్ని చూసి, తెలుగుదేశం కంట తడి పెడుతుందని అన్నాడు కదా! దీన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటి?

2. కింది ప్రశ్నలకు పదేసివాక్యాల్లో సమాధానాలు రాయండి.

అ. మన రాష్ట్రంలోని శిల్పకళాసంపదను గురించి వ్యాసం రాయండి.

ఆ. శిల్పి గొప్పదనాన్ని వివరిస్తూ వ్యాసం రాయండి.

IV. పదజాలం

1. కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను మరో సందర్భంలో ఉపయోగించి రాయండి.

అ. మాలో కొత్త ఆశలు చిగురించాయి.

ఆ. శిల్పకళ ఎన్నటికీ ఆరిపోయేది కాదు.

ఇ. ఆ సంగతి నాకు తెలియదు.

ఈ. ఆయన కీర్తి పదికాలాలపాటు నిలిచి ఉంటుంది.

ఉ. ఆయనది రాతిగుండె కాదు.

2. కింది వాక్యాలు మీ పాఠంలోవే. వీటిలో గీత గీసిన పదాల అర్థాన్ని తెలుసుకొని వాక్యాలను తిరిగి రాయండి.

అ. భయద సింహముల తలలు

ఆ. వసుధ గన్పట్టు పర్వతములందు

ఇ. శాశ్వతుడవోయి నిశ్చయముగాను

ఈ. తెనుగుందేశము నిన్నువంటి పనివానిం జూచి యుప్పొంగుచుండును.

ఉ. నీ సుత్తెలో మొలుచు న్మానవ విగ్రహంబు

3. కింది పదాలు చదివి వాటికి సరిపడే అర్థం వచ్చే పదాన్ని ఉపయోగించి మీ మాటలతో వాక్యాలు రాయండి.

ఉదా: చూసేవారు = చూపరులు; అక్కడి శిల్పకళాఖండాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

అ. దేవాలయాలు = ...

ఆ. గుహల శ్రేణి = ...

ఇ. ఏడవడం = ...

ఈ. ఎప్పుడూ ఉండేవాడు = ...

SCERT ANDHRA PRADESH

4. కింది వాక్యాలలో ఉన్న ప్రకృతి, వికృతులను గుర్తించండి. వాటిని ఉపయోగిస్తూ మరో వాక్యాన్ని రాయండి.

అ. సింగం బావిలో తన మొహాన్ని చూసి అది మరో సింహం ముఖమని అనుకొంది.

ఆ. కరెంటు స్తంభాలు ఉరికంబాలు కాగూడదు.

ఇ. నిద్ర మనకు అవసరమే కాని మనమే నిద్దుర మొహాలం కాగూడదు.

ఈ. పేదలకు సహాయం చేయడం పున్నెం. ఆ పుణ్యమే మనను నిలుపుతుంది.

5. సూచనలు ఆధారంగా పాఠ్యాంశంలోని పదాలతో గళ్ళు నింపండి.

ఆధారాలు

అడ్డం

1. శిల్పాలు చూపరుల చేత ఇలా చేయించగలవు.
2. కవి చేతిలోనిది.
3. దేవళంలో 'ళం' తీసేస్తే.
4. మూడోపద్యం రెండో పాదంలో మొదటి పదం చివరి అక్షరం లోపించింది.
5. శిల్పంగా మారేది.
6. శిల్పి ప్రజ్ఞకు ....

1		★	2		3
	★	3		★	
	★	★		★	
★	4		★	★	
5		★	6	★	★
	★	6			

SCERT ANDHRA PRADESH

నిలువు

1. ఈ పదం భూమికి మరో అర్థం.
2. కవిత్వం చెప్పడాన్ని ఇలా అంటారు.
3. రాతికి మరో పదం తలకిందులైంది.
4. చివరిపద్యం చివరి పాదంలోని మొదటి పదంలోని మొదటి అక్షరం మారింది.
5. శిలను శిల్పంగా మలిచేవాడు.
6. బొమ్మలు అని అర్థమున్న పదంలో మొదటి అక్షరం లోపించింది.

V. సృజనాత్మకత

- శిల్పి ఆత్మకథ రాయండి. దీన్ని ఏకపాత్రాభినయంగా ప్రదర్శించండి.

  ఉదా: నేను తెలుసా ! నేను రాళ్లను చెక్కే......

VI. ప్రశంస

- శిల్పాలు చెక్కడంలాగా చిత్రాలు గీయడం, పాటలు పాడడం, నాట్యం చేయడం, సంగీతం పాడడం వంటివి కూడా కళలే. వీటిలో నైపుణ్యమున్నవాళ్ళు మీ పాఠశాలలో ఎవరెవరున్నారు? వాళ్ళను గురించి చెప్పండి. (లేదా)
- మీ గ్రామం / ప్రాంతంలోని కళలను గురించి, కళాకారులను గురించి వివరాలు తెలుసుకొని వాళ్ళ గొప్పదనాన్ని గురించి వివరించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

VII. ప్రాజెక్టు పని

శిల్పం, సంగీతం....... ఇలాంటివాటికి సంబంధించిన అదనపు సమాచారం లేదా చిత్రాలు సేకరించండి. వాటిని గురించి రాసి గోడపత్రికలో ప్రదర్శించండి.

VIII. భాషను గురించి తెలుసుకుందాం

1. ఈ కింది పదాలను విడదీయండి.

1. ఉదా॥ రాజేంద్రుడు = రాజ + ఇంద్రుడు (అ + ఇ = ఏ)

అ. గజేంద్రుడు = ... + ... (   )

ఆ. మహేంద్రుడు = ... + ... (   )

2. ఉదా॥ పరోపకారం = పర + ఉపకారం (అ + ఉ = ఓ)

ఇ. మహోన్నతి = ... + ... (   )

ఈ. దేశోన్నతి = ... + ... (   )

3. ఉదా॥ మహర్షి = మహా + ఋషి (అ + ఋ = అర్)

ఉ. రాజర్షి = ... + ... (   )

పైనపేర్కొన్న పదాలను 3 రకాలుగా విడదీయడం సాధ్యమైంది. అవి ..

1. అ/ఆ + ఇ/ఈ = ఏ,   2. అ/ఆ + ఉ/ఊ = ఓ,   3. అ/ఆ + ఋ/ౠ = అర్

ఈ మూడు సందర్భాల్లోనూ పూర్వస్వరం 'అ'; పరస్వరం స్థానంలో ఇ, ఉ, ఋ లు వచ్చాయి. 'ఇ' కలిసినపుడు 'ఏ'; 'ఉ' కలిసినపుడు 'ఓ'; 'ఋ' కలిసినపుడు 'అర్' ఆదేశంగా వచ్చాయి. ఇలా ఏర్పడే సంధిని గుణసంధి అంటారు.

2. ఈ కింది పదాలను కలిపి రాయండి. సంధి ఏర్పడ్డ విధానాన్ని చర్చించండి.

ఉదా॥ రాజ + ఉత్తముడు = (అ + ఉ = ఓ) రాజోత్తముడు

1. సుర + ఇంద్రుడు = ...
2. దేవ + ఋషి = ...
3. స్వాతంత్ర్య + ఉద్యమం = ...

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా?

1.	ఈ పాఠంలోని పద్యాలను రాగ, భావయుక్తంగా పాడగలను,	ఔను / కాదు
2.	ఈ పాఠంలోని పద్యభావాలను సొంతమాటల్లో చెప్పగలను.	ఔను / కాదు
3.	శిల్పి గొప్పదనాన్ని వివరిస్తూ వ్యాసం రాయగలను.	ఔను / కాదు
4.	నూతన పదజాలాన్ని ఉపయోగించి సొంతవాక్యాలు రాయగలను.	ఔను / కాదు
5.	శిల్పి ఆత్మకథను రాసి ఏకపాత్రాభినయం చేయగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

లలిత కళల్లో మనోవాక్కాయకర్మలన్నీ మిళితమై ఉన్నాయి. - జాన్ రస్కిన్

www.apteachers.in

8. నిజం నిజం!

– మునిమాణిక్యం నరసింహారావు

ఆలోచించండి – మాట్లాడండి :

SCERT ANDHRA PRADESH

ప్రశ్నలు :

1. పై చిత్రంలో పిల్లవాడు ఎవరి పాత్ర ధరించాడు?
2. ఏ సందర్భంలో పిల్లలు ఇలాంటి వేషాలు ధరిస్తారు? ఎందుకు?
3. చిత్రంలో అమ్మాయి గదను గురించి ఏమనుకుంటోంది?
4. వేషం ధరించిన పిల్లవాడు తన స్నేహితునితో ఏమి చెప్తున్నాడు?

నేపథ్యం:

ప్రతి మనిషీ మంచి అలవాట్లతో, నీతిమార్గంలో నడవాలి. తద్వారా జీవితంలో గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు. సమాజాభివృద్ధికి పాటుపడతారు. అందువల్ల మనిషికి ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని నష్టాలు పొందినా నీతిమార్గంలో నడవాలనీ, అబద్ధాలు చెప్పగూడదనీ తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.

ఈ కథ 'మునిమాణిక్యం' వారు రచించిన "తెలుగు హాస్యం" అనే కథల సంపుటి లోనిది.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాలకింద గీతలు గీయండి.
2. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి, తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in
పొద్దున ఎనిమిదిగంటలైంది. మా ఆవిడ ఇచ్చిన వెచ్చని కాఫీతాగుతూ గదిలో కూర్చుని ఆవిడతో మాట్లాడుతున్నాను. ఆవిడ ఏదో తమాషా అయిన మాటలు చెపుతున్నది. అవి వింటూ, ఆమె బుగ్గమీద చేయి వేయబోయి, ఎవరయినా ఉన్నారేమోనని గిరుక్కున వెనుకకుతిరిగి చూసేసరికి మా శీను, నా వెనకాల నుంచుని ఉన్నాడు.

శీను చిన్నవాడే. అయినా ఆవిడ సిగ్గుపడి, అక్కడినుంచి వెళ్ళిపోయింది. శీను ఎర్రటి నిక్కరు తొడుక్కున్నాడు. తెల్లటి షర్టు నిక్కరులోకి దోపి, పైన బెల్టుపెట్టి, ఠీవిగా నుంచున్నాడు. వాడిని చూస్తే ముద్దొచ్చింది.

"ఏం కావాలిరా శీనూ?" అని అడిగాను.

"ఈ సెలవులు నాలుగురోజులూ ఇంటిదగ్గర ఉండివస్తాను మామయ్యా", అన్నాడు. "మళ్ళీ ఎందుకురా వెళ్ళటం?" అన్నాను, శీను బిక్కముఖంతో అక్కడే నుంచుని ఉన్నాడు.

"శీను అంటే ఎవరో కాదు. మా రంగయ్య కొడుకు. బంధుత్వం ఎల్లాగున్నా! రంగయ్యా, నేనూ చిన్నప్పటినుండి స్నేహితులం. అందుకనే వాడు తన కుర్రవాణ్ణి నాదగ్గర వదలిపెట్టి, కాస్త కనిపెట్టి చూస్తూవుండరా! అనిచెప్పి వెళ్ళాడు. కుర్రవాడు నాదగ్గరవుంటే వాడికో ముక్క వస్తుందని, మంచి బుద్ధిమంతుడు అవుతాడనీ వాడి ఉద్దేశ్యం.

నేను శీనుకోసం పడుతున్న బాధ ఏమీలేదు. కాకపోతే ఎప్పుడయినా వాడు ఇంటికి ఆలస్యంగా పొద్దుపోయి వస్తే కోప్పడటం. వేళకు భోజనం చేస్తున్నదీ, లేనిదీ కనుక్కోవటం, ఇవీ వాణ్ణి గురించి నాకుగల బాధ్యతలు.

మధ్యమధ్య వీడు ఏవో కుర్రతనపు చేష్టలు చేస్తుంటాడు. ఎంతో జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ ఉన్నా, మొన్న దసరా సెలవులకు ఇంటికి వెళ్ళాడు, వెళ్ళినవాడు స్కూలు తెరవటంతోనే రాక నాలుగురోజులు ఆలస్యంగా వచ్చాడు. ఎందుకురా ఇంత ఆలస్యంగా వచ్చావూ అని అడిగితే, "నాన్న ఉండమన్నాడు మామయ్యా", అన్నాడు. సెలవుచీటీ తెచ్చావురా అంటే తెచ్చానుగాని ఎక్కడో పారవేశానన్నాడు. నిజమో, అబద్ధమో, చెప్పలేనుగాని మొత్తంమీద వాడు అబద్ధాలు ఆడుతున్నాడని మాత్రం నాకు అనుమానం కలిగింది.

SCERT ANDHRA PRADESH

చదువువస్తే వస్తుంది, లేకపోతే లేదు. కుర్రవాడి ప్రవర్తన బాగుపడాలి. అదీ నా ఉద్దేశం. అందుచేతనే ఈ చిన్నతనంలోనే శీనును కాస్త మంచి మార్గాన పెట్టాలని నేను ఆలోచిస్తున్నాను. ఈ నాలుగురోజులూ ఇంటి దగ్గర ఉండివస్తానని శీను అడిగితే నేను వెంటనే ఒప్పుకొనకపోయింది అందుకనే!



"ఎందుకురా శీనూ, ఇప్పుడు నీవు మళ్ళీ ఊరికి వెళ్ళటం? మొన్ననే కదా వెళ్ళివచ్చావు! ఇంతలోనే ఏమి తొందర? హాయిగా ఇక్కడేఉండి చక్కగా చదువుకో. పరీక్షలు కూడా దగ్గరకు వస్తున్నవి", అన్నాను. శీను బిక్కముఖం పెట్టి "మా నాన్న తప్పక

www.apteachers.in
రమ్మన్నాడు", అన్నాడు.

నాకు ఏమి చెప్పాల్సింది తోచలేదు. "సరే అంత అవసరం అయితే వెళ్లుదుగానిలే" అని అప్పటికి వాణ్ణి పంపివేశాను. వాళ్ళ నాన్న నిజంగా రమ్మన్నాడేమో! పోవద్దని వాణ్ణి నిర్బంధించడం మంచిదిగాదు అనుకొని 'సరే పో', అని అందామనే అనుకున్నాను.

తమాషాగా ఆరోజు సాయంత్రమే బజారులో హఠాత్తుగ మా రంగయ్య కనపడ్డాడు. ఆయన ఏదో తొందర పనిమీద బెజవాడ వెడుతున్నాడు. మేమిద్దరం కొంచెంసేపే మాట్లాడాం. పిల్లవాడి చదువు సంగతీ అదీ వచ్చింది. చదువు ఎల్లా ఉన్నా, కుర్రవాడు చెడ్డసహవాసాలు చేస్తున్నట్లు నాకు అనుమానంగా ఉందని కూడా చెప్పాను.

ఆయన నాచెయ్యి పట్టుకొని "కుర్రవాడిని బాగుచేసే బాధ్యత నీదిరా అబ్బాయి. మరి నీఇంట్లో ఉంచింది ఎందుకూ! కాస్త మంచీ చెడ్డా చూస్తావనికదూ! వాడిని ఒకదారిని పెట్టాలినీవు. పన్నెండేళ్ళ వెధవ. ఇప్పుడే నీవు వాడిని సన్మార్గంలోకి దింపు. అంతా నీదే భారం", అంటూ బస్సు ఎక్కాడు.

"అయితే చూడూ, స్కూలు మళ్ళీ నాలుగురోజులు మూస్తారు. ఈ నాలుగురోజులు ఇక్కడే వుండి చదువుకోరా అంటే, నాన్న రమ్మన్నాడంటాడు. నిజంగా రమ్మన్నావా?" "వర్థిది! దొంగ. నేను రమ్మనలేదు. రానక్కరలేదు. ఇక్కడే ఉండి చదువుకోమను", అని చెప్తూ ఉండంగానే బస్సు బయలుదేరి వెళ్ళిపోయింది.

ఒక్క విషయంమటుకు తేలిపోయింది. శీను అబద్ధం ఆడాడు. రేపు ఇంకా ఎన్నిఅయినా ఆడుతాడు! దాని తరవాత దొంగతనాలు నేర్చుకొంటాడు! ఇక ఆపైన స్కూలు ఎగగొట్టి ఎందుకూ పనికిరాకుండా పాడయిపోతాడు. ఏదో కాస్త గట్టి ఏర్పాటుచెయ్యాలి. చెయ్యి చేసుకోవలసిన అవసరం ఉండదనుకొంటాను. శీను ఇంకా భయభక్తులలోనే ఉన్నాడు. ఈ దఫా గట్టిగా చీవాట్లు వేస్తే చాలుననుకొన్నాను.

నేను ఇంటికి వెళ్ళటంతోనే "ఒరే, శీనూ, మీ నాన్న కనపడ్డాడు. నిన్ను రమ్మనలేదుట! అబద్ధాలాడుతున్నావు! వెధవా!" అని కోప్పడలేదు. ఏమి జరుగుతుందో, ఇంకా ఏమంటాడో చూద్దామని ఊరుకొన్నాను.

మరునాడు సాయంత్రం మూడుగంటలకు శీను నాగదిలోకి వచ్చి, పిల్లిలాగ నుంచున్నాడు. మాట్లాడటానికి వాడికి ధైర్యం లేకపోయింది. కాని వాడు ఎందుకు వచ్చిందీ నాకు తెలుసు. వాళ్ళఊరు వెళ్ళటానికి రెండురూపాయలు కావాలి వాడికి. నేనే మాట్లాడించాను.

"ఏంరా?"

....

"వెడతావా?"

తల ఊపాడు.

"ఏం వెళ్ళకపోతే?"

"మా నాన్న కోప్పడతాడు."

"ఊహూ, పాపం మీనాన్న కోప్పడుతాడేం? నిన్ను గట్టిగా రమ్మని చెప్పాడా?"

"చెప్పాడు."

వెధవ! సులువుగా బ్రహ్మాండమైన అబద్ధం ఆడేశాడు. నాకు చాలా కోపం వచ్చింది. రెండు బాదుదామా అనిపించింది. కాని అంత చిన్నవాడిని కొడితే ఏమి ప్రయోజనం? వాడికి అబద్ధం ఆడటం తప్పు అని నచ్చచెప్పాలి. అదీకాక ఇంకొకటి తోచింది. వీడు ఒక్కడూ ఎప్పుడూ ప్రయాణం చేయలేదు, అది కారణంగా చూపి ప్రస్తుతం వాడి ప్రయాణం ఆపేద్దామనుకొని, అన్నాను 'ఒరే, నీవు ఒక్కడివీ, ఎల్లా వెడతావురా! ఎప్పుడన్నా వెళ్ళావుగనుకనా?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in
ఎవ్వరన్నా మీఊరువాళ్ళు వస్తే వాళ్ళతో పంపిస్తాను. అందాకా ఉండు!

శీను ఒక్కనిమిషం కాస్త ఆలోచిస్తున్నట్లు చూసి, "మా ఊరి కుర్రాడొకడు మాస్కూలులో ఉన్నాడు. వాడు కూడా వెళ్ళుతున్నాడు. మేమిద్దరము కలిసి వెడతాము మామయ్యా", అన్నాడు.

"వాడి పేరు?"

"సీతయ్య."

"ఏ క్లాసు?"

"ఫోర్తుఫారం."

సరే వెళ్ళు. రేపు పొద్దున తొమ్మిదిగంటల బండికి వెళ్ళుదువుగానిలే. నీకు కావలసిన డబ్బు ఇస్తాను. శీను సరేనని తల ఊపాడు. "నీకు ఒక ఉత్తరం ఇస్తాను. అది మీనాన్నకు ఇచ్చి, దానికి జవాబు రాయించుకొని రా. తెలిసిందా?"

"................."

"ఉత్తరం రాయించుకొని రాకపోయినా, మీనాన్న యిచ్చిన ఉత్తరం ఎక్కడైనా పారేసినా నాకు చాలా కోపం వస్తుంది." శీను మళ్ళీ అంగీకారాన్ని సూచిస్తూ తల ఊపాడు. "నేను చెప్పిన విషయాలన్నీ తెలిసినవా?"

"తెలిసినవి".

"ఏం చెయ్యాలి చెప్పు? అని అడిగాను.

శీను ఏడ్పుముఖంతో అన్నాడు. "మా నాన్నచేత ఉత్తరం రాయించుకొని రావాలి". "ఉత్తరం లేకపోతే?" ఈ ప్రశ్న పెద్ద గొంతుకతో హడలిపోయేలాగున అడిగాను.

"నీకు కోపం వస్తుంది" అని జవాబు చెప్పి, శీను మెల్లగా నాగదిలోనుంచి జారిపోయినాడు.

మరునాడు పొద్దున తొమ్మిదింటికి శీను నా గదిలోకి వచ్చి, తలవంచుకు నుంచున్నాడు. "ఏంరా? డబ్బు కావాలా?" శీను తలఊపి, అక్కరలేదన్నాడు. "ఏం?" "వెళ్ళను మామయ్యా". తండ్రికి ఈ సంగతంతా తెలిసిపోతుందనీ, తాను అబద్ధం ఆడినట్లు బైటపడుతుందనీ భయపడి, అసలు ప్రయాణమే మానుకొన్నాడు. వాడిని చీవాట్లు వేయటానికి అంతకంటే మంచి సమయం లేదని తోచింది.

"ఎందుకు వెళ్ళవురా?" అని అడిగాను. శీను తలవొంచుకుని తెల్లముఖం వేశాడు. అప్పుడు నేను ఇట్లా అన్నాను. 'వెధవా! నీవు ఆడుతున్న నాటకం అంతా నాకు తెలియదనుకున్నావా? వట్టి అబద్ధం. అవునా? 'అవును', అన్నాడు శీను భయపడిపోయి. 'వెధవ! చెడిపోతున్నావు. నీవేమీ బాగుపడే పనులు చేయటంలేదు. పచ్చి అబద్ధాలు ఆడటం నేర్చుకొన్నావు. నిజం దాగదు. ఎప్పుడో ఒకప్పుడు బైటపడుతుంది. అవునా?'

'అవును'. 'ప్రాణం పోయినాసరే అబద్ధం ఆడకూడదు. తెలిసిందా?' 'తెలిసింది'. 'హరిశ్చంద్రుడి కథ తెలుసునా?' 'తెలుసు'. 'ఏం జేశాడూ?' 'అబద్ధం ఎప్పుడూ ఆడలేదు' 'ఎన్ని కష్టాలు వచ్చినా?' 'ఓర్చుకున్నాడు', 'అంతేకాని?' 'అబద్ధం ఆడలేదు'.

'చూశావా! అదీ మన ఆదర్శం. నోటివెంట అబద్ధం రాగూడదు. ఇకనుంచి ఎప్పుడూ నిజం చెపుతావా? 'చెపుతాను'. 'ఇంకొకటి. చెడ్డపిల్లలతో సహవాసం చేయకూడదు. అట్లాంటివాళ్ళు ఏంజేశారో తెలుసునా? సినిమాలకూ, నాటకాలకూ తీసికెళ్ళి, మనిషిని నిమిషంలో పాడుచేస్తారు. చదువు పాడైపోతుంది. నిజమా, అబద్ధమా?'

'నిజమేనని శీను తలఊపాడు. 'నీవు ఇప్పటికే ఎంతో పాడైపోయినావు! ఏం అట్లా చూస్తావు? నిజమా,

SCERT ANDHRA PRADESH

అబద్ధమా?’ ‘నిజమే’ – అన్నాడు శీను. ‘కాకపోతే ఇద్దరూ కలిసి వెడదామనుకొంటారా?’ అన్నాను నేను.

‘కాదు మామయ్యా’. ‘కాదు ఏమిటి, నీ మొఖం! మీరు ఇద్దరూ కలిసి వెడదాం అని అనుకోలేదూ?’ శీను సిగ్గుపడి ‘అనుకోలేదు’ అన్నాడు. ‘మరి నీవు అనలేదూ, మేమిద్దరం కలిసి వెడతామని?’ అన్నాను.

‘............’ ‘ఐతే అదికూడా అబద్ధం అన్నమాట!’ ‘అవును’. ‘ఓరి సన్యాసి, ఎన్ని అబద్ధాలు ఆడావురా! మీ నాన్న నిన్ను రమ్మన్నమాట అబద్ధమే! సీతన్నా, నీవూ కలిసి వెడదామనుకొన్నమాట అబద్ధమే! రెండు అబద్ధాలాడావు! ఛీ, వెధవా!’ అని చీదరించుకునేసరికి, శీనుకు పాపం ఎందుకు ఇన్ని అబద్ధాలు ఆడానా అని పశ్చాత్తాపం కలిగినట్లుంది. పెద్దగా ఏడ్చాడు. పొంగివస్తున్న దుఃఖాన్ని ఆపాలని వాడు ఎంత ప్రయత్నం చేసినా ఆగలేదు. వాడు వెక్కి వెక్కి ఏడ్వటం సాగించాడు. ‘ఛా పో, వెధవా, ఇక ఎప్పుడూ అబద్ధాలాడకు’ అని చెప్పి వాడిని పంపేశాను.

శీనుకు పశ్చాత్తాపం కలిగినట్లు నాకు బాగా నమ్మకం కలిగింది. ఇక వాడు ఎప్పుడూ అబద్ధం చెప్పడు. ఒక కుర్రవాడిని సన్మార్గంలోకి తిప్పగలిగానని నాకు చాలా సంతోషం కలిగింది. కాని ఒక్కవిషయం నన్ను చాలా బాధ పెట్టింది. వాడు ఇన్ని అబద్ధాలు ఎందుకు ఆడినట్లు! ఈ ప్రశ్నకు సమాధానంకోసం నేను చాలాసేపు ఆలోచించాను. ఇంటికి వెళ్ళాలని ఆదుర్దాపడి ఉంటాడు. అంతకుపూర్వం నాలుగురోజుల క్రితమే పదిరోజులు తల్లితండ్రుల దగ్గర ఉండి వచ్చినవాడికి, అంత ఆరాటం ఎందుకో వాడినే అడగాలని అనుకొన్నాను.

పదిగంటలకు శీను గదిలోకి వెళ్ళాను. వాడు ఖిన్నుడై కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకంవంక చూస్తున్నాడు. నేను వెళ్ళగానే లేచి నుంచున్నాడు. వాడిమీద చెయ్యివేసి మెల్లగా వాణ్ణి నాగదిలోకి నడిపించుకొనివచ్చి, కుర్చీలో కూర్చోబెట్టి, బుజ్జగించి అడిగాను.

“ఎందుకురా శీనూ, అన్ని అబద్ధాలాడావు?” శీను మాట్లాడలేదు. “ఇంటికి వెళ్ళాలని ఉందా?” అవునని తలఊపాడు. “మొన్ననేగా వెళ్ళివచ్చింది? ఎందుకు ఇంతలో వెళ్లాలని బెంగపెట్టుకొన్నావు? భయంలేదు. చెప్పు!” అని బుజ్జగించాను. వాడికి మాట పెగిలిరాలేదు. కాసేపు అయిన తరువాత అన్నాడు, ‘నేను వచ్చేరోజునే అనుకొంటున్నారు; మా ఆవు ఆరోజో, మరునాడో ఈనుతుందని...’

ఈ మాటలు దుఃఖంతో అని, తరువాత కాస్త దుఃఖం ఆపుకొని, మళ్ళీ అన్నాడు. రుద్ధకంఠంతో ‘నాయనా శీనూ జున్ను తినకుండా వెడుతున్నావు! ఇంకొక్క రెండురోజులు ఉండరాదురా! జున్ను నీకు పెట్టకుండా మేమందరం ఎట్లా తింటామురా! అని మా అమ్మ ఎన్నోసార్లు అనుకొన్నది. అందుకని – శీను ఆపైన ఒక్కమాటైనా అనలేక పెద్దగా ఏడ్చాడు. నాకు చాలా జాలివేసింది. రెండుచొక్కాలూ, రెండు లాగులూ వాడి పెట్టెలోనుంచి తీయించి, ఒక సంచిలో పెట్టుకోమని, వాడిని వెంటబెట్టుకొని బస్స్టాండుకు బయలుదేరాను.

శీను విషయమే ఆలోచిస్తూ నడుస్తున్నాను. వీణ్ణి ఇక జన్మలో అబద్ధం ఆడకుండా చెయ్యాలి. బహుశః, వాడు ఆ నిశ్చయానికే వచ్చివుంటాడని తోచింది. కాని వాడెవరో ఆ సీతన్న స్నేహంలో పడ్డాడో! నేను చేసిన పని అంతా వ్యర్థమైపోతుంది. అందుకని ఆ సీతన్నతో ఇకముందు ఎప్పుడూ కూడా సహవాసం చెయ్యవద్దని గట్టిగా చెప్పితే, నేను ఈ కుర్రవాడిని బాగుచేసినవాడిని అవుతానని అనుకొన్నాను. అందుకని అన్నాను. ‘ఒరే శీనూ, నీవు ఇకనుంచి బుద్ధిమంతుడివిగా ఉండాలి. ఆ సీతన్న వట్టి వెధవ! వీధులవెంట తిరిగే వెధవ! వాడు వట్టి అబద్ధాలకోరు. వాడు మీవూరువాడు అయినాసరే ఎప్పుడుగాని వాడితో మాట్లాడకు.’ “అదికాదు మామయ్యా!”. “ఏది కాదురా వెధవా! సీతన్నను నేను ఎరగననుకొన్నావా?”

ఈ స్థితిలో నాకు ఒకటి తోచింది. సీతన్నను నేను ఎరగను అనుకొని ఉంటాడు శీను. నిజానికి ఎరగను.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అందుకనే వాడి విషయమై ఏమన్నా! 'కాదు మామయ్యా' అంటున్నాడు. సీతన్నను నేను బాగా ఎరిగిఉన్నట్లు నటించి, దబాయిస్తేనేగాని ఆ విషయమైకూడా ఉన్న సంగతి బైటపడదు. వీడికి ఇన్ని అబద్ధాలాడాలని తోచి ఉండదు. ఆ వెధవే బోధించి ఉంటాడు. మీమామయ్యతో ఇల్లా చెప్పి రారా అని. ఇల్లా అనుకొని నేను మళ్ళీ శీనును దబాయించాను, పెద్ద గంభీరమైన గొంతుకతో.

"ఒరే శీనూ, నువ్వూ సీతన్నా కలిసి వెళ్ళదామనుకొన్నమాట అబద్ధమే నన్నావు. నీవు అంతవరకు నిజమే చెప్పిఉంటావు. నమ్మకమేకాని, ఒక్క అనుమానం ఉన్నది. నిన్ను ఇల్లాగ అబద్ధాలు ఆడమని చెప్పింది వాడే అయిఉంటాడు. అవునా?" "కాదు మామయ్యా."

నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. కాదంటున్నాడు! వీడికి స్వయంగా ఈ బుద్ధి పుట్టిందని నేను నమ్మలేక మరోసారి భయపెట్టాను. 'ఆ సీతన్న విషయమై నాకు తెలియదనుకొన్నావా? నాకు అంతా తెలుసు! వాళ్ళ మాస్టరుకూడా చెప్పాడు. సీతన్న వట్టి దుర్మార్గుడని, వాడి సహవాసంవల్ల నీవు కూడా చెడిపోతున్నావనీ!' 'శీను' కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ అన్నాడు. వర్తిదే మామయ్యా.

నాకు ఒళ్ళు మండిపోయింది. 'చెంపలు పగలగొడతాను వెధవా! మేస్టరుకూడా అబద్ధం చెప్పాడంటావా?' అని గర్జించాను. "అదికాదు మామయ్యా, అసలు, సీతన్న అంటూ ఎవరూ లేరు, మాఊరి కుర్రాళ్ళల్లో! ఊరికేనే, నేను ఏదో పేరు అన్నాను!"

ఈ మాట వినేసరికి నాఒళ్ళు ఝల్లుమన్నది. కాస్త తెప్పరిల్లి, 'సరేలే, అయినా ఒకటి, సీతన్నబోటివాళ్ళు చాలామంది ఉంటారు. అటువంటివాళ్ళతో సహవాసం చెయ్యకేం!' అన్నాను. శీను విధేయతతో, తలఊపుతూ బస్‌పైకి ఎక్కాడు. నేను కిందే నుంచున్నాను. వాడు పైన – నేను కిందా ఉన్నాము.

"ఒరే నాయనా, వెళ్ళిరా. జున్ను తినిరా. నేను చెప్పిన విషయం ఎప్పుడూ మరిచిపోకేం." శీను తల ఊపాడు. 'ఏమిటి నేను చెప్పింది?' అని అడిగాను. "ఎప్పుడూ అబద్ధం ఆడకూడదు మామయ్యా!" అన్నాడు శీను. ఆ మాటలు విని నేను 'నిజం, నిజం' అనుకొన్నాను. బుర్రుమంటూ బస్సు వెళ్ళిపోయింది. నేను విచారంతో వచ్చేశాను. వాడు ముందుకు వెళ్ళాడు. నేను వెనక్కు వచ్చాను.

SCERT ANDHRA PRADESH

కవి పరిచయం

రచయిత	:	మునిమాణిక్యం నరసింహారావు.
జననం – మరణం	:	15-3-1898 – 1972.
జన్మస్థలం	:	సంగం జాగర్లమూడి (గ్రామం), తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా.
రచనలు	:	దాంపత్య జీవితాన్నిఆహ్లాదకరంగా, చమత్కార సంపన్నంగా చిత్రించిన రచయిత, తెలుగు కథా సాహిత్యంలో జీవవంతమైన పాత్ర 'కాంతం' వీరి సృష్టే. చమత్కార జనకమైన సులభశైలి, ఆకర్షణీయమైన శీర్షికలు వీరి రచనలకు వన్నెతెచ్చాయి. వీరి కథకు ప్రధానాంశాలు సజీవమైన వాడుకభాష, అచ్చమైన తెలుగు నుడికారం. ఉపాధ్యాయులుగా, ఆకాశవాణిలో విద్యావిషయ ప్రసారాలకు సహాయ ప్రయోక్తగా పనిచేసిన వీరు కాంతం కథలు, కాంతం కైఫీయత్, కాంతం కాపురం, మేరీ కహానీ మొదలైన 24 కథల పుస్తకాలు, దాంపత్యోపనిషత్తు, వినోద వ్యాసములు మొదలయిన వ్యాససంపుటాలు, మన హాస్యం, (హాస్యాన్ని గూర్చిన సిద్ధాంతగ్రంథం) ప్రచురించారు.

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. శీను ఎలాంటివాడో మీ మాటల్లో చెప్పండి. రచయిత ఇంట్లో ఎందుకున్నాడు?
2. పాఠంలో ఏ అంశానికి ప్రాధాన్యం ఉందని భావిస్తున్నారు? ఎందుకు?
3. శీను, మామయ్య మాటలలో మీకు ఎక్కడ నవ్వు వచ్చింది? ఎందుకు?
4. 'కథను' సొంతమాటల్లో చెప్పండి.
5. మీరు ఎప్పుడైనా అబద్ధాలు చెప్పారా? దానివల్ల ఏం జరిగింది?

II. చదవడం - రాయడం

అ. పాఠం చదవండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. 'శీను' ను గురించి వాళ్ళ మామయ్యకు గల బాధ్యతలు ఏవి?
2. రంగయ్య, మామయ్య, 'శీను' ను గురించి, ఏ ఏ సందర్భాలలో, ఏమేమి మాట్లాడారు?
3. మామయ్య, 'శీను'ను ఊరికి పంపక పోవడానికి కారణమేమిటి?
4. 'శీను' తమ ఊరికి ఎందుకు వెళ్ళాలనుకున్నాడు?
5. మామయ్య 'సీతన్న' గురించి 'శీను'తో ఏం చెప్పాడు?
6. పాఠం చదవండి. అందులో ప్రశ్నవాక్యాలను గుర్తించి, రాయండి.
7. పాఠంలోని 4వ పేరాను చదవండి. ఐదు ప్రశ్నలు తయారు చేయండి.

SCERT ANDHRA PRADESH

III. స్వీయరచన

అ. కింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాలలో సమాధానాలు ఆలోచించి రాయండి.

1. పిల్లల ప్రవర్తన ఎలా ఉండాలని రచయిత కోరుకున్నారు? ఎందుకు?
2. ఈ కథవల్ల మీరు గ్రహించిన విషయాలు ఏవి?
3. చెడ్డవాళ్ళతో స్నేహం చేయగూడదని రచయిత అన్నారు కదా! అందువల్ల కలిగే నష్టాలు ఏవి?
4. 'శీను'కు, రచయిత ఎలా బుద్ధిచెప్పారో రాయండి.
5. సీను విధేయతతో తలఊపుతూ బస్సు ఎక్కాడు. నేను కిందనే నుంచున్నాను. ఇలా వాడు పైన – నేను కింద ఉన్నామని" రచయిత అన్నాడుకదా! ఈ మాటలవల్ల మీరు ఏం గ్రహించారో రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఆ. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. 'శీను' గురించి రాయండి.
2. పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

IV. పదజాలం

అ. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాసి, వాక్యాలను తిరిగి రాయండి.

1. పిల్లలకు మంచి ప్రవర్తన నేర్పాలి.
2. రచయిత, 'శీను'కి ఏ సంగతి చెప్పలేదు.
3. రంగయ్య బజారులో హఠాత్తుగా కనిపించాడు.
4. విద్యార్థులు అల్లరి చేష్టలు చేయగూడదు.
5. పెద్దలు, పిల్లల అభివృద్ధికి బాధ్యత వహించాలి.

ఆ. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు, వ్యతిరేకార్థాలనిచ్చే పదాలు పట్టికలో ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి. వాటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

ఉదా: 1. మా ఆవిడిచ్చిన వెచ్చని కాఫీ త్రాగుతూ, కూర్చున్నాను.
2. నేను, రంగయ్య మంచి స్నేహితులం.
3. శీను ఇంటికి ఆలస్యంగా వచ్చాడు.
4. ఆరోజు సాయంత్రం రంగయ్య కనిపించాడు.
5. పిల్లవాణ్ణి సన్మార్గంలో పెట్టాలి.
6. వాడికి ధైర్యం లేకపోయింది.

చ	ల్ల	ని	చె	డు
ఉ	చె	డు	మా	ర్గం
ద	మం	చి	మా	ర్గం
యం	తొం	ద	ర	గా
అ	ధై	ర్యం	రా	త్రి

ఉదా : 1. ....చల్లని.............
2. ....
3. ....
4. ....
5. ....
6. ....

ఇ. కింది రెండు వరసలనుంచి ఏవైనా రెండు మాటలు తీసుకొని, వాటిని ఒకే వాక్యంతో ఉపయోగించి రాయండి.

ఉదా: 1.	నిజం	(అ)	కీర్తి
2.	ఊరు	(ఆ)	కష్టాలు
3.	మంచి	(ఇ)	ప్రయాణం
4.	చెడుస్నేహం	(ఈ)	సక్రమంగా
5.	బస్సు	(ఉ)	సెలవులు
6.	బడి	(ఊ)	అబద్ధం

ఉదా : 1. నిజం, అబద్ధం : మనం ఎప్పుడూ నిజమే చెప్పాలిగాని అబద్ధం చెప్పుగూడదు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

4. పాఠం ఆధారంగా కింది పదాల అర్థాలను తెలుసుకోండి. వీటిని సొంత వాక్యాలలో రాయండి.

1. తెల్లముఖం వేయడం అంటే : ....
2. బుజ్జగించడం అంటే : ....
3. బిక్కమొఖం వేయడం అంటే : ....
4. ఎగగొట్టడం అంటే : ....
5. చీవాట్లు వేయడం అంటే : ....

V. సృజనాత్మకత

1. పాఠ్యాంశం ఆధారంగా రచయితకూ, 'శీను'కూ జరిగే సంభాషణలను రాయండి.

(లేదా)

2. 'శీను' స్థానంలో మీరుంటే, ఏం చేసేవారో ఊహించి రాయండి.

VI. ప్రశంస

- ఇచ్చిన మాటకోసం లేదా 'సత్యం' కోసం పాటుపడిన గొప్ప వ్యక్తులను గురించి ప్రశంసిస్తూ మాట్లాడండి.

VII. ప్రాజెక్టు పని

- 'నిజం' గొప్పతనాన్ని తెలిపే కథలను సేకరించండి. వాటిని మీ తరగతిలో చదివి వినిపించండి; ప్రదర్శించండి.

VHB2LG

SCERT ANDHRA PRADESH

VIII. భాషగురించి తెలుసుకుందాం

అ కింది పదాలను విడదీయండి.

1.	ఉదా : వసుధైక	=	వసుధ	+	ఏక	=	(అ + ఏ = ఐ)
	అ. రసైక	=	....	+	....	=	( )
	ఆ. సురైక	=	....	+	....	=	( )
	ఇ. ఏకైక	=	....	+	....	=	( )
2.	ఉదా : సమైక్య	=	సమ	+	ఐక్య	=	(అ + ఐ = ఐ)
	ఈ. అష్టైశ్వర్యం	=	....	+	....	=	( )
	ఉ. దేవైశ్వర్యం	=	....	+	....	=	( )
3.	ఉదా : పాపౌఘము	=	పాప	+	ఓఘము	=	(అ + ఓ = ఔ)
	ఊ. దివౌకసులు	=	....	+	....	=	( )
	ఎ. వనౌషధి	=	....	+	....	=	( )

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

4. ఉదా : రసౌచిత్యం = రస + ఔచిత్యం = (అ + ఔ = ఔ)

ఏ. దివ్యౌషధం = ... + ... = ( )

ఐ. దేశౌన్నత్యం = ... + ... = ( )

పై పదాలను విడదీసినప్పుడు, ప్రతి పదంలోనూ పూర్వపదం చివరి అక్షరం 'అ'కారం ('అ' అక్షరం) ఉంది. అలాగే పరస్వరం (పరపదంలోని మొదటి అక్షరం) స్థానంలో వరసగా ఏ, ఐ, ఓ, ఔ-లు ఉన్నాయి. ఇలా 'అ'కారానికి ఏ, ఐ-లు కలిసినప్పుడు 'ఐ' వచ్చింది, 'అ' కారానికి ఓ, ఔ-లు కలిసినప్పుడు 'ఔ' వచ్చింది. దీన్నే 'వృద్ధిసంధి' అంటారు.

- ఐ, ఔ-లను వృద్ధులు అంటారు. వీటితో ఏర్పడే సంధి 'వృద్ధిసంధి'.
- 'అ' కారానికి ఏ, ఐ లు పరమైనప్పుడు 'ఐ' కారము, 'అ' కారానికి 'ఓ, ఔ' లు పరమైనప్పుడు 'ఔ' కారము ఏకాదేశంబగును.

2. కింది పదాలను విడదీసి, సంధులను గుర్తించండి.

అ. అభ్యుదయం = ... + ... = ...

ఆ. సూర్యోదయం = ... + ... = ...

ఇ. మహౌషధం = ... + ... = ...

ఈ. భాషౌన్నత్యం = ... + ... = ...

ఉ. లోకైక = ... + ... = ...

ఊ. లఘూత్తరం = ... + ... = ...

ఎ. మాతృణం = ... + ... = ...

ఏ. అణ్వస్త్రం = ... + ... = ...

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా?

1.	'నిజం నిజం' కథను సొంతమాటల్లో చెప్పగలను.	ఔను / కాదు
2.	పాఠ్యసారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను.	ఔను / కాదు
3.	పాఠంలోని పదాలను సొంత వాక్యాల్లో ఉపయోగించగలను.	ఔను / కాదు
4.	'కథను' సంభాషణల్లో రాయగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

VHIBYA

అందం కంటిని మాత్రమే ఆకట్టుకుంటుంది. కాని సౌశీల్యం హృదయాన్నే ఆకర్షిస్తుంది - శ్రీరామకృష్ణ పరమహంస

www.apteachers.in

9. కూచిపూడి నాట్యకళ

(ఉపవాచకం)

కూచిపూడి తెలుగువారి జీవనాడి. ప్రపంచంలోని నాట్యసంప్రదాయాల్లో ఒక గ్రామం పేరుతోనే ప్రసిద్ధమయిన బహు అరుదైన కళాసంప్రదాయమిది. కూచిపూడి నాట్యమంటే తెలియనివారుండరు. ఇది ఆంధ్రరాష్ట్రంలో కృష్ణాజిల్లాలోని దివిసీమలో 'కూచిపూడి' అనే గ్రామంలోనే కొన్ని వందల సంవత్సరాల పూర్వం ఆవిర్భవించిన కళారూపం.

క్రీ.పూ. 3వ శతాబ్దానికి చెందిన 'భరతుడు' అనే మహర్షి రచించిన 'నాట్యశాస్త్రం' కూచిపూడి నాట్యానికి మూలగ్రంథము. ఇదే భారతీయుల తొలి లక్షణ గ్రంథము. దీన్ని అనుసరించి నందికేశుని 'అభినయ దర్పణం', జాయపసేనాని 'నృత్తరత్నావళి', శార్ఙ్గదేవుని 'సంగీత రత్నాకరం' వంటి ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయి.

నాట్యశాస్త్రంలో ప్రధానంగా నాట్యానికి పదకొండు అంగాలను పేర్కొన్నారు. అవి రసాలు, భావాలు, అభినయాలు, ధర్ములు, వృత్తులు, ప్రవృత్తులు, సిద్ధులు, స్వరాలు, ఆతోద్యాలు, గానాలు, రంగాలు. ఇందులో ముఖ్యంగా 'అభినయం' గురించి వివరంగా తెలిపిన గ్రంథం "అభినయ దర్పణం".

భాగవతం, రామాయణం, మహాభారతం, దేవీభాగవతంలోని కథాఘట్టాలను సాధారణంగా వీరు నాట్యంగా ప్రదర్శిస్తారు. ఆయా కథల్లో ఎంత పరాక్రమవంతులైనా, గొప్ప విద్యావంతులైనా, ప్రపంచాన్ని శాసించగల విజ్ఞానవంతులైనా ధర్మాన్ని వదలి అధర్మపరులైతే పతనం తప్పదనే నీతిని ప్రజలకు తెలియజెప్పి వారిని మంచి మార్గంలో చక్కని నడవడికతో ప్రవర్తించేలా చేసే ప్రయత్నమే భాగవతుల నాట్యప్రదర్శనల్లో ప్రధాన ఉద్దేశ్యం.

ఆ కాలంలో కూచిపూడి భాగవతులు పది నుండి ఇరవై మంది వరకు బృందంగా ఏర్పడి పొరుగు ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆయా గ్రామాల కూడళ్ళలో వీరి భాగవత ప్రదర్శనలు జరిగేవి. వీధుల్లో జరిగే భాగవత ప్రదర్శనలు కాబట్టి వీటకి వీధిభాగవతాలనే పేరు వచ్చింది. వీరిని వీధిభాగవతులని అంటారు. బయలాటగాండ్రనీ అంటారు. అంటే రాజుల అంతఃపురాలలో మాత్రమేకాక ప్రజాబాహుళ్యం ముందు బయటి ప్రాంతాలలో చేసే ప్రదర్శన కాబట్టి ఈ పేర్లు వచ్చాయి.

భాగవతుల బృందాలను వారి వారి వంశస్థుల పేరుతోనే పిలిచేవారు. ఈ బృందాలను 'మేళం' అని కూడా అంటారు. మేళం అంటే కలయిక. కొంతమంది కలసి బృందంగా ఏర్పడడంవల్ల ఈ పేరు వచ్చింది. భాగవతుల వారి మేళం, వేదాంతం వారి మేళం, చింతా వారి మేళం, ఇలా వారి వంశాల పేర్లతోనే భాగవతులు మేళాలుగా పేరొందారు.

ప్రధానంగా ఈ మేళాలు నాట్యమేళం, నట్టువ మేళం అని రెండు విధాలు. నాట్యమేళం అంటే ప్రజలకు, పాలకులకు

SCERT ANDHRA PRADESH

www.apteachers.in
అందరికీ చేరువగా వారి వారి ఆనంద, విజ్ఞాన ప్రబోధాలకు చెందినది. నట్టువ మేళం కేవలం రాజులకోసం అంతఃపురాలకు, దేవాలయాలలో దైవకైంకర్యం కొరకు ఉద్దేశించినది.

నాట్యమేళంలోని భాగవతులంతా ఆనాడు పురుషులే. స్త్రీలకు స్థానం చాలా తక్కువ. ఎక్కడో ఒక చిన్నగ్రామంలో పుట్టి రాష్ట్రాలు దాటి ఎల్లలు మరచి నేల నలుచెరగులా వ్యాపించి ప్రపంచవ్యాప్తంగా "ప్రదర్శన లేని పూటలేదు" అనే స్థాయికి ఎదిగింది ఈ కూచిపూడి నాట్యకళ.

ప్రారంభం నుండి ఏ విద్యైనా ఒకే విధంగా ఉండదు. ఎన్నో మార్పులకు, చేర్పులకు గురికాక తప్పదు. ఆ మార్పు శాస్త్రీయతను సంతరించుకొన్నప్పుడే దాని విలువ పెరుగుతుంది. అలా మంచి మార్పులతో ఆ విద్యకు అందాన్ని తెచ్చిన కూచిపూడి నాట్యవిద్య గురించి మరికొన్ని విశేషాలు తెలుసుకుందాం.

13వ శతాబ్దికి చెందిన సిద్ధేంద్రుడనే యోగి కూచిపూడి నాట్యకళకు మూలపురుషుడు అంటారు. ఈయన రచించిన నాట్యగ్రంథం 'భామాకలాపం'. ఇది మొట్టమొదటి స్వతంత్ర తెలుగు రచన. దీన్ని ప్రదర్శించని నాట్యకళాకారుడుండడు.

సిద్ధేంద్రుని తరవాత బాగా గణుతి పొందిన వారిలో 'భాగవతుల రామయ్య' గారొకరు. వీరు 'గొల్లకలాపం' అనే గొప్ప వేదాంత గ్రంథం రచించారు. మనుషులందరూ ఒక్కటేనని, మనుషులవలెనే జంతువులూ ప్రాణులేనని, వాటిని యజ్ఞాల పేరుతో బలివ్వడం అపచారమని నాట్యం ద్వారా ప్రజలకు తెలియచెప్పే గొప్ప గ్రంథం.

భామాకలాపం తరవాత వెలుగు చూసిన ప్రక్రియ 'కేళిక'. ఇది సమకాలీన చరిత్రలను, సమస్యలను వాటి పరిష్కారాలను ప్రతిబింబించే ప్రక్రియ. 'నృత్యనాటకము' అనే ప్రక్రియ అనేక పాత్రలతో విస్తారంగా సాగుతుంది. తరవాత కూచిపూడి నాట్యకళలో వెలువడినవి "యక్షగానాలు".

రూపకం, కలాపం, కేళిక, నృత్యనాటకం, యక్షగానం, నృత్యరూపకం, నృత్యనాటిక, ఏకపాత్ర కేళిక, బృంద నృత్యాంశములనే ప్రక్రియలు కూచిపూడి నాట్యంలో స్వతంత్రంగా చోటుచేసుకొని పెరిగిన ప్రక్రియలు. ఇవి కూచిపూడి నాట్యపు సొబగులను పెంచేవిగా గుర్తింపు పొందాయి.

కలాప ప్రక్రియను సిద్ధేంద్రుడు సృష్టించగా, యక్షగాన రచనలకు ఆద్యుడు కందుకూరి రుద్రకవి. నృత్యనాటకాలను తిరువళిక్కేణి రామానుజయ్యసూరి, వేదాల తిరునారాయణాచార్యులు రూపొందించారు. నృత్యరూపక, నృత్యనాటికలను పద్మభూషణ్ డా॥ వెంపటి చినసత్యం కేళికాప్రక్రియను డా॥ వేదాంతం రామలింగశాస్త్రి వెలువరించారు.

కీ.శే. వెంపటి వెంకట నారాయణగారు, కీ.శే. చింతా వెంకట్రామయ్యగారు, కీ.శే. వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రిగారు అన్నవారిని కూచిపూడి 'మూర్తిత్రయం' అంటారు.

ఒకప్పుడు కూచిపూడి నాట్యం కేవలం ఆ గ్రామంలోని బ్రాహ్మణులకు - పురుషులకు - మాత్రమే పరిమితం. అయితే వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రిగారు ఇలాంటి కట్టుబాట్లను తెంచివేసి కూచిపూడి నాట్యాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారు.

VHJXN4

కీ.శే. వేదాంతం పార్వతీశం, వేదాంతం వెంకటాచలపతి, వేదాంతం రామకృష్ణయ్య, వేదాంతం రాఘవయ్య, చింతా కృష్ణమూర్తి, వెంపటి పెదసత్యం, వేదాంతం సత్యనారాయణశర్మ, వెంపటి చినసత్యం, పసుమర్తి కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాలకృష్ణశర్మ, వేదాంతం రత్తయ్యశర్మ, వేదాంతం సీతారామశాస్త్రి మొదలయినవారు కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు.

www.apteachers.in

సిద్ధేంద్రయోగి



వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి

వెంపటి చినసత్యం

కూచిపూడి నాట్యానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన మహనీయుల్లో వేదాంతం పార్వతీశం, వేదాంతం సత్యనారాయణశర్మలు ముఖ్యులు. పార్వతీశంగారు కూచిపూడి నాట్యానికి ఒక పాఠశాల వ్యవస్థ ఉండాలని 'లలితకళాక్షేత్రము' అనే పేరుతో నాట్యవిద్యాలయాన్ని స్థాపించారు. అదే ఈనాటి కూచిపూడిలోని "శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం". ఇక వేదాంతం సత్యనారాయణశర్మగారు స్త్రీపాత్ర పోషణలో ప్రముఖులు. కూచిపూడి కళాకారుల్లో మొదటి 'పద్మశ్రీ' పురస్కారాన్ని పొందినవారుగా కూడా ఆయన గుర్తింపు పొందారు.

కూచిపూడి నాట్యమంటే మన పురాతన గ్రంథాలలోని భగవంతుని కథలను నాటకాలుగా మలచుకొని దానికి నర్తనాన్ని సంధానంచేసి నృత్యాన్ని తనలో ఇముడ్చుకొని కథలలోని నీతిసారాన్ని అందించడానికి జరిగే నాటకమని అర్థం. నృత్త, నృత్యములు నాట్యమునకు సోపానములవంటివి. నృత్త, నృత్య నాట్యములు లాస్య, తాండవాలనే రెండు విధాలుగా ఉంటాయి.

లాస్యమంటే సుకుమారమైనది. తాండవమంటే ఉద్ధృతంగా చేసేది. భరతుడు తన నాట్యశాస్త్ర గ్రంథంలో నాట్యం 10 రకాలుగా ఉంటుందని తెలిపాడు.

SCERT ANDHRA PRADESH

నాట్యశాస్త్రం ప్రకారం కూచిపూడి నాట్యం మూడువిధాలు. అవి - నృత్తం, నృత్యం, నాట్యం. నృత్తం అంటే ఏవిధమైన రసాలకు, భావాలకు సంబంధించకుండా కేవలం కరచరణాది శరీరావయవ చలనాలతో తాళ లయాత్మకంగా సాగే విన్యాసము. నృత్యమంటే రసభావములు వీటికి తోడుగా అందాలను సమకూర్చే విన్యాసాలు జతకలిసి అభినయించడానికి అనువుగా వుండే తాళ లయాన్వితమైన నర్తనము. ఇక నాట్యమంటే నృత్తానికి అభినయం జతచేయడం. అంటే నాట్యప్రదర్శనం చేసే కళాకారులు తమ అవయవాల ద్వారా, ప్రేక్షకులకు తాము ప్రదర్శించే విషయాలను అర్థమయేలా చూపడమన్నమాట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

అలాగే అభినయం నాలుగువిధాలుగా ఉంటుంది. అవి : ఆంగికం, వాచికం, ఆహార్యం, సాత్వికం.

'ఆంగికాభినయం' అంటే కళాకారులు తమ శరీర అంగాల ద్వారా ప్రేక్షకులకు ప్రదర్శనలోని సారాంశాన్ని అందించడం. అలాగే భాష ద్వారా అందించేదాన్ని వాచికాభినయం అనీ, తాము ధరించిన వేషంద్వారా వ్యక్తపరచేదాన్ని ఆహార్యాభినయం అని అంటారు. అలాగే మనసులో కలిగే భావాలను ముఖం ద్వారా వ్యక్తపరచడాన్ని సాత్వికాభినయం అని అంటారు.

నాట్యకారులు ప్రదర్శనలను చేసేటప్పుడు ప్రధానంగా ఎక్కడ హస్తములతో ముద్రలను పడతారో అక్కడ దృష్టిని నిలుపుతారు. ఇది కూచిపూడి నాట్యకళాకారులకు ప్రధాన సూత్రము. అంతేకాదు కూచిపూడి కళాకారులకు మాత్రమే ప్రత్యేకమైన బాణి ఉంటుంది. వారు స్వయంగా గీతాలను పాడుతూ హస్తాలతో పాటకనుగుణమైన ముద్రలను పడుతూ దానికి సరిపడా కళ్ళతో భావాన్ని ప్రకటిస్తూ పాదాలను తాళ లయాత్మకంగా తాడిస్తూ నర్తించడం కేవలం కూచిపూడి కళాకారులకే స్వంతం.

ఆంగికాభినయంలో హస్తాలతో పట్టే ముద్రలు, చూసే చూపులలోని భేదాలు, శిరస్సును అటూఇటూ తిప్పే విధానాలు, పాదాల కదలికలలోని భేదాలు ముఖ్యమైనవి. ఈ ముద్రలకు ప్రత్యేకించి ప్రతిదానికి లక్ష్యలక్షణాలుంటాయి. అయితే నృత్త హస్తాలనే ముద్రలకు మాత్రం అర్థంతో సంబంధముండదు. కేవలం నర్తించేటప్పుడు అందం కొరకు మాత్రమే వీటిని వాడతారు. ఇవికాక బాంధవ్య, నవగ్రహ, దశావతార హస్తాలనేవి కూడా ఉంటాయి.

కూచిపూడి కళాకారులకు ఆహార్యాభినయంలోనూ ప్రత్యేకత వుంది. ఏ వేషానికి ఏ విధమైన వస్త్రాలను ధరించాలి? ఏ విధమైన ఆభరణాలను వాడుకోవాలి, ఎలాంటి రంగులను దిద్దుకోవాలి అనే విషయాలను చెప్పేదే ఆహార్యాభినయం. చూసే ప్రేక్షకులకు చక్కగా అర్థమయ్యేలా వేషధారణను చేయడం చాలా అవసరం. వేసినది ఏ వేషమో అర్థం కానప్పుడు కథాభాగమూ అర్థం కాదు. అప్పుడు ప్రదర్శన ముఖ్యోద్దేశ్యమే తారుమారౌతుంది. కేవలం కాలక్షేపానికి పరిమితమవుతుంది. నాట్య ప్రదర్శనాల ద్వారా ప్రజలకు అంటే ప్రేక్షకులకు ఆనందం, జ్ఞానబోధనలను అందించి చైతన్యవంతులనుగా చేయడం, ధర్మ సూక్ష్మాలను తేలిక పద్ధతిలో అందరికీ తెలియచెప్పడం కూచిపూడి నాట్యకళ ముఖ్యోద్దేశ్యం.

SCERT ANDHRA PRADESH

ఈకింది ప్రశ్నలమీద చర్చించండి - జవాబులు రాయండి.

1. కూచిపూడి భాగవతులు ఎవరు? వారి ప్రదర్శనల ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?
2. కూచిపూడి నాట్యకళపై కృషిచేసినవారిని గురించి చర్చించండి. వారి కృషిని మీరు ఎలా అభినందిస్తారు?
3. అభినయంలోని రకాల గురించి చర్చించండి.

10. ప్రకటన

(పరారీ అయిన వ్యక్తికోసం)

ఆలోచించండి - మాట్లాడండి

- దేవరకొండ బాలగంగాధర తిలక్

కనబడటం లేదు

పేరు : **కపోతం**

వయస్సు : ఆరు నెలలు

గుర్తులు : తెల్లగా బలంగా ఉంటుంది. మెడ చుట్టూ బూడిదరంగు ఉంటుంది.

సంప్రదించవలసిన చిరునామా : విశ్వశాంతి సమాజం

గమనిక : తెచ్చి ఇచ్చినవారికి సుఖసంతోషాలు కానుకగా ఇస్తాం.

ప్రశ్నలు :

1. ఇలాంటి ప్రకటనలు ఎప్పుడైనా చూశారా? ఎక్కడ చూశారు?
2. ఈ ప్రకటన ఎవరికోసం?
3. ప్రకటనలోని కపోతాన్ని వెతకడానికి నీవేం చేస్తావు?

నేపథ్యం:

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్ళకు అంటే 1950లో వచ్చిందీ కవిత. ఆరు దశాబ్దాలైనా సమకాలీన ప్రపంచంలో నెలకొన్న అశాంతిపూరిత, ఆందోళనకర వాతావరణానికి అనుగుణంగా రాసినట్టుగా ఉంది. తిలక్ ఈ కవిత రాసేనాటికే రెండు ప్రపంచ యుద్ధాలు, ఒక ఆర్థికమాంద్యం, అంతర్యుద్ధాలు, ప్రచ్ఛన్న యుద్ధవ్యూహాలను పన్నుతున్న రెండు అగ్రరాజ్యాల మధ్య పోటీ వంటి అంతర్జాతీయ అంశాలు ఉన్నాయి. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటం, విముక్తి, కరువుకాటకాలు వంటి సమీపగత స్థానిక అంశాలు, వీటన్నింటినీ తిలక్ దగ్గరగా పరిశీలించి ఈ కవిత రాశారు.

ఇన్నేళ్ళ తరవాత కూడా పరిస్థితిలో మార్పు లేదు. ఉగ్రవాదం మరింత బలపడింది. స్థానిక ఉద్యమాలు, విపక్ష, ప్రజావిప్లవాలు, ప్రపంచీకరణ విధానాలు, అనారోగ్యకరమైన పోటీ, సామ్రాజ్యవాదం లాంటివి ఎన్నో దీనికి తోడయాయి. భూగోళం అశాంతితో అట్టుడికిపోతూ ఉంది. సమస్త మానవాళీ అశాంతితో విలవిలలాడిపోతూ ఉంది. అణుబాంబులను మించిన వినాశకర ఆయుధాలు సమకూరాయి. ప్రతి దేశమూ అనివార్యమైన అశాంతిపూరిత దుఃస్థితిలోకి వెళ్ళిపోయింది. ప్రతి పౌరుడూ అశాంతిమయ, అభద్రజీవిత వలయంలో పడ్డాడు. ఈ నేపథ్యంలో తిలక్ చేసిన ఈ 'ప్రకటన' కాలదోషం పట్టని ఒక 'అంతర్జాతీయ ప్రకటన'. పరారీ అయిన వ్యక్తికోసం ప్రతివాడూ వెతికి పట్టుకోడమే మానవాళి ప్రధాన లక్ష్యం. అందుకోసం ప్రతిమనిషీ కృషిచేయాలి. అదే మానవజాతి ఆశయం కావాలి. అదే కవి కోరుకొనే అంతిమ ఆదర్శం.

ప్రస్తుత పాఠ్యభాగం: 'అమృతం కురిసిన రాత్రి' అనే కవితా సంపుటిలోది.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠం చిత్రం చూడండి. దీని ఆధారంగా పాఠంలోని విషయాన్ని ఊహించండి.
2. పాఠాన్ని చదవండి. అర్థం కాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థం కాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

SCERT ANDHRA PRADESH

స్టేషన్లో టిక్కెట్లను జారీ చెయ్యకండి
ఎక్కడి రైళ్ళు అక్కడ ఆపివెయ్యండి
దేశదేశాలకి కేబుల్ గ్రామ్స్ పంపించండి
దేవాలయాల్లో నిత్యం పూజలు చేయండి
ఆకాశవాణిలో యీ విషయం ప్రకటించండి.
కాఫీహెూటళ్ళలో, క్లబ్బులలో, కర్మాగారాల్లో
కాస్త జాగ్రత్తగా నిశితంగా పరిశీలించండి.
సముద్రతీరాలలో నదీజలాలలో వెదకండి
సాయుధ దళాల్ని దిక్కులలో నిలబెట్టండి
రాకెట్లను అంగారకాది గ్రహాలకు పంపించండి.
అడుగుజాడల్ని కూపీ తియ్యండి
వేలిముద్రల్ని పరీక్షించండి
ప్రజలు తండోపతండాలుగా విరగబడుతున్నారు
కంగారుతో భయంతో గుసగుసలాడుతున్నారు
కావ్యచర్చలు కళాలయాలు ఆకర్షించటం లేదు
స్వార్థజీవనులు గభాలున రొమ్ములు బాదుకుంటున్నారు
సిద్ధాంతాలు చర్చలు ఎవరూ చేయడం లేదు
సిరా యింకకుండానే ఎగ్రిమెంట్లు చింపేస్తున్నారు
అతృప్త అశాంత ప్రజాపారావార తరంగం

VHS7ZX



SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అంచుల్ని దాటి భీకరంగా విరుచుకుపడుతోంది.
ఇంక చరిత్రలు వ్రాయనక్కరలేదు
ఇక రాజ్యాలు పాలించనక్కరలేదు
అణుబాంబు యుగాంతాన్ని నిరూపిస్తున్నది
ఆ ముహూర్తం త్వరలోనే వస్తున్నది
కాబట్టి స్టాండ్ ఎటెన్షన్-మన జాతిని మనం
కాపాడుకోవాలంటే ఒక్కటే మార్గం
వెదికి తీసుకురండి పరారీ అయిన వ్యక్తిని
వేరుదారి లేదు కదలండి కదలండి జై అని
అపార కృపాతరంగితాలైన నయనాంచలాలు
ఆనందం జాలువారే స్నిగ్ధ దరహాస పరిమళాలు
సంస్కారపు కేశపాశంలో తురిమిన అనురాగపు గులాబి
సదా ప్రజాహితైషిణి సుభాషిణి గర్వంలేని రాణి
కల్లనీ క్రౌర్యాన్నీ కాలుష్యాన్నీ తిరస్కరిస్తుంది
తెల్లని పావురాల్ని సరదాగా ఎగరేస్తుంది
చల్లని తల్లి చక్కని చెల్లి ఆమె పేరు శాంతి.

కవి పరిచయం :

పేరు : దేవరకొండ బాలగంగాధర తిలక్
కాలం : 1921-1966
జన్మస్థానం : మండపాక (గ్రామం), తణుకు (తాలూకా), ప. గో (జి)
రచనలు : అమృతం కురిసిన రాత్రి, గోరువంకలు (కవితా సంపుటాలు) తిలక్ కథలు
పురస్కారాలు : 'అమృతం కురిసిన రాత్రి' కవితాగ్రంథానికి 1971లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

సారాంశం: ఎవరూ ప్రయాణం చేయకుండా స్టేషన్లలో టిక్కెట్లు ఇవ్వడం ఆపి వెయ్యండి. ఎక్కడి రైళ్ళను అక్కడే నిలిపి వెయ్యండి. అన్ని దేశాలకూ టెలిగ్రాములు పంపించండి. దేవాలయాల్లో నిత్యం పూజలు చెయ్యండి.

అన్ని రేడియో స్టేషన్లనుండి ఈ విషయం ప్రకటించండి. కాఫీ హోటళ్ళలో, క్లబ్బులలో, కర్మాగారాల్లో చాలా జాగ్రత్తగా అన్నివైపులా పరిశీలించండి. సముద్ర తీరాలలో, నదీజలాలలో వెదకండి. ఆయుధాలు ధరించిన సైనిక దళాల్ని అన్ని దిక్కులలో నిలబెట్టండి. రాకెట్లను అంగారక గ్రహంమీదికే కాదు అన్ని గ్రహాలమీదికి పంపించండి. నేలమీది అడుగుల ముద్రల్లో ఏమైనా జాడలు కనిపిస్తాయేమో వెతకండి. వేలిముద్రల్నీ పరిశీలించండి.

ఇసుక వేస్తే రాలనంతగా ప్రజలు గుంపులు గుంపులుగా వస్తున్నారు. కంగారుతో, భయంతో ఏవేవో అనుమానాలతో గుసగుసలాడుతున్నారు. నిత్యం సహృదయులను, కళాభిమానులను ఆకర్షించే సాహిత్యచర్చలు, కళాప్రదర్శనలు ఎవర్నీ ఆకర్షించడం లేదు. తమ స్వార్థంకోసం ఆలోచించే మనుషులుమాత్రం గుండెలు బాదుకుంటున్నారు. విభిన్నవాద సిద్ధాంతాలమీద రకరకాల చర్చలు జరిపే మేధావులు మౌనంగా ఉండిపోయారు. ఎన్నో అంశాలమీద చేసుకొన్న ఒప్పందాలన్నింటినీ సంతకంలోని సిరా ఆరకముందే చింపేస్తున్నారు.

అసంతృప్తి, అశాంతితో ఉన్న ప్రజలు సముద్రంలోని అలల్లా భయంకరంగా విరుచుకుపడుతున్నారు. ఇక ఎవరూ చరిత్రలు రాయనవసరం లేదు. పాలకులు రాజ్యాల్ని పాలించనవసరం లేదు. అణుబాంబు ఈ యుగాన్ని, మానవాళిని నాశనం చేసే ముహూర్తం తొందరలోనే ఎదురవుతుంది. ఇన్ని విపత్తులు చుట్టుముట్టినా అప్రమత్తంగా ఉండి మన జాతిని మనం కాపాడుకోవాలంటే ఒక్కటే మార్గం. అందరూ కదలి పరారీ అయిన వ్యక్తిని వెతికి తీసుకురావాలి. తప్పకుండా పట్టుకురావాలి. అందరూ 'జై' అంటూ కదలాలి. కదలండి.

ఆమె హృదయం అంతులేని దయతో నిండి ఉంటుంది. ఆమె కనుకొనలనుండి ఆనందం, ఆర్ద్రత ప్రవహిస్తుంటాయి. ఆమె సుతిమెత్తని చిరునవ్వు సువాసనలను వెదజల్లుతూ సహృదయతను చూపుతుంది. ఆమె తలలో ప్రేమగులాబీని తురుముకొని ఉంటుంది. ఆమె ఎప్పుడూ తియ్యగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని కోరుకొంటూ ఉంటుంది. ఆమె గర్వంలేని రాణి. అబద్ధాల్ని, క్రూరత్వాల్ని, భావకాలుష్యాల్ని నిరసిస్తుంది. ఆమె ఎప్పుడూ తెల్లని పావురాల్ని ఆనందంగా ఎగరవేస్తుంది. ఆమె మన చల్లని అమ్మ, చక్కని చెల్లెలు. ఆమెపేరు 'శాంతి'.

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. ఈ కవితను భావయుక్తంగా చదవండి. సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.
2. మీరు ప్రకటనలు ఎక్కడెక్కడ విన్నారు? ఇవి వేటికి సంబంధించినవి?
3. ప్రకటనలు ఎన్ని రకాలుగా ఉంటాయి? మీకు ఇష్టమైన ఏదైనా ఒక ప్రకటనను గురించి చెప్పండి. అది ఎందుకు ఇష్టమైందో వివరించండి.

www.apteachers.in

II. చదవడం - రాయడం

1. పాఠం చదవండి. కిందివాటిని పాఠంలో గుర్తించండి.-

అ. ఆపివేయండి-పంపించండి-ప్రకటించండి-పరిశీలించండి’

ఆ. గుసగుసలాడుతున్నారు - బాదుకుంటున్నారు - చింపేస్తున్నారు, ఇలాంటి పదాలు గల వాక్యాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

2. కవితలో శాంతిని గురించి వర్ణించిన పంక్తులు చదవండి. వాటి కింద గీత గీయండి.

3. పాఠం చదవండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఆ. జాతిని కాపాడుకోడానికి కవి ఏం చెయ్యాలన్నారు?

ఆ. కవి దేనికోసం వెతకమన్నారు? ఎక్కడెక్కడ వెతకమన్నారు?

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. ప్రకటన అంటే ఏమిటి? ప్రకటనలు ఎందుకోసం?

ఆ. ఈ పాఠానికి మరొక శీర్షికను సూచించండి. దానికి మూడు కారణాలు తెలపండి.

ఇ. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఏ ఏ ప్రకటనలు వస్తాయి?

ఈ. “ప్రకటన” పాఠం గురించి మీ అభిప్రాయాలు తెల్పండి.

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. తిలక్ ప్రకటన కవితకు నేపథ్యం ఏమిటి? ఈ కవిత రాయడంలో కవి ఉద్దేశం ఏమై ఉంటుంది?

ఆ. తిలక్ శాంతి అనే స్త్రీని ఏ విధంగా వర్ణించాడు?

SCERT ANDHRA PRADESH

IV. పదజాలం



1. గీత గీసిన పదాలకు సమానమైన అర్థమిచ్చే పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని వెదికి ఎదురుగా రాయండి.

అ. సాగరంలో అలలు ఎగసిపడుతున్నాయి. ....

ఆ. ఆయుధాలు ధరించిన సైనికులు సరిహద్దుల్లో కాపలాకాస్తున్నారు. ....

ఇ. రేడియోలో రోజూ నేను వార్తలు వింటాను. ....

ఈ. శాంతికి గుర్తుగా కపోతాలను ఎగరవేద్దాం. ....

ఉ. నేను ఎప్పుడూ అబద్ధం ఆడను. ....

ఊ. గులాబీ తోటలోని సువాసనలు మనసుకు ఆహ్లాదాన్ని కలిగించాయి. ....

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

2. **కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సమానమైన పర్యాయ పదాలు అదే వాక్యంలో ఉన్నాయి. వాటిని గుర్తించండి.వాటి కింద గీత గీయండి.**

అ. దేవాలయంలో దేవుడి విగ్రహాలు ఉంటాయి. పూజారులు కోవెలలో పూజలు చేస్తారు. గుడికి మనమందరం తప్పకుండా వెళతాం.

ఆ. **సర్వేంద్రియాణాం నయనం ప్రధానం** అంటూంటారు. అందుకే మన కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి. అప్పుడప్పుడు నేత్రవైద్యుడి దగ్గర పరీక్ష చేయించుకోడానికి వెళ్ళాలి.

ఇ. సరిహద్దుల్లో సైనికదళాలు ఉంటాయి. వాళ్ళను చూడడానికి మనం బృందాలుగా వెళ్దాం. సమూహంగా వెళ్ళడంలో ఆనందం ఉంటుంది.

ఈ. గూఢచారులు రహస్యంగా విషయాలను కూపీలాగుతారు. వాళ్ళు ఆరా తీయడంలో చాలా నేర్పరులు.

3. **పాఠ్యాంశం ఆధారంగా ఈ కింది నానార్థాల మూలపదాలను వెతికి రాయండి.**

అ. ______________________ = గుంపు, ఆకు

ఆ. ______________________ = గుర్తు, ప్రభావం

SCERT ANDHRA PRADESH

4. **కింది పదాలకు వ్యతిరేకపదాలు ఈ పాఠ్యాంశంలోనే ఉన్నాయి. వాటిని గుర్తించండి.రెండు పదాలనూ ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

ఉదా : అజాగ్రత్త × జాగ్రత్త : నేను ఏ విషయమైనా జాగ్రత్తగా పరిశీలిస్తాను. ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండను.

(అ) నీతి (ఆ) నిస్స్వార్థం (ఇ) సుఖం (ఈ) శాంతి

(ఉ) నిగర్వి (ఊ) అంగీకారం (ఎ) నిర్భయం

5. **కింది పదాలకు ప్రకృతి పదాలు పాఠ్యాంశంలో ఉన్నాయి. వాటిని గుర్తించి సొంత వాక్యంలో ఉపయోగించి రాయండి.**

ఉదా : దేవళం – దేవాలయం (ప్రకృతి)

నేను రోజూ దేవాలయానికి వెళ్లి దేవునికి దండం పెడతాను.

(అ) దరి ....

(ఆ) సంద్రం ....

(ఇ) గారవం ....

(ఈ) నిచ్చలు ....

www.apteachers.in

6. **కింది పదాలలో రెండేసి పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు తయారు చేయండి.**

అ. తండోపతండాలు	ఉ. పరీక్షించండి
ఆ. విరగబడు	ఊ. ఆకర్షించటం
ఇ. రొమ్ములు బాదుకొను	ఎ. విరుచుకుపడు
ఈ. గుసగుసలాడు	ఏ. నిరూపిస్తున్నది

ఉదా : ఆ జాతరకు ప్రజలు తండోపతండాలుగా విరగబడి వచ్చారు.

V. సృజనాత్మకత

1. రవి నాలుగు సంవత్సరాల పిల్లవాడు. ఒకసారి కోటప్పకొండ తిరునాళ్ళకు వెళ్ళినప్పుడు కిక్కిరిసిన జనంలో తప్పిపోయాడు. అప్పుడు నీలంరంగు నిక్కరు, తెల్లచొక్కా వేసుకున్నాడు. ఈ వివరాలతో ఒక ప్రకటనను తయారు చేయండి.

2. **పాఠం ఆధారంగా అంత్యప్రాసపదాలను ఉపయోగించి నాలుగు పంక్తుల కవిత రాయండి.**

-------------------- పంపించండి

-------------------- ప్రకటించండి

-------------------- పరిశీలించండి

-------------------- నిలబెట్టండి

SCERT ANDHRA PRADESH

3. **అందరినీ ఆకర్షించే 'శాంతి నినాదాలు' తయారు చేయండి.**

ఉదా : యుద్ధాలు వద్దని చెప్పేద్దాం. శాంతే ముద్దని చాటిద్దాం.

VI. ప్రశంస

1. ఆయా సందర్భాల కనుగుణంగా శాంతికోసం జరిగే సభల్లో, ర్యాలీలో పాల్గొనండి. ఇతరులతో చర్చించండి. ప్రపంచశాంతి దినోత్సవాన్ని గురించి తెలుసుకోండి.

VII. ప్రాజెక్టు పని

- మీ గ్రామంలో, వాడలో శాంతికోసం ప్రయత్నంచేసిన వ్యక్తులు ఎవరో తెలుసుకోండి. వారు ఎందుకు ఆ విధంగా చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకోండి. (లేదా)
- ప్రపంచ శాంతికోసం కృషిచేసిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల ఫోటోలు, వివరాలు సేకరించండి. వారి ఫోటోలను ఛార్టుమీద అతికించి వివరాలు ప్రదర్శించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

VIII. భాషగురించి తెలుసుకుందాం

అ. కింది వాక్యాలను చదవండి. ఆమ్రేడిత పదాలను గుర్తించండి.

1. ఔరౌర! ఎంత పని చేశావు!
2. అరెరె! అలా అయిందా?
3. ఆహాహా! నేనే గొప్పవాణ్ణి
4. ఏమేమి? నువ్వు చూశావా?
5. ఎట్లెట్లు? మరోసారి చెప్పండి.
6. ఏమిటేమిటి? నువ్వు వినలేదా!
7. ఓహోహో! వారూ వచ్చారా?

VHTTPR

పై వాక్యాల్లో కొన్ని పదాలు రెండుసార్లు వచ్చాయి. అవి

ఉదా:

1.	ఔర + ఔర	=	ఔరౌర
2.	అరె + అరె	=	అరెరె
3.	ఆహా+ ఆహా	=	ఆహాహా
4.	ఏమి + ఏమి	=	ఏమేమి
5.	ఎట్లు + ఎట్లు	=	ఎట్లెట్లు
6.	ఏమిటి + ఏమిటి	=	ఏమిటేమిటి
7.	ఓహో + ఓహో	=	ఓహోహో

వీటిలో మనం తొలుత పలికిన పదాన్నే రెండోమారు పలుకుతున్నాం. అలా రెండో మారు పలికే పదాన్ని "ఆమ్రేడితం" అని అంటాం.

SCERT ANDHRAPRADESH

ఆ. పైన ఉన్న పూర్వపదాల్లో చివరన ఏముందో చూద్దాం.

అ) ఔర్ + అ; (ఔర) ఆ) అర్ + ఎ ; (అరె) ఇ) ఆహ్ + ఆ ; (ఆహా)

ఈ) ఏమ్ + ఇ; (ఏమి) ఉ) ఎట్ల్ + ఉ ; (ఎట్లు) ఊ) ఏమిట్ + ఇ ; (ఏమిటి)

ఎ) ఓహ్ + ఓ; (ఓహో)

ఈ పదాలను పరిశీలిస్తే అ, ఆ, ఇ, ఉ, ఎ, ఓ, లు పదం చివరన ఉన్నాయి. అంటే అచ్చులు ఉన్నాయన్నమాట.

ఇ. కింది పదాలను పరిశీలించండి.

1.	ఔర	+ ఔర	= ఔరౌర	(అ + ఔ = ఔ)
2.	ఆహా	+ ఆహా	= ఆహాహా	(ఆ + ఆ = ఆ)
3.	ఏమి	+ ఏమి	= ఏమేమి	(ఇ + ఏ = ఏ)
4.	ఎట్లు	+ ఎట్లు	= ఎట్లెట్లు	(ఉ + ఎ = ఎ)
5.	ఏమిటి	+ ఏమిటి	= ఏమిటేమిటి	(ఇ + ఏ = ఏ)

6. అరె + అరె = అరెరె (ఎ + అ = అ)
7. ఓహో + ఓహో = ఓహోహో (ఓ + ఓ = ఓ) లుగా మారుతాయి.

ఈ. కిందివాటిలో కూడా అచ్చుకు ఆమ్రేడితం పరమైందనే విషయాన్ని గమనించండి.

ఏమి + ఏమి = ఏమేమి, ఏమియేమి

ఎట్లు + ఎట్లు = ఎట్లెట్లు, ఎట్లుయెట్లు

ఎంత + ఎంత = ఎంతెంత, ఎంతయెంతలు

ఇలాంటి పదాల్లో ఒక్కోసారి ఆమ్రేడితం విడిగా ఉండటం జరుగుతున్నది.

పై విషయాలను బట్టి అచ్చుకు ఆమ్రేడితం పరమైతే తరచుగా సంధి అవుతుంది. అదే ఆమ్రేడితసంధి అని తెలుస్తుంది.

ఉ. ఈ కింది పదాలను పరిశీలించి సూత్రాన్ని సరిచూడండి.

అ) అడిగడిగి = ... + ...

ఆ) ఊరూరు = ... + ...

ఇ) అంతంత = ... + ...

ఈ) ఓరోరి = ... + ...

VX242K

నేనివి చేయగలనా?

1.	తిలక్‌గారి వచన కవిత "ప్రకటన" పాఠం భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను.	ఔను / కాదు
2.	కవితను రాగయుక్తంగా, భావయుక్తంగా చదవగలను.	ఔను / కాదు
3.	కవిత భావాన్ని అర్థంచేసుకోగలను. కవితలోని కవి ఉద్దేశాన్ని అర్థంచేసుకోగలను.	ఔను / కాదు
4.	పాఠం భావాన్ని సొంతమాటల్లో రాయగలను.	ఔను / కాదు
5.	ఈ పాఠంలోని నినాదాలను సొంతమాటల్లో ఉపయోగించగలను.	
	ప్రకృతి – వికృతి పదాలను, వ్యతిరేక పదాలను గుర్తించగలను.	ఔను / కాదు
6.	కవితలోని పదాలు ఆధారంగా ఇంకొక కవితను, శాంతి నినాదాలను రాయగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

ప్రపంచాన్ని రక్షించే జ్ఞానాన్ని భారతదేశం సంరక్షిస్తోంది. – శ్రీ అరవిందులు

SCERT ANDHRA PRADESH

11. సీత ఇష్టాలు

ఆలోచించండి - మాట్లాడండి.

ప్రశ్నలు :

1. చిత్రం చూడండి. ఎవరెవరు ఉన్నారు?
2. చిత్రంలో ఏం జరుగుతున్నది?
3. ఇలాంటి ప్రదర్శనను ఎప్పుడైనా చూశారా? దీన్ని ఏమంటారు?
4. చిత్రంలో మధ్యనున్న వ్యక్తి ఏం మాట్లాడుతుండవచ్చు? పక్కనున్న వారు ఏమంటున్నారు? ఊహించి చెప్పండి.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని 121 పేజీలోని చిత్రం చూడండి. వాళ్ళ మధ్య సంభాషణలు ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

www.apteachers.in

అది ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. పాఠశాల ప్రాంగణం అంతా పిల్లలతో కలకలలాడుతున్నది. జాతీయ దినోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్నారు విద్యార్థులు. రమాదేవి అనే విద్యార్థిని, తరవాత ప్రదర్శించబోయే అంశం ప్రకటిస్తున్నది ఇలా...

రమ : జానపద కళల్లో ఎంతో ప్రాచుర్యం పొందినది బుర్రకథ. తరతరాలుగా ప్రజాచైతన్యంలో ఈ కళారూపం కీలకపాత్ర పోషించింది. ఇందులో ఒకరు కథ చెబుతూంటే వారికి చెరో పక్కా ఇద్దరు వంత పాడుతూ ఉంటారు. కథ చెప్పేవారిని “కథకుడు’ అనీ ఆయనకు రెండుపక్కలా నిలబడి గొంతు కలిపేవాళ్ళను “వంతలు” అని అంటారు. కథకుడు తంబూరా వాయిస్తాడు కాబట్టి కథకు బుర్రకథ అని పేరు వచ్చింది. ఈనాటి బుర్రకథను కృష్ణవేణి చెబుతుంది. రోజా, రాజు వంతలుగా వస్తున్నారు.

అనగనగా రామాపురం అనే ఒక పల్లెటూరు. ఆ పల్లెలో శివయ్య, గౌరమ్మ అనే దంపతులకు కలిగిన తొలి సంతానం సీత. ఆ సీత చదువుకునేందుకు చేసిన ప్రయత్నమే ఈ నాటి బుర్రకథకు నేపథ్యం.

బుర్ర కథ - పాత్రలు

కథకురాలు - కృష్ణవేణి

వంతలు - 1. రాజు

2. రోజా

కృష్ణవేణి: (పాట)- జయము జయము మన భారతమాతకు జయము దిగ్విజయమూ... ॥తందాన తాన॥
చదువులనిచ్చు సరస్వతి తల్లీ -చల్లగ జూడమ్మా ॥తందాన తాన॥
సిరులనిచ్చెడి శ్రీ మహాలక్ష్మీ - కరుణ జూపవమ్మా ॥తందాన తాన॥
శత్రువినాశము జేసెడి దుర్గా - జయము నీయవమ్మా -
తందాన - తందాన - దేవనందనానా - తరికిట ఝుం తరిత

రాజు: అక్కా! ఈరోజు నువ్వే కథ చెప్పబోతున్నావ్?

రోజా: ఏదో చెబుతుందిలేరా! నలమహారాజు కథ, పాండవులూ కౌరవుల కథ, మరాఠీల కథ, రామకథ, లవకుశుల కథ, సీతమ్మ కష్టాలు...

రాజు: ఏందక్కా! ఆ కథలన్నీ పాత గాథలయిపోయినాయి కదా, కొత్త కథ చెప్పరాదా?

రోజా: ఏందిరా! పాతంటే రోతగా ఉందా? అయితే పాత గ్లాసులు, బిందెలూ, వెండి కంచాలు, బంగారు గొలుసులూ అన్నీ తీసి బయటికి విసిరేస్తావా? ప్రతివాడికీ ఇదో ఫేషనైపోయింది. పాత లేందే కొత్తెక్కడుందిరా తిక్క సన్నాసీ! ఇప్పుడు కొత్త.... కొత్త... అని అరుస్తున్నారు గానీ, ఈ కొత్త చెత్తంతా పాతలోనుంచే గదరా పుట్టింది...

రాజు: అరరరె... ఇప్పుడు నేనేమన్నానని కరెంట్ షాక్ తగలిన కాకిలాగా అట్లా అరుస్తావ్? పాతంటే రోతని నేనన్నానా? కాలం మారినా ఇంకా మనం పాతలోనే బతుకుతున్నామా? ఎలక్ట్రిక్ దీపాలు వద్దని ఆముదం దీపాలు పెట్టుకుంటున్నామా? బస్సులూ, రైళ్ళూ కొత్తవని ఎడ్లబండ్లమీదనే ప్రయాణిస్తున్నామా?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

కృష్ణవేణి: ఒరే తమ్ముడూ! చెల్లీ! అనవసరంగా మీరిట్లా తగవులాడుకొని రసాభాస చెయ్యకండి! తమ్ముడన్నట్లు ఈరోజు మనం కొత్త కథనే చెప్పుకుందాం.

రాజు: (మంచి పనయింది అన్నట్లు అభినయించాడు)

రోజా: ('చాల్లే బడాయి' అన్నట్లు మూతి వంకర తిప్పుతూ అభినయించింది)

కృష్ణవేణి: ఈ రోజు మనం చెప్పుకోబోయే కథ – **'సీత ఇష్టాలు'.**

(పాట) తకతా – తకిట – తక– తరికిట తరికిట తా – – – – ఇది –

పేద ఇంటిలో పుట్టి పెరిగిన పైడిబొమ్మ కథరా ॥ తందాన తాన ॥
చదువు సందెలో పేరు పొందిన చక్కనమ్మ కథరా ॥ తందాన తాన ॥
ఓటమినెరుగక పోరాడే ఒక వీర బాల కథరా ॥ తందాన తాన ॥
పదిమందికినీ ప్రేరణనిచ్చే వర్తమాన కథరా ॥ తందాన తాన ॥
– తరికిట ఝుం తరితా!

రోజా : ఇంతకూ ఎవరా పైడిబొమ్మ? ఏమా కథ?

కృష్ణవేణి: అయ్యలారా! అమ్మలారా! శ్రీలు విలసిల్లిన భారత భూమిలో, రాజనాలు పండే రతనాల నేల తెలుగు నేల. ఆ తెలుగు నాట రామాపురమనేది ఒక పల్లెటూరు. ఆ పల్లెలో శివయ్య, గౌరమ్మ అనే పేదదంపతులున్నారు. ఆ దంపతులకు కలిగిన తొలి సంతానమే సీత. సీతను బడికి పంపాలనుకుంటూండగానే వాళ్ళకు మరో అబ్బాయి పుట్టాడు. సంతానాన్ని ఇక్కడితో ఆపేద్దామా, వద్దా అని వాళ్ళు మథనపడుతూండగానే మరో కూతురు పుట్టింది.

రాజు: ఆలస్యం అమృతం విషం అంటే ఇదేనేమో!

రోజా: నువ్వు నోరు మూస్తావా, ముయ్యవా?

రాజు: నోరు మూసుకునే కాలం పోయిందక్కా. ప్రశ్నించేవాడే ప్రసిద్ధుడు. మాట్లాడేవాడే మంచివాడు.

కృష్ణవేణి: తరవాత కథ వినండి...

(పాట) పూట గడవని తల్లిదండ్రులకు పాటు లెక్కువాయె ॥ తందాన తాన ॥
పంటలు పండక – పొట్టనిండక కష్టమెక్కువాయె ॥ తందాన తాన ॥
కుటుంబ భారం కుంగదీయగా తల్లడిల్లినారు ॥ తందాన తాన ॥
భార్యా – భర్త కూలినాలితో బతుకు నీడ్చినారు ॥ తందాన తాన ॥
తరికిటి ఝుం తరితా!

రోజా: ఇంతకూ సీత బడికెళ్ళిందా? లేదా?

కృష్ణవేణి: లేదు చెల్లీ! అమ్మా, నాయనా పనిలోకి పోతే తమ్ముణ్ణీ, చెల్లెల్నీ ఆడించడానికే ఆమె అంకితమైపోయింది.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

రాజు: **'పిల్లలు బడిలో - పెద్దలు పనిలో'** అనే సంగతి వాళ్ళకు తెలవదా అక్కా? "పదహారేళ్ళలోపు పిల్లలను పనిలో పెట్టగూడదు"అన్న చట్టాన్ని గురించి వాళ్ళెందుకు పట్టించుకోలేదు?

కృష్ణవేణి: చట్టాలు అమలు చేయడం ఏ ఒక్కరి బాధ్యతో అనుకున్నంతకాలం పరిస్థితిలో మార్పు రాదురా తమ్ముడూ!

రోజా: ఇంతకూ ఆ చిన్నారి సీతమ్మ ఏమేం పనులు చేసేదక్కా?

కృష్ణవేణి: (పాట) ఇంటి పనులనే చేసేరా ..... సై
వంట పనీ కొంత నేర్చెరా .... సై
బీడీలెన్నో చుట్టెరా .... సై
పత్తి చేలకే పోయెరా .... సై
కొవ్వొత్తిలా బతుకాయెరా
వినరా సోదర చదువుల తల్లి దీనగాథ నిపుడు-నిరుపేద గాథ ఎపుడూ - తందాన తాన.
॥తరికిట ఝుం తరిత॥

రోజా: తరవాతేం జరిగిందక్కా?

రాజు: ఇంకేం జరుగుతుందీ? నాలుగు రాళ్ళు సంపాదించిం తర్వాత, ఆ రాళ్ళతోనే, ఆ పిల్లనెత్తిన నీళ్ళు పోసి, పెళ్ళి చేసి ఉంటారు.

కృష్ణవేణి: నిజంగా అదే జరిగితే మన కథకు అర్థం లేదురా తమ్ముడూ!
ఆ ఊరికి శ్రావణి అనే కొత్త టీచర్ వచ్చింది.

రోజా: నీ పిచ్చిగానీ, టీచర్లు చదువు చెబుతారుకానీ, ఇవన్నీ పట్టించుకుంటారా?
ఒకవేళ పట్టించుకొని చెప్పినా వినేవాళ్ళుంటారా? విన్నా, మార్పు సాధ్యమవుతుందా?

రాజు: తప్పకుండా సాధ్యమవుతుంది. మా బళ్ళో టీచర్లు రోజూ పాఠాలతోపాటు మంచి మంచి కథలు, సూక్తులు చెప్తారు. ఆటలాడిస్తారు. పాటలు పాడిస్తారు. బడి పిల్లలని తమ సొంత బిడ్డల్లాగా పట్టించుకుంటారు.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

కృష్ణవేణి: ఔను తమ్ముడూ! శ్రావణి కూడా అలాంటి టీచరే! ఆమె ఆ ఊరికి రాగానే ముందుగా చేసిన పని – బడి ఈడున్న పిల్లలు ఎవరెవరు బడికి రావడం లేదో తెలుసుకోడం. అట్లా తెలుసుకొని ఒక్కొక్క ఇంటికి వెళుతూ శివయ్య వాళ్ళింటికి కూడా వెళ్ళింది.

రాజు: అయితే అది గమనించిన గౌరమ్మ సీతను ఇంట్లో దాచేసి, మా ఇంట్లో అటువంటివాళ్ళెవరూ లేరని చెప్పేసిందా?

రోజా: నువ్వు అతిగా ఊహించక, అక్క చెప్పేది విను.

కృష్ణవేణి: రాజు ఊహించింది నిజమే. గౌరమ్మ సీతను దాచింది.

రాజు: అయ్యో! అప్పుడేమయింది?

కృష్ణవేణి: శ్రావణి టీచర్ వచ్చిన పని చెప్పకుండా శివయ్య దంపతులకు కొన్ని మంచి మాటలు చెప్పింది.

రోజా: ఏమని?



SUPER ANDHRA PRADESH

కృష్ణవేణి: (పాట) ఓ భారతీయుడా – ఓ బాలభానుడా– వినవయ్య వీనులవిందుగా
తెలుసుకోవయ్య చరితను ముందు
ఎన్నో జన్మల పుణ్యఫలంబది మానవ జన్మంబు ॥అది మానవ జన్మంబు॥
అందులోనూ ఆడపిల్లగా పుట్టుట శ్రేష్ఠంబు ॥ఔనూ పుట్టుట శ్రేష్ఠంబు॥
సహనము స్నేహము ప్రేమ భావము ఆమె గొప్పతనము ॥అది ఆమె గొప్పతనము॥
ఆ గొప్పను గల్గిన ఆడపిల్లను చక్కగ పెంచాలి ॥బహు చక్కగ పెంచాలి॥
అప్పుడె ఇల్లు – ఊరూ – దేశం – అభ్యున్నతి పొందు– ॥ఔను అభ్యున్నతి పొందు॥
అట్టి బాలికల నణచిపెట్టుట – అన్యాయం బగును ॥అంతే – అన్యాయంబగును॥
॥ ఓ భారతీయుడా॥

రాజు: ఆడవాళ్ళుకూడా గొప్పవాళ్ళు, వాళ్ళ నణచిపెట్టడం మహాపాపం అంటున్నావు బాగానే ఉంది కాని, అటువంటి నలుగురు గొప్పవాళ్ళ పేర్లు చెప్పక్కా.

కృష్ణవేణి: సరే, వినండి మరి. ఆ శ్రావణి టీచర్ కూడా కొందరు ఆదర్శ మహిళల గురించి ఇలా చెప్పింది.

రోజా: ఎలా....

కృష్ణవేణి: (పాట) రుద్రమదేవి చూడరా సై
శత్రువులను చెండాడెరా సై
సరోజినీ నాయుండురా సై
స్వరాజ్య సమరం చేసెరా సై
సంగం లక్ష్మి బాయిరా సై
బాలలను బాగు పరచెరా సై
దుర్గాబాయీ దేశముఖ్ సై
మహిళల మార్గము దిద్దెరా సై
కల్పన చావ్లా చూడరా సై
అంతరిక్షమున కెగిరెరా సై
అన్ని రంగములలోన మహిళలూ ఆదర్శంగా నిలిచారు.
॥భళానంటి భళి తమ్ముడా –సై – మేలు భళానోయ్‌తందానా॥
తకతా – తకిట తక – తరికిట తరికిట–తా

రోజా: అక్కా! అక్కా! ఆ తర్వాతేమయిందో నేను చెబుతా! ఆ మాటలన్నీ లోపలినుంచి వింటున్న సీత బయటకివచ్చి, తానూ చదువుకుంటానని చెప్పింది.

కృష్ణవేణి: ఔను చెల్లీ! అంతేకాదు, టీచర్ మాటలతో ప్రభావితులైన శివయ్య దంపతులు బిడ్డను చదివించడమే మంచిదన్న సంగతి అర్థం చేసుకున్నారు. సీతను టీచర్ వెంట పంపించారు.

రాజు: అంతే లెండి. అందరూ మా చిన్నక్కలా ఉంటారా?

రోజా: అంటే?

రాజు: నువ్వు రాజుకంటే గొప్పదానివక్కా.

రోజా: ఈ కథ గానీ, నీ సంగతి చెబుతా.

కృష్ణవేణి: సరే! మీరు తర్వాత కొట్టుకోవచ్చు. ముందు కథ వినండి. సీత ఎలా చదువుకున్నదయ్యా అంటే
(పాట) అక్షరమాల నేర్చెరా సై
తెలుగు చక్కగా జదివెరా సై
ఎక్కాలన్నీ నేర్చెరా సై

VX3PRE

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

లెక్కలు చక్కగ జేసెరా సై
పరిసరాల విజ్ఞానమూ సై
పక్కాగా గ్రహించెరా సై

ఏది జదివినా - ఏది రాసినా - ఎదురు లేదు తనకు- ॥తందాన తాన॥
అందరిలోను అన్నిటికన్నా ముందు నిలిచె తుదకూ
తా - తకిటతక - తరికిట తరికిట తా-

కృష్ణవేణి: ఆమె తెలివితేటలు గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ముగ్ధులై ఏడాది గడవకుండానే ఐదో తరగతిలో చేర్పించారు.

రోజా: చూడు! చదివితే అట్లా చదవాలి.

రాజు: తమరేం నన్ను వెక్కిరించనవసరంలేదు. నేను కూడా ఒకటో తరగతిలో ఉండగానే పెద్ద పెద్ద లెటర్స్ చదివానమ్మా.

రోజా: నువ్వా? అంత లేదు. ఏం చదివావో చెప్పు

రాజు: లెటర్స్... పేద్ద లెటర్స్.

రోజా: అవే... ఏంటో.. ఒకటి రెండు చెప్పు

రాజు: ఒకటి రెండు కాదు... 26 చదివాను... చెప్పనా... చెప్పమంటావా...? అయితే విను... A..B... C...D....

రోజా: ఆ లెటర్సా? ఏడిశావులే. నువ్వు తర్వాత కథ చెప్పక్కా.

కృష్ణవేణి: ఆ తర్వాత సీతకు ఎదురే లేకుండా పోయింది. ఏడో తరగతి కూడా అలవోకగా పూర్తి చేసింది. సరిగ్గా అదే సమయంలో శ్రావణి టీచర్ ప్రమోషన్‌మీద బదిలీ అయి, వేరే ఊరికి వెళ్ళింది.

రాజు: అయ్యో! అయితే సీత చదువు ఆగిపోయిందా అక్కా?

కృష్ణవేణి: లేదులే రాజూ! శ్రావణి టీచర్ సీత మనసులో చదువుబీజాలు బలంగా నాటింది. టీచర్ బదిలీ అయినా ఉన్న ఊళ్ళో పై చదువులకు అవకాశం లేకపోయినా పక్క టౌనుకు పోయి స్కూల్ చదువూ కాలేజీలో ఇంటరూ పూర్తిచేసి డిగ్రీలో చేరింది.

రోజా: ఎందుకక్కా? ఇంజనీరింగ్‌లో సీటు దొరకలేదా?

కృష్ణవేణి: ఏదో చదువుకొని, డబ్బులు సంపాదించి, తను మాత్రం హాయిగా ఉండాలనుకోలేదు సీత. తను బాగా చదువుకొని, తనలాంటి పిల్లలను బాగుపరచాలని, కలెక్టరుగానో, నాయకురాలుగానో ఈ సమాజానికి సేవ చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నది. డిగ్రీ చదివి పోటీ పరీక్షలలో విజయం సాధించి, మండల అభివృద్ధి అధికారిగా ఎంపికైంది.

రాజు: ఓహో! చాలా బాగుంది. తర్వాత కథ చెప్పక్కా.

కృష్ణవేణి: తర్వాతేమున్నదిరా తమ్ముడూ! పిల్లల చదువుకోసం,స్త్రీలకు మేలు చేసేందుకోసం నిరంతరం కృషిచేస్తున్నదిప్పుడు మన సీతక్క.

రోజా: ఔనా! అక్కా! సీత ఇష్టాలన్నావు కదా! అవేవో చెప్పవూ!

రాజు: మరి నా ఇష్టాలో...

SCERT ANDHRAPRADESH

www.apteachers.in

రోజా: అవా? అవి.... మన కథ అయింతర్వాత తీరుబడిగా చెబుదువుగానీ ముందు సీత ఇష్టాలు విను.

రాజు: సరే సరే... నువ్వంటావుగా. వింటానుగా, ఇప్పుడు నువ్వు.... ముందు అక్క చెప్పేవి విను.

కృష్ణవేణి: (పాట) ఆడపిల్లలను చిన్నచూపుతో చూడరాదు భాయీ
॥అరెరే చూడరాదు భాయీ॥
అన్నిటిలోనూ అవకాశాలను కల్పించాలోయీ
॥చక్కగ- కల్పించాలోయీ॥
చదువులనైనా పదవులనైనా సమానమేనోయీ
॥వాళ్ళూ సమానమేనోయీ॥
వాళ్ళలోని ప్రతిభను గుర్తించి గౌరవించవోయీ
॥తప్పక గౌరవించవోయీ॥
తరికిట ఝుం తరిత.

రాజు: చాలా మంచికథ చెప్పినా వక్కా. ఈ కథ వింటే నిజంగా ఎవ్వరిలోనయినా మార్పు వస్తుంది.

రోజా: ఇటువంటి సీతక్కలు ఊరికొక్కరున్నా ఈ దేశం తొందరగా బాగుపడుతుంది.

కృష్ణవేణి: ప్రతి ఒక్కరూ ఈ సీతక్కను ఆదర్శంగా తీసుకొని తమనూ, తమ దేశాన్నీ బాగుపరచాలని కోరుకుంటూ, కథ ముగిద్దాం.

(పాట) మంగళం మన భారత మాతకు ॥
మంగళం జయ మంగళం ॥
మంగళం మన తెలుగు తల్లికి ॥
మంగళం జయ మంగళం ॥
మంగళం మన రుద్రమదేవికి ॥
మంగళం జయ మంగళం ॥
మంగళం ఆదర్శ మహిళలకు ॥
మంగళం జయ మంగళం ॥
తరికిట ఝుం తరిత!





SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. 'సీత' లాంటివాళ్ళను గురించి మీ అభిప్రాయాలు చెప్పండి
2. ఆడవాళ్ళుకూడా గొప్పవాళ్ళే. ఎందుకు? కారణాలు చెప్పండి.
3. శ్రావణి టీచర్ గురించి తెలుసుకున్నారు కదా! అట్లాగే మీ ఉపాధ్యాయులను గురించి మాట్లాడండి.

II. చదవడం - రాయడం

1. 'కొత్త వింత - పాత రోత' అనే అర్థంవచ్చే వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయి?
2. పాఠంలో మీకు నవ్వుపుట్టించిన అంశాలు రాయండి.
3. కింది వచన భాగం చదివి, ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి, రాయండి.

1940 ప్రాంతంలో తెలంగాణాలో స్త్రీల చైతన్యం కొంత వికసించింది. లేడీ హైదరీ క్లబ్, సోదరీ సమాజం, ఆంధ్ర యువతీ మండలి, ఆంధ్రమహాసభ మొదలైన సమాజాలు ఏర్పడి సమావేశాల ద్వారా స్త్రీలను చైతన్యవంతులను చేశాయి. రత్నదేశాయి తన సాహిత్యంద్వారా గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేశారు. వితంతువులకోసం వసతిగృహాలు ఏర్పాటు చేశారు. అనేకమంది రచయితలు, రచయిత్రులు పత్రికల ద్వారా స్త్రీలలో చైతన్యం కలిగించారు. సుమిత్రాదేవి, ఈశ్వరీబాయి, సంగం లక్ష్మీబాయి మొదలయిన వాళ్ళు సంఘసంస్కరణకు కృషి చేశారు. అఘోరనాథ ఛటోపాధ్యాయగారి భార్య వరదసుందరీదేవి గారు నాంపల్లిలో బాలికలకోసం పాఠశాలను ప్రారంభించారు. ఈమె సరోజనీనాయుడుగారి తల్లి.

అ. పైన పేర్కొన్న సంఘటనలన్నీ ఎప్పుడు జరిగాయి? (   )

(ఎ) స్వాతంత్ర్యానికి ముందు (బి) స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత (సి) 19వశతాబ్దంలో

ఆ. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసిన మహిళ ఎవరు? (   )

(ఎ) లేడీ హైదరీ క్లబ్ (బి) రత్నదేశాయి (సి) ఇందిరాగాంధీ

ఇ. సంగం లక్ష్మీబాయి ఏం చేశారు? (   )

(ఎ) వితంతువులకు హాస్టల్ ఏర్పరిచారు (బి)సంఘసంస్కరణ చేశారు

(సి) క్లబ్బును స్థాపించారు.

ఈ. నాంపల్లిలో బాలికా పాఠశాలను ప్రారంభించినవారు ఎవరు? (   )

(ఎ) అఘోరనాథ ఛటోపాధ్యాయ (బి) శ్రీమతి అఘోరనాథ ఛటోపాధ్యాయ

(సి) శ్రీమతి సరోజనీనాయుడు

ఉ. ఇది ఒక సమాజంపేరు. (   )

(ఎ) సోదరీ సమాజం (బి) ఆంధ్ర యువతీమండలి

(సి) లేడీ హైదరీక్లబ్

ఊ. సరోజనీనాయుడు తండ్రి పేరు. (   )

(ఎ) రత్నదేశాయ్ (బి) అఘోరనాథ ఛటోపాధ్యాయ (సి) గాంధీ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

1. పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ. బుర్రకథ ప్రదర్శన ఎక్కడ జరిగింది? ఎవరెవరు ప్రదర్శించారు?

ఆ. బుర్రకథలో మొదట ఎవరెవరిని ప్రార్థించారు? ఏమని వేడుకొన్నారు?

ఇ. బుర్రకథ ప్రారంభంలో సీతను ఏమని పరిచయం చేశారు?

ఈ. సీత బడిలో చేరడానికి కారణం ఏమిటి?

ఉ. బుర్రకథలో ఏ ఏ ఆదర్శ మహిళలను గురించి చెప్పారు? వారు ఏం చేశారు?

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఆలోచించి ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

అ. శ్రావణి టీచర్ పిల్లల అభివృద్ధికోసం చేసిన ప్రయత్నాన్ని తెలపండి.

ఆ. పాఠాన్ని ఆధారంగా చేసుకొని ఆడపిల్లల పరిస్థితులను గురించి 5 వాక్యాలు రాయండి.

ఇ. "పెద్దలు పనికి – పిల్లలు బడికి " అనే నినాదాన్ని సమర్థిస్తూ రాయండి.

ఈ. "ఆలస్యం అమృతం విషం " అంటే మీకేమి అర్థమైంది?

ఉ. మీరు చదువుకొని ఏం కావాలనుకొంటున్నారు? ఎందుకు?

ఊ. ఆడపిల్లలు, మగపిల్లలు అందరూ సమానమే ! ఎందువల్ల? మీ అభిప్రాయాలు రాయండి.

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. బుర్రకథలోని ముఖ్యాంశాలను రాయండి.

ఆ. సీత ఇష్టాలు పాఠం ఆధారంగా మీ ఇష్టాలను వివరించండి.

IV. పదజాలం



1. కింది వాక్యాలు చదవండి. ఎవరెవరిని ఏమంటారో రాయండి

అ. బుర్రకథలో కథ చెప్పేవాడు. ....

ఆ. మండలంలో అభివృద్ధి పనులు నిర్వహించే వ్యక్తి..

ఇ. నాయకత్వం వహించేవాడు. ....

ఈ. ఉపన్యాసం ఇచ్చేవాడు ....

ఉ. హరికథ చెప్పేవాడు..

V. సృజనాత్మకత

1. ఈ బుర్రకథను మీ పాఠశాలలో ప్రదర్శించండి. ఈ బుర్రకథకు 'సీత ఇష్టాలు' గాక మరేదైనా పేరును సూచించండి. (లేదా)

2. ఆడపిల్లలను సమానంగా చూడాలన్న అంశాన్ని గురించి నినాదాలు రాయండి.

VI. ప్రశంస

- మీ తరగతిలోని ఆడపిల్లల్లోని మంచి గుణాలను గుర్తించి, జాబితా రాయండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

VII. ప్రాజెక్టు పని

(అ) ఆడవాళ్ళపట్ల జరుగుతున్న అన్యాయాలను సరిచేయడానికి సంబంధించి వార్తాపత్రికల్లో ప్రచురితమైన వార్తలను సేకరించండి. (లేదా)

(ఆ) మీ ప్రాంతంలోని కళారూపాలను గురించి తెలుసుకొని, నచ్చిన కళారూపాన్ని గురించి రాయండి.

VIII. భాషను గురించి తెలుసుకుందాం

VXAZ48

అ. కింది వాక్యాలను చదవండి.

1. సీత బడికి వెళ్ళింది.
2. సీత అన్నం తిని, బడికి వెళ్ళింది.
3. సీత అన్నం తిన్నది, కాని బడికి వెళ్ళలేదు.

ఇలా ఉన్న వాక్య భేదాల గురించి మీరు తెలుసుకున్నారు. అవేమిటంటే సామాన్య, సంశ్లిష్ట సంయుక్తవాక్యాలు. ఐతే ఈ వాక్యాలు ఇలా వేరువేరుగా కనబడటానికి కారణం ఆ వాక్యాల్లోని క్రియ. అంతే కదూ! క్రియనుబట్టే కాక అర్థాన్నిబట్టి వాక్యాల్లో తేడాలు గమనించవచ్చు. అలాంటి వాక్యభేదాలు చాలా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని తెలుసుకుందాం!

1. కింది వాక్యాల్ని చదివి అర్థంచేసుకోండి. అందులోని భేధాలను గుర్తించండి.

అ. ఆహా! ఎంత బాగుందో !

ఆ. చేతులు కడుక్కో !

ఇ. చాలాసేపు టీ.వీ. చూడొద్దు.

ఈ. లోపలికి రావచ్చు.

ఉ. గోపాల్ చెట్టు ఎక్కగలడు.

పై వాక్యాలను చదివారుకదా! ఈ వాక్యాలు ఒక్కో భావాన్ని సూచిస్తూన్నాయి. అదెలాగో చూద్దాం!

ఉదా: అ. 'ఆహా! ఎంత బాగుందో!' ఇది ఆశ్చర్యానికి సంబంధించిన అర్థాన్ని సూచిస్తుంది. కనుక ఈ వాక్యం ఆశ్చర్యార్థక వాక్యం.

ఆ. ఇక రెండో వాక్యం. 'చేతులు కడుక్కో' ఇది విధిగా చేయాలి అనే అర్థాన్ని సూచిస్తున్నది. అంటే చేయాల్సిన పనిని విధిగా చెయ్యాలి అనే అర్థాన్ని సూచించే వాక్యాన్ని విధ్యర్థక వాక్యం అంటాం.

ఇ. ఇక మరో వాక్యం చూడండి.

'చాలా సేపు టీ.వీ. చూడొద్దు.'

ఈ వాక్యం టీ.వీ. చూడటం వద్దని చెబుతున్నది. టీ.వీ. చూడటాన్ని నిషేధిస్తున్నది కదూ! అంటే నిషేధార్థక వాక్యం.

ఒక పనిని చేయవద్దని నిషేధించే అర్థాన్ని సూచించే వాక్యం నిషేధార్థక వాక్యం.

SCERT ANDHRA PRADESH

ఈ. ఇక నాలుగో వాక్యం 'లోపలికి రావచ్చు'.

ఈ వాక్యం ఒక వ్యక్తికి అనుమతిని ఇస్తున్నట్లు సూచిస్తున్నదికదూ! అంటే ఇది అనుమత్యర్థక వాక్యం.

ఏదైనా ఒక పనిని చేయడానికి అనుమతినిచ్చే అర్థాన్ని సూచించే వాక్యం అనుమత్యర్థక వాక్యం.

ఉ. ఇక చివరి వాక్యం

'గోపాల్ చెట్టు ఎక్కగలడు.'

ఈ వాక్యంలో గోపాలు చెట్టు ఎక్కగలడు. అంటే గోపాల్‌కున్న చెట్టును ఎక్కే సామర్థ్యాన్ని సూచిస్తున్నది.

ఇది సామర్థ్యార్థక వాక్యం.

ఒక వ్యక్తికి గాని, వ్యవస్థకుగాని లేదా యంత్రానికిగాని ఉన్న సమర్థతను సూచించే అర్థం గల వాక్యాన్ని సామర్థ్యార్థక వాక్యం అంటాం.

2. కింది వాక్యాలలోని భావాన్ని అనుసరించి ఏ వాక్యాలు అవుతాయో గుర్తించి రాయండి. ఈ వాక్యాలన్నీ మీ పాఠ్యాంశంలోనివే.

అ. సీత కలెక్టరైందా? ....

ఆ. మీరు తర్వాత కొట్టుకోవచ్చు. ....

ఇ. అక్క చెప్పేది విను. ....

ఈ. రసాభాస చేయకండి. ....

VXCKT2

ఇలాంటి మరిన్ని వాక్యాలు మీ పాఠ్యాంశాల్లో నుంచి రాయండి.

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా?

1.	బుర్రకథ విని అర్థం చేసుకోగలను. అభిప్రాయాలు చెప్పగలను.	ఔను/కాదు
2.	బుర్రకథ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను.	ఔను/కాదు
3.	బుర్రకథ రూపంలోని పాఠాల భావాన్ని గ్రహించగలను	ఔను/కాదు
4.	చిన్న చిన్న బుర్రకథలు రాయగలను. ప్రదర్శించగలను.	ఔను/కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

మన అజ్ఞానాన్ని తెలుసుకోడమే నిజమైన విజ్ఞానం. - సర్వేపల్లి రాధాకృష్ణన్

12. అసామాన్యులు

(ఉపవాచకం)

ప్రతిరోజూ మనం ఎన్నో చూస్తూంటాం. వాటిలో కొన్నింటిని పట్టించుకోం. మరికొన్నింటిని గురించి ఆలోచించం. కానీ కొద్దిగా దృష్టి పెడితే కొన్ని విషయాలలో ఆశ్చర్యం వేస్తుంది. మర్రివిత్తనాన్ని చూశారా? ఎంత చిన్నగా ఉంటుంది! పరిశీలించి చూస్తే తప్ప గుర్తుపట్టలేనంతగా ఉంటుంది. కాని దీనిలో నుంచే పెద్ద మర్రిచెట్టు వస్తుంది. అంటే అంత చిన్న గింజలో ఇంత గొప్ప శక్తి ఉందన్నమాట. ఇలాగే మన మధ్యనే ఉన్నవాళ్ళలో కూడా ఏదో గొప్పతనముంటుంది. సామాన్యులుగా కనిపించేవాళ్ళలో కూడా అసామాన్యమైన ప్రతిభ దాగి ఉంటుంది. దాన్ని గుర్తించాలి. గౌరవించాలి.

"ఆకాశంలో హాయిగా ఎగరగలిగే విమానాన్ని ఎవరు కనుక్కొన్నారు? ప్రపంచంలోని విషయాలను క్షణాలలో ప్రత్యక్షంగా మనకు చూపించే టి.వి. ని కనిపెట్టిందెవరు? సమాచార వ్యవస్థలో సాంకేతిక విప్లవాన్ని తెచ్చిన సెల్‌ఫోన్ రూపశిల్పి ఎవరు?" అని తరచూ ప్రశ్నిస్తుంటాం. కాని ఈ సుఖాలు, విలాసాలకన్నా ముందు జీవిత అవసరాలను తీర్చుకొనే మార్గం చూపిన మహాపురుషుల గురించి ఎప్పుడైనా దృష్టి సారించామా? వాళ్ళ కృషిని, త్యాగాన్ని ఎన్నడైనా తలచుకొంటున్నామా?

"అన్నమయములైన వన్ని జీవమ్ములు - కూడులేక జీవకోటి లేదు." అన్నారు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారు. ఆహారం లేకుంటే ఏ ప్రాణీ బ్రతుకదు. ఇంత ప్రాధాన్యమున్న ఆహార విషయాలను గురించి మనకు మొదట తెలిపినవారు ఆదివాసులు. అడవులే అమ్మ ఒడిగా, కొండకోనలే తోడునీడగా జీవిస్తారు. వాళ్ళు రేయింబగళ్ళు ప్రకృతితోనే కలిసి ఉన్నారు. ప్రకృతిని బాగా పరిశీలిస్తారు. ఏవి తినాలో, ఏవి తినగూడదో చెప్పారు. అలా చెప్పడానికి వాళ్ళు ఎన్నో ప్రయోగాలు చేశారు. వాటిని రుచి చూశారు.



SCERT ANDHRA PRADESH

www.apteachers.in
ఈ ప్రయోగాలలో కొన్ని సందర్భాలలో కొందరు ప్రాణాలు కూడా వదిలారు. జంతువుల మాంసం తినడానికి ముందు ఆయా జంతువులను పరిశీలించారు. ఆ జంతువుల ఆహారపుటలవాట్లపైన దృష్టి పెట్టారు. అప్పుడు ఇది తినవచ్చు, ఇది తినగూడదని చెప్పారు. వాళ్ళ పరిశీలన, శ్రమ, త్యాగం ఎంత గొప్పవో! కోయలు, గోండ్లు, చెంచులు మొదలైన గిరిజన జాతులకున్న ప్రకృతి విజ్ఞానం ఎంతో గొప్పది. చెట్లను గురించి వాళ్ళకు తెలిసినంతగా ఎవరికీ తెలియదనడం అతిశయోక్తి కాదు. వాళ్ళు శాస్త్రజ్ఞులే. రోగాల బారిన పడినప్పుడు చెట్లమందులతోటే ఆరోగ్యాన్ని తిరిగి పొందారు. ఈ విషయాలలో గురువులై వారు తరవాతి తరాలకు తోవ చూపారు.

ఆదివాసులే కాదు, పల్లెతల్లి ఒడిలో బతికే జానపదుల జ్ఞానం కూడా తక్కువేమీ కాదు. పల్లెటూరివారి పనితనాన్ని తెలిపేలా, వివరించేలా ఎన్నో పాటలు కూడా ప్రాచుర్యంలో ఉన్నాయి. గ్రామంలోని వివిధ పనులు, వృత్తులు చేసేవారు ఒకరిపై ఒకరు ఎలా ఆధారపడతారో వివరించే పల్లె పాటలు మనకు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. నిత్యం మనం వాడుకొనే ఒక వస్తువు అది కంచం కావచ్చు, మంచం కావచ్చు, టేబుల్ కావచ్చు. వీటిని తయారు చేయాలంటే వడ్రంగి, కమ్మరి, ఇతర పనివారు కృషి చేయాల్సి ఉంటుంది.

ఇలా వృత్తులన్నీ ఒకదానిమీద మరొకటి ఆధారపడి ఉంటాయని గుర్తించండి. అట్లాగే ఒక్క 'సోల' తయారుకావడానికి వెనక ఎందరు వృత్తిపనివాళ్ళ కష్టం దాగుందో ఆలోచించండి. ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటే తప్ప సమాజం సజావుగా సాగదు. ప్రతి వృత్తీ పవిత్రమైనదే. ప్రతి వృత్తిపనిలోనూ ఎంతో కష్టం,నైపుణ్యం, త్యాగం కలగలిసి ఉంటాయి. కాంతిని చూసి మురిసిపోతాం.కానీ ఆ కాంతినివ్వడానికి కరగిపోయే కొవ్వొత్తిని గురించి ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా?

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఎండాకాలం వచ్చిందంటే చాలు కుండలకు, కూజాలకు మహా గిరాకీ. అటికెలు, గురుగులు మన అవసరాలను తీరుస్తున్నాయి. భక్తి జీవితంలో భాగమైనవి ప్రమిదలు. ఇవన్నీ చకచకా ఎలా వచ్చేస్తున్నాయి? కుమ్మరి చక్రం నుంచి – బంకమట్టి నుంచే. బంకమట్టి ఊరకే తయారవుతుందా? మెత్తటి మట్టి, బూడిద లేదా రంపపు పొట్టు, సన్న ఇసుకను కలిపి దీన్ని తయారుచేస్తారు. ఈ మూడింటిని కలిపి కాళ్ళతో బాగా తొక్కుతారు. చెమటోడ్చి సిద్ధంచేసిన ఈ బంకమట్టిని బండి చక్రంలాంటి సారెమీద పెడతారు. చక్రం మాత్రం ఊరకే తయారైందా? కమ్మరి, వడ్రంగి వాళ్ళ నైపుణ్యం కలగలిసి ఏర్పడింది. ఇందులో ఎంతో ఇంజనీరింగ్ నైపుణ్యం తొంగి చూస్తుంది. చక్రం తాను తిరగడం కాదు, సమాజగతినే తిప్పేసింది. ఇదొక అద్భుత ఆవిష్కరణ.

చక్రం తిప్పుతూ చక్రంమీద పెట్టిన బంకమట్టిని చేతివేళ్ళ కొనలతో చాకచక్యంగా నొక్కుతారు. అత్యంత ఆశ్చర్యకరంగా, అనుకున్నరూపాలు అమాంతంగా వచ్చేస్తూంటాయి. ఆ చేతుల్లో ఇంద్రజాల విద్య ఉందా? అని అనిపించక మానదు. తయారైన మట్టిపాత్రలను ఆరబెడతారు. తరవాత 'కుమ్మర ఆము' లో పెట్టి బురదమట్టితో కప్పేస్తారు. దీనివల్ల కొలిమిని మండిస్తే అన్ని పాత్రలకూ ఆ వేడి అందుతుంది. పాత్రలన్నీ బాగా కాలి గట్టిగా తయారవుతాయి. మనం ఉపయోగించుకొనే మట్టిపాత్రలవెనక ఇంత తతంగముంది.

నగలంటే ఇష్టంలేనివాళ్ళెవరైనా ఉంటారా? మెడలో హారాలు, చేతులకు కడియాలు, గాజులు, చెవిలో కమ్మలు, ముక్కుపుడక, సిగబిళ్ళ, నడుముకు ఒడ్డాణం, కాళ్ళకు కడియాలు, గజ్జెలు, వేళ్ళకు ఉంగరాలు.... ఇలా ఎన్నెన్నో ఆభరణాలు ఆపాదమస్తకం ధరిస్తారు. ఒకప్పుడు రాణులు ఏడు వారాల సొమ్ములు ధరించేవారట. ఆధునిక కాలంలో మరెన్నో రకాల వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కొక్క ఆభరణాన్ని ఎన్నో రకాలుగా తీర్చిదిద్దుతారు. ముద్దగా ఉన్న బంగారాన్ని ముద్దుగా తీర్చిదిద్దడంలో ఎంత శ్రమ దాగి ఉందో తెలిస్తే ముక్కుమీద వేలువేసుకొంటాం. బంగారం అంత సులభంగా కరగదు. బంగారాన్ని మూసలో పెట్టి బొగ్గుల కొలిమిలో ఉంచి కరిగిస్తారు. నిప్పు రాజేయడానికి, నిప్పులు కణకణ లాడేలా మండడానికి బాగా ఊదాలి. బంగారం పనిచేసే వాళ్ళు (స్వర్ణకారులు) ఇలా ఊది ఊది అనారోగ్యపు బారినపడిన సందర్భాలు ఎన్నో.



బంగారమేకాదు మనం నిత్య జీవితంలో వాడే వెండి వస్తువుల తయారీలో కూడా ఎంతో కళాదృష్టి, నైపుణ్యం కనిపిస్తాయి. బంగారాన్ని, వెండిని వివిధ ఆకృతులుగా తీర్చి

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

దిద్దడంలోగానీ, రత్నాలను పొదగడంలోగానీ సున్నితమైన పనితనం కనిపిస్తుంది. సన్నని వస్తువును తయారుచేసేటప్పుడు వాళ్ళ కళ్ళు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతాయి. అయినా మన కళ్లకు ఆనందాన్నిచ్చేలా ఆభరణాలను అందించడానికి శ్రమిస్తున్నారు.

ఇనుముతో నిత్యం సహవాసం చేసే కమ్మరులు తమ శ్రమను, నైపుణ్యాన్ని సమాజంకోసం త్యాగం చేస్తున్నారు. ఇనుముతో వాళ్ళు చేసే నాగటి 'కర్రు' భూమిని దున్నడానికి ఉపయోగపడుతుంది. అలాగే పార, గొడ్డలి, గడ్డపార, కొడవలి, సుత్తి మొదలైనవి వ్యవసాయానికి చాలా అవసరమైన పనిముట్లు. వీటితోబాటు బండి చక్రపు పట్టాను కూడా తయారుచేసేవారు. ఇదొక గొప్ప ఇంజనీరింగ్ ప్రక్రియ. వీటన్నింటికీ ఉత్పత్తి కేంద్రం కమ్మరి కొలిమి. అది నిప్పులతో కణకణ మండుతూ ఉంటుంది. ఆ సెగను భరిస్తూ ఇనుమును కాల్చి సుత్తితో కావలసిన వస్తువుల రూపాలను తీర్చిదిద్దుతారు. ఇలా చేయడానికి చాలా కష్టపడవలసి ఉంటుంది.

SCERT ANDHRA PRADESH

ఇక వడ్రంగుల పనితనాన్ని ఒకసారి చూద్దాం. మనకు ఆహారం కావాలంటే భూమిని దున్నాల్సిందే. అందుకు ప్రధాన సాధనం నాగలి. దీన్ని రూపొందించేవాళ్ళు వడ్రంగులు. ఇదే కాదు గుంటక, గొర్రు వంటి పనిముట్లు కూడా వ్యవసాయంలో కీలకమైనవి. వీటిని తయారుచేయాలంటే ఏ చెట్టు కలప సరిపోతుందో పరిశీలిస్తారు. తాత ముత్తాతల కాలంలో వాళ్ళు ఎంతో పరిశోధించారు. కొయ్యను సరైన రూపాలలోకి తీసుకురావడం వెనక ఎంతో శ్రమ ఉంటుంది. చెట్టు కొట్టాలి, కొయ్యాలి, చెక్కాలి, దువ్వోడ(చిత్రిక)పట్టాలి, తొలికొట్టాలి, అందులో బిగించాలి... ఇలా ఎన్నెన్నో దశలు. వడ్రంగులు సమాజానికి అందించిన మరో సౌకర్యం బండి. ఇది వ్యవసాయానికే కాదు, ప్రయాణానికి కూడా పనికి వస్తుంది. అలాగే మొన్నమొన్నటివరకు ఇండ్లను కట్టె (కలప) తోనే నిర్మించేవారు. దూలాలు, వాసాలు, కిటికీలు, తలుపులు ఇవన్నీ వడ్రంగుల పనితనం మూలంగానే అందంగా, ఆకర్షణీయంగా తయారవుతాయి. మనం వాడుకొనే మంచాలు, కుర్చీలు, బెంచీలు, టేబుళ్ళు, అలమారలు.... ఇలాంటివెన్నో వడ్రంగుల చేతుల్లో రూపొందినవే! అందుకే వాళ్ళను 'దారుశిల్పుల'ని అంటారు. ఇవన్నీ మనం డబ్బుతో కొనుక్కొంటే వస్తున్నాయని అనుకుంటాం! అయితే వీటిని తయారు చేసినప్పుడే కదా ఎవరైనా కొనుక్కొనేది. ఇంటిసామగ్రి,



www.apteachers.in

వస్తుసామగ్రి, వ్యవసాయ సామగ్రి వంటివి చూస్తున్నప్పుడు వడ్రంగులను తలచుకోడం మన ధర్మం. వాళ్ళ నైపుణ్యాన్నీ గొప్పదనాన్నీ గౌరవించడం మన బాధ్యత.

తెల్లవారినప్పటినుంచి అడుగు బయటకు వేయాలంటే చెప్పుల్లో కాళ్లు పెట్టాల్సిందే. చెప్పుల చరిత్రను చెప్పుకొంటే ఆవేదన, ఆశ్చర్యం కలుగుతాయి. ఏదైనా జంతువు చనిపోతే దాన్ని చూసి దూరంగా వెళతాం. కాని తోలు పనివాళ్ళు ఆ జంతువు చర్మాన్ని ఒడుపుగా ఒలుస్తారు. శుభ్రం చేస్తారు. దానితోనే చెప్పులు తయారు చేస్తారు. ఒక వ్యర్థపదార్థంనుంచి అందరికీ ఉపయోగపడే వస్తువును సృష్టించినవారి తెలివి ఎంతో గొప్పది. అందుకు వాళ్ళు పడే శ్రమ ఎంతో విలువైనది. అసలు దీనికి వెల కట్టగలమా? వీరి ఔదార్యాన్ని చాటుతున్న ఈ పద్యం చదవండి.

"ముప్పు ఘటించి వీని కులమున్, గలిమిన్ గబళించి దేహమున్
బిప్పి యొనర్చు నీ భరతవీరుని పాదము కందకుండఁగాఁ
జెప్పులు గుట్టి జీవనము సేయును గాని నిరాకరింప లే
దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతావని వీని సేవకున్."

అని గుఱ్ఱం జాషువగారు నొక్కి వక్కాణించారు.

SCERT ANDHRAPRADESH

జంతుచర్మాన్ని అనేక రకాలుగా మలచడంలో వీరి ప్రతిభ కనిపిస్తుంది. చర్మంతో 'డప్పు' లాంటి వాద్యాలను తయారుచేశారు. ఇప్పటికీ ఊళ్ళలో ఏదైనా విషయం చాటింపు వేయాలంటే డప్పు కొట్టాల్సిందే. చివరకు మనిషిని కాటికి పంపడానికి కూడా డప్పే ముందుంటుంది. ఒకప్పుడు వ్యవసాయ బావిలోని నీటిని పైకి తోడడానికి పెద్ద బొక్కెనలుండేవి. వాటి తొండాలను కూడా చర్మంతో వీరే తయారుచేసేవారు.

సంఘంలో క్షురకుల సేవలు మరవరానివి. (క్షురమంటే కత్తి, తల వెంట్రుకలను కత్తిరించేవాడు క్షురకుడన్నమాట) ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో వారి భాగస్వామ్యం ఉంది. కత్తి, కత్తెరలతో వారు చూపే పనితనం నాణ్యమైనదే కాదు, సున్నితమైనది కూడా. క్షురకులకు తరతరాలుగా తెలిసిన మరొక విద్య దేశీయమైన వైద్యం. చెట్ల వేళ్ళతో, ఆకులతో, చేపలతో చేసే మందులను గురించి కూడా వీళ్ళకు చక్కటి అవగాహన ఉంటుంది.



www.apteachers.in
పేను కొరకడం, శరీరానికి గాట్లు పడడం వంటి సందర్భాలలో బయటపడే చిట్కాలు వీరి దగ్గర అనేకంగా ఉంటాయి. తైలంతో శరీరమర్దనం (మాలిష్) చేయడంలో గొప్ప నైపుణ్యంఉంటుంది. ఈ సేవలన్నీ చూడడానికి చిన్నవిగా అనిపించినా ఆరోగ్యకర సమాజానికి అవసరమైనవే.

శరీరాన్ని రక్షించుకోవాలంటే బట్టలు కావాలి. వాటిని బజారుకు వెళ్ళి కొని తెచ్చుకుంటున్నాం. కాని అవి తయారుకావడానికి పరిశ్రమిస్తారు నేతపనివారు. వాళ్ళు బట్టలు నేసే మగ్గాన్ని ఎప్పుడైనా చూశారా? దాని వెనుక ఎంతో సాంకేతిక పరిజ్ఞానం ఉంది. మగ్గంలో వాళ్ళు దారాలను ఏర్పరుచుకున్న తీరు, నేసేటప్పుడు వారు చూపే నైపుణ్యం ఇంతంతనరానివి. ఒకప్పుడు మన దేశంలో నేత పనివారు అగ్గిపెట్టెలో పట్టేటంత చీరను నేసినారంటే ఆశ్చర్యం గలగడం లేదూ? ఇదంతా ఆషామాషీ వ్యవహారం కాదు. పత్తినుంచి దారం తీయడం, రంగులద్దడం, అవసరమైన పద్ధతిలో గుడ్డను తయారుచేయడం... ఇదొక సుదీర్ఘ ప్రక్రియ.

గొర్రెల బొచ్చు కత్తిరించి ఉన్నిదారం వడికి దానితో గొంగడి (కంబళి) ని తయారుచేసే కురుమల శ్రమ ఎందరికో వెచ్చదనాన్ని కలిగిస్తున్నది. మురికి బట్టలను శుభ్రంచేసే రజకుల కాయకష్టం మనకు ఆరోగ్యాన్ని అందిస్తున్నది. శుభాశుభ కార్యక్రమాలు వీరి ప్రమేయం లేకుండా జరగవు.

ఈ వృత్తులవారందరూ చూపిన నైపుణ్యం తరవాతి కాలంలో అద్భుతమైన ఆవిష్కరణలకు దారి తీసింది. వీరి ఆలోచన, నైపుణ్యం ఎందరినో కదిలించింది. వీటిని ఆధారంగా చేసుకొని కొత్తవాటిని కనుక్కోడానికి ప్రేరణ కలిగించింది.

ఒక్కరోజు ఆహారం లేకుంటే తల్లడిల్లుతాం. పిడికెడు మెతుకుల కోసం పడరాని పాట్లు పడేవాళ్ళెందరో ఉన్నారు.



SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఎవరేపని చేసినా కడుపునింపుకోడానికే. మనం తినే అన్నం, కూరగాయలు, పండ్లు వంటివేవీ సులువుగా వచ్చిపడేవికావు. చెమటోడ్చి పనిచేసిన రైతుల కృషి ఫలాలవి. ఎండనక, వాననక, రేయింబగళ్ళనక రెక్కలు ముక్కలు చేసుకొని రైతు శ్రమిస్తేనే మనం హాయిగా తినగలుగుతున్నాం. భారత దేశపు మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిగారు 'జై జవాన్, జై కిసాన్' అన్న నినాదమిచ్చారు. సమాజానికి రైతు చేసే సేవ ఎంత గొప్పదో తెలుపుతున్న ఈ గేయాన్ని చదవండి.

SCERT ANDHRA PRADESH

రైతే దేశానికి వెన్నెముక
అతడలిగితే లేదు మనకు అన్నమిక

కోటివిద్యలు అన్ని కూటికొరకన్నారు.
కూడుగోడును బాప రైతన్నలున్నారు.
నడుమొంచి కష్టించి పాడిపంటలు పెంచి
పొట్ట చల్లగుండంగ పోషించు అన్నదాత

తానేమొ పస్తులుండి తిండిపెడుతున్నాడు
సమాజ గమనానికి సాయపడుతున్నాడు
రాత్రనక పగలనక ఆత్రంగ పనిచేస్తూ
సోమరితనమొద్దని చాటిచెప్పే ధీరుడు

ఎండకు ఎండినా వానలో తడిసినా
చలిలో వణకినా సమస్యలతో నలిగినా
సడలని స్థైర్యంతో సస్యములనందిస్తూ
జాతిసేవలో పునీతుడై నిలచిన ॥ రైతే ॥

VXJV5V

www.apteachers.in

తెలిసిందిగా, రైతుల త్యాగం, కృషి ఎటువంటివో! ఇలా చూస్తూ పోతే ప్రతి ఒక్క వృత్తిలోనూ ఎంతో కొంత శ్రమ, నైపుణ్యం తొంగిచూస్తాయి. ప్రతి వృత్తీ పవిత్రమైనదే. దేన్నీ చిన్నచూపు చూడాల్సిన పని లేదు. ఎవరి ఇంట్లో శుభకార్యం జరగాల్సి ఉన్నా మంగళ వాద్యాలు , కుండలు, ప్రమిదలు, ఆభరణాలు, వస్త్రాలు మొదలయినవన్నీ కావాలి. అంటే ఇన్ని వృత్తులవారూ సహకరిస్తేనే ఏ కార్యాలైనా జరుగుతాయి. ఇలా అందరూ పరస్పరం సహకరించుకొంటేనే సమాజం నడుస్తుంది. అంతే కానీ 'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్లుగా ఉంటే సమాజ అభివృద్ధి కుంటుబడుతుంది. ఇందులో ఎక్కువతక్కువ తేడాలు మన మనస్సుల్లో ఉండగూడదు. శరీరంలో కళ్ళు, చెవి, ముక్కు, కాళ్ళు, చేతులు... వీటిలో ఏవి గొప్పవి అంటే? అన్నీ కలసి ఉంటేనే శరీరం. అలాగే అందరూ కలసి ఉంటేనే సమాజం. ఒకప్పుడు గ్రామాలు స్వయంసమృద్ధంగా వెలిగాయి. గ్రామజీవనానికి అవసరమైన వస్తువులను అన్ని వృత్తులవారూ కలిసిమెలిసి తయారుచేసుకొనేవారు. ఒకరి అవసరాలకు మరొకరు చేదోడు వాదోడుగా నిలిచేవారు. కులాలను పక్కకు పెట్టి అక్క, బావ, మామ, అత్త, అన్న అని పిలుచుకొనే ఆత్మీయ సంబంధం వాళ్ళది. మానవత్వాన్ని చాటిన మధురజీవనం వాళ్ళది. కలిసి ఉండడం, ఒకరిమీద ఒకరు ఆధారపడడం, ఒకరికొకరు సహకరించుకోడం, మన సంస్కృతిలోని గొప్ప విలువలు. వీటిని అలవరుచుకోడం, పాటించడం, కాపాడుకోడం మనందరి ధర్మం.

మనిషిని మనిషిగా గౌరవిద్దాం. అతనిలో దాగున్న ప్రతిభను అభినందిద్దాం. ఆ గొప్పదనాన్ని మనం అందుకోడానికి ప్రయత్నిద్దాం.

"శ్రమ" పునాదిపైనే "అభివృద్ధి" భవనం ఆధారపడి ఉంటుంది. శ్రమించడానికి ఎవరూ సిగ్గుపడగూడదు. సోమరితనంతో శ్రమించకపోతేనే సిగ్గుపడాలి. శ్రమైక జీవన సౌందర్యాన్ని చూడగలగాలి. శ్రమను గౌరవంగా భావించడం నేర్చుకోవాలి. శ్రమ సంస్కృతిలో జీవించడం నేర్చుకోవాలి.

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

1. 'ఆదివాసులు మనందరికీ మార్గదర్శకులు' దీన్ని వివరించండి.
2. కుమ్మరివారి గొప్పతనాన్ని గురించి వివరించండి.
3. "వడ్రంగివారు నేటి ఆధునిక ఇంజనీర్లు" – దీన్ని సమర్థిస్తూ పది వాక్యాలు రాయండి.
4. "రైతులు మన అన్నదాతలు" – వివరించండి.
5. "దేహానికి అవయవాలు ఎంత ముఖ్యమో, సమాజానికి అన్ని వృత్తులవాళ్ళూ అవసరం." దీన్ని సమర్థిస్తూ వ్యాసం రాయండి.
6. "ఒకరిమీద ఒకరు ఆధారపడడం" అనేది మన సంస్కృతిలో చాలా గొప్పది. ఎందుకు? దీన్ని వివరిస్తూ రాయండి.

కష్టించి పనిచేసి జయం పొందినవాడే విజయవంతమైన తన అనుభవ ఫలాలను ప్రపంచానికి అందించి దాన్ని సుసంపన్నం చేయగలడు. – డా॥ జగదీశ్ చంద్ర బోస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

13. ఆలోచనం

ఆలోచించండి - మాట్లాడండి.

- దాశరథి కృష్ణమాచార్యులు

ప్రశ్నలు :

1. మొదటి చిత్రంలోని పిల్లలను చూస్తే మీకు ఏమనిపిస్తుంది?
2. రెండో చిత్రంలో ఏం జరుగుతూంది? యుద్ధాలు ఎందుకు జరుగుతాయి?
3. ఇలాంటి బాధలు లేని లోకంకోసం ఏం చేయాలని మీరు అనుకుంటున్నారు?

SCERT ANDHRA PRADESH

నేపథ్యం :

ప్రశ్నలరూపంలో కొనసాగుతూ అసంఖ్యాకమైన ఆలోచనలను రేకెత్తించే గేయం ఇది. ఇరవై ఎనిమిది పంక్తుల్లో సమస్త మానవ ప్రపంచాన్ని, విశ్వవిజ్ఞానశాస్త్ర విషయాల సారాన్ని కవిత్వంలో సంక్షిప్తీకరించారు. మొదటి చరణం సముద్రం, ఖగోళశాస్త్రాల సమ్మేళనం. రెండో చరణం భూమి, మనిషి పుట్టుకల తీరును వివరిస్తుంది. ఇందులో విశ్వం ఆవిర్భావం, మానవ పరిణామక్రమం కనిపిస్తాయి. మిగిలిన చరణాలు కవి లోకానుభవంనుంచి వచ్చిన చారిత్రక వాస్తవాలు. కవి కలలు, అందమైన ఊహలు, మరో కొత్తప్రపంచపు ఆశలు, ఆశయాలు, ఆవేదనలు, ఆగ్రహాలతో ఉద్వేగంగా నడుస్తుంది. కవి సున్నితమైన భావాలు మనకు ఆనందాన్ని, ఆగ్రహాన్ని కలిగిస్తాయి. కవి అన్నీ ప్రశ్నలే వేశారు. ఇవి మానవాళికి సంధించిన ఆత్మవిమర్శనాత్మక అస్త్రాలు. ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఈ ప్రశ్నలకు సమాధానం, సమస్యలకు పరిష్కారం మనలోనే, మనదగ్గరే ఉంది. కవి వేసే ప్రశ్న మనకు గుచ్చుకుంటుంది. ఇలాంటి ప్రశ్నలకు చోటులేని 'నవయుగం' కోసం కవి చేసిన అక్షరయాగమే ఈ గేయం.

ప్రస్తుత పాఠ్యభాగం 'అగ్నిధార' కవితాసంపుటినుంచి తీసుకొన్నది.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాలు చూడండి. వీటి గురించి మాట్లాడండి. గేయంలోని భావాన్ని ఊహించండి.
2. పాఠాన్ని చదవండి. అర్థం కాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

www.apteachers.in

ఆ చల్లని సముద్రగర్భం
దాచిన బడబానల మెంతో?
ఆ నల్లని ఆకాశంలో
కానరాని భాస్కరు లెందరో?

భూగోళం పుట్టుకకోసం
కూలిన సురగోళా లెన్నో?
ఈ మానవరూపంకోసం
జరిగిన పరిణామాలెన్నో?

ఒక రాజును గెలిపించుటలో
ఒరిగిన నరకంఠా లెన్నో?
శ్రమజీవుల పచ్చినెత్తురులు
తాగని ధనవంతులెందరో?

అన్నార్తులు, అనాథ లుండని
ఆ నవయుగ మదెంత దూరమో?
కరువంటూ కాటకమంటూ
కనుపించని కాలాలెపుడో?

అణగారిన అగ్నిపర్వతం
కని పెంచిన "లావా" యెంతో?
ఆకలితో చచ్చే పేదల
శోకంలో కోపం యెంతో?

పసిపాపల నిదుర కనులలో
ముసిరిన భవితవ్యం యెంతో?
గాయపడిన కవిగుండెల్లో
రాయబడని కావ్యాలెన్నో?

కులమతాల సుడిగుండాలకు
బలియైన పవిత్రులెందరో?
భరతావని బలపరాక్రమం
చెర వీడే దింకెన్నాళ్ళకో?

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

కవి పరిచయం

పేరు	:	**దాశరథి కృష్ణమాచార్యులు**
కలం పేరు	:	దాశరథి
జన్మస్థలం	:	చిన్న గూడూరు, వరంగల్ జిల్లా
కాలం	:	1925-1987
రచనలు	:	అగ్నిధార, పునర్నవం, రుద్రవీణ, అమృతాభిషేకం, మహాంధ్రోదయం, ఆలోచనాలోచనాలు, గాలిబ్ గీతాలు
బిరుదులు	:	కవిసింహ, అభ్యుదయకవితాచక్రవర్తి.
పురస్కారాలు	:	1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమి, 1974లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు.
సాహిత్యసేవ	:	సినిమా గీతాలు, నాటికలు, వ్యాసాలు, పీఠికలు రాశారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా సేవలందించారు.
సామాజిక సేవ	:	హైదరాబాద్ రాష్ట్ర విమోచనోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

SCERT ANDHRA PRADESH

సారాంశం

పైకి చల్లగా, ప్రశాంతంగా కనిపించే సముద్రంలోపల కనిపించని అగ్ని దాగి ఉంటుంది. అలాగే ఎన్నో అసమానతలు ఉన్న ప్రపంచంలో అసంతృప్తిగలవాళ్ళ గుండెల్లో కూడా అగ్ని దాగి ఉంటుంది. నల్లని మబ్బులతో నిండిపోయిన ఆకాశంలో కంటికి కనపడని ఎన్నో సూర్యబింబాలు దాగిఉన్నట్టుగా ఈ పెద్ద ప్రపంచంలో ఎందరు ప్రతిభావంతులూ గొప్పవాళ్ళూ మరుగునపడి ఉన్నారో?

భూమి పుట్టుకకోసం ఎన్నో సూర్యగోళాలు కూలిపోయాయి. ఆదిమానవుడి దగ్గరినుంచి నేటి మనిషి రూపం వరకు ఎన్ని మార్పులు జరిగాయో?

ఒక రాజును గెలిపించడానికి ఎంతమంది కంఠాలు తెగిపోయాయో! శ్రామికుల కష్టాన్ని దోచుకోనటువంటి ధనవంతులెంతమంది ఉంటారో?

తిండిదొరకనివాళ్ళూ, దిక్కులేనివాళ్ళూ లేని కొత్త ప్రపంచం ఎంతదూరంలో ఉందో? కరువుకాటకాలు లేని సుభిక్షమైన కాలం ఎప్పుడు వస్తుందో?

నిద్రిస్తున్న అగ్నిపర్వతంలో కనపడని లావాలా, సామాజిక చైతన్యంగల వ్యక్తుల గుండెల్లో ఎంత ఆవేదన దాగి ఉందో? ఆకలితో చనిపోయే పేదల మనసుల్లో ఎంత బాధ, ఎంత కోపం దాగి ఉందో?

హాయిగా నిద్రపోయే పసిపిల్లల కళ్లు ఎంత ప్రశాంతంగా ఉంటాయో? అంతటి ప్రశాంతత, నిశ్చింత భవిష్యత్తు లో ఉంటాయా వాళ్ళకు? ఇన్ని అసమానతలున్న లోకాన్ని చూసి కవిహృదయం ఎంత లోతుగా గాయపడిందో? ఆ ఆవేదనలో మునిగిపోయి రాయవలసిన ఎన్ని కావ్యాలను రాయలేకపోయాడో?

ఈ వర్ణ దురహంకార ప్రపంచంలో కులమతాలనే సుడిగుండంలో చిక్కుకొని బలిఅయిపోయిన మంచివాళ్ళు ఎంతమందో? భరతభూమిలోని వీరుల శక్తిసామర్థ్యాలు ఇంకెన్ని రోజులకు లోకానికి తెలుస్తాయో?

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. ఈ గేయాన్ని రాగయుక్తంగా గానం చేయండి.
2. కవి ఈ గేయం ద్వారా ఎవరిని గురించి చెప్పాడు?
3. పాఠంలో కవి ఆవేదనను మీ సొంతమాటల్లో చెప్పండి.

II. చదవడం - రాయడం

1. గేయాన్ని చదవండి. గేయంలోని కొన్ని పదాలు రెండు చిన్న పదాలతో కలిసి ఏర్పడ్డాయి. అలాంటి పదాలను వెతికి రాయండి.

   ఉదా : సముద్రగర్భం, కవిగుండె

2. ఈ గేయం ప్రశ్నలతో ఉన్నది కదా! వీటిలో, మిమ్మల్ని బాగా ఆలోచించేటట్లు చేసిన ప్రశ్నలు ఏవి?వాటిని రాయండి.

3. కింది వాక్యాలు చదవండి. ఈ భావాలు గల గేయపంక్తులకింద గీత గీయండి.

   అ. పైకి చల్లగా, ప్రశాంతంగా కనిపించే సముద్రంలోపల, ఎవరికీ కనిపించని అగ్ని దాగి ఉంటుంది.

   ఆ. కులమతాల గొడవలకు, వివక్షలకు ఎంతోమంది గొప్పవారు, మంచివారు బలైపోయారు.

   ఇ. కరువుకాటకాలు లేని మంచి కాలం ఎప్పుడు వస్తుందో?

   ఈ. ఆకలితో బాధపడే పేదల దు:ఖంలో ఎంత కోపం ఉంటుందో?

4. పాఠం ఆధారంగా కింది గేయ పాదాలను పూరించండి.

   భూగోళం ______________________________

   ____

   ____

   ______________________________ పరిణామాలెన్నో

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. ఈ గేయానికి మీరైతే ఏ పేరు పెడతారు? రెండు కారణాలు రాయండి.

ఆ. కరువు కాటకాలవల్ల వచ్చే నష్టాలేమిటి?

ఇ. "రాజును గెలిపించడంలో ఒరిగిన నరకంఠాలెన్నో" ఈ వాక్యాన్ని కవి ఎందుకోసం రాశాడు? కవిభావం ఏమిటి?

ఈ. పేదల కోపాన్ని కవి లావాతో ఎందుకు పోల్చాడు?

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. ఈ గేయం ఆధారంగా ఆనాటి పరిస్థితులు ఎలా ఉన్నాయని మీరు భావిస్తున్నారు?

ఆ. "కులమతాల సుడిగుండాలకు బలియైనపవిత్రులెందరో?" అని కవి ఆవేదన చెందాడుకదా! దీన్ని గురించి వివరించండి.

ఇ. కులమతాలు లేని సమాజంలో ప్రజలందరూ ఎలా ఉంటారో ఊహించి రాయండి.

SCERT ANDHRA PRADESH

IV. పదజాలం



1. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు సమాన అర్థాన్ని ఇచ్చే పదాలు గేయంలో ఉన్నాయి. వాటిని గుర్తించి ఎదురుగా రాయండి.

ఉదా: భారతదేశంలో దిక్కులేనివారు ఎందరో ఉన్నారు. అనాథలు

అ. ఆకలితో అలమటించేవారికోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. ___________

ఆ. సముద్రంలో పుట్టే అగ్ని చాలా ప్రమాదకరమయింది. ___________

ఇ. సూర్యుడు ప్రపంచానికి వెలుగునిస్తాడు. ___________

ఈ. అగ్నిపర్వతంనుంచి వచ్చే వేడిద్రవం వల్ల చాలా వినాశనం కలుగుతుంది. ___________

ఉ. మన పాలపుంతలో ఎన్నో సూర్యగోళాలు ఉన్నాయి. ___________

ఊ. దెబ్బతగిలితే పిల్లలు ఏడుపు ఆపుకోలేరు. ___________

2. కింది వాక్యాలు చదవండి. ప్రతి వాక్యంలోనూ ప్రకృతి, వికృతి పదాలు ఉన్నాయి. వాటిని పట్టికలో రాయండి

అ. రాజరాజు రాజమహేంద్రవరాన్ని పాలించేవాడు. ఆ రాయల ఆస్థానకవి నన్నయ.

ఆ. సముద్రంలో అలలు ఉంటాయి. సంద్రాలలో చేపలు ఎగసిపడతాయి.

ఇ. చెట్ల రాపిడిలో అగ్ని పుట్టింది. ఈ అగ్గికి అడవి తగలబడిపోతుంది.

ఈ. అతని రూపం ఎంతో మనోహరం. ఆ రూపరేఖలు కొందరికే ఉంటాయి.

ఉ. ఆకాశంనిండా మేఘాలు అలముకున్నాయి. ఆకసం వర్షించడానికి సిద్ధంగా ఉంది.

ఊ. పోతన భాగవత కబ్బాన్ని రచించాడు. ఆ కావ్యాన్ని దైవానికి అంకితం చేశాడు.

ప్రకృతి	వికృతి
ఉదా: రాజు	రాయలు

SCERT ANDHRA PRADESH

3. గేయం ఆధారంగా కింది పదాలను వివరించి రాయండి.

అ) కానరాని భాస్కరులు అంటే ------------------------------------
----

ఆ) దాగిన బడబానలం అంటే ------------------------------------

ఇ) ఒరిగిన నరకంఠాలంటే ------------------------------------

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

ఈ) రాయబడని కావ్యాలంటే ------------------------------------

ఉ) నవయుగం అంటే --

V. సృజనాత్మకత

1. "ఆలోచనం" గేయ సారాంశం ఆధారంగా వచన కవిత రాయండి.
2. కవి నవయుగాన్ని కోరుకుంటున్నాడు కదా! మీరు కోరుకునే నవయుగం ఎలా ఉండాలనుకుంటున్నారో ఊహించి రాయండి.

VI. ప్రశంస

1. "ఆలోచనం" గేయం మీ తరగతిలో ఎవరు బాగా పాడారు? ఎవరు బాగా అభినయించారు? వాళ్ళను ప్రశంసిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి?

VII. ప్రాజెక్టు పని

1. దాశరథి రచించిన ఇతర రచనలను సేకరించండి. (లేదా)
2. దాశరథి రచనలు, పొందిన అవార్డులు, బిరుదులతో ఒక పట్టిక తయారు చేయండి.

VIII. భాషగురించి తెలుసుకుందాం

1. **కింది వాక్యాలను చదివి గీత గీసిన పదాలను ఉదాహరణలలో చూపినట్లు విడదీయండి.**

అ. చిట్టెలుక చెట్టు రంధ్రంలోకి దూరింది.

ఆ. కట్టెదుటి అన్యాయాలను ఎదిరిద్దాం.

ఇ. నట్టిల్లు బాగుంది.

ఈ. నిట్టూర్పులతో కాలయాపన చేయవద్దు.

ఉదా॥	కుట్టుసురు	=	కుఱు	+	ఉసురు
	చిట్టెలుక	=	....	+	....
ఉదా॥	కట్టెదురు	=	కడు	+	ఎదురు
	నట్టిల్లు	=	....	+	....
	నిట్టూర్పు	=	....	+	....

పైన పేర్కొన్న పదాలు రెండు విధాలుగా కనబడుతున్నాయి. వాటిలోని పూర్వ, పర స్వరాలను కలిపితే ఎలా మారుతున్నాయో చూడండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

1. ఋ + ఉ = ట్టు ;   4. డు + ఎ = ట్టె
2. ఋ + ఎ = ట్టె ;   5. డు + ఇ = ట్టి
3. డు + ఊ = ట్టూ

అంటే, పూర్వపదం చివర ఉన్న ఱ, డ లకు అచ్చుపరమైతే "ట్ట" అంటే ద్విరుక్త "ట"కారం వస్తున్నది. కాబట్టి దీన్ని **ద్విరుక్తటకారసంధి** అంటారు.

2. కింది పదాలను విడదీసి సంధిని గుర్తించండి.

చిట్టడవి = ... + ...
నట్టేట = ... + ...

3. కింది పదాలను ఉదాహరణలో చూపినట్లు విడదీయండి.

ఉదా॥ నట్టనడుమ = నడుమ + నడుమ
కట్టకడ = ... + ...
ఎట్టెదురు = ... + ...
తుట్టతుద = ... + ...
చిట్టచివర = ... + ...

ఇవి ద్విరుక్త టకార సంధికి సరిపోతాయా? సరిపోవుకదూ! ఇవన్నీ ఆమ్రేడిత సంధికి ఉదాహరణలే. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను పై తరగతుల్లో తెలుసుకుందాం.

SCERT ANDHRA PRADESH

నేనివి చేయగలనా ?

1.	గేయాన్ని రాగంతో పాడగలను.	ఔను / కాదు
2.	గేయభావాన్ని సొంతమాటల్లో చెప్పగలను.	ఔను / కాదు
3.	ఈ పాఠ్య సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను.	ఔను / కాదు
4.	గేయంలోని పదాలకు సమానార్థక పదాలు, రాయగలను, వివరించగలను	ఔను / కాదు
5.	గేయాన్ని పొడిగించి రాయగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేయాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

పుష్పానికి పరిమళం ఎలాంటిదో మనిషికి విశిష్టమైన శీలం అలాంటిది. - చార్లెస్.ఎమ్. ప్రాసజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

14. కరపత్రం

మూలం : డా॥ గల్లా చలపతి

ఆలోచించండి - మాట్లాడండి :

ప్రశ్నలు :

1. పై చిత్రం చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు? ఏం మాట్లాడుతున్నారు?
2. ఇలాంటి దృశ్యాన్ని మీరెప్పుడైనా చూశారా?
3. ఇలా ఎప్పుడెప్పుడు ఊరేగింపులు నిర్వహిస్తారు? ఎందుకు?
4. ఊరేగింపులో ఏమి పంచుతున్నారు? వాటిని ఏమంటారు?

విద్యార్థులకు సూచనలు :

1. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
2. అర్థంకాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

చేతిలో అనువుగా ఒదిగి ఒక విషయానికి సంబంధించిన వివరణను ఇచ్చే కాగితాన్ని **'కరపత్రం'** అనవచ్చు. కరపత్రం సంస్కృత పదం. చేతిలోని కాగితమని దీని అర్థం. దీన్నే ఆంగ్లంలో 'పాంఫ్లెట్' అంటారు. పదిమందికి తెలియవలసిన విషయంతో కూడుకొన్నదే కరపత్రం. ఒక వ్యక్తి ఒక విషయాన్ని మరొకరికి తెలియబరచడానికి ఒక కాగితంమీద రాసి పంపవచ్చు. ఆ విషయం ఆ ఒక్క వ్యక్తికే సంబంధించినది కాక ఎందరికో సంబంధించినది కావచ్చు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక, మతస్థితులను ప్రతిబింబించేది కావచ్చు. ఇలా రాసిపంపే కాగితాలను లేఖలు అనవచ్చుగదా అనిపిస్తుంది. లేఖలకు, కరపత్రాలకు ఒక ప్రధానమైన భేదముంది. లేఖలలో రాసే, చదివే వ్యక్తుల వ్యక్తిగత విషయాలుంటాయి. కరపత్రాలలో వ్యక్తిగత విషయాలేకాక మన చుట్టూరా ఉన్న సమాజం, దేశం, ప్రపంచంలోని విషయాలుంటాయి. అచ్చుయంత్రం లేని పూర్వకాలంలో ఒక విషయం అందరికీ తెలియజేయడానికి కాగితాలమీద రాసి వాటికి అనేక ప్రతులు తయారుచేసి పంచేవారు. ఈ కరపత్రాల ప్రతులను చదివిన ప్రజలు వాటిని గురించి నిశితంగా ఆలోచించేవారు. ముద్రణ సౌకర్యం ఏర్పడిన తరవాత కరపత్రాల ప్రచారం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది.

ఇప్పుడు కనిపించే కరపత్రాలకు ఒక పరిణామదశ ఉంది. విభిన్న అభిప్రాయాల వ్యక్తీకరణలు కరపత్రాలలో కనిపిస్తాయి. ఈ అభిప్రాయ వ్యక్తీకరణకు ప్రాచీనకాలంనుంచి అలవాటులోఉన్న పద్ధతులన్నీ కరపత్రాలకు మూలరూపాలుగా చెప్పవచ్చు. కరపత్రంలోని విషయం ఒక వ్యక్తికిగాని, ఒక సంస్థకుగాని సంబంధించినదైనప్పటికీ అది సంఘంలోని వ్యక్తులందరికీ తెలియవలసిన అవసరం ఉంది. అందుకే జనసమ్మర్దమున్న కూడళ్ళలో కరపత్రాలు పంచడం ఇప్పటికీ మనం చూస్తుంటాం. ఒక వ్యక్తి అందరికీ తెలియజేయవలసిన విషయాన్ని బిగ్గరగా అరుస్తూ వీధులవెంట వెళ్ళటం, ఆ తరవాత చిన్న గొట్టమున్న గరిగలను తయారుచేసుకొని గొట్టాన్ని నోటి దగ్గర ఉంచుకొని గట్టిగా అరచి చెప్పవలసిన విషయాన్ని ప్రచారం చేసేవారు. ఇది ఈనాడు మనం వాడే 'లౌడ్ స్పీకర్' లాగా ఉంటుంది. మనిషి అరుపు ఈ గరిగద్వారా గట్టిగా వినబడేది. లిపి తెలియని రోజుల్లో ఉన్న ఈ పద్ధతి ఇంకా ఇప్పటికీ అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో కనిపించడం విశేషం.

లిపి వాడుకలోకి వచ్చిన తరవాత గుడ్డముక్కలమీద, చెక్క పలకలమీద రాసేవారు. ఒక విషయాన్ని దూరప్రాంతాలవారికి పంపాలనుకున్నప్పుడు మందపాటి గుడ్డమీద రాసి దానికి ఒక పిడిని అమర్చి ఆ పిడి చుట్టూ రాత ఉన్న గుడ్డను చుట్టి పైన తాడుతోకట్టి పంపేవారు. రాజుల కాలంలో ఇది ఎక్కువగా వాడుకలో ఉండేది. ఇలాంటి గుడ్డ ఉత్తరాలు ఇప్పటికీ కొన్ని ప్రాచీన మఠాలలో ఉన్నాయని తెలుస్తోంది. చేతులలో అందంగా అమరే ఈ గుడ్డ ఉత్తరాలను కరపత్రాల పరిణామంలో రెండో దశగా భావించవచ్చు. ముద్రణ సౌకర్యం ఏర్పడిన తరవాత ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలలో కరపత్రాల ముద్రణ మొదలై ప్రపంచమంతటా విస్తరించింది.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

ఆంగ్లేయుల రాకకు ముందు భారతదేశంలో కరపత్రాలు లేవు. అయితే ప్రాచీనకాలంలో మన దేశంలో దొరికిన శాసనాలు, అశోకుని శిలాశాసనాలు నేటి కరపత్రాల ప్రయోజనాన్ని సాధించాయని చెప్పవచ్చు. భారతదేశానికి పాశ్చాత్యులు వచ్చిన తరవాతే ఇక్కడ కరపత్రం పుట్టింది.

ఆధునిక కాలంలో ప్రతిరోజూ మనం కనీసం ఒక కరపత్రమైనా చూస్తున్నాం. వీటిలో చాలావరకు వ్యాపార ప్రకటనలే. అసంఖ్యాకంగా కనిపిస్తున్న వ్యాపార ప్రకటనలకు సంబంధించిన కరపత్రాలను నిజమైన కరపత్రాలుగా చెప్పడానికి వీల్లేదు. నిఘంటువులిచ్చిన నిర్వచనాలనుబట్టి కరపత్రంలో సమకాలీన విషయాసక్తి, వాస్తవదృక్పథం, వివాదాత్మక విషయ ప్రతిపాదన, సాంస్కృతిక స్థితి, సాహిత్యపు విలువ, నిర్భయత్వం, చిత్తశుద్ధి మొదలైన లక్షణాలు తప్పనిసరిగా ఉండాలి. ఒక సమాచారాన్ని లేదా వివాదాస్పద అంశాన్ని అందరికీ తెలియజేయడమే కరపత్రం ప్రధాన ఉద్దేశం. అయితే కరపత్రంలోని విషయాలు వాస్తవాలా? కావా! అది పాఠకుడిమీద ఎలాంటి ప్రభావం చూపిస్తుంది అనే పట్టింపు కరపత్రంరాసిన వారికి, పంచినవారికి ఉండదు. కరపత్రాలు వేసిన వాళ్ళు, రాసిన వాళ్ళ పేర్లుగాని, ముద్రణాలయం పేరుగాని కరపత్రాల్లో ఉండాలి. అయితే కొన్నిసార్లు ఇవేమీ కనిపించవు. సాధారణంగా కరపత్రాలన్నీ చౌకగా ఉండే రంగుకాగితాల్లోనే అచ్చువేసి ఉంటాయి. ఎక్కువగా కరపత్రాలు ఒకటి, రెండు పేజీలకే పరిమితమౌతాయి. అవసరాన్నిబట్టి ఇవి వేరు వేరు కొలతలలో, పరిమాణాలలో కనిపిస్తాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక ప్రయోజనమున్న అంశాలను సామాన్య ప్రజానీకానికి చేరవేయడానికి కరపత్రం ఒక ప్రముఖమైన సాధనంగా ఉపయోగపడుతూంది.

కరపత్రాల్లోని విషయాలు ఉద్దేశించిన వ్యక్తులకు వెంటనే అర్థమౌతాయి. మిగిలినవాళ్ళకు వాటిలోని భావాలు సందిగ్ధంగా ఉంటాయి. కొన్ని కరపత్రాలను ఎవరికీ తెలియనివ్వకుండా రహస్యంగా అతి తక్కువ సమయంలో ముద్రించి పంపకం చేస్తారు. అందువల్ల అచ్చుతప్పులకు, అపార్థాలకు ఎక్కువ ఆస్కారముంటుంది. కరపత్రాల్లోని విషయాలు నిజాలా! అబద్ధాలా! అనే అనుమానం కలుగుతుంది. ఆధారాలు దొరికితే తప్ప, ఈ విషయాల వెనకఉన్న వాస్తవం బయటపడదు. కొన్ని విషయాలను వార్తాపత్రికల్లో చూడనివారు కరపత్రాల్లో చూసి తెలుసుకుంటారు. కరపత్రాల్లో ఎక్కువగా వాడుకభాష ఉంటుంది. సాధారణంగా కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేస్తారు. కరపత్రం మనిషి భావప్రకటన స్వేచ్ఛకు సంకేతం.

VY3M96

ఇక ఇప్పుడు ఒక కరపత్రాన్ని చూద్దాం!

SCERT ANDHRA PRADESH

అందరూ చదవాలి # బాలల హక్కుల వారోత్సవాలు **అందరూ ఎదగాలి**

ఇంతకాలం బాలల హక్కుల గురించి, నిశితంగా మనం పరిశీలించలేదనే చెప్పాలి. పెద్దల ఆజ్ఞలకు లోబడి పిల్లలు ఉండాలనే ఆలోచనతోనే చాలాసార్లు పిల్లల హక్కుల భంగం గురించి లోతుగా ఆలోచించలేదనే చెప్పాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానే ప్రభుత్వాలలోను, సామాజిక సంస్థలలోను చాలా మార్పులు వచ్చాయి. వచ్చిన మార్పుల పర్యవసానంగా పిల్లల చాకిరీని వ్యతిరేకిస్తూ, పిల్లలను పనిలో పెట్టి వాళ్ళ సంపాదనమీద ఆధారపడే పద్ధతిని, బాలల శ్రమ దోపిడీని నిరసిస్తూ బాలకార్మికతకు వ్యతిరేకంగా చాలా కార్యక్రమాలు జరిగాయి. చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఈ క్రమంలోనే ఐక్యరాజ్య సమితి 1989లో బాలల హక్కులను నిర్వచించి వాటి అమలుకు పూనుకొన్నది. ఐక్యరాజ్య సమితి రూపొందించిన ఈ బాలల హక్కుల తీర్మానంపై మనదేశం కూడా సంతకం చేసింది.

బాలల హక్కుల ప్రకటనలోని ప్రధాన హక్కులు

1. జీవించే హక్కు 2. చదువుకొనే హక్కు 3. ఆరోగ్యం పోషణ హక్కు 4. కూడు, గూడు, గుడ్డ హక్కు 5. ఆటపాటలతో కూడిన వినోదం విశ్రాంతి పొందే హక్కు 6. కష్టమైన పని చేయకుండా బయటపడే హక్కు 7. కూలిజీవితంనుండి బయటపడే హక్కు 8. కుల మత వర్గ వివక్షణ లేని బాల్యం అనుభవించే హక్కు 9. దౌర్జన్యాలనుండి రక్షణ పొందే హక్కు- ప్రత్యేకించి ఆడపిల్లలు దుర్మార్గులనుండి రక్షణపొందే హక్కు 10. అభివృద్ధి చెందే హక్కు.

ఈ నేపథ్యంలోనే ఆగష్టు 2009లో భారత ప్రభుత్వం బాలల విద్యాహక్కును ప్రాథమిక హక్కుగా చట్టం చేసింది. మనరాష్ట్రంలో **01-04-2010 నుండి నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం** అమలులోకి వచ్చింది. దీని ప్రకారం బడిఈడు పిల్లలందరికీ ఎలిమెంటరీ విద్యను పొందే హక్కు ఉంది. బడికి వెళ్ళే పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడం కూడా దీని ముఖ్య ఉద్దేశ్యం. పిల్లల తల్లిదండ్రులకు, సమాజ సభ్యులకు తెలియజేయడానికి మన రాష్ట్రంలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14వతేదీ నుండి 21వ తేదీ వరకు **'బాలల హక్కుల వారోత్సవాలను'** నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న వ్యక్తులుగా మనందరం కింది అంశాలమీద అందరికీ అవగాహన కల్పిద్దాం !

విద్యాహక్కుచట్టం గురించి తెలియజేయటం; 6-14 సం॥ల మధ్య వయస్సుగల బాలబాలికలందరూ ఉచిత నిర్బంధ విద్యను పొందడం; బాలల హక్కులకు రక్షణకల్పించడం; బడికి వెళ్ళని పిల్లలను బళ్ళలో చేర్చడం; ఆర్.టి.ఇ ప్రకారం పాఠశాలల్లో పిల్లల దగ్గర ఫీజులు, విరాళాలు వసూలు చేయడం చట్టవిరుద్ధం. బయట పిల్లలకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కేంద్రాలను గురించి తెలియజేయడం; బడిలోని పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడం. వలస వచ్చినవారి పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించడం; ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు అందించడం మొదలయినవి.

పిల్లల్లో పెరుగుదల, అభివృద్ధి సక్రమంగా కొనసాగాలంటే విద్య, వికాసం, వినోదం, విరామంతోబాటు బాల్యాన్ని, వాళ్ళ హక్కులను వాళ్ళు అనుభవించేలా చూడాలి. అందుకు మనందరి దృక్పథాల్లో మార్పు రావాలి. పిల్లలను పనులలో పెట్టకుండా బళ్ళకు పంపడం అవసరమని, పిల్లల హక్కులను రక్షించడంకోసమే పాఠశాల ఉందని గుర్తిద్దాం ! నేటి బాలలే రేపటి పౌరులు కూడా ! బాలల భవిష్యత్తుతోటే మన గ్రామ / రాష్ట్ర / దేశ భవిష్యత్తు ముడిపడి ఉంటాయని తెలుపుదాం ! ఇందుకోసం బాలల హక్కుల వారోత్సవాలలో భాగస్వాములమవుదాం. బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత ! పిల్లలచేత చాకిరీ చేయించడం అమానుషం, అనాగరికం ! పిల్లలను బళ్ళలో చేర్పిద్దాం ! నాణ్యమైన విద్య పొందేలా చూద్దాం !

తేది : 01-01-2011 **సంచాలకులు**
హైదరాబాద్ **పాఠశాల విద్యాశాఖ, ఆం.ప్ర.**

చదివించడం మనందరి బాధ్యత - చదువుకోడం పిల్లల హక్కు

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. ఏదైనా ఒక కరపత్రాన్ని సేకరించండి. ఇద్దరిద్దరు కలిసి కూర్చోండి. ఒకరు తెచ్చిన కరపత్రాన్ని ఇంకొకరికి చదివి వినిపించండి. విన్న తరవాత ఆ కరపత్రంలో ఏ అంశాలు ఉన్నాయో చెప్పండి.
2. పిల్లల హక్కుల గురించి మీ తల్లిదండ్రులను అడగండి. వారు ఏమి చెప్పారో చెప్పండి.
3. మీ వాడలో / గ్రామంలో బడికి వెళ్ళని పిల్లలు ఉన్నారా ? ఒకవేళ ఉంటే వాళ్ళను బళ్ళలో చేర్చడానికి మీరేం చేస్తారు?

II. చదవడం - రాయడం

1. కింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

మదునయ్య చేపల వ్యాపారి. శ్రీశైలం రిజర్వాయరులో చేపలు పట్టి అమ్ముతాడు. పెద్ద పెద్ద వలలను నీటిలో వేసి చేపలను పడతారు. ఇందుకోసం ఒరిస్సా రాష్ట్రంలోని బరంపూర్‌కు వెళ్ళి ఆరోతరగతి చదివే గంగయ్య అనే బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడి పదివేలకు అతన్ని పనికి కుదుర్చుకున్నాడు. గంగయ్యను తనవెంట తీసుకొని శ్రీశైలం వచ్చాడు. గంగయ్య రోజూ నీటి ఒడ్డున కూర్చొని వలను చూస్తూ ఉండేవాడు. ఒక్కోసారి రాత్రికూడా అక్కడే పడుకొనేవాడు. ఈ విషయం తెలుసుకొన్న అధికారులు మదునయ్యను శిక్షించారు. గంగయ్యను బళ్ళో చేర్పించి అతని తల్లిదండ్రులకు తెలియజేశారు.

అ. మదునయ్య ఎవరు? ఏం చేసేవాడు?

ఆ. గంగయ్య ఎవరు? శ్రీశైలానికి ఎందుకు వచ్చాడు?

ఇ. గంగయ్య పనిలో చేరడంవల్ల ఏమేం కోల్పోయాడు?

ఈ. బాలల హక్కులలో గంగయ్య ఏ హక్కులకు దూరమయ్యాడు?

ఉ. మదునయ్యను ఎందుకు శిక్షించారు? ఇలా చేయడం సరైందేనా?

ఊ. గంగయ్య తల్లిదండ్రులు చేసిన పని సరైందేనా? ఎందుకు?

SCERT ANDHRA PRADESH

2. కింది వాక్యాలను చదివి తప్పో, ఒప్పో గుర్తించండి. కారణం రాయండి.

		కారణం
అ. చదువుకోవడం అందరి హక్కు	తప్పు/ఒప్పు	....
ఆ. బాలికలు కూడా బాలురతోపాటు సమానంగా చదవడం.	తప్పు/ఒప్పు	....
ఇ. బాలబాలికలకు సమాన హక్కులు ఉంటాయి.	తప్పు/ఒప్పు	....
ఈ. బాలలను భయపెట్టడం, కొట్టడం, తిట్టడం.	తప్పు/ఒప్పు	....
ఉ. తల్లిదండ్రులు తమ పిల్లలను పనిలో పెట్టడం.	తప్పు/ఒప్పు	....
ఊ. పిల్లలు మంచి ఆహారం పొందడం.	తప్పు/ఒప్పు	....
ఎ. తెలియనివాటిని రానివాటిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోడం, నేర్చుకోడం	తప్పు / ఒప్పు	....

www.apteachers.in

3. పాఠం చదవండి. జవాబులు రాయండి.

అ. కరపత్రం అంటే ఏమిటి? లేఖలకు, కరపత్రాలకు గల తేడా ఏమిటి?

ఆ. కరపత్రాలను ఎందుకు రూపొందిస్తారు? కరపత్రాలు ఎలా ఉంటాయి?

ఇ. పాఠంలోని కరపత్రం దేనికి సంబంధించినది? దీన్ని ఏ శాఖవారు తయారుచేశారు? ఎందుకు?

ఈ. కరపత్రంలో ఏ చట్టాన్ని గురించి తెలిపారు? అది ఎప్పటినుంచి అమలు జరుగుతున్నది?

ఉ. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఏ ఏ అంశాల గురించి అవగాహన కల్పించాలని భావించారు?

ఊ. బాలల హక్కుల జాబితా తయారు చేయండి.

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

అ. అందరూ చదువుకోవాలి కదా ! కాని కొంతమంది ఆడపిల్లలను వాళ్ళ తల్లిదండ్రులు చదివించడం లేదు. దీనిమీద మీ అభిప్రాయం తెలపండి.

ఆ. బాలబాలికలలో 'ప్రత్యేక అవసరాలున్న పిల్లలు' కూడా ఉంటారు! మరి ఈ పిల్లలు బడిలో ఉంటే వాళ్ళ హక్కులను కాపాడడానికి మీరేం చేస్తారు?

SCERT ANDHRA PRADESH

IV. పదజాలం



1. కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

అ. హక్కులు, బాధ్యతలు ____________________

ఆ. కంటికి రెప్పలా ____________________

ఇ. సొంతకాళ్ళమీద నిలబడు ____________________

ఈ. విజయం సాధించు ____________________

ఉ. రక్షణ ____________________

ఊ. పనితనం ____________________

2. నీకు వినోదాన్ని, విశ్రాంతిని, ఆనందాన్ని ఇచ్చేవి ఏవి? కష్టాన్ని, విసుగును, అలసటను కల్పించేవి ఏవి?

వినోదం, విశ్రాంతి, ఆనందం కలిగించేవి	కష్టం, విసుగు, అలసట కలిగించేవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

3. “బడి”, పిల్లల ప్రపంచం. ఇది పిల్లల అభివృద్ధికి కృషి చేస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని బడికి సంబంధించిన పదాలు రాయండి.

4. వారంరోజులపాటు ఏదైనా ఒక అంశాన్ని గురించి కార్యక్రమాలను నిర్వహిస్తే వారోత్సవం అంటారు. వారోత్సవాలలాగ ఇంకా ఏ ఏ ఉత్సవాలు నిర్వహిస్తారు. వాటి పేర్లు రాయండి.

V. సృజనాత్మకత

బాలల హక్కుల వారోత్సవాల గురించి కరపత్రం చదివారు కదా ! కింది అంశాలలో ఏదైనా ఒక అంశంపై మీ మిత్రులతో కలిసి ఒక కరపత్రం తయారు చేయండి.

అ. పరిసరాల పరిశుభ్రత ఆ. దోమల నిర్మూలన ఇ. చెట్ల పెంపకం

VI. ప్రశంస

బాలల హక్కుల కోసం కృషి చేసే వారి గురించి / సంస్థల గురించి మీ అభిప్రాయాలు రాయండి. వారిని అభినందిస్తూ లేఖ రాయండి.

VII. ప్రాజెక్టు పని

కొన్ని కరపత్రాలు సేకరించండి. వాటిని ఎవరు ముద్రించారు? ఎందుకోసమో తెలపండి.

VIII. భాష గురించి తెలుసుకుందాం

1. కింది వాక్యాలు భావాన్ని అనుసరించి ఏ వాక్యాలో గుర్తించండి. ఆ పక్కన రాయండి.

ఉదా : ఎంత బాగుందో ! ఆశ్చర్యార్థకం

అ. నువ్వు చదువు. ....

ఆ. అల్లరి చేయవద్దు. ....

ఇ. పరీక్షలు రాయవచ్చు. ....

ఈ. తనూ బొమ్మలు వేయగలడు. ....

VY58XZ

అ. కింది వాక్య భేదాలు చూద్దాం.

1. రవి పనిచేస్తాడో చెయ్యడో!

ఈ వాక్యం చదివితే రవి పని చేయటం అనే విషయంలో అనుమానం, అంటే సందేహం, కలుగుతున్నది కదా! ఇలా సందేహాన్ని తెలిపే వాక్యాలను సందేహార్థక వాక్యాలు అంటారు.

2. నువ్వు నూరేళ్ళు వర్ధిల్లు!

ఈ వాక్యం ఏ అర్థాన్ని సూచిస్తున్నది? ఒక వ్యక్తిని ఆశీర్వదిస్తున్నట్లు కనబడుతోంది కదా! ఇలా ఆశీర్వదిస్తున్నట్లు అర్థాన్ని సూచించే వాక్యాలను ఆశీరర్థక వాక్యాలు అంటాం.

SCERT ANDHRA PRADESH

3. దయచేసి పని చేయండి.

ఈ వాక్యం ఒక పనిని చేయమని ప్రార్థిస్తూ ఉంది. అంటే ప్రార్థన అర్థాన్ని సూచిస్తున్నది. కాబట్టి ఇది ప్రార్థనార్థక వాక్యం.

ఒక వాక్యం ప్రార్థన అర్థాన్ని సూచిస్తున్నట్లు ఉంటే అది ప్రార్థనార్థక వాక్యం అన్నమాట.

4. ఏం! ఎప్పుడొచ్చావ్?

ఈ వాక్యం ప్రశ్నిస్తున్నట్లుంది కదూ! అంటే ఇది ప్రశ్నార్థక వాక్యం.

ఒక వాక్యానికి ప్రశ్నను సూచించే అర్థం ఉంటే దాన్ని ప్రశ్నార్థక వాక్యం అంటాం.

5. వర్షాలు లేక పంటలు పండలేదు.

ఈ వాక్యం మనకు రెండు విషయాల్ని తెలుపుతోంది. ఒకటి వర్షాలు లేవని, రెండు పంటలు పండలేదని. ఐతే పంటలు పండకపోవటానికి కారణం మొదటి విషయం. అంటే వర్షాలు లేకపోవటం. ఈ మొదటి విషయం రెండో విషయానికి కారణమౌతూంది. అంటే హేతువు అన్న మాట. ఇలా హేతువు అర్థాన్ని సూచించే వాక్యం హేత్వర్థక వాక్యం.

ఒక పని కావడానికి కారణాన్ని లేదా హేతువును సూచించే అర్థం ఉన్న వాక్యాన్ని హేత్వర్థక వాక్యం అంటాం.

2. కింది వాక్యాలు ఏ అర్థాన్ని సూచించే వాక్యాలో రాయండి.

అ) ఎవరా పైడిబొమ్మ? ....

ఆ) పంటలు పండలేదు. ....

ఇ) దయచేసి సెలవు ఇవ్వండి. ....

ఇలాంటి వాక్యాల్ని మీ పాఠ్యాంశాలలో వెతికి రాయండి.

VYCIAT

SCERT ANDHRA PRADESH



నేనివి చేయగలనా?

1.	కరపత్రాలను ధారాళంగా చదవగలను. అర్థంచేసుకోగలను.	ఔను / కాదు
2.	కరపత్రంలోని సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను, రాయగలను.	ఔను / కాదు
3.	ఏదైనా ఒక అంశంపై కరపత్రాన్ని తయారు చేయగలను.	ఔను / కాదు
4.	బాలల హక్కులకు చెందిన నినాదాలు / వార్తలు / అడ్వర్టయిజ్‌మెంట్లు మొదలగు వాటిని విని, చదివి అర్థంచేసుకోగలను. సొంత మాటల్లో చెప్పగలను.	ఔను / కాదు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

సుసంపన్నమైన గ్రామీణ భారతాన్ని ఆవిష్కరించడమే మన కర్తవ్యం. – డా।। ఎ.పి.జె. అబ్దుల్ కలాం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

15. జానపద కళలు

(ఉపవాచకం)

పాటకు పరవశించని మనసు, ఆటకు అడుగు కదపని కాలూ ఉండవంటారు. మానవ నాగరికత తొలినాళ్ళ నుండి మనిషి తన ఆలోచనలను, సంతోషాలను, బాధలను గాథలుగా మార్చి గానం చేసేవాడు. కథలుగా మార్చి అడుగులు వేస్తూ అభినయించేవాడు. గుహలలో గోడలమీద బొమ్మలు గీయడం, ఆహారం దొరకగానే కేరింతలు కొడుతూ గంతులేయడంతో మొదలైన ఆదిమానవుల కార్యకలాపాలన్నీ కళావికాసానికి ఓనమాలవంటివి అని చరిత్రకారులు పేర్కొంటారు. పదిమంది ఒకచోట చేరి ఆడుతూ, పాడుతూ ఆనందించడానికి, తమ ఆటపాటల ద్వారా ఇతరులను పరవశింపచేయడానికి వివిధ కళారూపాలు రూపుదిద్దుకున్నాయి. అక్షరజ్ఞానంలేని పల్లె ప్రజల పెదవుల్లోంచి జారువాలిన పాటలు జానపద గీతాలుగా వీనులవిందు చేస్తూనే ఉంటాయి. పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రక ఘట్టాలు, నిజజీవిత సన్నివేశాలు కథావస్తువులుగా మార్చుకుని ఎన్నెన్నో జానపద కళారూపాలు తెలుగునేలపై విలసిల్లుతున్నాయి. ఆధునికత ముసుగులో వన్నెతరుగుతున్న వివిధ జానపద కళారూపాలను గురించి తెలుసుకోడం, కాపాడుకోడం నేటితరం బాధ్యత. అందుకే మనదైన జానపద కళారూపాలలోని విజ్ఞాన సంపద, ఆధ్యాత్మిక ఔన్నత్యం, అపురూప సంగీతం, నృత్యం, సంప్రదాయ కళావారసత్వం గురించి కొంతైనా తెలుసుకుందాం.

కళలు అనేక రకాలు. అందులో ప్రధానమైనవి 64. ముఖ్యంగా ఆరింటిని లలిత కళలుగా పేర్కొన్నారు. అవి - 1) చిత్రలేఖనం 2) శిల్పం 3) సంగీతం 4) సాహిత్యం 5) నాటకం 6) నాట్యం. వీటన్నింటిలోను శాస్త్రీయ రీతులున్నప్పటికీ సంగీత నాట్యాలలో అటు శాస్త్రీయ రూపాలు, ఇటు జానపద కళాప్రక్రియలు ప్రజల హృదయాలను అలరిస్తున్నాయి.

1. తోలుబొమ్మలాట :

తోలుబొమ్మలాట (పప్పెట్రీ) అతి ప్రాచీన కళల్లో ఒకటి. కొండగుహల్లో కొవ్వుదీపాల వెలుగులో రాతిగోడల మీద నీడలు పడేలా చేసి కథలు అల్లినపుడు ఈ కళ పుట్టింది. కీలుబొమ్మలు, ఊచబొమ్మలతో ప్రారంభమైన ఈ ప్రక్రియ 'తోలుబొమ్మలాట' గా ఒక పరిపూర్ణత సంతరించుకుంది. "తొంభయి ఆమడలైనా పోయి తోలుబొమ్మలాట చూడాలి" అన్న నానుడి తోలుబొమ్మలాట ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. ఈ తోలుబొమ్మలాట ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం వాడరేవు నుండి భారతీయులతో పాటు విదేశాలైన టర్కీ, పర్షియా, గ్రీసు, ఆఫ్రికా, ఇటలీ, ఫ్రాన్స్ దేశాలకు కూడా వ్యాపించింది.

తోలుబొమ్మలాటలో తెరకట్టి, తెరవెనక దీపాలు వెలిగించి బొమ్మలచేత చక్కగా నాట్యం చేయిస్తారు. తోలుబొమ్మలాట బృందంలో భర్త రాముడి పాత్రకు వాచికం చెబితే భార్య సీత పాత్రకు వాచికం చెప్పి వంతపాడుతుంది. మిగతా కుటుంబ సభ్యులు మిగిలిన పాత్రలకు అనుగుణంగా పాడుతూ వాచికం చెబుతూ ఉంటారు.

తోలుబొమ్మలను మేకచర్మాలతోగాని, జింక, దుప్పి చర్మంతోగాని తయారు చేస్తారు. రాముడు, సీత, ఆంజనేయుడు మొదలైన ప్రధాన పాత్రలకు జింక చర్మాన్ని ఉపయోగించి మిగతా పాత్రలకు మేక చర్మాన్ని వాడతారు. అందుకే తోలుబొమ్మలాటలను చర్మ నాటకం అని కూడా పిలుస్తారు. తోలుబొమ్మల్ని తెరమీద ఆడించడానికి వీలుగా వెదురు బద్దను బొమ్మకు మధ్యభాగంలో కడతారు. బొమ్మను ఆడించాలంటే ఈ బద్దే ఆధారం. హార్మోనియం, తాళాలు, మద్దెలను వాయించే వ్యక్తులు వంత పాడుతుంటారు. రథాలు, గుర్రాలు పరుగులెత్తే సమయంలో చెక్కలు టకటకలాడిస్తూ శబ్దం చేస్తారు. మధ్య మధ్యలో వచ్చే కేతిగాడు, జుట్టు పోలిగాడు, బంగారక్క మొదలయిన హాస్యపాత్రలు కడుపుబ్బ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

నవ్విస్తాయి. గతంలో తోలుబొమ్మలాట జీవనోపాధిగా ఎన్నో కుటుంబాలు జీవించేవి. కొన్ని కుటుంబాలు కలిసి రెండు, మూడు గూడు బండ్లు కట్టుకుని ఊరూరూ తిరుగుతూ ప్రదర్శనలిచ్చేవారు.

మహాభారతంలో భీష్మపర్వం, ద్రోణపర్వం, సైంధవుని-వధ, పద్మవ్యూహం, కర్ణపర్వం, ప్రమీలార్జున యుద్ధం, వీరాభిమాన్యుడు భాగవతంలో కృష్ణలీలలు, త్రిపురాసుర యుద్ధం, శివపురాణం, గంగమ్మ పురాణం, ప్రహ్లాద చరిత్ర, గజేంద్రమోక్షం, రామాయణంలో సుందరకాండ, ఇంద్రజిత్తుని వధ, లక్ష్మణమూర్ఛ, రావణవధ, దశరథుని పుత్రకామేష్టి యాగం వంటి ప్రదర్శనలు ప్రఖ్యాతి చెందాయి.

మన రాష్ట్రంలో హిందూపురం, బొమ్మలాటపల్లి, అనంతపురం, ధర్మవరం, చెరువుపల్లి, మధిర, బసవయ్యపాలెం వాడపల్లి, నెల్లూరు, కాకినాడ ప్రాంతాలలో తోలుబొమ్మలాట బృందాలు ఉన్నాయి.

VYE4ZH

2. వీధిభాగవతం :

కస్తూరి రంగరంగా
నాయన్న కావేటి రంగ రంగా
శ్రీరంగ రంగ రంగా

అంటూ పోతన భాగవతంలోని ఘట్టాలను జానపద శైలిలో అభినయిస్తూ గానం చేస్తారు. కూచిపూడి భాగవతం, చిందు భాగవతం, గంటె భాగవతం, ఎరుకల భాగవతం, శివభాగవతం, చెంచు భాగవతం, తూర్పు భాగవతం, మొదలైనవి ప్రసిద్ధి చెందిన వీధిభాగవత కళారూపాలు.

పురాణ గాథలను నాట్యరూపంగా ప్రదర్శించేవారిని భాగవతులు అంటారు. భాగవతులు అంటే భగవంతునికి సంబంధించిన కథలను ప్రదర్శించేవారని అర్థం. మనరాష్ట్రంలో ఈ భాగవతాన్ని ప్రదర్శించే వారిలో వివిధ కులాలకు చెందిన వారుండటం విశేషం. వీరిలో ఎర్రగొల్లలు, కూచిపూడి భాగవతులు, జంగాలు, చిందు భాగవతులు, యానాదులు, దాసరులు ముఖ్యులు.

ఈ జానపద కళారూపాలు చాలావరకు కనుమరుగుకాగా తూర్పుతీర ప్రాంతంలో నేటికీ సజీవంగా ఉన్న జానపద కళ వీధిభాగవతం లేదా తూర్పు భాగవతం. దీనికి సత్యభామా కలాపం అనే పేరు కూడా ఉంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తూర్పు భాగవతం పేరుతో అమ్మవారి పండుగలలో పేరంటాల జాతరలలో ప్రదర్శితమౌతోంది. ముఖ్యంగా పైడితల్లి, ముత్యాలమ్మ, నూకాలమ్మ పండుగలలో దీన్ని ప్రదర్శిస్తున్నారు. ఉత్తరాంధ్ర మాండలికాలు, బాణీలు, యాసతో తూర్పు భాగవతం ఎంతో వినసొంపుగా ఉంటుంది. వరద ఆదినారాయణ, బొంతల కోటి జగన్నాథం, దూడల శంకరయ్య, మీగడ దాలయ్య, కాలుగంటి వెంకటస్వామి మొదలైనవారు వీధిభాగవతుల్లో ప్రసిద్ధులు.

3. తప్పెటగుళ్ళు :

శివశివ మూర్తివి గణనాథ
నీవు శివుని కుమారుడివి గణనాథ
గన్నేరు పువ్వులతో గణనాథ
నీకు ఘనంగా పూజలయ్య గణనాథ

ఇలా ఎన్ని రకాల పూలతో పూజిస్తారో అన్ని రకాలుగా పాటపాడి ప్రార్థన చేస్తారు తప్పెటగుళ్ళ ప్రదర్శనకారులు. తప్పెటగుళ్ళు ఉత్తరాంధ్రలో ఎక్కువగా కనిపించే జానపద కళ. ప్రదర్శన సమయంలో రంగుల బనియన్లు ధరించి, కాళ్ళకు బరువైన ఎక్కువ శబ్దాన్నిచ్చే గజ్జెలు కట్టుకొని, రంగునిక్కర్లు వేసుకుంటారు. రేకుతో గుండ్రంగా తయారుచేసిన

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in
తప్పెటగుండ్లను గుండెకు కట్టుకుని రెండు చేతులతో ఉధృతంగా వాయిస్తారు. వలయాకారంగా తిరుగుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ, గెంతుతూ, తప్పెట కొడుతూ పాటలు పాడతారు. 20 మంది వరకూ ఉండే ఈ బృందంలో తాళం, లయతప్పకుండా వలయాకారంగా తిరుగుతూ నాయకుని అనుసరిస్తూ చేసే నృత్యం అద్భుతంగా ఉంటుంది. పతాక స్థాయికి చేరిన తర్వాత వీరు చేసే విన్యాసాలు ఆకట్టుకుంటాయి. రామాయణ, భారత, భాగవత పురాణాలలో గల గాథల్ని గేయాలుగా అల్లుకుంటారు. ఇదంతా మౌఖిక సాహిత్యం. మాండలిక పదాలు గ్రామీణయాసలతో చెంచులక్ష్మి, సారంగధర, లక్ష్మణ మూర్ఛ మొదలైన పురాణ కథలే కాకుండా తేలుపాట, గాజులోడి పాట, రెల్లిదానిపాట, మందులోడి పాట, చుట్టపాట మొదలైన జానపదాలు కూడా పాడుతారు. మన రాష్ట్రంలోనేకాక దేశవిదేశాలలో కూడా ప్రదర్శనలు ఇవ్వడంవల్ల విశేష ప్రాచుర్యం పొందింది. కోరాడ పోతప్పడు, కోన చిన్నప్పయ్య, కోరాడ ఆదినారాయణ, కిల్లంపూడి బృందం, బొట్ట అప్పారావు బృందం, పొంతపల్లి అప్పలనాయుడు బృందం, మహిళాకళాకారిణి యలమంచిలి బంగారమ్మ, ముద్ద దుర్యోధన బృందం మొదలైనవి ప్రసిద్ధి చెందిన తప్పెటగుళ్ళ కళాబృందాలు.

కింతాడ సన్యాసిరావుగారు ఆధునిక శైలిలో తప్పెటగుళ్ళ కళాబృందం ద్వారా నూతన సామాజిక అంశాలపై ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. "తాగొద్దు మామో నీవు సారా తాగొద్దు మామా-తాగితే నా తాళిమీద ఒట్టురా మామా!!" వంటి పాటలతో సామాన్య జనచైతన్యంకోసం ఇచ్చే ప్రదర్శనలు ప్రజల మన్ననలు పొందాయి.

SCERT ANDHRA PRADESH

4. బుర్రకథ :

ఓ వీర యోధుడా, ఓ ఆంధ్ర యోధుడా
లేవయ్యా లేచిరావయ్యా లేవయ్యా లేచిరావయ్యా
బంగారు నీ తెలుగుతల్లీ భళి భళి
పాడిపంటల పాలవెల్లీ భళి భళి
వీరాధివీరులను గన్నా భళి భళి

తందానా తాన తందనానా... అంటు అనే వంతలు వంత పాడటం బుర్రకథలో మనకు కనిపిస్తాయి. బుర్రలతో చెప్పేది కావడంవల్ల అది బుర్రకథ అయింది. ప్రధాన కథకుడు తంబుర వాయిస్తూ, పాడుతూ అడుగులేస్తాడు. వంతలిద్దరు గుమ్మెట వాయిస్తూ వంత పాడతారు. కొన్ని ప్రాంతాలలో గుమ్మెటలను బుర్రలు అంటారు. వీటి సాయంతో నడిచేది కాబట్టి దీనికి బుర్రకథ అని పేరు. ప్రధాన కథకుడు చెప్పే కథకు వంతలుగా ఉండే వారిలో ఒకరు కథావివరం చెబుతుంటే, మరొకరు హాస్యం చెబుతూ రక్తికట్టిస్తారు. ఆధునిక బుర్రకథకు ఆద్యుడు బుర్రకథా పితామహుడు షేక్ నాజర్ తెలుగువారి కీర్తిని ప్రపంచం నలుదిశలా వ్యాపింపజేశాడు. అందుకే ఆయనకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి సత్కరించింది. అల్లూరి సీతారామరాజు, బొబ్బిలి యుద్ధం, పల్నాటి వీరచరిత్ర, బాలనాగమ్మ వంటి చారిత్రక ఘట్టాల్ని, పద్మవ్యూహం, లంకాదహనం మొదలైన ఇతిహాస ఘట్టాలను వీరు గానం చేస్తారు. బుర్రకథలలో వీర, కరుణ రసాలకు ప్రాధాన్యం ఉంటుంది.

5. హరికథ :

చేతిలో చిడతలు-కాళ్ళకు గజ్జెలు-పట్టుపీతాంబరాలు-మెడలో దండ-నుదుట బొట్టు.
ఇది హరికథకుని వేషం.

హరికథ ఆంధ్రదేశంలో అన్ని జానపద కళారూపాలతో పాటు ప్రజాదరణ పొందిన కళారూపం. దీనిలో ఒకే వ్యక్తి అన్ని పాత్రలలోనూ రసవత్తరంగా నటిస్తాడు. ఆకర్షణీయమైన ఆహార్యంతో నోటితో వాచికం చెబుతూ, మృదుమధురంగా గానం చేస్తూ ముఖంలో సాత్వికం, కాలితో నృత్యం, చేతులతో ఆంగికం ప్రదర్శిస్తూ ఏకకాలంలో అభినయిస్తాడు.

www.apteachers.in
తొలిహరికథ ఆధ్యాత్మిక రామాయణం. దీని రచయిత మునిపల్లె సుబ్రహ్మణ్య కవి. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు హరికథను ఒక రూపంలోకి తీసుకొచ్చి సకల కళల సమాహారంగా మలిచి ప్రపంచ ప్రఖ్యాతి తీసుకువచ్చారు. ఉమాచౌదరి, మంత్రిప్రగడ లలిత కుమారి, రామకుమారి, తాళభత్తుల మంగరాజు భాగవతారిణి, కాళ్ళ నిర్మల భాగవతారిణి, ఇందిరాబాల, శ్రీ॥శే॥ వీరగంధం వెంకట సుబ్బారావు, కోట సచ్చిదానంద భాగవతార్, అమ్ముల విశ్వనాథ భాగవతార్, కడలి వీరదాసు వంటి కళాకారులు ప్రసిద్ధులు. సామవేదం కోటేశ్వరరావు, చొప్పళ్ల సూర్యనారాయణ భాగవతార్ వంటి వారు మధుర హరికథా గాయకులుగా పేరుపొందారు.

6. కోలాటం :

కోలాటం భజన సంప్రదాయానికి చెందిన జానపద కళారూపం. కోల అంటే కర్ర అని అర్థం. కర్రలతో ఆడుతూ చేసే భజన అన్న మాట. గ్రామదేవత పండుగలు, తీర్థాలు, జాతరలు, ఉత్సవాల్లో కళాకారులు దీన్ని ప్రదర్శిస్తారు. కోలాటం ఒక బృందనృత్యం. కళాకారుల చేతిలో కోలాటం కర్రలు పట్టుకొని నిల్చుంటారు. వారి మధ్యలో జట్టునాయకుడు ఈలవేస్తూ ఏ పదానికి ఏ నాట్యం చెయ్యాలో, ఏ దరువుకు ఎలా స్పందించాలో చెబుతూ ప్రదర్శన నడిపిస్తాడు. కళాకారులు ఒకరికొకరు కర్రలు తాకిస్తూ లయబద్ధంగా వాయిస్తూ పాడుతూ, గుండ్రంగా తిరుగుతూ అడుగులు వేస్తారు. ఎంత వేగంగా చిందులేస్తున్నా చేతిలో కర్రలు శ్రుతి తప్పకుండా వాయిస్తారు. జట్టునాయకుణ్ణి కోలన్నపంతులు, మేళగాడు అంటారు. జట్టునాయకుడు నిలిచే ప్రదేశాన్ని 'గరిడీ' అంటారు.

గుడి గుడి గుండేలయా, గొండేలమ్మా రాగమా – ఏయే గండారమా, ఎండ గాస్తున్నావు అనే జానపదపాటలు, 'ఉంగరమా ముద్దుటుంగరమా' అనే రామాయణ ఘట్టాలు, కృష్ణుని బాల్యచేష్టలు, భక్తిపాటలు పాడుతారు. కోలాటంలో పాటకు అనుగుణంగా నృత్యం చేయడాన్ని 'కోపు' అంటారు. కోలాటం కోపులలో కృష్ణకోపు, లాలికోపు, చిప్పాడకోపు, దంపుడుకోపు, బసవకోపు మొదలైన ప్రక్రియలుంటాయి. తూర్పు గోదావరి జిల్లా వెల్ల గ్రామానికి చెందిన వెంకట రమణ ప్రముఖ కోలాట విద్వాంసుడు.

SCERT ANDHRA PRADESH

7. చెక్కభజనలు :

తెలుగువారి పల్లెల్లో అనాదిగా వస్తున్న కళారూపాలలో చెక్కభజన ఒకటి. పండుగలు, జాతరల సమయాలలో కొంతమంది యువకులు కలిసి రాత్రిపూట దేవాలయ ప్రాంగణంలో చెక్కభజన ప్రదర్శిస్తారు. పంచెకట్టు, రంగుల తలగుడ్డ, నడుముపట్టీ, కాళ్ళగజ్జలు వీరి ఆహార్యం. ఇత్తడిబిళ్ళలున్న చెక్కలను ఒక చేతిలో పట్టుకుని ఆడిస్తూ, తాళానికి అనుగుణంగా ముందుకు, వెనుకకు అడుగులేస్తూ, వలయాకారంగా తిరుగుతూ భజనచేస్తారు. అందరూ కలిసి పాటకు అనుగుణంగా ఒకేసారి ఎగరడం, కూర్చోవడం, లేవడం, గుండ్రంగా తిరగడం వంటి భంగిమలు ప్రదర్శిస్తారు. వీరు భారత, రామాయణ, భాగవతాది పురాణాలలోని అంశాలను పాడుతారు. సీత, రాముడు, ద్రౌపది, కౌరవులు వంటి పాత్రలకు పాటలు కట్టి పాడుతారు. హరిభజనలు, పందరి భజనలు, కోలాట భజనలు అడుగు భజనలు అనే ప్రక్రియలు ఉంటాయి. ఈ చెక్కభజన బృందాలు పూర్వం ప్రతిగ్రామంలోనూ ఉండేవి. ఎంతో ఉత్కృష్టమైన ఈ కళారూపం చాలావరకు కనుమరుగైనా ఛాయామాత్రంగా అక్కడక్కడ కన్పిస్తోంది.

8. గిరిజన నృత్యం (ధింసా) :

జానపద నృత్యాలకు ఆదిమజాతుల నృత్యాలే ఆధారం. అనంతర కాలంలో శాస్త్రీయ నృత్యానికి పునాదులు జానపద నృత్యరీతులే కాదని ఎవరంటారు? అరకులోయలో అనేక గిరిజన జాతులవారున్నారు. వీరిలో కొండదొర, వాల్మీకి, భగత, ఖోండ్ (కోట్) కొటియా, బోండీ అనే ప్రధాన తెగలున్నాయి. ఉత్సవాల సమయంలో ఒక గ్రామానికి చెందినవారు మరొక గ్రామానికి వెళ్ళి ధింసా నృత్యంలో పాల్గొంటారు. వివాహ సమయంలో, చైత్రమాసంలో జరుగు

www.apteachers.in

"ఇటికల పండుగ' (ఈటెల పండుగ) రోజులలో ఈ ధింసా నృత్యం చేస్తారు.

ధింసా జట్టుకు ఒక నాయకుడు (నాయుడు) ఉంటాడు. సుమారు 20, 30 మంది నృత్యంలో పాల్గొంటారు. స్త్రీలు అధికంగా పాల్గొంటారు. నృత్యం చేసేవారు ఆడవారు కాగా, వాయిద్యాలు మగవారు వాయిస్తారు. ధింసాలో సన్నాయి, తుడుము, కిరిడి, డప్పు, బాకా, పిన్నలగ్రర, జోడికొమ్ములు అనే ఆరు రకాల వాద్యాలను పురుషులే వాయిస్తారు. తమ గ్రామదేవత 'నిసాని దేవత'ను ఆరాధిస్తూ చేసే నృత్యాన్ని బోడిధింసా అంటారు. ఈ దేవతకు మరో పేరు బోడిదేవత. ఒకవైపు పురుషులు, మరొకవైపు స్త్రీలు చేతులుకలిపి పట్టుకుని వరసగా నిలబడతారు. బృందనాయకుడిని అనుసరిస్తూ లయబద్ధంగా పాడుతూ అడుగులు వేస్తారు. ఈ నృత్యంలో పాంగి బుల్లమ్మ, కొర్ర రాజమ్మ, కిలోల్ల లక్ష్మమ్మ, మొదలైన ధింసానృత్య బృందాలు, దేశవ్యాప్తంగా కూడా ప్రదర్శనలిస్తూ పేరు పొందాయి.

9. కురవంజి :

ఆంధ్రుల మొట్టమొదటి గిరిజన కళారూపమైన దృశ్యకావ్యంగా కురవంజిని పేర్కొంటారు. అరణ్యాలలో నివసించే చెంచులు, కోయలు, కురవలు, ఈ నృత్యాన్ని ప్రదర్శించేవారు. కురవంజి అనగా ఒక నృత్యవేషంతో కూడిన లయబద్ధమైన అడుగు. కురవలనే గిరిజనులు ప్రదర్శించేది కాబట్టి దానిని కురవంజి లేక కొరవంజి అని పిలుస్తూ వచ్చారు. పుణ్యక్షేత్రాల గురించిన పురాణ గాథలు ఇందులో ప్రదర్శితమౌతాయి. నేటికీ తిరుపతి, మంగళగిరి, శ్రీశైలం, భద్రాద్రి, సింహాచలం మొదలైన యాత్రాస్థలాల్లో కురవలు కురవంజి నృత్యాన్ని ప్రదర్శిస్తారు. గోండ్లు నాగోబాజాతరలో ప్రదర్శించే గోండునృత్యం దేశవిదేశాలలో గుర్తింపు పొందింది.

కళలు మానవనాగరికతను ప్రతిబింబించే దర్పణాలు. పగటివేషాలు, జముకుల కథ వంటి ఎన్నో జానపదకళలు ఒకతరం నుంచి మరొక తరానికి శ్రుత పాండిత్యంతో ప్రవహిస్తూ ఉంటాయి. ఈ కళలు కాలగర్భంలో కలిసిపోకుండా కొందరు పరిశోధకులు వీటిని గ్రంథస్థం చేస్తున్నారు. ఎందరికో జీవనోపాధిని కల్పించిన జానపదకళలకు వర్తమానంలో ఆదరణలేకపోవడంవల్ల వారంతా ఇతర వృత్తులకు వలసపోతున్నారు. జానపద సంస్కృతిని కాపాడుకోడం మన కర్తవ్యం. సంస్కృతిని పరిరక్షించుకోడం అంటే మానవజాతిని పరిరక్షించుకోడమే. కాబట్టి పిల్లలూ... వివిధ జానపద కళారూపాల పాటలు, నృత్యాలు సేకరించండి. నేర్చుకుందాం, ప్రదర్శిద్దాం, కళాకారులను ప్రోత్సహిద్దాం. కళలను ఆదరిద్దాం.

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

1. 'తోలుబొమ్మలాట' గురించి రాయండి.
2. వీధిభాగవతం గురించి మీ సొంతమాటల్లో రాయండి.
3. 'తప్పెటగుళ్ళు' ప్రత్యేకతను వివరించండి.
4. బుర్రకథ - హరికథలను గురించి రాయండి.
5. 'కోలాటం - చెక్కభజనలను' గురించి మీ సొంతమాటల్లో రాయండి.
6. 'గిరిజన నృత్యం' గురించి మీ సొంతమాటల్లో చెప్పండి.

ఏ ఋణమైనా తీర్చుకోవచ్చు కాని తల్లి ఋణం తీర్చుకోలేం - జ్యోతిరావ్ పూలే

www.apteachers.in

16. బాల్య క్రీడలు

- బమ్మెర పోతన.

ఆలోచించండి - మాట్లాడండి.



ప్రశ్నలు :

1. చిత్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి?
2. చిత్రంలో పిల్లలు ఏఏ ఆటలాడుతున్నారు?
3. మీకిష్టమైన ఒక ఆటను ఎలా ఆడతారో చెప్పండి?

నేపథ్యం

వ్రేపల్లెలో శ్రీకృష్ణుణ్ణి చంపడానికి కంసుడు అనేకమంది రాక్షసులను పంపాడు. ఆ రాక్షసులను ఒక్కొక్కరిని ఒక్కొక్క రీతిగా కృష్ణుడే చంపాడు. ఇవన్నీ చూసి వ్రేపల్లెలో నందుడు సమావేశం పెట్టాడు. అంతవరకు జరిగిన భయంకరమైన విషయాలను గురించి చర్చించాడు. ఆ సమయంలో ఉపనందుడనే వృద్ధ గోపాలకుడు ఇన్ని సమస్యలను ఎదుర్కొంటూ వ్రేపల్లెలో ఉండడంకన్న బృందావనం వెళ్ళడం మంచిదని సూచించాడు. అందుకు అందరూ అంగీకరించి బృందావనం చేరారు. అక్కడ బలరామకృష్ణులు తమతోటి బాలురతో ఆడిన ఆటలను గురించి ఈ పాఠ్యాంశం వివరిస్తుంది.

SCERT ANDHRA PRADESH

ఈ పాఠ్యభాగం "ఆంధ్రమహా భాగవతం" దశమస్కంధం నుంచి తీసుకొన్నది.

విద్యార్థులకు సూచనలు :

1. పాఠంలోని చిత్రాలు చూడండి. పద్యభావాలను ఊహించండి.
1. పాఠాన్ని చదవండి. అర్థం కాని పదాలకింద, వాక్యాల కింద గీతలు గీయండి.
2. అర్థం కాని పదాలను, వాక్యాలను గురించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివరన ఉన్న పదాలు-అర్థాలు పట్టిక చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

★క. కసవు గల దిరవు పసులకు,
లస దద్రినదీ మహీజ లతికావలి పెం
పెసఁగును, గాఁపురమునకును,
బొసఁగును బృందావనంబు వొదఁడచ్చుటికిన్. 1

వ. ఇట్లు బృందావనంబుఁ జెందియుందుఁగొంతకాలంబునకు రామకృష్ణులు సమానవయస్కులైన గోపబాలకులం గూడికొని వేడుక లూదు కొన దూడలఁ గాచుచు. 2

VYN12A

★సీ. వేణువు లూఁదుచు వివిధరూపములతో
గంతులు వైతురు కౌతుకమున,
గురుకంబళాదుల గోవృషంబులఁబన్ని
పరవృషభము లని ప్రతిఘటింతు,
రల్లులు దట్టించి యంఘ్రుల గజ్జెలు
మొరయఁ దన్నుదు రోలి ముమ్మరముగఁ
బన్నిదంబులు వైచి ఫలమంజరులు గూల్చి
వ్రేటులాడుదురు ప్రావీణ్యమొప్ప,

తే. వన్యజంతుచయంబుల వాని వాని,
వదరు వదరుచు వంచించి పట్టఁబోదు,
రంబుజాకరములఁజల్లులాడఁజనుదు
రాకుమారులు బాల్యవిహారులగుచు. 3

SCERT ANDHRA PRADESH



www.apteachers.in

క.   పోరుదురు గికురు వొడుచుచు,
దూఱుదురు భయంబు లేక తోరపుటిరవుల్.
జాఱుదురు ఘనశిలాతటి,
మీఱుదు రెన్నంగరాని మెలఁకువల నృపా!   4

★ సీ.   కపులమై జలరాశిఁగట్టుదమా యని
కట్టుదు రడ్డంబుఁగాలువలకు,
మునులమై తపములు మొనయుదమా యని
మౌనులై యుందురు మాట లేక,
గంధర్వవరులమై గానవిద్యలు మీఱఁ
బాడుదమా యని పాడఁ జొత్తు,
రప్సరోజనులమై యాడుదమా యని
యాఁడు రూపుల ఁదాల్చి యాడఁ జనదు,

ఆ.   రమర దైత్యవరులమై యబ్ధిఁ ద్రత్తమా,
యని సరోవరములయందు హస్త
దండచయముఁ ద్రిప్పి తరుతురు తమ యీడు
కొమరులనుచరింపఁ గొమరు మిగిలి.   5

క.   ఒకనొకని చల్దికావడి,
నొకఁడొకఁ డడకించి దాఁచు, నొకఁడొకఁడది వే
ఱొకనొకని మొఱగికొని చన
నొకఁడొకఁ డది దెచ్చి యిచ్చు నుర్వీనాథా! 6

★ క.   ఒక్కఁడు ము న్నే మఱి చన
నొక్కఁడు బలుబొబ్బ వెట్టు నులికిపడన్, వే
ఱొక్కఁడు ముట్టి తటాలున,
నొక్కని కనుదోయి మూయు నొక్కఁడు నగఁ గన్   7

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

★ క. తీపుగల కజ్జ మన్యుఁడు,
గోపింపఁగ నొడిసి పుచ్చుకొని పోవాఁడుం
బైపడి యదిగొని యొక్కఁడు,
క్రేపులలో నిట్టునట్టుఁగికురించు నృపా! 8

★ క. వనజాక్షుఁడు మున్నరిగిన,
'మునుపడఁగా నేనెయతని ముట్టెద' ననుచుం
గని మును ముట్టనివానిన్,
మును ముట్టినవాఁడు నవ్వు మొనసి నరేంద్రా! 9

★ ఉ. ఎన్నఁడునైన యోగివిభు లెవ్వని పాదపరాగ మింతయుం
గన్నులఁగానరట్టి హరిఁ గౌఁగిటఁ జేర్చుచుఁ జెట్టఁబట్టుచుం
దన్నుచుఁగ్రుద్దుచున్ నగుచుఁదద్దయు ఁబైపడి కూడి యాడుచున్
మన్నన సేయు వల్లవకుమారుల భాగ్యము లింత యొప్పునే? 10

SCERT ANDHRA PRADESH

కవి పరిచయం



పేరు	:	**బమ్మెర పోతన**
కాలం	:	15వ శతాబ్దం
జన్మస్థలం	:	బమ్మెర గ్రామం, వరంగల్ జిల్లా,
రచనలు	:	భోగినీదండకం, ఆంధ్రమహాభాగవతం, వీరభద్రవిజయం,
బిరుదు	:	సహజపండితుడు

www.apteachers.in

భావం:

1. బృందావనం అనే ప్రదేశంలో పశువులకు మేత సమృద్ధిగా ఉన్నది. అక్కడ అందమైన చెట్లు, కొండలు, నదులు, చెట్లు, తీగలు ఉన్నాయి. ఉండడానికి తగినట్లుగా ఉంది.అక్కడికి పోదాం పదండి.

2. ఈ విధంగా బృందావనం చేరిన కొంతకాలానికి బలరామకృష్ణులు తమతో సమానమైన వయసుగల గోపబాలురతో కలిసి సంతోషంగా దూడలను కాస్తూ.......

3. ఆకుమారులు పిల్లనగ్రోవులను ఊదుతూ, అనేక రూపాలతో సంతోషంగా గంతులు వేస్తున్నారు. పెద్ద కంబళ్ళను కప్పుకొని ఎద్దుల్లాగ ఒకరినొకరు ఎదిరించుకొంటున్నారు. బట్టలతో తయారుచేసిన బొమ్మలను తన్నుకుంటూ ఆడుతుంటే వాళ్ళ కాళ్ళ గజ్జెలు ఘల్లు ఘల్లుమన్నాయి. పండ్ల గుత్తులను నేల రాల్చటానికి పందేలు వేసుకొని వారి వారి నేర్పరితనాన్ని చూపిస్తున్నారు.

   అడవి జంతువుల మాదిరి అరుస్తూ దగ్గరకు వచ్చిన జంతువులను అమాంతంగా పట్టబోతున్నారు. సరస్సులోకి వెళ్ళి నీళ్ళు జల్లుకుంటూ ఆడుతూ విహరిస్తున్నారు.

4. ఉత్తుత్త యుద్ధాలు చేస్తూ ఒకరినొకరు దొంగదెబ్బ తీసుకొంటున్నారు. కొత్త ప్రదేశాలకు ఏమాత్రం భయం లేకుండా పోతున్నారు. పెద్ద పెద్ద బండరాళ్ళపైకి ఎక్కి జారుతున్నారు. ఇవన్నీ చేయడంలో ఊహించని నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

5. మనమంతా కోతులలాగ సముద్రానికి వారధి కడదామా అంటూ కాలవలకు అడ్డుకట్టలు కడుతున్నారు. మనమంతా మునులలాగ, మరి తపస్సు చేద్దామా ? అంటూ మాట్లాడకుండా మునులులాగా కూర్చుంటున్నారు. మనమంతా గంధర్వులలాగ, చక్కగా పాటలు పాడుదాం అంటూ చెవులకింపుగా గొంతెత్తి పాడుతున్నారు. మనమంతా అప్సరసలలాగ, చక్కగా నాట్యం చేద్దామా? అంటూ ఆడవేషాలు వేసుకొని నాట్యం చేస్తున్నారు. మేము దేవతలం, మీరు రాక్షసులట; కలిసి సముద్రాన్ని మథిద్దామా, అంటూ కొలనులలో చేతులతోనే నీళ్ళను చిలుకుతున్నారు. ఈ విధంగా తమ ఈడు పిల్లలతో ఆనందంగా ఆటలాడుతున్నారు.

6. ఒకని చల్ది కావడిని (చిక్కాన్ని) మరొకడు బెదిరించి తీసుకొని దాచాడు. వీణ్ణి మోసగించి ఇంకొకడు లాక్కుని వెళ్ళాడు. వాడిదగ్గరినుంచి వేరొకడు తెచ్చి మొదటివాడికి ఇచ్చాడు.

7. ఒకడు పరధ్యానంగా నడుస్తూంటే ఇంకొకడు వెనకనుంచి గట్టిగా కేకపెట్టాడు. అది విని వాడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. ఇంకోచోట ఒకడు వెనకనుంచి వచ్చి మరొకని కళ్ళు మూశాడు. అది చూసి వేరొకడు నవ్వుతున్నాడు.

8. ఒకని చేతిలోని తియ్యని పిండివంటను మరొక్కడు లాక్కొని పారిపోతున్నాడు. పిండివంట తెచ్చుకొన్న వాడికి చాలా కోపం వచ్చింది. కాని ఆ పారిపోతున్నవాడి దగ్గరినుంచి దాన్ని మరొకడు లాక్కొనిపోయి దూడల మధ్య అటూ ఇటూ తిరుగుతూ దొరకకుండా వీణ్ణి ఏడిపిస్తున్నాడు.

9. కృష్ణుడు ముందు నడుస్తూంటే చూసి ఇద్దరు బాలకులు ఎవరు కృష్ణుణ్ణి ముందుగా ముట్టుకొంటారో చూద్దామని పందెం వేసుకొన్నారు. పందెంలో, ముట్టుకోలేనివాణ్ణి చూసి ముందుముట్టుకున్నవాడు నవ్వుతున్నారు.

10. యోగి శ్రేష్ఠులు సైతం పరమపురుషుడయిన శ్రీకృష్ణుని పాదధూళిని రవ్వంతకూడా చూడలేరు. అటువంటి శ్రీకృష్ణుణ్ణి గోపబాలురు కౌగిలించుకొంటూ, చెట్టపట్టాలు వేసుకొంటూ, తన్నుతూ, గుద్దుతూ, నవ్వుతూ మీద పడుతూ కలిసి ఆడుకొంటున్నారు. ఈ గోపబాలకుల అదృష్ట మెంత గొప్పదో గదా!

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

ఇవి చేయండి

I. వినడం-మాట్లాడడం

1. పాఠంలోని పద్యాలను భావయుక్తంగా పాడండి.
2. పాఠంలోని ఏ ఏ పద్యాలు మీకు బాగా నచ్చాయి? ఎందువల్ల?
3. ఈ పద్యాలు విన్నారు కదా! బలరామకృష్ణులు, గోపబాలకులు. ఏ ఏ ఆటలు ఆడారు? వాటిలో ఏ ఏ ఆటలను ఇప్పటి పిల్లలు కూడా ఆడుతున్నారు?

II. చదవడం - రాయడం

1. పాఠం ఆధారంగా కింది అంశాలకు సంబంధించిన పద్యాలు ఏవో చెప్పండి.

వాటికింద గీత గీయండి.

(అ) బృందావనం (ఆ) గోపబాలకుల భాగ్యం

(ఇ) పిండివంటలతో ఆడుకోడం (ఈ) ఒకరినొకరు ముట్టుకొనే ఆట

2. కింది పద్యాలను చదవండి. వాటి భావం ఆధారంగా ఆ పద్యాలకు శీర్షికలు పెట్టండి.

(అ) వేణువులూదుచు .... బాల్య విహారులగుచు

(ఆ) కపులమై జలరాశి .... గొమరు మిగుల.

SCERT ANDHRA PRADESH

3. కింది పేరాను చదవండి.

ఒకనాడు బలరామకృష్ణులూ గోపబాలురు అందరూ కలిసి వనభోజనాలు చేయాలని సరదాపడ్డారు. పొద్దుటే లేచి, గబగబా తమ ఇంటి లేగదూడలను బయటికి తోలుకొని వచ్చారు. అందమైన కొమ్ము బూరలను పూరించి ఊదగానే మిగిలిన గోపకుమారులందరూ మేల్కొన్నారు. చల్ది అన్నపు కావడులను భుజాలకు తగిలించుకొన్నారు. తల్లులు సిద్ధంచేసి ఉంచిన రకరకాల పిండివంటలు మూటలు కట్టుకొన్నారు. కాళ్ళకు చెప్పులు వేసుకున్నారు, చేతికర్రలు పట్టుకున్నారు. లెక్కపెట్టడానికి కూడా కష్ట మనిపించే తమతమ లేగలమందలను 'హెహెయ్' అని కేకలతో తోలుకొంటూ బయలుదేరారు. పరుగులతో ఆయాసపడుతూ అడవిలోకి ప్రవేశించారు. బంగారు, మణి భూషణాలు ధరించి ఉన్న పూలను, చిగుళ్ళను, చిన్నచిన్న పండ్లను అలంకారాలుగా ధరించారు. కొమ్ముబూరలు పూరిస్తూ పిల్లనగ్రోవులు ఊదుతూ తుమ్మెదలతోబాటు ఝుమ్మని పాడుతూ నెమళ్ళతో సమానంగా నాట్యంచేస్తూ కోకిలలను, మిగిలిన పక్షులను అనుకరించి కూతలు కూస్తూ చిలకలతోపాటు అరుస్తూ కేరింతలు కొట్టారు. పైన పక్షులు ఎగురుతూ ఉంటే వాటి నీడలతోపాటు తామూ

పరుగులెత్తారు. జలజలపారే సెలయేళ్ళను చెంగున దాటారు. హంసలపక్కనే వాటిని అనుకరిస్తూ నడిచారు. కొంగలతో పాటు ఒంటికాలిమీద నిలబడ్డారు. బెగ్గురు పక్షులను తరిమితరిమి అలసిపోగొట్టారు. నదీ జలాలలో స్నానాలు చేశారు. తీగల ఉయ్యాలలు ఊగారు. గోతులలో దాక్కొన్నారు. దూరాలకు పరుగు పందేలు వేసుకొన్నారు. కోతులవలె చెట్టు ఎక్కారు. పండ్లు తిని, ఆ రుచులకు పరవశించిపోయారు. కుప్పించి దూకి తమ నీడలను చూసి నవ్వుకొన్నారు. ఒకరితో ఒకరు పోట్లాడుకున్నారు. కేరింతలు కొడుతూ పరుగెడుతూ పడుకొంటూ అలసిపోతూ ఇలా ఎన్నో రకాలుగా ఆటలు ఆడుకొన్నారు.

(అ) పై పేరాకు వీలైనన్ని ప్రశ్నలు రాయండి.

(ఆ) పై పేరాకు శీర్షికను రాయండి.

(ఇ) పై పేరాకు, పాఠానికి ఉన్న సంబంధం ఏమిటి?

4. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా సమాధానాలు రాయండి.

(అ) బృందావనం ఎలా ఉంది?

(ఆ) గోపబాలురతో బలరామకృష్ణులు నీటికి సంబంధించి ఏ ఏ ఆటలు ఆడారు?

(ఇ) గోపబాలకులు నవ్వుకొనేలా ఏ ఆటలాడారు?

(ఈ) పోతన గోపబాలకుల అదృష్టాన్ని ఏమని చెప్పాడు?

III. స్వీయరచన

1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. పోతన పద్యాలలో చెప్పిన ఆటల్లో మీరు ఆడే ఆటలు ఏమైనా ఉన్నాయా? అవి ఏవి?

ఆ. గోపబాలకులతో బలరామకృష్ణులు బృందావనంలో ఆటలు ఆడారు కదా! మీరు ఎక్కడెక్కడికి వెళ్ళి ఏ ఏ ఆటలు, ఎవరితో ఆడతారు?

ఇ. గోపబాలకులు ఎంతో భాగ్యవంతులని పోతన వివరించాడు కదా! ఇలా పోతన అనడానికి కారణం ఏమిటి?

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ. పోతన సుమారు 500 సంవత్సరాల కిందట భాగవతంలో రకరకాల ఆటలను గురించి వివరించాడు కదా! నాటి ఆటలతో పోల్చినప్పుడు నేటి ఆటల్లో ఏమైనా తేడాలున్నాయా? అలాగే ఆడుతున్నారా? మీ సొంత మాటల్లో రాయండి.

ఆ. బలరామకృష్ణుల బాల్యక్రీడలను గురించి సొంతమాటల్లో రాయండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

IV. పదజాలం



1. **పాఠంలోని పద్యాల ఆధారంగా బలరామకృష్ణులు ఏ ఏ వస్తువులు ఉపయోగించి ఆడుకున్నారో ఆ వస్తువుల పేర్లను రాయండి.**

2. **కింది వాక్యాలు చదవండి. గీతగీసిన పదాల అర్థాలను రాయండి.**

   (అ) రాముడు కపులతో కలిసి వారధిగట్టాడు.

   (ఆ) నదులన్నీ జలరాశిలో కలుస్తాయి.

   (ఇ) నరేంద్రుడు రాజ్యాన్ని పాలిస్తాడు.

   (ఈ) ప్రావీణ్యం కోసం రోజూ అభ్యాసం చెయ్యాలి.

   (ఉ) రామయ్యకు భాగ్యం కొద్దీ ఉద్యోగం దొరికింది.

3. **కింది పదాలను చదవండి. వీటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

   (అ) బొొంగరము : ....

   (ఆ) ఒడిసి పట్టుకొని : ....

   (ఇ) కౌతుకము : ....

   (ఈ) వన్యజంతువులు : ....

   (ఉ) బాల్యక్రీడలు : ....

   (ఊ) మన్ననచేయు : ....

SCERT ANDHRA PRADESH

V. సృజనాత్మకత

1. పాఠం ఆధారంగా బృందావనం ఎలా ఉంటుందో ఊహించి చిత్రం గీయండి, రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి. (లేదా)

2. మీరు ఆడుకొనే ఆటల జాబితా తయారుచేసి వాటిని ఉపయోగించి ఒక గేయం రాయండి.

VI. ప్రశంస

1. పిల్లలను గురించి వాళ్ళు ఆడే ఆటలను గురించి పోతన ఎంతో చక్కగా పద్యాలలో వివరించాడు కదా! ఇలా పోతన రాసిన మరికొన్ని పద్యాలను సేకరించండి. వాటిని రాగంతో, భావంతో పాడండి. (లేదా)

2. బాల్యక్రీడలనే పాఠం పోతన భాగవతంలోది కదా! భాగవతంలోని మరికొన్ని కథలను తెలుసుకొని చెప్పండి.

www.apteachers.in

VII. ప్రాజెక్టు పని

మీ నాన్న, అమ్మ, మీ తాతయ్యలు, అమ్మమ్మలు బామ్మలను అడిగి వాళ్ళ చిన్నతనంలో ఏ ఏ ఆటలు ఆడుకొనేవారో, అడిగి తెలుసుకోండి. వాటి ఆధారంగా కింది పట్టికను పూరించండి.

తాతయ్యలు, అమ్మమ్మలు, బామ్మలు వారు చిన్నప్పుడు ఆడిన ఆటలు	నాన్న, అమ్మ, అత్త మొదలైనవాళ్ళు చిన్నప్పుడు ఆడిన ఆటలు	మీరు ఇప్పుడు ఆడుకొనే ఆటలు

బలరామకృష్ణులు గోపబాలురతో ఆడిన ఆటలతో వీటిని పోల్చండి. ఏమి గ్రహించారో చెప్పండి.

SCERT ANDHRA PRADESH

VIII. భాషగురించి తెలుసుకుందాం

అ. ఈ పాఠంలోని కింది పద్య పాదాలను గమనించి, అందులో ఉన్న అలంకారాన్ని గుర్తించండి.

1. గంతులు వేతురు కౌతుకమున.

   (దీనిలో మళ్ళీ మళ్ళీ వచ్చిన హల్లు ....)

2. పోరుదురు గికురు వొడచుచు దూఱుదురు.

   (దీనిలో మళ్ళీ మళ్ళీ వచ్చిన హల్లు ....)

3. ఒకనొకని చల్దికావడి,

   నొకఁ దడకించి దాచు, నొకఁడొకఁ దదివే

   ఱొకఁడొకఁని మొఱగి కొని చన

   నొకఁ డొక ....

   (ఈ పద్యంలో మళ్ళీ మళ్ళీ వచ్చిన హల్లు) ....

పై ఉదాహరణల్లో ఏ అలంకారం ఉన్నదని గుర్తించారు? వృత్త్యనుప్రాసాలంకారం.

పైన మీరు రాసిన సమాధానాలనుబట్టి వృత్త్యనుప్రాసాలంకారం గుర్తించడం ఎట్లాగో తెలుసుకుందాం.

www.apteachers.in

లక్షణం: ఒకే హల్లు పునరావృత్తమైతే అంటే పలుమార్లు వచ్చినట్లైతే దాన్ని 'వృత్త్యనుప్రాసాలంకారం' అంటారు.

4. పాఠంలోని మూడోపద్యంలోను, ఐదోపద్యంలోను ఉన్న అలంకారాన్ని గుర్తించి రాయండి.

ఆ. అంత్యానుప్రాసం

1. వేదశాఖలు వెలిసెనిచ్చట

ఆదికావ్యంబలరె నిచ్చట,

ఈ గేయంలోని రెండు పంక్తుల చివరన ఉన్న పదాలు ఏవి?

మొదటి పంక్తి చివర.......................... రెండో పంక్తి చివర ....

2. తలుపుగొళ్ళెం

హారతిపళ్ళెం

గుజ్జుపుకళ్ళెం

ఈ మూడు వరసల్లో చివరన వచ్చిన పదాలు ఏవి?

1. .... 2. .... 3. ....

పై ఉదాహరణలలో మీరు రాసిన సమాధానాల ద్వారా. మీరు ఒక విషయాన్ని గుర్తించి ఉండాలి. అన్ని పంక్తులూ చివరన ఒకే రకమైన పదంతోనో, అక్షరంతోనో ముగుస్తున్నాయి. అంతే కదూ!

SCERT ANDHRA PRADESH

ఇప్పుడు మీరు ఇది అంత్యానుప్రాసాలంకారమని గుర్తించారు కదూ! ఈ అలంకారాన్ని గుర్తించడానికి లక్షణం ఏమిటో రాద్దాం.

లక్షణం : "పాదాంతంలో లేదా పంక్తిచివరలో ఒకే ఉచ్చారణతో ముగిసే పదాలు లేదా అక్షరాలు ఉంటే దాన్ని 'అంత్యానుప్రాసాలంకారం' అంటాం".

ఇ. ఉపమాలంకారం, ఉత్ప్రేక్షాలంకారం

- కింది తరగతిలో పోలిక చెప్పడంలో అలంకారం ఉన్నదని. అది 'ఉపమాలంకారం' అని తెలుసుకున్నారు కదా! ఇప్పుడు ఉపమాలంకారం లక్షణాన్ని తెలుసుకుందాం.

ఉదా : సోముడు భీముడిలాగ (వలె) బలవంతుడు.

ఈ వాక్యంలో సోముణ్ణి భీముడితో పోల్చారు. ఇలా చెప్పినప్పుడు వాక్యంలో ఉండే పదాలను కొన్ని ప్రత్యేకమైన పేర్లతో పిలుస్తాం.

సోముడు - ఉపమేయం (అంటే ఎవరిని గురించి చెప్తున్నామో ఆ పదం)

భీముడు - ఉపమానం (ఎవరితో పోలుస్తున్నామో ఆ పదం)

బలవంతుడు - సమాన ధర్మం - పోల్చడానికి వీలయిన సమానగుణం (ఉపమేయ ఉపమానాలలో ఉన్న ఒకే విధమైన ధర్మం) లాగ (వలె) - ఉపమావాచకం (ఉపమానాన్ని సమానధర్మంతో కలపడానికి వాడే పదం)

- ఇక్కడ ఉపమాన, ఉపమేయాలకు చక్కని సామ్యం - అంటే పోలిక - చెప్పటం జరిగింది. ఇలా చెప్పటాన్ని ఉపమాలంకారం అంటాం.

లక్షణం : ఉపమానోపమేయాలకు చక్కని పోలిక చెప్పడమే ఉపమాలంకారం.

ఉ. ఉత్ప్రేక్షాలంకారం

ఆరో తరగతిలో, ఊహించి చెప్పడంలో ఒక అలంకారం ఉందని తెలుసుకున్నారు కదా! అది ఉత్ప్రేక్షాలంకారం. ఇప్పుడు దీని లక్షణాన్ని తెలుసుకుందాం.

ఉదా : 'ఆ ఏనుగు నడిచే కొండా! అన్నట్టు ఉంది.'

ఈ వాక్యాన్ని గమనించండి. ఇందులో కూడా పోలిక కనబడుతున్నదికదూ? ఆ పోలిక అనేది ఊహించి చెప్పినది. వాక్యంలో ఉపమేయం - ఏనుగు; ఉపమానం - నడిచే కొండ

అంటే ఏనుగును కొండలా ఊహిస్తున్నా మన్నమాట. దీన్నిబట్టి లక్షణాన్ని కిందివిధంగా చెప్పవచ్చు:

లక్షణం: ఉపమేయాన్ని మరొకదానిలా (ఉపమానంగా) ఊహించి చెప్పడం ఉత్ప్రేక్ష.

- కింది వాక్యాల్లోని అలంకారాలను గుర్తించండి.
  1. గోపి సూర్యుడిలాగ ప్రకాశిస్తున్నాడు.
  2. మండే ఎండ నిప్పుల కొలిమా! అన్నట్లు ఉంది.

SCERT ANDHRA PRADESH

II. లఘువులు, గురువులు గుర్తించడం

మీరు చదువుకొనే పద్యాలు, గేయాలు, పాటలు ఒక పద్ధతిలో రాగంతో పాడుకోడానికి వీలుగా ఉంటాయి కదూ! అలా ఎందుకుంటాయంటే వాటిని కొన్ని నియమాలకు లోబడి రాస్తారు. ప్రతి నియమానికీ కూడా కొన్ని గుర్తులు ఉంటాయి.

VYHH3X

1. కింది అక్షరాలను పలకండి.

1) అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ
క, చి, టె, తు, పృ, జొ
ఘ, ఝ, ఢ, ధ, భ, స, హ

- ఇలాంటి అక్షరాలను ఒక్కోటి పలకటానికి ఎంత సమయం పడుతున్నది?

2) ఆ, ఈ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ, అం

కా, చీ, టూ, తృా, పే, శై, జో

గౌ, జం, డం, దా

- ఇలాంటివాటిలో ఒక్కో అక్షరాన్ని పలకటానికి ఎంత సమయం పడుతున్నది? గమనించారా! 1.లో సూచించిన అక్షరాలు పలకడానికి 2.లో సూచించిన అక్షరాలు పలకడానికి పట్టే సమయంలో కొంత తేడా కనబడుతున్నది కదూ! కనురెప్పపాటు కాలంలో లేదా ఒక చిటికె వేసే కాలంలో ఉచ్చరించే అక్షరాలు 1. లోవి. అంతకంటె ఎక్కువ సమయం తీసుకునే అక్షరాలు 2లోవి.

- మరి వీటిని గుర్తు పట్టేందుకు మనవారు గుర్తులను ఏర్పాటు చేశారు. ఆ గుర్తులేమిటో చూడండి. రెప్పపాటు కాలంలో పలికే అక్షరాలు – అంటే మనం హ్రస్వాక్షరాలుగా పిలుచుకొనే అక్షరాలను – "I" గుర్తుతో సూచిస్తాం. ఈ గుర్తును లఘువు అని అంటాం. "I" = లఘువు.

- లఘువు సమయం కంటే ఉచ్చారణకు ఎక్కువ సమయం అవసరమయ్యే అక్షరాలను "U" గుర్తుతో సూచిస్తాం. ఈ గుర్తును గురువు అంటాం. "U" = గురువు.
 లఘువు అంకెల్లోని I ని, గురువు ఆంగ్ల అక్షరాల్లోని U ను పోలి ఉంటాయి.

- ఈ పదాలను చూడండి. వీటిలోని అక్షరాలను ఎలా సూచించారో గుర్తించండి.

I I I	I I I	I I I	I I I	I I I I
కడప;	పలక;	పిరికి;	ముసురు;	మరిమరి
U I	U I U	U I U I	UUU	
గాలి;	సాగరం;	వేడుకోలు;	ఔనేమో	

అయితే "I, U" లను గుర్తించటానికి మరిన్ని విషయాల్ని గుర్తుంచుకోవాలి.

3) కింది పదాలను చదవండి.

తర్కం ; మెట్ట ; చూడగన్ ; నష్టం వీటిలో

"ర్క" – ఇది సంయుక్తాక్షరం కదూ!

ట్ట – ఇది ద్విత్వాక్షరం కదూ!

గన్– ఇందులో "గ"న్ అనే పొల్లుతో కూడి ఉంది కదూ!

మరి ఇలాంటప్పుడు లఘుగురువులను ఎలా గుర్తించవచ్చునో చూడండి.

U I I I	U U U
మర్కటము ;	సవ్యంగా ;

వీటిలో ఏం గమనించారు? సంయుక్తాక్షరాల ముందున్న అక్షరాన్ని గురువుగా గుర్తించాం కదూ!

- అంటే సంయుక్తాక్షరం ముందు అక్షరాన్ని గురువుగా గుర్తించాలి.
 ఈ కింది పదాలలో గురులఘువులను ఎలా గుర్తిస్తామో చూడండి.

SCERT ANDHRA PRADESH

U I   U I I   U U I   U U I

అమ్మ ;   వెచ్చని ;   అక్కయ్య ;   చొక్కాట

వీటిలో ద్విత్వాక్షరం ముందు అక్షరాన్ని గురువుగా గుర్తించాం కదా!

- అంటే సంయుక్తాక్షరం, ద్విత్వాక్షరాల విషయంలో ఒకే విధానాన్ని పాటిస్తాం.

ఇక –

I I I U   U I I U   U U U I

చదువుచున్ ;   కారకముల్ ;   సమ్యక్‌దృష్టి

- వీటిలో పొల్లుతో కూడిన అక్షరాలను గురువుగా గుర్తించాం కదా!

ఇలా లఘుగురువులను గుర్తించడం అనేది పద్యాలు రాయటానికి ఉపయోగపడే నియమాల్లో మొదటి నియమం. మిగిలిన విషయాలను పై తరగతుల్లో నేర్చుకుందాం.

4. కింది పదాలకు లఘువు, గురువులను గుర్తించండి.

గుమ్మెడు;	మునుముసు ;	మాంసమ్ము ;
....	....	....
బేల్పుఅచి ;	పుట్టదె ;	తక్కినన్ ;
....	....	....

నేనివి చేయగలనా?

1.	పద్యాలను రాగంతో భావంతో పాడగలను. భావాలను సొంతమాటల్లో చెప్పగలను.	ఔను/కాదు
2.	పద్యాలను విన్న, చదివిన భావాలను అర్థం చేసుకోగలను.	ఔను/కాదు
3.	బాల్యక్రీడల గురించి సొంతమాటల్లో రాయగలను.	ఔను/కాదు
4.	నేర్చుకున్న పదజాలంతో సొంతవాక్యాలు రాయగలను.	ఔను/కాదు
5.	పద్యభావాలకు అనుగుణంగా చిత్రాలను గీయగలను.	ఔను/కాదు
6.	ఆడుకొనే ఆటలతో గేయం రాయగలను.	ఔను/కాదు

VZ6S5K

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

దృఢమైన శరీరంలోనే దృఢమైన ఆత్మ ఉంటుంది. – నరేంద్రనాథ్ దత్త

SCERT ANDHRA PRADESH

17. వేసవి సెలవుల్లో

(ఉపవాచకం)

ఏప్రిల్ 24.

పరీక్షలైపోయి మూడు రోజులైంది.

స్నేహితులు చాలామంది ఊళ్ళకు వెళ్ళిపోయారు.

క్రాంతి కూడా తాతయావాళ్ళ ఊరికిపోతానంటే వాళ్ళ నాన్న ఒప్పుకోలేదు.

క్రాంతివాళ్ళ నాన్న చంద్రశేఖర్. బ్యాంకు ఉద్యోగి. పేరులో చంద్రుడున్నా ఎప్పుడూ సూర్యునిలా చిటపటలాడుతూనే ఉంటాడు. అందుకే నాన్నంటే క్రాంతికి భయం. అందుకు తగ్గట్టు ఏదో తప్పు చేస్తూ దొరికిపోతూ ఉంటాడు. ఇంటికి వెళ్ళేటప్పటికి వాళ్ళ మామయ్య శ్రీను కనిపించాడు. ఎప్పుడూ అయితే సంతోషంగా చుట్టుకునేవాడే కాని ఇప్పుడున్న పరిస్థితిలో పిసరంత నవ్వుతో సరిపెట్టుకోవలసి వచ్చింది. కాళ్లుచేతులు కడుక్కుని అన్నం తినేందుకు కూర్చున్నాడు బుద్ధిమంతుడిలాగ.

"వీడితో చచ్చే చావొచ్చిందిరా! ఒక్క క్షణం ఏమారితే చాలు ఎక్కడికో పారిపోతాడు...." వడ్డిస్తూ శ్రీనుతో అంది క్రాంతి వాళ్ళ అమ్మ భారతి.

అమ్మ తన గురించి అట్లా చెప్పడం బాధ కలిగించింది క్రాంతికి. నోట్లో ముద్ద గొంతు దిగడానికి మొరాయించింది.

"ఫస్ట్ నుండి స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులకి, మ్యాథ్స్ ట్యూషన్‌కి పంపించాలనుకుంటున్నాను. ఈ వెధవ వాటిని ఎగగొట్టి కూడా ఆటలాడేందుకు వెళ్ళేటట్టున్నాడు. ఇట్లా అయితే వీడి మొహానికి ఫస్ట్‌క్లాస్ సంగతి పక్కన పెట్టు. కనీసం పాసైనా అవుతాడా?" అంతెత్తున ఎగిరాడు చంద్రశేఖర్.

"పోనీలే బావా! సెలవులే గదా! నాలుగురోజులు మా దగ్గర ఉంటాడు. "ఏదో చెప్పబోయాడు శ్రీను. మామయ్య మాటలు గాయానికి వెన్న రాసుకున్నంత హాయిగా అనిపిస్తున్నాయి క్రాంతికి.

"నీకేమిటోయ్! నువ్వట్లాగే అంటావ్. వేలకువేలు ఖర్చు పెడుతున్నాం తెలుసా. ఈ వెధవ నిర్వాకానికి ఎన్ని ఫీజులు దండగ అవుతున్నాయో, నీకేం తెలుసు. వెధవని ఎక్కడికీ వెళ్ళనిచ్చేది లేదు," చంద్రశేఖర్ మాటల్లో మంట తగ్గలేదు.

అన్నం చేదుగా అనిపించింది క్రాంతికి. సెలవుల్లో అమ్మమ్మ వాళ్ళ ఊరికెళ్ళవచ్చని ఎన్నెన్ని కలలుగన్నాడో!

"బావగారూ! మా దగ్గర ఇంగ్లీష్, లెక్కలు చెప్పగలిగే మంచి మాష్టారున్నాడు. క్రాంతిని నా వెంట పంపండి. సెలవులు ముగిసే సరికి ఎంత మార్పొస్తుందో చూస్తే మీరే ఆశ్చర్యపోతారు. వచ్చే సంవత్సరం తొమ్మిదో తరగతికి వస్తాడు. అప్పుడు మీరెట్లాగైనా పంపరు. వాడికి ఇదే చివరి అవకాశం గదా...!" అంటూ ఎన్నో రకాలుగా నచ్చజెప్పాడు శ్రీను.

"ఊ! నీ ఇష్టం..." చంద్రశేఖర్ సీరియస్‌గా అన్నాడు. అదంతా ఇంకానమ్మలేనట్లుగానే ఉంది క్రాంతికి.

ఆ అయోమయంలోనే అమ్మమ్మావాళ్ళ ఊరు చింతకుంట చేరుకున్నారు.

మరీ పల్లెటూరు కాకపోయినా చింతకుంట చిన్నదే.. చుట్టూ కొండలు, తాటిచెట్లు, ఇళ్ళముందు వసారాలు, బయట అరుగులు, కుయ్.. కుయ్‌మంటూ తిరిగే కుక్కపిల్లలు, కోళ్ళు... కోడిపిల్లలు, ఇంటి చూర్లమీద కిచకిచలాడే పిచుకలు. పెరట్లో చెట్టుమీది నుంచి కిందకీ, కింద నుంచి పైకీ ఉరుకులాడుతున్న ఉడుతలు, నీళ్ళకోసం పరుగులు

SCERT ANDHRA PRADESH

పెడుతున్న ఆడవాళ్ళు, గొంగళ్ళు భుజాన వేసుకుని పశువులను తోలుకెళ్తున్న పెద్దవాళ్ళు, చిన్న చిన్న లేగదూడలు..., బుజ్జిమేకలు... కొత్త ప్రపంచంలోనికి అడుగు పెట్టినట్లున్నది క్రాంతికి.

ఊరికొచ్చిన రెండోరోజు. పొద్దున్నే లేచి వీధిలో గోళీలాడుకుంటున్న పిల్లల్ని చూస్తున్నాడు క్రాంతి. నలుగురు పిల్లలున్నారక్కడ. అతనికంటే కాస్త చిన్నవాళ్ళు. చిరిగిన బట్టలతో మట్టిగొట్టుకునిపోయినట్లున్నారు. ఆట మధ్యలో అప్పుడప్పుడూ క్రాంతిని చూస్తున్నారు. ఏవో గుసగుసలాడుతూ నవ్వుకుంటున్నారు.

'ఆహా! స్వేచ్ఛ అంటే వాళ్లదే' తనను తాను మరచిపోయాడు. క్రాంతి.

"ఒరే క్రాంతీ...!" కేకేశాడు శ్రీను, పిట్టగోడ వెనుక నుండి.

ఉలిక్కిపడి లోపలికి వెళ్ళాడు క్రాంతి.

"ఏరా.. తెల్లారిందా? నాన్నేం చెప్పాడో గుర్తుంది కదా!" మెత్తగా మందలించి, పనున్నట్లు బయటికి వెళ్లిపోయాడు.

రామేశ్వరం పోయినా శనీశ్వరం తప్పలేదు అన్నట్లయింది క్రాంతి పరిస్థితి. "హూ! ఇక్కడా ట్యూషన్ల గొడవే' అనుకుంటూ నీరసంగా మొహం కడుక్కోవడానికి సిద్ధమైనాడు.

మొహం కడుక్కొని, స్నానంచేసి, అమ్మమ్మ వేడివేడిగా చేసి ఇచ్చిన జొన్నరొట్టె తిన్నాడు ఏదో ఆకుకూరతో.

అప్పుడే పొలం నుండి వచ్చిన తాతయ్య అడిగాడు క్రాంతిని, "ఏరా తాతా! రొట్టె తిన్నావా? అది మీ అమ్మ పెట్టే ఇడ్లీలాగా, దోసెలాగా కమ్మగా ఉందా?" అని. క్రాంతిని వాళ్ళ తాతయ్య ముద్దుగా "ఏరా తాతా!" అని పిలుస్తాడు.

"తిన్నాను తాతయ్యా! ఇంత పెద్దరొట్టె. మొత్తం తినేశా!" సంతోషంగా చెప్పాడు క్రాంతి.



వాడి వరుస చూసి ఫక్కున నవ్వేశాడు తాతయ్య. "ఒక్క రొట్టె తినడం గొప్పేమిటిరా? నీ వయస్సులో నేను మూడు రొట్టెలు తినేవాడిని. అంతలో శ్రీను ఎవరినో కొత్త వ్యక్తిని వెంట పెట్టుకొచ్చాడు.

"ఒరే క్రాంతి! ఇదిగో ఈ సార్ పేరు రాఘవగారు. రోజూ వాళ్ళింటికి వెళ్లి చదువుకోవాలి. సార్‌కు నమస్కారం చెయ్యి" శ్రీను గొంతులో ఎప్పుడూ కనిపించే ప్రేమలేదు.

అంతసేపటి ఆనందం కరిగిపోయింది. యంత్రంలాగా చేతులు జోడించాడు క్రాంతి.

"హాయ్ క్రాంతి!" బుగ్గలు తడిమాడు రాఘవ.

మరు నిమిషం కసాయి వాడి వెంట వెళ్తున్న బుజ్జిమేకలా రాఘవను అనుసరించాడు క్రాంతి. పుస్తకాలసంచితో.

అది పెద్దఇల్లు. ఇంటిముందు చాలా ఖాళీస్థలం. రకరకాల పూలమొక్కలు. ఒకవైపు విరగబూసిన మామిడి చెట్టుకు అక్కడక్కడా పిందెలు అందంగా ఉన్నాయి.

"సార్.." ఏదో అడగబోయాడు క్రాంతి.

SCERT ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

"సార్‌కాదు బాబాయ్" సవరించాడు రాఘవ.

ఆశ్చర్యంతో నమ్మలేనట్లు చూశాడు క్రాంతి.

"బాబాయ్! ఇవన్నీ ఏంపూలు?"

"ఇవన్నీ మంచి పూలు." జవాబిచ్చాడు రాఘవ.

అర్థంకాలేదు క్రాంతికి

"క్రాంతి! పూలైనా, మనుషులైనా రెండే రకాలు. మంచివారు చెడ్డవారు అని. కాని పూలకు పుట్టినప్పటినుండి ఒకే లక్షణం ఉంటుంది. మనుషులు అవసరాన్ని బట్టి మంచివాళ్ళుగా, చెడ్డవాళ్ళుగా మారిపోతుంటారు. కొందరు మాత్రమే ఏ పరిస్థితుల్లోనైనా మారకుండా మంచివాళ్ళుగానే ఉంటారు. వాళ్ళనే మహాపురుషులు అంటాం."

ఆశ్చర్యానికి తోడు ఆనందంతో క్రాంతి కళ్ళు మెరిశాయి.

"లోపలికి రా! ఇంట్లో ఇంకా మంచి పూలున్నాయి."అంటూ లోపలికి దారితీశాడు.

అక్కడ ఒక అవ్వ వాళ్ళకు రెండు చిన్న గిన్నెల్లో ఒకద్రవం పోసిచ్చింది. రాఘవ అది తాగుతూ పక్కనే మిరపపొడి, ఉప్పు చల్లిన మామిడి ముక్కలను నంజుకుంటున్నాడు.

ఇష్టం లేకున్నా అదేదో రుచి చూడాలని క్రాంతి కూడా అట్లాగే తాగాడు.

"దీన్ని అంబలి అంటారు. కొన్నిచోట్ల దీన్ని జావ అంటారు. పట్టణాల్లో ఉండేవాళ్ళు పాలల్లో కలుపుకునే మాల్టోవాలు బోర్న్‌వీటాలు కూడా వీటినుండి తయారయ్యేవే. దీనికోసం ఉపయోగించిన గింజలు రాగులు లేదా జొన్నలు" వివరించాడు రాఘవ.

"ఎంత బాగుందో" అనుకోకుండా ఉండలేకపోయాడు క్రాంతి. అక్కడి నుండి మరో గదిలోకి వెళ్లారు. గది చాలా శుభ్రంగా ఉంది. రెండు పెద్ద పెద్ద అద్దాల బీరువాలున్నాయి. వాటి నిండా పుస్తకాలు, గోడలనిండా మహాపురుషుల బొమ్మలున్నాయి. వివేకానందస్వామి, శివాజీ, రాణాప్రతాప్, గాంధీ, నెహ్రూ, సుభాస్ చంద్ర బోస్, అంబేద్కర్, వీరేశలింగం పంతులు వంటి కొంతమందిని మాత్రమే గుర్తించగలిగాడు క్రాంతి.

'అవును! ఇంట్లో మంచి పూలున్నాయని చెప్పాడు బాబాయ్...' అనుకుంటూ పూలకోసం వెతకసాగాడు కళ్ళతోనే క్రాంతి.

"ఏంటి! పూలకోసం చూస్తున్నావా? నువ్వు చూస్తున్నవన్నీ మంచి పూలే. దేశంకోసం, ధర్మంకోసం, సమాజంకోసం తమ జీవితాలను పూజాపుష్పాలుగా సమర్పించిన వీళ్ళందరూ మంచి పూలే. ఒకప్పుడు నీలా ఆడుకుంటూ పాడుకుంటూ అల్లరి చేసినవాళ్ళే. వీళ్ళ గురించి తెలుసుకోవాలని ఉందా?"

"ఆ!" అన్నాడు క్రాంతి వెంటనే.

"సరే! అవకాశాన్నిబట్టి అన్నీ చెబుతాను. భోజనం టైం అయ్యింది కదా!" అన్నాడు రాఘవ.

"ఏంటి అప్పుడే మధ్యాహ్నమయ్యిందా? బడిలో పన్నెండున్నర అవటానికి ఎంతో ఎదురుచూడవలసి వచ్చేది..." అనుకుంటూ టెబుల్‌మీదున్న వాచ్‌వంక చూశాడు. ఒంటిగంట! 'అమ్మో!' అనుకుంటూ "మరి పాఠాలు?" అడిగాడు క్రాంతి.

"ఈ రోజు పాఠం అయిపోయింది గదా?" అనేశాడు రాఘవ.

నమ్మలేకుండా చూశాడు క్రాంతి.

"పాఠమంటే చదవటం రాయటం, లెక్కలు చేయటం మాత్రమే కాదు క్రాంతి! తెలియని విషయాలను తెలుసుకునేదంతా పాఠమే. ఈ రోజు మీ అమ్మమ్మ వాళ్ళింట్లో తిను, రేపటినుండి ఇక్కడే నీ భోజనం..." చెప్పాడు రాఘవ.

అట్లా మొదలైన క్రాంతి వేసవిబడి రాఘవ వాళ్ళ ఇంట్లో సరదా సరదాగా సాగిపోతున్నది.

పుస్తకాలు లేకుండా చదువుచెప్పే ఈ పద్ధతి క్రాంతికి బాగా నచ్చింది. కథలు చెబుతూ, జోకులేస్తూ, చర్చిస్తూ ఎన్నో విషయాలు రాఘవ చెప్పేవాడు. లెక్కలు మాత్రం బుక్కులో చేసుకోడం. అది కూడా ఎంతో ఆసక్తిగా

SCERT ANDHRA PRADESH

ఉండేది. ఒక వారం గడిచి ఉంటుంది.

హఠాత్తుగా ఒకరోజు క్రాంతీ! నీకు ఏ ఆట ఇష్టం?" ముద్దుగా చూస్తూ అన్నాడు రాఘవ.

"క్రికెట్!" టక్కున జవాబిచ్చాడు క్రాంతి.

"ఇంకా?"

"క్రికెట్!"

"క్రికెట్‌తోపాటు?"

"క్రికెట్!"

పగలబడి నవ్వేశాడు రాఘవ.

"బౌలింగ్ చేస్తావా?"

"ఓ!"

"ఏం బౌలింగ్?"

"ఫాస్ట్‌బౌలింగ్" చేయి తిప్పుతూ చెప్పాడు క్రాంతి.

"సరే! నీకో మంచి కోచ్‌ని పరిచయంచేస్తాను. కానీ ఒక్క కండిషన్. నువ్వు రోజూఉదయం ఎప్పటిలాగే ఇక్కడ చదువుకోవాలి. సాయంత్రం ఆటాడేందుకు వెళ్ళాలి."

"అలాగే!" చటుక్కున అన్నాడు క్రాంతి.

అలా కృష్ణస్వామితో పరిచయమైంది.

******

అతని పేరు కృష్ణస్వామి. అందరూ 'స్వామి' అని పిలుస్తారు. పెరిగినగడ్డం, విరిగినచేయి మినహాయిస్తే, సినిమా హీరోలా ఉంటాడు.

హైదరాబాదుతరపున రంజీట్రోఫీలో ఆడాడు. యాక్సిడెంట్‌లో చేయిపోగొట్టుకున్నా, ఆటమీద మోజు మాత్రం వదలలేదు. ద్రోణాచార్య అవార్డుకు తగినవాడు.

కృష్ణస్వామితో పరిచయం అయిన తర్వాత క్రాంతికి సమయమే తెలియడంలేదు. ఉదయం రాఘవ వాళ్ళింట్లో చదువు, సాయంత్రం కృష్ణస్వామి దగ్గర క్రికెట్. అంతవరకూ గుడ్డిగా వికెట్లమీదికి బంతిని విసిరే క్రాంతి, ఆ పదిహేను రోజుల్లో చాలా విషయాలు తెలుసుకున్నాడు. ఏ ఆటకైనా శారీరకంగా 'ఫిట్'గా ఉండటం ఎంత అవసరమో గ్రహించాడు. వ్యాయామం, యోగం కూడా నేర్చుకోడం మొదలుపెట్టాడు. అతని బౌలింగ్‌చూసి అంతా అతనికి 'శ్రీ' అనే ముద్దుపేరు తగిలించేశారు. బౌలింగ్‌లోనే కాక బ్యాటింగ్‌లోనూ ప్రతాపం చూపించసాగాడు క్రాంతి.

ఆ రోజు కొంచెం ముందుగానే ప్రాక్టీసు మొదలుపెట్టారు కాని, ఆట మొదలైన అరగంటకే బంతి బోరుబావిలో పడిపోయింది. ఎంత ప్రయత్నించినా ఇంకొక బంతిని తెచ్చుకోలేకపోయారు. ఆ పొలం యజమానిని తిట్టుకుంటూ బోరుబావినైతే మూసేశారుగానీ ఆట మాత్రం ఆగిపోయింది. చాలామంది నిరాశతో ఇంటికెళ్ళిపోయారు. క్రాంతికి బాగా దగ్గరైన నానిగాడు, ఆరిఫ్, రవి మాత్రం మిగిలారు.

అప్పుడు చంద్రం అనే ఒక పెద్దాయన ఒక కుర్రాడ్ని వెంటబెట్టుకొని అక్కడికి వచ్చాడు.

"చంద్రం ఈ రోజు మమ్మల్ని కూడా నీతోపాటు చెరువుకి తీసుకుపోతావా?" అడిగాడు కృష్ణస్వామి.

"దాందేం భాగ్యం? రండి తమ్ముడూ!" సంతోషంగా ఆహ్వానించాడు చంద్రం.

తామిప్పుడు గాలాలతో చేపలు పట్టేందుకు వెళ్తున్నామని, వాటిని ఎట్లా ఉపయోగిస్తారో వివరంగా చెప్పాడు కృష్ణస్వామి, దారిలో. తలుచుకుంటేనే విచిత్రమైన అనుభూతికి లోనయ్యాడు క్రాంతి.

పదిహేను నిమిషాల్లో ఊరికి కొంచెందూరంలో ఉన్న చిన్న చెరువు దగ్గరకు చేరుకున్నారు. చంద్రం తన చేతి సంచిలోనున్న చిన్న కవర్‌లో నుంచి వానపామును తీసి గాలానికి గుచ్చాడు. అతనితోపాటే వెంట ఉన్న చిన్నవాడు ఆ పని చేశాడు. క్రాంతిని కూడా ఒక గాలానికి వానపాము గుచ్చి ఇచ్చి నీళ్ళలో తమలాగే వేయమన్నాడు చంద్రం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in
కృష్ణస్వామి, నానిగాడు మాత్రం గట్టుమీద వీళ్ళకు కొంచెం దూరంగా చూస్తూ కూర్చున్నారు.

పూర్తి ఏకాగ్రతతో, నిశ్శబ్దంగా నీటిమీద ఉన్న తమ తమ బెండ్లనే గమనిస్తున్నారు ముగ్గురూ. ఇంతలో – 'ఝు...ష్! తువుక్కు'మనే శబ్దం వినిపించింది. అందరూ అటువైపు చూశారు. చిన్నవాడు ఓ చేపను పడేశాడు.

సరిగ్గా అప్పుడే క్రాంతిగాలానికున్న బెండు కదలసాగింది. ఆ తర్వాత ఆ బెండు చుట్టూ గుప్పెడు బుడగలొచ్చాయి. అంతలోనే బెండు నెమ్మదిగా నీళ్ళలోకి మునిగిపోసాగింది. ఇంక ఆలస్యం చేయకుండా బయటికి లాగాడు.

అద్భుతం!

నల్లటి చేప బయటికొచ్చేసింది. అది కొర్రమీను పిల్ల. డాన్స్ చెయ్యాలన్నంత ఆనందం కలిగింది క్రాంతికి. కాని శబ్దం చేయకూడదన్న మాట గుర్తుకొచ్చి ఆగిపోయాడు. ఎంత అణుచుకుందామనుకున్నా ఆగని సంతోషం ఏవో వెర్రికేకల రూపంలో బయటపడింది.

* * *

"ఏమిట్రా ఈ వేళప్పుడొచ్చావ్? క్రికెట్ లేదా?" సాయంత్రం నాలుగ్గంటలప్పుడు కనిపించిన క్రాంతిని అడిగాడు రాఘవ.

"ఈ రోజే కాదు, నాలుగురోజుల దాకా ఏ ఆటలూ లేవు" సీరియస్‌గా అన్నాడు క్రాంతి.

"ఏం? ఎందుకు?"

"శ్రీహర్షతో పద్యాల పోటీ!"

"హఠాత్తుగా ఈ పోటీ ఎక్కడి నుండి పుట్టుకొచ్చిందిరా?" ఆశ్చర్యంగా అడిగాడు ఆయన.

"ఈ రోజు క్రికెట్‌లో నా బౌలింగ్‌లో మూడుసార్లు డకౌట్ అయ్యాడువాడు. దమ్ముంటే నాతో పద్యాల్లో గెలవమన్నాడు. 'సరే' అన్నాను. అవి మా పుస్తకాల్లోని పద్యాలు కాకుండా వేరే గ్రంథాల్లోవి ఉండాలి అన్నాడు. అందుకూ ఒప్పుకున్నాను, మీమీద నమ్మకంతో," వివరించాడు.

"భలేవాడివే. నువ్వు గెలవడానికి నామీద నమ్మకం ఎందుకురా?"

"అదంతే!" అన్నాడు ఏం చెప్పాలో, ఎట్లా వివరించాలో తోచలేదు క్రాంతికి. బాబాయ్ చెబితే ఏదైనా నేర్చుకోవచ్చునని అతని నమ్మకం.

"ఇంతకూ ఏ గ్రంథంలోని పద్యాలు? ఎన్ని?" ఆలోచిస్తూ అడిగాడు రాఘవ.

"భాగవతంలోనుంచి పన్నెండు పద్యాలు," చెప్పాడు క్రాంతి.

"ఊరికే కంఠస్థం చేస్తేచాలా?"

"కాదు, అర్థం, భావం చెప్పాలి."

"ఊ!.... నీవు సిద్ధమైతే నేనూ సిద్ధమే" అనేశాడు రాఘవ.

* * *

రేపే పద్యాల పోటీ.

పద్యాలన్నీ నేర్చుకున్నాడు క్రాంతి. తప్పకుండా గెలుస్తానన్న విశ్వాసంతో ఉన్నాడు. మరోపక్క శ్రీహర్ష కూడా పట్టుదలతో ప్రాక్టీసు చేస్తున్నాడు.

'తాతయ్యకు పద్యాలంటే చాలా ఇష్టం. కృష్ణరాయబారం, గయోపాఖ్యానం, రుక్మిణీ కల్యాణం, దక్షయజ్ఞం అంటూ పేర్లు చెప్పి పద్యాలన్నీ వినిపిస్తుంటాడు. తన పద్యాలన్నీ ఇప్పుడు వినిపించేయాలి' అనుకుంటూ రాత్రి పొలం కాపలా కోసం వెళ్ళిన తాతయ్యకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు క్రాంతి. అంతలో వచ్చాడు... నానిగాడు "ఈతకొట్టేందుకు వెళ్దాం రా అన్నయ్యా!" అంటూ.

"ఈ రోజుకి వద్దులేరా...!" బుజ్జగింపుగా అన్నాడు క్రాంతి, మనసులో 'వెళ్తేబాగుండేది' అనిపిస్తున్నా.

"ఇంకా నువ్వుండేది మూడురోజులే గదా? తొందరగా వచ్చేద్దాం... రా" బతిమాలాడు నానిగాడు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

'అప్పుడే సెలవులు దగ్గరపడ్డాయా?' అనుకుంటూ దిగులేసింది. ఇంకేమీ ఆలోచించకుండా వాడి వెంట బయలుదేరాడు. దారిలో అరుణ్, రవి కూడా కలిశారు.

గంటలో వచ్చేద్దామని బావికెళ్ళినవాళ్ళు రెండుగంటలైనా అక్కడి నుండి కదలలేదు.

హఠాత్తుగా రేపటిపోటీ కోసం తయారుకావాలని గుర్తుకొచ్చింది క్రాంతికి.

"ఒరేయ్ నానీ! ఇంక వెళ్దాం. పొద్దెంతైందో చూశావా?" హెచ్చరించాడు నానిగాణ్ణి.

రవి, అరుణ్ కూడా బయటికొచ్చి బట్టలు మార్చుకునేందుకు సిద్ధమైనారు.

"ప్లీజ్ అన్నయ్యా! ఈ ఒక్కసారి పై మెట్టుమీద నుంచి దూకుతా!" అడిగాడు నానిగాడు.

వాడేమడిగినా కాదనడానికి మనసొప్పదు క్రాంతికి. "సరే! ఇదే లాస్ట్. కానీయ్! నేను బట్టలు మార్చుకుంటున్నా!" అన్నాడు.

"ఓకే!" సంతోషంగా అరుస్తూ, ఎనిమిదో మెట్టు పైకెక్కి గభాల్న దూకేశాడు నానిగాడు. కాని అప్పటికే నడుముకున్న ట్యూబ్ ఊడిపోయే స్థితిలో ఉన్నదని చూసుకోలేదువాడు. క్రాంతి, అరుణ్, రవిలకు ఏం జరుగుతున్నదో అర్థంచేసుకొనేటప్పటికి ట్యూబ్‌నీళ్ళమీద ఉంది. నానిగాడు లోపలికెళ్ళిపోయాడు. గుండె ఝల్లుమంది క్రాంతికి.

ఈలోపు నానిగాడు మరోసారి... మరోసారి... పైదాకా వచ్చి మునిగిపోయాడు.

క్షణాలు గడుస్తున్నాయి. నానిగాడు మునిగిన చోట గుత్తులు గుత్తులుగా బుడగలు వస్తున్నాయి. మరేమీ ఆలోచించకుండా గభాల్న నీళ్ళలోకిదూకేశాడు క్రాంతి. లోపల నీటి అడుగున నల్లగా, భయంకరంగా ఏదో కనిపిస్తున్నది. అది నానిగాడి జుట్టేనని అర్థమయ్యింది. గబుక్కున దాన్ని అందుకుని పైకొచ్చేశాడు.



మెట్లవద్ద రవి, అరుణ్ చేతులందించి, ఇద్దరినీ బయటకు లాక్కున్నారు.

శరీరంపై నొక్కి నీళ్ళు కక్కించారు. అరికాళ్ళు, అరచేతులు బాగా రుద్దారు. మెల్లగా కళ్ళు తెరిచాడు వాడు.

ఈ సంగతి ఎవరికీ చెప్పకూడదని నలుగురూ కూడబలుక్కుని, ఇళ్ళకు చేరుకున్నారు.

* * *

శనివారం సాయంత్రం.

ఆంజనేయస్వామి ఆలయం కిటకిటలాడుతోంది.

ఎప్పుడూ గుడికి వెళ్ళని

SCERT ANDHRA PRADESH

వాళ్ళు కూడా ఆ రోజు పిల్లల ప్రతిభ చూద్దామని అక్కడికి చేరుకున్నారు.

న్యాయనిర్ణేతలుగా మధుసూదనశాస్త్రి, అగ్నివేశ్, సయ్యద్ అమీముద్దీన్ కూర్చున్నారు.

మధుసూధనశాస్త్రి నియమాలు వివరించాడు. మధ్యలో ఆగిపోవడంగానీ, తత్తరపడటంగానీ ఉండకూడదని, భావయుక్తంగా, స్పష్టంగా చదవాలని, అన్ని పద్యాలు ఇద్దరూ సమానంగా చదివినా, చదివిన విధానాన్ని బట్టి ఫలితం చెప్పడం జరుగుతుందని చెప్పాడు. కార్యక్రమాన్ని ప్రారంభించవలసినదిగా అమీముద్దీన్‌ని కోరాడు.

ఆయన 'శుక్లాంబరధరం...' అంటూ ప్రారంభించగానే అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన గొంతులో ఘంటసాల పీఠం వేసుకున్నట్లే ఉంది. చప్పట్లతో అభినందించారు అంతా.

అగ్నివేశ్ భాగవతంలోని 'అడిగెదనని కడువడి జను' అనేపద్యం చదివి అర్థం వివరించి పద్యం ఇట్లా స్పష్టంగా ఉండాలని తెలిపాడు. పోటీ ప్రారంభమైంది.

"చేతులారంగ శివుని పూజింపడేని..." అంటూ క్రాంతి చదవగానే అందరూ చప్పట్లు కొట్టారు. నానిగాడు, ఆరిఫ్ గట్టిగా కేరింతలు కొట్టారు.

తర్వాత శ్రీహర్ష 'ఎవ్వనిచే జనించు..' అనే పద్యం చదివి అందరి ప్రశంసలూ అందుకున్నాడు.

ఆ తర్వాత ఇద్దరూ పదేసి పద్యాలు 'నువ్వా- నేనా?' అన్నంత దీటుగా చదివారు. శ్రీహర్ష అంత బాగా చదువుతాడని క్రాంతి ఊహించలేదు. క్రాంతిని ఓడించడం తథ్యమనుకున్న శ్రీహర్షకూ ఓటమి భయంపట్టుకున్నది.

"మీరిద్దరు సమఉజ్జీలుగానే ఉన్నారు. ఇప్పుడు మీకిష్టమైన పద్యాన్ని చెప్పండి!" చివరి అవకాశంగా అన్నాడు మధుసూధనశాస్త్రి.

ముందుగా శ్రీహర్ష "ఇంతింతై వటుడింతయై...." పద్యం చదివి వామనుడు త్రివిక్రముడుగా మారిన వైనాన్ని చక్కగా వివరించాడు. ఆలయ ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది.

తర్వాత క్రాంతి "కమలాక్షు నర్చించు కరములు కరములు..." అంటూ నెమ్మదిగా, అందులో లీనమై భక్తి, జ్ఞానాలు ప్రకాశించేట్లు చదివాడు. అర్థంవివరించనవసరంలేకుండానే ఆగని చప్పట్లు, అర్థంవివరించిన తర్వాత మరిన్ని.

'పోటీలో ఎవరు గెలిచినా బాధలేదు. జీవితంలో ఇంత సంతోషం ఎప్పుడూ పొందలేదు' లోలోన పొంగిపోసాగాడు క్రాంతి.

'పోటీలో తనే గెలవాలి. లేకపోతే ఎంత అవమానం' కుంగిపోసాగాడు శ్రీహర్ష.

"ఫలితాలు చెప్పే ముందు ఒక చిన్నమాట!" పాడాలని ఉంది కార్యక్రమంలో బాలసుబ్రహ్మణ్యం లాగా గొంతు సవరించుకున్నాడు మధుసూధనశాస్త్రి.

"ఇద్దరూ చిచ్చరపిడుగులే! ఇద్దరికీ సమానంగా వచ్చాయి మార్కులు. కాని..."

అందరూ ఊపిరి బిగపట్టి వింటున్నారు.

"శ్రీహర్షలో లేని ఏకాగ్రత క్రాంతిలో ఉంది."

ఆ తర్వాత ఫలితం చెప్పనవసరం లేకపోయింది.

ఆనందంతో చిప్పిల్లాయి క్రాంతి కళ్ళు, బాధతో కన్నీళ్ళు సుళ్ళు తిరిగాయి శ్రీహర్షలో.

భాగవతాన్ని బహుమతిగా ఇచ్చాడు మధుసూదనశాస్త్రి.

"నేనొప్పుకోను. అంతా అన్యాయం!" ఏడుపందుకున్నాడు శ్రీహర్ష.

"తప్పు నాయనా! నువ్వు ఓడిపోలేదు. క్రాంతి నీకంటే మెరుగ్గా రాణించాడు అంతే!" అక్కున చేర్చుకుని మనవణ్ణి లాలించాడు మధుసూదనశాస్త్రి.

* * *

మే 30.

మరుసటిరోజే తిరుగు ప్రయాణం కావాలి క్రాంతి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

"హలో క్రాంతి! రేపేనా ప్రయాణం? మళ్ళీ ఎప్పుడొస్తావురా?" పలకరించాడు ఆరిఫ్.

"రేపు నేనువెళ్ళడం లేదుగా!" కళ్ళెగరేశాడు క్రాంతి.

"అవునా? అయితే రేపు సీతారాంపేటవాళ్ళతో మ్యాచ్ పెట్టుకుందామా?" అని అడిగాడు వెంటనే ఆరిఫ్.

అప్పటికే మిత్రులందరూ ఏవేవో కానుకలిచ్చారు. ఆరిఫ్ కూడా ఒక బ్యాటు తీసుకొచ్చాడు.

"అయితే ఆ బ్యాటుతో నువ్వు అదరగొట్టేసెయ్యాలి" తను తెచ్చిన బ్యాటును అందించాడు ఆరిఫ్.

"ఇప్పుడింత డబ్బు ఖర్చుచేసి ఎందుకు తెచ్చావురా?" మొహమాటపడుతూ తప్పదన్నట్లు తీసుకున్నాడు క్రాంతి.

మ్యాచ్ విషయం చెప్పడం కోసం మిగతా ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్ళాడు ఆరిఫ్.

"బాబు, క్రాంతీ! ఓసారి లోపలికి రా నాయనా?" నాని తల్లి పిలిచింది. ఆమె పేరు సునీత.

"ఏంటి పిన్ని?" అంటూ లోపలికి వెళ్ళాడు క్రాంతి.

"క్రాంతీ, పెద్దవాడివైతే నీ కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకునేదాన్నిరా! కానీ నువ్వు నా బిడ్డలాంటివాడివి. నీవే లేకుంటే నా బిడ్డ..." దుఃఖంతో సునీత గొంతు పెగలలేదు.

"అసలే వాడి తండ్రిని పోగొట్టుకున్నాను. వాడు కూడా పోయుంటే..."

ఆమె అట్లా మాట్లాడే సరికి క్రాంతికి కూడా ఏడుపొచ్చేసింది.

"బావి సంగతి ఎవరికీ చెప్పొద్దన్నాను గదరా" తిరిగి వెళ్తూ ఆరాతీశాడు క్రాంతి.

"నేను చెప్పలేదన్నయ్యా! అరుణ్‌వాళ్ళమ్మతో చెప్పాడట. ఆమె అమ్మకు చెప్పింది. అమ్మ నన్నడిగితే జరిగింది చెప్పాను" నిజం ఒప్పుకోక తప్పలేదు నానికి.

క్రాంతి చింతకుంటలో గడిపిన రోజులన్నీ చెప్పలేని మధురానుభూతులను మిగిల్చాయి. సంతోషం, బాధ, సాధించిన పనులతో కలిగిన ఆనందం. తల్లి లాంటి ఆ పల్లెను వదిలివెళ్ళవలసి వస్తుందన్న విచారం..... రకరకాల భావాలతో ఇంట్లోకి అడుగుపెట్టిన క్రాంతి కొయ్యబారిపోయాడు. ఎదురుగా నాన్న చంద్రశేఖరం! కుర్చీలో కూర్చుని ఉన్నాడు. తెలియకుండానే కాళ్ళు వణికాయి.

"ఏరా వెళ్దామా?" అడిగాడు ఎప్పటిలాగానే.

నోట మాటరాలేదు క్రాంతికి.

"నీ గురించి అన్నీ తెలిశాయిలే. ఇప్పుడే రానక్కర్లేదు. నాలుగు రోజులాగి రావచ్చు మీ అమ్మ, చెల్లితో సహా!"

తండ్రి ఏం మాట్లాడుతున్నాడో అర్థంకాలేదు వెంటనే క్రాంతికి.

అతని అనుమానాన్ని తొలగిస్తూ లోపలింట్లో నుంచి భారతి ముసిముసి నవ్వుల్తో బయటకు వచ్చింది.

"అన్నయ్యా!" అమ్మ కొంగుచాటు నుండి చెల్లి తొంగి చూసింది.

"అమ్మా!" రివ్వున పరుగెత్తి తల్లి కౌగిట్లో ఒదిగిపోయాడు క్రాంతి.

SCERT ANDHRA PRADESH

కింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

(1) చదువంటే కేవలం రాయటం చదవడేమేనా? ఇంకా ఏ ఏ అంశాలను చదువులో చేర్చవచ్చు.?

(2) మీకిష్టమైన ఆట ఏది? ఎందుకు? దానివల్ల మీరు ఏం సాధించాలనుకుంటున్నారు?

(3) ఈ కథ చదివిన తర్వాత పద్యపఠనం మీద నీకు కలిగిన అభిప్రాయాలు తెలపండి

(4) మీ వేసవి సెలవులు ఎక్కడ గడపాలనుకుంటున్నారు ఎందుకు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

పదాలు - అర్థాలు

అ

అంఘ్రి - కాలు
అంచిత - ఒప్పిదమైన
అంతరిక్షం - ఆకాశం
అంపశయ్య - బాణాలతో తయారు చేసిన పడక.
అంభోధి - సముద్రం
అక్షౌహిణి - 21,870 రథాలు, 21,870 ఏనుగులు, 65,160 గుఱ్ఱాలు, 1,09,350 సైనికులు ఉన్న సైన్య విభాగం.
అగ్రిమెంటు - ఒప్పందం
అచ్చర - అప్సరస (దేవలోకపు స్త్రీ)
అడకించు (క్రి) - మోసంచేయడం
అతిథి - తిథి మొ॥ కాలనియమం లేకుండా ఇంటికి భోజనానికి వచ్చేవాడు, పిలుపులేకనే వచ్చేవాడు
అతృప్త - తృప్తిలేని
అద్రి - కొండ
అధికం - ఎక్కువ
అద్భుతం - చాలా చక్కగా, ఆశ్చర్యం
అనంతరం - తరవాత
అనురక్తి - ఇష్టం
అపహాస్యం - ఎగతాళి
అప్సరోజనములు- అప్సరసలు
అపార - అంతులేని
అపార్థం - తప్పుడర్థం
అభినందన - ప్రశంస, పొగడ్త, మెప్పు
అభినందించు - పొగడు
అబ్ధి - సముద్రం
అభ్యాగతుడు - పిలవగావచ్చినవాడు
అభ్యున్నతి - అభివృద్ధి, మేలు, ప్రగతి
అమలుచేయు(క్రి) - ఆచరించడం
అమాంతంగా - అకస్మాత్తుగా
అరయు (క్రి) - చూడటం, వెదకడం, జాగ్రత్తగా గమనించడం
అరసిన - చూసిన
అర్జీ - పై అధికారులకు రాసే లేఖ, విన్నపం
అలమటించు(క్రి)- బాధపడటం
అల్లులు - ఆటలు
అవధానం - ఏకాగ్రత
అవని - భూమి
అవరోధం - అడ్డంకి, ఆటంకం
అవశ్యం - తప్పకుండా, తప్పనిసరిగా
అశ్వత్థామ - కృపి-ద్రోణుల కుమారుడు.
అశ్వమేధయాగం- ఒక విధమైన యాగం.
అసెంబ్లీ - శాసనసభ

ఆ

ఆంతర్యం - మనసులోని విషయం
ఆకాంక్ష - కోరిక
ఆకాశవాణి - రేడియో ప్రసారాల సంస్థ
ఆకృతి - ఆకారం
ఆచరణీయం - చేయదగినది
ఆటపట్టు - నిలయం, చోటు
ఆతురత - తొందర
ఆత్మజుడు - కొడుకు
ఆత్రం - ఆతురత, తొందర
ఆది - మొదలు
ఆదరం - గౌరవం
ఆదేశం - ఆజ్ఞ
ఆపద - కష్టం
ఆపళంగా - ఉన్నట్టుండి, అప్పుడు
ఆపాదమస్తకం - పాదాల నుండి తల వరకు
ఆప్తులు - ఇష్టమైనవారు, బంధువులు, స్నేహితులు మొ॥ వారు
ఆబాలగోపాలం - పిల్లల దగ్గరినుంచి పెద్దలవరకు
ఆర్జన - సంపాదన

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఆర్జించు (క్రి) - సంపాదించడం
ఆలోచనీయం - ఆలోచింపదగినది
ఆవళి / ఆళి - వరస, పంక్తి, సమూహం
ఆవాసం - ఇల్లు, నివాసం
ఆవిష్కరణ - వెల్లడిచేయడం, ప్రకటన
ఆస్వాదించు(క్రి) - అనుభవించడం
ఆహ్లాదంగా - ఆనందంగా

ఇ

ఇక్షురసం - చెరుకురసం
ఇగురొత్తు (క్రి) - చిగురించు
ఇరవు - స్థానం

ఈ

ఈడు - వయస్సు

ఉ

ఉత్తరాయణం - సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన నాటినుండి ఆరు నెలల కాలం
ఉదరాగ్ని - కడుపులోని మంట, ఆకలి మంట
ఉల్లము - మనసు
ఉల్లసిల్లు (క్రి) - ప్రకాశించడం, వికసించడం, సంతోషించడం

ఎ

ఎడ - చోటు, స్థానం
ఎన - సమానం
ఎరవు - అప్పు
ఏమఱుచు (క్రి) - వంచించడం, మోసంచేయడం
ఏమఱుపాటు - పరధ్యానం

ఒ

ఒండుచోట - ఒకచోట
ఒడిగట్టు - పూనుకొను
ఒడుపుగా - నేర్పుగా
ఒదరు (క్రి) - సంభ్రమించడం, తిరుగడం, విజృంభించడం
ఒనర్చు(క్రి) - చేయడం
ఒప్పు(క్రి) - ప్రకాశించడం, తగి ఉండడం
ఒలుకు (క్రి) - చిందడం, కిందపడటం, జారడం
ఒసగు (క్రి) - ఇయ్యడం
ఓలి - వరుస

క

కంబము - స్తంభం
కజ్జము - భక్ష్యం, తినుబండారం
కడు - ఎక్కువ, చాలా
కదనం - యుద్ధం
కనుదోయి - రెండు కళ్ళు
కన్నుమూయు (క్రి) - మరణించడం
కపి - కోతి
కపిల - ఎరుపు కలిసిన గోధుమ వన్నెగల గోవు, ఒక జాతి ఆవు
కబళించు (క్రి) - మింగడం, ఆక్రమించడం
కర్మ - చేసిన పని, చేసినదానికి ఫలితం, పాపం
కలిమి - సంపద
కలుగు - రంధ్రం, బొరియ, బొరె
కలుషం - మురికి, పాపం
కల్ల - అబద్ధం, అసత్యం
కష్టార్జితం - కష్టపడి సంపాదించినది
కసవు - మేత
కాంతులీను (క్రి)- వెలుగును బయలుపరచడం లేదా వెలుగును వెదజల్లడం
కాంపౌండ్ - ప్రహరీగోడ
కాక - వేడి
కామం - కోరిక
కాయకష్టం - శరీర శ్రమ
కాలక్షేపం - సమయాన్ని (వృథాగా) గడపడం
కికురువొడుచు(క్రి) - వంచించడం, మోసంచేయడం
కీర్తించు (క్రి) - పొగడడం
కుంగదీయు (క్రి) - బాధపెట్టడం
కుజనులు - చెడ్డవాళ్ళు
కుడుచు (క్రి) - తినడం, భుజించడం, (పొదుగునుంచి) పాలు తాగడం

SCERT ANDHRA PRADESH

కురుక్షేత్రం- కౌరవులూ, పాండవులూ యుద్ధం చేసిన ప్రదేశం.
కుఱుచ - పొట్టి
కులభూషణుడు - వంశం మొత్తానికి అలంకారం లాంటివాడు, గొప్పవాడు.
కుసుమం - పువ్వు
కూపీ - రహస్యం, గుట్టు
కృతజ్ఞత - చేసిన మేలును మరచిపోకుండా ఉండటం
కృతవర్మ - భోజదేశపు రాజు, దుర్యోధనుని స్నేహితుడు.
కృప - దయ
కృపుడు - కౌరవ పాండవులకు విలువిద్య నేర్పిన మొదటి గురువు.
కేబుల్ గ్రాం - విదేశాలకు పంపే టెలిగ్రాం
కేశపాశం - తల వెంట్రుకల కొప్పు
కొమరు - అందం
క్రోడీకరించు(క్రి) - ఒకచోటికి చేర్చడం
క్రోధం - కోపం
క్రౌర్యం - క్రూరత్వం, ఇతరులను, బాధపెట్టే గుణం
క్షాత్రం - క్షత్రియధర్మం, వీరత్వం

గ

గగనం - ఆకాశం
గర్భం - పొట్ట, కడుపు
గజం - ఏనుగు
గహ్వరం - గుహ
గారవం - గౌరవం
గున్న ఏనుగు - చిన్న / పిల్ల ఏనుగు
గుమ్మ - పాలు పిండేటప్పుడు వచ్చే ధార
గురిగి - మట్టితోచేసిన చిట్టి పాత్ర (కుండ)
గురు - పెద్ద, గొప్ప

ఘ

ఘటించు (క్రి) - కలగజేయు
ఘట్టం - సంఘటన, సన్నివేశం
ఘన - గొప్పదైన
ఘనకార్యం - గొప్ప పని

చ

చండిమ - వాడిమి,
చక్రవర్తి - రాజులకు రాజు
చతురత్వం - చాతుర్యం, నేర్పు
చనుదెంచు(క్రి.) - రావడం
చయ్యన - వెంటనే
చిందు (క్రి.) - ఒలకడం
చిత్తవిస్ఫూర్తి - మనోవికాసం
చిరజీవత్వం - ఎప్పుడూ ఉండటం
చివురు - లేత
చీటి - ఉత్తరం
చెండాడు (క్రి) - ఖండించడం, చంపడం
చెంత - దగ్గర
చెర - ఖైదు, జైలు
చెలమ - ఎండిపోయిన వాగు, నది మొదలయినవాటిలో నీటిఊటకోసం చేసిన గొయ్యి
చెలువము - అందం
చేతము - మనసు
చేదోడు వాదోడు - చేతిసాయం మాటసాయం
చేవ - శక్తి / బలం; చెట్టుమాను లో సారవంతమైన పదార్థం
ఛాయ - నీడ
ఛారిటీ షో - ఒక మంచి పనికి సహాయపడటానికి ధనం కొరకు ఇచ్చే ప్రదర్శన

జ

జనపదం - పల్లెటూరు
జనిత - పుట్టిన
జాగిలం - వేటకుక్క
జారీచేయు (క్రి) - ఇయ్యడం
జాలువారు (క్రి) - ప్రవహించడం, కిందికి జారడం
జీవగడ్డ - చైతన్యంతో తొణికిసలాడుతున్న భూమి
జుంటీగలు - తేనెటీగలు

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

జ్ఞానేంద్రియాలు- కన్ను, ముక్కు, చెవి, నాలిక, చర్మం

ట

టూకీగా - సంగ్రహంగా, సంక్షిప్తంగా

త

తటాలున - వెంటనే

తతంగం - ప్రక్రియ, పనివిధానం

తద్దు (యు) - అత్యంతం, ఎక్కువగా

తనరు(క్రి.) - ఒప్పడం, ప్రకాశించడం, అతిశయించడం, విజృంభించడం

తనువు - శరీరం

తరంగం - అల / ధ్వని ప్రయాణం చేసే మార్గం

తరంగితం - అలలతో కూడినది

తలగడ - దిండు, తలకింది మెత్త

తలపు - ఆలోచన

తలము - పైభాగం

తల్లడిల్లు (క్రి) - బాధపడు

తామసభావం - తమోగుణం; సోమరితనం మొ॥ లక్షణాలు

తార్కాణం - ఉదాహరణం, నిదర్శనం, రుజువు

తాల్మి - ఓర్పు

తిలకించు (క్రి) - చూడటం

తురుము (క్రి) - కొబ్బరి మొ॥ వాటిని సన్నగా తరగటం, పొడిగాచేయడం, తలలో పూలు మొ॥వి పెట్టుకోడం

తెలిఱాయి - తెల్లరాయి

తెలుగునాడు - తెలుగునేల

తెల్లబోవు (క్రి) - వెలవెలపోవడం

తేజరిల్లు (క్రి) - ప్రకాశించడం

తోరము - అధికమైన, దట్టమైన, సాంద్రమైన

త్రచ్చు (క్రి) - మథించడం, చిలకడం, తరచడం

త్రెళ్ళు (క్రి) - పడటం

త్రోపాడు (క్రి) - తోపులాడటం, తోసుకోవడం

ద

దంపతులు - భార్యాభర్తలు, ఆలుమగలు

దరహాసం - చిరునవ్వు

దారువు - కఱ్ర, కొయ్య

దినకృత్యం - రోజూచేసే పని

దివ్యలోకం - దేవలోకం

దీప్తి - కాంతి

దురంతం - అంతములేనిది; చెడ్డపని

దురితం - పాపం

దురితదూర! - పాపాలను పోగొట్టేవాడా!

దైత్యులు - రాక్షసులు, దితి కుమారులు

ధరిత్రి - భూమి

ధీ - బుద్ధి

ధీ జడిమ - బుద్ధికున్న మందగొడితనం

ధీరుడు - ధైర్యవంతుడు

ధేనువు - ఆవు, గోవు

న

నక్కి ఉండు (క్రి) - దాక్కొని ఉండు

నయనాంచలం - కంటికొన

నల్గడలు - నాలుగు దిక్కులు

నిక్కము - నిజం

నిజావాసం - స్వస్థలం

నిర్విరామంగా - విశ్రాంతి లేకుండా

నిర్జీవంగా - ప్రాణం లేకుండా

నిశితం - పదునయిన

నృపుడు - రాజు

న్యూస్ పేపర్ - వార్తాపత్రిక

ప

పక్కాగా - కచ్చితంగా

పజ్జ - దగ్గర, వెనక

పట్టాభిషేకం - కొత్తగా రాజును ఎన్నుకొన్నప్పుడు ఆనవాయితీగా చేసే ఉత్సవం

పట్టి - సంతానం (కొడుకు / కూతురు)

పడతి, పడంతి - స్త్రీ

పథం - మార్గం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

పన్నిదము - పందెం
పరబ్రహ్మ - భగవంతుడు, దేవుడు
పరారీ - పారిపోయినవాడు
పరితృప్తి - మిక్కిలి సంతోషం
పరిమళం - సువాసన
పరిమాణం - కొలత
పరివృద్ధి - అభివృద్ధి
పల్లం - దిగువ ప్రాంతం, ప్రదేశం
పసిగట్టు (క్రి) - వాసనద్వారా గుర్తించడం
పాదపరాగం - కాలిదుమ్ము, పాదధూళి
పాదు - మూలం
పారావారం - సముద్రం
పాఱు (క్రి) - ప్రవహించడం, పరుగెత్తడం
పాషాణం - రాయి
పుండరీకం - పులి, వ్యాఘ్రం
పుత్తడి - బంగారం
పునీతులు - పవిత్రమైనవాళ్ళు
పూరి - గడ్డి
పుష్కలం - ఎక్కువ
పైడి - బంగారం
పొడుచు (క్రి) - ఉదయించడం, పోట్లాడటం
పోలు (క్రి) - ఒప్పడం, తగి ఉండడం.
ప్రజ్ఞ - తెలివి, నేర్పు, ప్రతిభ.
ప్రత్యక్షంగా - కంటికి ఎదురుగా
ప్రతిమ - విగ్రహం
ప్రమేయం - గ్రహించదగినది
ప్రల్లదము - కఠినం, దుర్భాషణము
ప్రవేశించు (క్రి) - లోపలికి వెళ్ళడం
ప్రాచీన - పూర్వకాలానికి సంబంధించిన
ప్రాప్తించు (క్రి) - కలగడం, లభించడం
ప్రాయశ్చిత్తం - పాపం పోవడంకోసం చేసే పని
ప్లే గ్రౌండ్ - ఆటస్థలం
ఫణి - పాము

బ

బంధుర - దట్టమయిన, తగిన
బడబానలం - సముద్రంలోని అగ్ని
బహుళ - అనేక రకాల
బాదరాయణుడు - వ్యాసుడు
బాలభానుడు - ఉదయిస్తున్న సూర్యుడు
బాసాడు (క్రి) - ప్రమాణం చేయు
బీజం - విత్తనం
బుధులు - పండితులు
బేల్పరచి - మోసంచేసి
బోధించు (క్రి) - తెలియజేయు
భంగము - అల, కెరటం
భయద - భయం కలిగించే
భాషణం - మాట
భీతి - భయం, బెదురు
భువి - భూమి, స్థానం
భూతకోటి - ప్రాణికోటి, ప్రాణుల సమూహం
భూప సభ - రాజసభ
భ్రమ - భ్రాంతి; లేనిది ఉన్నట్లుగా తోచడం

మ

మంజరి - గుత్తి, సమూహం
మకాం - నివాసం, బస
మణులు - రత్నాలు
మథనపడు (క్రి) - సతమతమగు
మదం - కొవ్వు; ఏనుగు కుంభస్థలం నుండి కారే ద్రవం; గర్వం.
మధురం - తీయనైనది
మధువు - తేనె
మమత్వం - 'నాది' అనే ఆలోచన, మోహం.
మహత్కార్యం - గొప్పపని
మహత్తర - గొప్ప
మహనీయుడు - గొప్పవాడు
మహీజం - చెట్టు
మానం - శీలం, గౌరవం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

మార్గం - దారి
మిట్టు (క్రి) - ఎగరడం
ముగ్ధులు - ఆశ్చర్యచకితులు
ముచ్చటగా - ముద్దుగా, చక్కగా
మునుపడగా - ముందుగా
ముమ్మరంగా - ఎక్కువగా
మెఱుగు - తళతళలాడే కాంతి
మేగజైన్ - నిర్ణీత కాలవ్యవధిలో వచ్చే పత్రిక
మేలు - మంచి, ఉపకారం
మైత్రి - స్నేహం
మొనయు (క్రి) - పూనడం, చేయడం
మొఱఁగికొని - నక్కి, దాక్కొని.
మొఱయు (క్రి) - మోగు
మౌఖికం - నోటి నుంచి వెలువడినది, మాట, పాట వంటివి

య

యశము - కీర్తి

ర

రవము - అరుపు, ధ్వని.
రసాభాస - రసభంగం
రాజనాలు - ఒక రకమైన మేలిరకపు ధాన్యం
రాజసభావం - రజోగుణం; కోపం మొ॥న లక్షణాలు
ఱాలు - రాళ్ళు
రెమ్మ - పెద్ద కొమ్మకుండే చిన్న కొమ్మ
రేయి - రాత్రి

ల

లతిక - తీగ
లవణం - ఉప్పు
లసత్ - ప్రకాశించే
లెస్స - బాగా ఉన్నది
లోభి - పిసినారి

వ

వనం - అడవి
వరహా - ఒకప్పటి వాడుకలోని నాణెం
వల్లరి - తీగ
వల్లవుఁడు - యాదవుడు, వంటవాడు.
వల్లెవేయించు - మళ్లీ మళ్లీ చెప్పించు
వసుధ - భూమి, అవని
వాంఛ - కోరిక
వాక్కు - మాట
వాటి - తోట
వాటి(క) - ప్రదేశం
వార్త - సమాచారం
వార్తకెక్కు (క్రి) - ప్రచారాన్ని పొందడం
వాస్తవం - నిజం
వికలం - విరగడం, కలత
విమల - స్వచ్ఛమైన
వ్రాలు - సంతకం
వితరణం - దానశీలం
విత్తం - ధనం
విద్వాంసుడు - పండితుడు
విధాతృడు, విధాత - బ్రహ్మ
వినాశం - నాశనం
వినిర్గతం - బయలు వెడలినది
విపినం - అడవి
విపుల - విస్తరించిన
విప్లవం - విశేషమైన మార్పు
విభిన్న - వేరు వేరు
విమల - పవిత్రమైన, నిర్మలమైన
విరాళం - చందా
విలసితము - ప్రకాశితము, పెంపొందింపజేసినది,
విలసిల్లు (క్రి) - పెంపొందడం, ప్రకాశించడం
విశదంచేయు (క్రి) - వివరించడం
విస్తరించు (క్రి) - వ్యాపించడం
వీనులవిందు - చెవులకింపు కలిగించేది
వృద్ధులు - ముసలివారు
వృషము - ఎద్దు, వృషభం
వేదశాఖలు - నాలుగు వేదాలు, వేదాలలోని శాఖలు

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

శ

శపథం - ప్రమాణం, ఒట్టు

శార్దూలం - పులి

శాశ్వతుడు - ఎప్పుడూ ఉండేవాడు

శిలాతటి - రాళ్లున్న ప్రదేశం

శిల్పవిద్యానిధి - శిల్పవిద్యలో ఆరితేరినవాడు

శిల్పికంఠీరవా! - శిల్పులలో గొప్పవాడా!

శౌర్యచండిమ - పరాక్రమతీవ్రత

శోకం - ఏడుపు, రోదన

శ్రీలు - సంపదలు

శ్రుతులు - వేదాలు

శ్రేణి - వరస

శ్రేష్ఠం - ఉత్తమం, గొప్పది

ష

షరతు - నియమం, నిబంధన

స

సంక్షేమం - మేలు, మంచికోసం చేసే సహాయం

సంకేతం - గుర్తు, చిహ్నం

సంగ్రామం - యుద్ధం

సంస్తవనీయుడు - పొగడదగినవాడు

సంశయం - సందేహం

సఖులు - స్నేహితులు, చెలికత్తెలు

సజ్జనులు - మంచివారు

సత్యసూక్తి - మంచిమాట

సత్వరం - వెంటనే

సదృశం - సమానం, తగినది, సారూప్యం

సదా - ఎప్పుడూ

సమరం - యుద్ధం

సమష్టి - సమస్తం, మొత్తం

సమీపం - దగ్గర

సమృద్ధి - నిండుగా ఉండడం

సమ్మోదము - సంతోషము

సాత్యకి - ఇతని మరోపేరు యుయుధానుడు, వృష్ణివంశ యోధుడు, కృష్ణుని సమీపవర్తి

సాధువాదములు - మెచ్చుకోలు మాటలు, ప్రశంసలు

సాయుధ దళాలు - ఆయుధాలు ధరించిన సైనికుల బృందాలు

సావధానంగా - ఏకాగ్రతతో

స్నిగ్ధ - స్వచ్ఛమైన

సీమ - ప్రదేశం, హద్దు, ఎల్ల

స్వీకరించు (క్రి) - తీసుకోడం, గ్రహించడం

సుగమం - సులభంగా తెలిసేది, లేదా వెళ్ళగలిగినది

సుగుణం - మంచి స్వభావం

సునామి - పెద్ద ఉప్పెన

సుభటకోటి - మంచి భటుల సమూహము

సుభాషిణి - చక్కగా మాట్లాడేది

సుభిక్షం - కరువు కాటకాలు లేకుండా ఉండటం

సురభి - కామధేనువు

సురులు - దేవతలు

సెగ - వేడి

సేవించు (క్రి) - సేవచేయడం

సోగకన్నులు - పొడుగాటి కన్నులు

స్థితప్రజ్ఞుడు - స్థిరమైన మంచిబుద్ధి గలవాడు

స్నిగ్ధం - సుకుమారం

హ

హరిత్తు - సింహం

హర్షం - ఆనందం

హాని - కీడు, చెడు

హితైషిణి - మేలుకోరేది / శ్రేయోభిలాషిణి

హేతువు - కారణం

SCERT ANDHRA PRADESH